# అథ అష్టపఞ్చాశోఽధ్యాయః

## శ్రీవేఙ్కటేశస్య కలిదోషోపహతేషు విశేషతః

## కృపాఽధిక్యవర్ణనమ్

**శ్రీసూతః :-**

మునయః శ్రుతమాఖ్యానం కిము చక్రకృతాఽశ్రయమ్।
వక్తుమర్హథ యూయం హి కిం భూయః శ్రోతుమిచ్ఛథ? ॥ 1

**మునయః :-**

'పిబతాం వేఙ్కటేశస్య కథాం దివ్యరసాయనమ్
అస్త్యత్ర తృప్తిర్నాస్మాకం భూయస్తృష్ణా చ భూయసీ ॥ 2

కలౌ కలౌ యథా తిష్ఠేత్ వేఙ్కటాద్రిశిఖామణిః
పూజయిష్యతి కో వా తం వరదానఞ్చ కీదృశమ్? ॥ 3

వక్తుమర్హసి తత్సర్వం శృణ్వతాం నో మహామునే !
ఇతి పృష్టోఽబ్రవీత్సూతః కథాం శ్రీవేఙ్కటేశితుః ॥ 4

**శ్రీ సూతః :-**

సన్ధావపి కలేశ్చైవం వేఙ్కటేశస్య వర్తనమ్
తతః పరమియాన్ భేదో మౌనం తత్రైవ తు స్థితిః ॥ 5

అర్చావతారవద్భూయాత్ నరాణాం మాంసచక్షుషామ్॥
వైకుణ్ఠాదాగతం దివ్యం విమానన్తు తిరోహితమ్ ॥ 6

విమానమాత్రంతు కలౌ కారయిష్యన్తి మానవాః।
పుణ్యశీలా మహాత్మానః కదాచిత్ క్షత్రసమ్మతాః ॥ 7







# ఏబది యెనిమిదవ అధ్యాయము

## శ్రీనివాసునకు కలిదోషముచే నావరింపబడిన వారియందు

## కృపాధిక్యము కలుగుటను వర్ణించుట

**శ్రీసూతుడు :-**

మునీంద్రులారా! చక్రరాజ మొనర్చిన మహాకర్మను గురించి వింటిరికదా? ఇంకేమివినవలెనని యున్నదో తెలుపుడ"ని సూతుడడుగగా మునులు 1

దివ్యరసాయనమువంటి శ్రీవేంకటేశుని కథను వినిన మాకు తృప్తిలేదు. కాని యింకను వినవలెననునాశయే కలుగు చున్నది. 2

ప్రతి కలియుగమునను శ్రీనివాసుడెట్లుండును ? ఆతని నెవరు పూజింతురు? వరదాన మెటువంటిది? మాకు దాని నెఱింగింపుము విందుమని యడుగగా సూతుడు శ్రీ వేంకటేశ్వ రుని కథ నిట్లుగా దెలిపెను. 3,4

కలియుగ సంధికాలమున శ్రీనివాసుడిట్లే యుండును కాని తదితరకాలముల యందు మౌనము వహించి యుండుటయే భేదము. 5

మాంసచక్షువులుకల మనుజులకర్చావతారము వలెనే కన్పట్టును, వైకుంఠమునుండి వచ్చిన దివ్యవిమానము మాత్రమంతర్హితమై కానరాకుండును. 6

కలియుగమున మనుష్యులు విమానమును మాత్రము చేయింతురు, ఒకప్పుడు క్షత్రియులు పుణ్యశీలులు మహాత్ములు నగుదురు. 7

కదాచిద్బ్రాహ్మణాః పుణ్యాః కదాచిద్వాల్లవా నరాః।
అర్చావతార ఇత్యేవ వదిష్యన్తి చ మోహితాః ॥ 8

తథైవావమతిం కేచిత్ కరిష్యన్తి కలౌ యుగే ।
సాక్షాత్పశ్యన్  హి తత్సర్వమపశ్యన్నివ తిష్ఠతి ॥ 9

సాక్షాద్భాషణమేకన్తు నాస్తి తస్య తపోధనాః।
పరన్తు సర్వమస్త్యేవ నిగ్రహానుగ్రహావపి ॥ 10

అధికం వరదానన్తు భవిష్యతి కలౌ యుగే।
కృతకన్తు విమానం స్యాత్ ఇత్యాఖ్యామాత్రమేవ హి ॥ 11

కిన్తు దర్శనమాత్రేణ పాపకోటిం హరేద్ధ్రువమ్।
కదాచిన్మహతీ పూజా స్వల్పైవ తు కదాచన ॥ 12

స్వయం హి వేఙ్కటాధీశః ప్రకాశం హి వ్రజేత్క్వచిత్।
అప్రకాశం కదాచిచ్చ వేఙ్కటాద్రిశిరోమణిః ॥ 13

ఏవం హి రమయా సార్ధం క్రీడత్యేవ చ తత్ర హి।
కలౌ యుగే తు వైచిత్ర్యం దర్శయిష్యతి కేశవః ॥ 14

అల్పదానేన వైభక్త్యా స్వల్పయా పూజయా తథా ।
భవిష్యతి ప్రసన్నశ్చ స్మృతిమాత్రేణ కేశవః ॥ 15

నృణాం గమనమాత్రేణ వేఙ్కటాఖ్యగిరిం ప్రతి ।
ప్రసన్న ః స్యాదయం క్షిప్రం దాస్యతీష్టఞ్చ తద్భహు ॥ 16

స్వయమప్రాకృతో విష్ణుః చరిత్రం ప్రాకృతో యథా
కరిష్యతి తథా దేవో మోహయిష్యతి తాన్ జనాన్ ॥ 17







ఒకప్పుడు బ్రాహ్మణులు మహాత్ములు పుణ్యశీలు లగుదురు. ఒకప్పుడు గొల్లలు పుణ్యశీలు లగుదురు. మోహావిష్టులగు వారు కొందరర్చావతార మనియే తలంతురు. 8

కలియుగమున కొందరిట్లే యజ్ఞానులై యన్యధా భావమును బొందుదురు. శ్రీనివాసుని ప్రభావమును సాక్షాత్తుగ దర్శించు చును చూడనట్లే మూఢమతులై యుందురు. 9

మునులారా! శ్రీనివాసుడు కలియుగమునందు తక్కిన యుగము లందువలె సాక్షాత్తుగా మాట్లాడకయుండును గాని, ఆగ్రహము అనుగ్రహము మామూలుగనే యుండును. 10

కలియుగమున వరముల నొసంగుట యధికముగా నుండును. విమానము మానవ నిర్మితమను నామమాత్రమే కాని 11

దర్శన మాత్రముననే కోట్లకొలది పాపములను హరించును. ఒక పర్యాయము పూజలధికముగాను ఒక పర్యాయము స్వల్పముగాను జరుగుచుండును. 12

స్వయముగనే శ్రీనివాసు డొకచో కొందఱకు ప్రకాశించును. ఒక పర్యాయమంతర్ధాన మగుచుండును. 13

ఇట్లు లక్ష్మీదేవితో క్రీడించుచు కలియుగమున విచిత్రము లను జూపుచుండును. 14

భక్తితో కొంచెముగా దానముచేసినను భక్తితో కొంచెమే పూజించినను, తలచిన మాత్రముననే ప్రసన్నుడగు చుండును. 15

శ్రీ వేంకటాచలమునకు వెళ్ళిన మాత్రముననే శ్రీనివాసుడు ప్రసన్నుడై యభీష్టముల నన్నిటి నొసంగుచుండును. 16

స్వయముగా నప్రాకృతగుణ చేష్టలు కలవాడైనను ప్రాకృతుని వలెనేదర్శనమిచ్చుచు జనులను మోహపరవశుల గావించును. 17

మానుషాంశ్చైవ భోగాంశ్చ భోక్ష్యతే ప్రీతమానసః
ఉత్సవాన్ వివిధాంస్తస్య కారయిష్యన్తి మానవాః ॥ 18

ఆగమిష్యన్తి దేవాశ్చ సర్వార్థే వై కలౌ యుగే ।
స్నాస్యన్తి స్వామితీర్థే వై కరిష్యన్తి నివేదనమ్ ॥ 19

నివేదితం భక్షయేయుః మనుష్యాణామగోచరాః ।
విమానం తద్ధి పశ్యేయుః పూజయేయుర్హి సాదరాః ॥ 20

ప్రార్థయిష్యన్తి దేవాశ్చ భవిష్యామో నరా ఇతి ।
తేషాం హి వేఙ్కటాధీశః క్షిప్రం దాస్యతి చేప్సితమ్ ॥ 21

స్వల్పధర్మేణ సన్తుష్టః పుత్రం క్షేత్రం కలత్రకమ్ ।
ఆరోగ్యం భూతిమైశ్వర్యం రాజ్యప్రాప్తిఞ్చ సత్వరమ్ ॥ 22

ఆయుశ్చ దుర్లభం నృణాం స్వర్గలోకాదికానపి ।
జన్మకోటిశతైశ్చైవ కృతైః పుణ్యైర్దురాసదామ్ ॥ 23

నిత్యభూతిఞ్చ దేవోఽసౌ దాస్యత్యాచార్యసంశ్రయాత్
అహో వై వైష్ణవో ధర్మః చిత్రో వేఙ్కటభూధరే ॥ 24

ఆశ్చర్యమాశ్చర్యమితి బ్రువన్తో వైమానికాస్తే కమలాసనాద్యాః।
యథా వ్రజేయుర్హి తథా మయాఽపి గీతం భవిష్యద్భవతాం పురస్తాత్ ॥25

కలౌ యుగే తు సమ్ప్రాప్తే విశేషాద్వేఙ్కటాచలః ।
ప్రఖ్యాతో హ్యధికం భూమౌ భవిష్యతి తపోధనాః ॥ 26

సాన్నిధ్యమధికం తత్ర కరిష్యతి రమాపతిః ।
మ్లేచ్ఛసఙ్కరజాతీనాం శ్వపాకాధమయోషితామ్ ॥ 27





సంప్రీత మనస్కుడై మనుష్య భోగములనే యనుభవించును. మనుజులాతని కుత్సవము లనేకములు చేయింతురు. 18

దేవతలు కలియుగమున వేంకటాద్రి కేతెంచి స్వామితీర్థమున స్నానమాచరించి భగవంతునకు నైవేద్యము నొనరింతురు. 19

మనుష్యులకు కానరాకుండు నటులుండి నివేదించినదాని నారగింతురు. ఆ విమానమును దర్శించి పూజింతురు! 20

దేవతలుగూడ మనుష్యులుగా భూమియం దవతరించవలెనని భగవంతుని ప్రార్థింతురు. వారికి శ్రీనివాసు డభీష్టముల నొసంగును. 21

స్వల్ప ధర్మానుష్ఠానముననే భగవానుడు సంతసించి పుత్రు లను భూమిని కళత్రమును ఆరోగ్యమును, ఐశ్వర్యమును రాజ్యము నొసంగును. 22

దుర్లభమగు నాయుర్దాయమును, స్వర్గలోకాదులను కోటిజన్మముల చేతను పొంద శక్యముగాని 23

నిత్య విభూతినిగూడ సదాచార్య సమాశ్రయణము వలన నీయ గలడు. వేంకటాచలమున వైష్ణవధర్మ మతిచిత్రము. ఆశ్చర్యావహము. 24

విమానముల యందుండి బ్రహ్మాదులాశ్చర్య మాశ్చర్యమని పలుకుచు వెళ్ళుచున్న సమయమున పలికిన మాటలనే నేను రాబోవు వృత్తాంతమని తెలిపితిని. 25

మునులారా! కలియుగము రాగానే వేంకటాచలము భూలోకమున మిక్కిలి ప్రసిద్ధి చెందును. 26

శ్రీనివాసుడచ్చట నెక్కువగా నివసించును. మ్లేచ్ఛ సంకర జాతులకు చండాలురకు నీచ జాతి స్త్రీలకు 27

కిరాతపుల్కసాదీనాం శూద్రాణాం హీనజన్మనామ్ ।
భక్తిః శ్రీవేఙ్కటాధీశే హ్యధికఞ్చ భవిష్యతి ॥ 28

తేషామపి రమాధీశః శీఘ్రం దాస్యత్యభీప్సితమ్ ।
సాన్నిధ్యం తత్ర కురుతే భక్త్యా క్రీతో యతో హరిః ॥ 29

ఆర్యాః తురుష్కా మాలవ్యా గౌడా వఙ్గాః కళిఙ్గకాః ।
ఆన్ధ్రాః కర్ణాటదేశీయాః కోసలోద్భూతమానుషాః ॥ 30

అఙ్గాశ్చోళాశ్చ పాణ్డ్యాశ్చ నానాదేశేషు సమ్భవాః ।
ద్వీపాన్తరగతాశ్చాపి వేఙ్కటేశమహోత్సవే ॥ 31

ధారయన్తో మహాభక్తిమాగమిష్యన్తి కోటిశః ।
సర్వే లబ్ధ్వా వరం చేష్టం భవిష్యన్తి ముదాఽన్వితాః ॥ 32

అప్రాకృతః స్వర్ణసానురపి శ్రీవేఙ్కటాచలః ।
ప్రాకృతాచలవత్ భూమౌ భవిష్యతి కలౌ యుగే ॥ 33

మతాన్తరప్రవిష్టానామపి భక్తిర్భవిష్యతి ।
సర్వాత్మకే రమాఽధీశే వేఙ్కటేశే పరాఽత్మని ॥ 34

ఏవం కృత్వా పరాం భక్తిం భవిష్యన్తి చ పావనాః ।
భక్తిమన్తం పరో దృష్ట్వా భక్తిం గచ్ఛేద్ధి కేశవే ॥ 35

తథా దృష్టఫలార్థఞ్చ భజమానాయ సాదరమ్ ।
దృష్టప్రదం వేఙ్కటేశం దృష్ట్వా తం తు వ్రజేత్ పునః ॥ 36

సోఽపి దృష్టఫలం లబ్ధ్వా వరానపి శతం భజేత్ ।
చిత్రం కలియుగే శ్రీశో విహరిష్యతి భూధరే ॥ 37







కిరాతులకు, శూద్రులకు, హీనజాతులకు, శ్రీనివాసునియందు భక్తి అధికముగా నుండును. 28

వారికిని శ్రీనివాసు డభీష్టముల శీఘ్రముగా నొసంగును. జనులందరి భక్తికిని వశ్యుడై శ్రీవేంకటాచలమున నుండును. 29

ఆర్యులు, తురుష్కులు, మాలవులు, గౌడులు, వంగులు, కళింగులు, ఆంధ్రులు కర్ణాటదేశీయులు కోసల దేశీయులునూ 30

అంగదేశీయులు, చోళులు, పాండ్యులు, ఇతర నానాదేశ వాసులు ద్వీపాంతరవాసులందరును వేంకటేశ్వర మహోత్స వమున 31

మహాభక్తి కలవారై కోటానుకోట్లు వచ్చి సేవించి వరములను పొంది సంతసింతురు. 32

అప్రాకృతమై బంగరు చరియలు కలదైనను శ్రీవేంకటాచలము ప్రాకృతపర్వతమువలెనే కలియుగమున కానుపించుచుండును. 33

మతాంతర ప్రవిష్టులకును, పరాత్పరుడగు శ్రీనివాసునియందు భక్తికలుగును. 34

ఇట్లుత్కృష్ట భక్తిని కలిగి యందరు పవిత్రు లగుదురు. ఒకరి భక్తిని చూచి మరియొకరు శ్రీనివాసునియందు భక్తి కలిగి యుందురు. 35

ఐహికఫలముకొఱకు భక్తితో సేవించువానికాఫలమును ప్రసాదించు వేంకటేశుని సేవించి తిరిగియాతనినే సేవించును. 36

వాడుగూడ తన కభీష్ట ఫలములగు వరశతములను బొందును. వేంకటాచలమున శ్రియఃపతి విచిత్రముగా విహరించును. 37

అత ఏవ 'కలిః సాధుః సాధుః శూద్రశ్చ యోషితః ।
విశేషాద్వేఙ్కటాధీశసేవనం సాధుభూషణమ్' ॥ 38

ఇత్యేవం మునయో దేవా వదిష్యన్తి కలౌ యుగే ।
కలిదోషపరీతానాం నరాణాం పాపకర్మణామ్ ॥ 39

వేఙ్కటేశాత్పరో దేవో నాస్త్యన్యః శరణం భువి ।
'వేఙ్కటేశసమో దేవో నాస్తి నాస్తి మహీతలే ॥ 40

స్వామిపుష్కరిణీతీర్థసమం నాస్తి న చాస్తి హి' ।
ద్రవ్యార్జనపరో నిత్యం భవిష్యతి కలౌ యుగే ॥ 41

అనుగ్రహాయ లోకానాం కామైః పూర్ణోఽపి సర్వదా ।
'ఇదం ద్రవ్యం త్వయా తావత్ దాతవ్యం మమ సప్రతి॥ 42

తవాభీష్టమహం దాస్యే దాస్య' ఇత్యేవ చ బ్రువన్ ।
ఇతి సర్వజనైః సార్ధం క్రీడమాణో భవిష్యతి ॥ 43

కలౌ తదీయచారిత్రం వక్తుం కల్పశతైరపి
న శక్యముక్తం లేశేన చరిత్రం తస్య మఙ్గళమ్ ॥ 44

ఇతి శ్రీవారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీ వేఙ్కటేశస్య కలిదోషోపహతేషు విశేషతః కృపాధిక్యవర్ణనం నామ
అష్టపఞ్చాశోఽధ్యాయః







అందువలననే "యుగములలో కలియుగము శ్రేష్ఠము. వర్ణములలో శూద్రుడు సాధువు. అట్లే స్త్రీలు సాధువులు. విశేషముగా శ్రీవేంకటేశు నారాధించుట మంచి భూషణము"ని 38

ఇట్లు మునులు దేవతలు చెప్పుదురు. కలియుగమున కలిదోష భూయిష్ఠులై పాపకర్ములగు మనుజులకు 39

వేంకటేశుని మించిన శరణములేదు. వేంకటేశునితో సమాన మైన దేవుడు భూలోకమున లేనేలేదు. 40

స్వామిపుష్కరిణికి సమానమగునట్టి తీర్థము లేనేలేదు. కలియుగమున శ్రీనివాసుడు ద్రవ్యార్జన పరుడై యండును. 41

సర్వ కామ పరిపూర్ణుడైనను లోకుల ననుగ్రహించుటకై "నీవిపుడు నాకింత ధనమునిమ్ము. 42

నీకోర్కెను నేను తీర్తున"ని పలుకుచు జనులందరితో క్రీడించు చుండును. 43

కలియుగము నందలి వేంకటాచలపతి చరితమును కల్పశతములకైనను చెప్ప శక్యముకాదు. అతని మంగళమగు చరిత్ర నాచే కొలదిగ చెప్పబడినది. 44

ఇది శ్రీవరాహపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున
శ్రీ వేంకటేశునకు కలిదోషయుక్తులయందు గల విశేషకృపను వర్ణించుట యను
యేబది యెనిమిదవ యధ్యాయము

# అథ ఏకోనషష్టితమోஉధ్యాయః

## చేతనస్య ఆచార్యాశ్రయణాత్ పురుషార్థప్రాప్తినిరూపణమ్

మునయః :-
భగవన్ సర్వశాస్త్రార్థవేదవేదాఙ్గపారగ !
ఆచార్యసంశ్రయాదేవ లభన్తే హి పరామ్ గతిమ్ ॥ 1

అహో హి వైష్ణవో ధర్మ ఇతి చోక్తం త్వయా పురా
సూత! త్వయా తు తత్సర్వం వక్తవ్యం నస్తపోధన! ॥ 2

శ్రీ సూతః :-
శ్రూయతామభిధాస్యామి సఙ్గ్రహేణ తపోధనాః ।
ఉద్ధృత్య భూమిం పాతాలాత్ వేఙ్కటాహ్వయభూధరే ॥ 3

సితేన భూవరాహేణ ధరణ్యై భాషితాః పురా ।
పృచ్ఛన్త్యై వైష్ణవాన్ ధర్మాన్ యే యే ధర్మా మనోహరాః ॥ 4

వ్యాసప్రసాదాత్ తాన్ ధర్మాన్ వేద్మ్యహం మునిసత్తమాః
సఙ్గ్రహేణ ప్రవక్ష్యామి గోప్యాద్గోప్యతరానపి ॥ 5

తేషాం వైష్ణవధర్మాణాం విశ్వాసస్తు పరా గతిః ।
యావానపి చ విశ్వాసః తావతీ సిద్ధిరీరితా ॥ 6

గురురేవ పరో ధర్మో గురురేవ పరా గతిః ।
పాపం క్షపయతి క్షిప్రం గురురేవాஉత్మభావనః ॥ 7

తస్మాత్సర్వప్రయత్నేన విశ్వసేత్పరమం గురుమ్ ।
తత్పాపం తద్గురుర్హన్తి తత్పాపం తద్గురుర్హరేత్ ॥ 8

పారమ్పర్యక్రమాద్విష్ణుః సర్వపాపహరో గురుః ।
కారుణ్యమూర్తిః శ్రీవిష్ణుః గురురూపీ చ పాపినః ॥ 9







# ఏబది తొమ్మిదవ అధ్యాయము

## చేతనున కాచార్యాశ్రయణమున పురుషార్థప్రాప్తిని నిరూపించుట

మునులు :-
సర్వశాస్త్రార్థనిపుణా! వేదవేదాంగపారగా! ఆచార్యుల నాశ్రయించుట వలననేకదా! యుత్తమగతిని పొందుదురు. 1

వైష్ణవధర్మ మాశ్చర్య కరమైనద'ని మున్ను నీవే చెప్పితివికదా! తపోధనా! సూతా! దానినంతయు మాకెఱింగింపుమ"ని మునులడిగిరి 2

శ్రీ సూతుడు :-
అంత సూతుడు ఓ తపోధనులారా! దానిని సంగ్రహముగా చెప్పెదను వినుడు. భూమిని పాతాళమునుండి లేవనెత్తి వేంకటాచలమున వేంచేసియున్న 3

శ్వేతవరాహముచే పూర్వము భూదేవి యడుగగా చెప్పబడిన వైష్ణవధర్మములను మనోహరమైన వానిని 4

వ్యాసానుగ్రహమున నేనెఱుంగ గలిగితిని. అవి మిక్కిలి రహస్యము లైనను సంగ్రహముగా తెలిపెదను. 5

ఆ వైష్ణవ ధర్మములయందు విశ్వాసము కలిగి యుండుటయే గొప్ప యుజ్జీవన మార్గము, విశ్వాస మెంతయున్న ఫలితమంత గొప్పగా సిద్ధించునని చెప్పబడెను. 6

గురువే పరమధర్మము. గురువే పరమగతి. సదా పరమాత్మను ధ్యానించు గురువే పాపమును వెంటనే నశింపజేయును. 7

కావున నన్ని ప్రయత్నములచేతను గురువును నమ్మవలెను. గురువు నాశ్రయించినవాని పాపమును వాని గురువే పోగొట్టును. ఆగురువు పాపము నాతని గురువు పోగొట్టును. 8

ఇట్లు పారంపర్యముగా విష్ణువు సర్వ పాపహరుడగును. గురువు కారుణ్యమూర్తి. గురువు విష్ణుస్వరూపుడు, పాపాత్ములై 9

శాస్త్రహస్తేన సంసారమగ్నానుద్ధరతే జనాన్
న్యాయవిచ్ఛాస్త్రవేదీ చ ధర్మాధర్మవివేకవాన్ ॥ 10

తపోనిష్ఠో బ్రహ్మనిష్ఠః తపః స్వాధ్యయనే రతః
నిర్మమో నిరహఙ్కారః శాన్తో దాన్తో విమత్సరః ॥ 11

గురురిత్యుచ్యతే యస్తు పరార్థైకప్రయోజనః ।
భీతః సంసారదావేభ్యః శాన్తో దాన్తః శుచిర్బుధః ॥ 12

అతః పరమనిర్విణ్ణో నిర్వైరః సర్వజన్తుషు ।
సమాశ్రయేద్గురుం భక్త్యా మహావిశ్వాసపూర్వకమ్ ॥ 13

నిక్షిపేత్సర్వభారాంశ్చ గురోః శ్రీపాదపఙ్కజే ।
నిత్యనైమిత్తికే కుర్వన్ యథాశక్తి భయాద్ధరేః ॥ 14

మోక్షార్థం నిర్భరస్తిష్ఠేత్ మన్త్రాన్తరవివర్జితః ।
సాధనాన్తరహీనశ్చ ద్వయానుష్ఠానతత్పరః ॥ 15

"నాష్టాక్షరాత్పరో మన్త్రో నాస్తి నారాయణాత్పరః ।
నాస్తి న్యాసాత్పరో యోగో" బ్రవీతి చ తథా శ్రుతిః ॥ 16

ఏవం హి వర్తమానస్య దేహాన్తే పరమం పదమ్ ।
న్యాసవిద్యాపరశ్చైవం వర్తతే పరమార్థవిత్ ॥ 17

ధ్యాననిష్ఠశ్చ లబ్ధాశీ వైరాగ్యం పరమాశ్రితః ।
అహఙ్కారవిహీనశ్చ యతవాక్కాయమానసః ॥ 18

సర్వేన్ద్రియాణి సంయమ్య వివిక్తం స్థలమాశ్రితః ।
బలదర్పవిహీనశ్చ కామక్రోధవివర్జితః ॥ 19





సంసార సాగరమున మునిగియుండు జనులను శాస్త్రమను చేతితో గురువుద్ధరించును. న్యాయమెఱింగినవాడు, శాస్త్ర జ్ఞానము కలవాడు. ధర్మా ధర్మ వివేకము కలవాడు. 10

తపోనిష్ఠుడు, బ్రహ్మనిష్ఠుడు, తపస్స్వాధ్యాయ నిరతుడు, అహంకార మమకారవిదూరుడు. అంతరింద్రియ బహిరింద్రియ నిగ్రహము కలవాడు. అసూయ లేనివాడు. 11

స్వార్థరహితుడు పరుల హితముచే తన హితముగ తలంచు వాడు. సంసార దావానలములకు వెరచువాడు, శమదమములు కలవాడు, శాస్త్రోక్తాచారములచే శుచిగా నుండువాడు, పండితుడును గురువనంబడును. 12

గొప్ప వైరాగ్యము కలవాడు ఏప్రాణియందును విరోధభావము లేనివాడగు గురువును మహాభక్తి విశ్వాసములతో నాశ్రయించ వలెను. 13

ఆచార్యుని శ్రీపాదములయందు సర్వభారములనుంచి శ్రీమన్నారాయణునుండి భయమువలన నిత్యనైమిత్తికము లను యథాశక్తిగ నాచరించుచు 14

మంత్రాంతరములను, సాధనాంతరములనువీడి మోక్షము తప్పక లభించునను విశ్వాసముతో ద్వయానుష్ఠానతత్పరుడై యుండవలెను. 15

"అష్టాక్షరిని మించిన మంత్రములేదు. నారాయణుని మించిన దైవములేదు. ప్రపత్తిని మించిన యోగము (ఉపాయము) లేద"ని శ్రుతి చెప్పుచున్నది కదా! 16

ఇట్లున్నవానికి దేహాంతమున పరమపదము తప్పక సిద్ధించును. పరమార్థము నెఱింగినవాడు ప్రపత్తిపరుడై యుండవలెను. 17

ధ్యాననిష్ఠుడై దొరికిన దానిని భుజించువాడై వైరాగ్యము కలవాడై, అహంకార రహితుడై, మనోవాక్కాయముల జయించి 18

ఇంద్రియ నిగ్రహము కలిగి నిర్జనప్రదేశమున కూర్చుండి బలము గర్వము లేక కామక్రోధములను వీడి 19

శాన్తశ్చ నిర్మమశ్చాపి పరిగ్రహవివర్జితః ।
కల్పతే బ్రహ్మభూయాయ బ్రహ్మధ్యానస్య వైభవాత్ ॥ 20

బ్రహ్మభావం గతస్యాస్య ప్రసన్నం మానసం భవేత్ ।
తస్య శోకో న చేచ్ఛా చ సర్వభూతసమో భవేత్ ॥ 21

హరిభక్తిర్భవేత్తస్య భక్త్యా జానాతి కేశవమ్ ।
భగవత్తత్త్వయాథాత్మ్యం వేత్తి పశ్చాత్ ప్రసన్నధీః ॥ 22

తతః పరమసఙ్గాచ్చ విష్ణోః సాయుజ్యమశ్నుతే ।
న్యాసవిద్యానివిష్టస్య కర్మణాం త్యాగ ఇష్యతే ॥ 23

త్యాగశ్చ ఫలతః ప్రోక్త ః స్వరూపేణ న చ క్వచిత్ ।
కర్మణో నియతస్యైవ త్యాగో వై మోహమూలకః ॥ 24

కర్మాణి త్యజతః పుంసో నాస్తి దేహస్య ధారణమ్ ।
యజ్ఞాదీనాం త్యక్తసఙ్గః కుర్యాత్కర్మాణ్యశేషతః ॥ 25

సృష్ట్వా యజ్ఞాన్ ప్రజాశ్చాపి ప్రాహ బ్రహ్మా చతుర్ముఖః ।
యజ్ఞ ఏవ పరో ధర్మో భగవత్ప్రీతికారకః ॥ 26

అభీష్టకామధుక్ యజ్ఞః తస్మాద్యజ్ఞః పరా గతిః ।
తస్మాద్యజ్ఞం ప్రజాః సర్వాః కుర్యుః సఙ్గవివర్జితాః ॥ 27

యజ్ఞైః ప్రీతో హరిః సర్వమభీష్టఞ్చ ప్రయచ్ఛతి ।
లబ్ధ్వాఽభీష్టం వరం తస్మాత్ యజ్ఞం కుర్యాత్ న చేత్పునః ॥ 28

స్తేన ఏవ స విజ్ఞేయః సర్వకర్మబహిష్కృతః ।
తతః కర్మ చ కర్తవ్యం ఫలసఙ్గవివర్జితమ్ ॥ 29







శాంతుడై, మమకారములేక దానమును తీసుకొనక తాను గావించు బ్రహ్మధ్యాన వైభవమువలననే శుద్ధాత్మ స్వరూపాను భవమునకు అర్హుడగుచున్నాడు. 20

ఇట్టి బ్రహ్మభావము నొందిన వీనికి మనస్సు నిర్మలమగును. ఆతనికి శోకముకాని కోరికకాని లేక సర్వభూతములయందొకే రీతిగా నుండును. 21

అతనికి శ్రీమన్నారాయణునియందు భక్తికలుగును. ఆభక్తివలన శ్రీమన్నారాయణు నెఱుంగ గలుగును, అనంతరము నిర్మలాం తఃకరణము కలవాడై భగవత్తత్త్వ యాథాత్మ్యము నెఱుంగును. 22

అనంతరము శబ్దాది విషయసంగము బొత్తుగా లేకుండుట వలన విష్ణుసాయుజ్యము నందును. ప్రపత్తినిష్ఠునకు కర్మత్యాగ మంగీకరింపబడినది. 23

అనగా కర్మఫలమును విడచుట త్యాగముగాని కర్మలను విడచుట త్యాగము కాదు. తనకు విహితమైనకర్మలను విసర్జించుట యజ్ఞానమూలకము. 24

కర్మలను వదలిన మనుష్యునకు దేహధారణమే అసంభవము. యజ్ఞాది సమస్త కర్మలను ఫలమును కర్తృత్వమును మమకార మును వీడి చేయవలెను. 25

బ్రహ్మయజ్ఞములను ప్రజలను ఒకేసారి సృజించి "యజ్ఞమే భగవత్ప్రీతికరమగు పరమ ధర్మము. 26

యజ్ఞమే యభీష్టముల నొసంగునది, కావున యజ్ఞమే పరమగతి (ఉపాయము) కావున ప్రజలందరును సంగమును (అహంకార మమకార ఫలాశలను) వీడి యజ్ఞమును చేయవలెన"ని బ్రహ్మ వ్రాక్కుచ్చెను. 27

యజ్ఞములచే సంతసించి హరి యభీష్టము నొసంగును. ఆయభీష్టములతో మరల యజ్ఞము నాచరింపవలెను. లేనిచో 28

వాడు సర్వ కర్మలనుండి బహిష్కృతుడై దొంగగా పిలవ బడును. కావున కర్మను, ఫలమును, మమకారమును వీడి యాచరింప వలెను. 29

కర్మణైవ పురా కేచిత్ పరాం సిద్ధిమితో గతాః ।
భగవత్తత్త్వనిష్ఠస్య తదాజ్ఞాలఙ్ఘనం మహాన్ ॥ 30

దోషః తదాజ్ఞా వేదాశ్చ స్మృతయో ధర్మసఙ్గ్రహాః ।
ఆజ్ఞానువర్తనం పుంసాం ఆదౌ కార్యం హి సర్వదా ॥ 31

హరౌ సర్వాణి కర్మాణి సన్న్యసేద్యోగవిత్తమః ।
నిర్మమో నిత్యతృప్తశ్చ భగవద్ధ్యానమాశ్రితః ॥ 32

సుఖదుఃఖే సమే కృత్వా లాభం హానిం జయం తథా ।
పరాజయఞ్చ శీతోష్ణే మానం చాప్యవమానకమ్ ॥ 33

సర్వత్రగం పరం బ్రహ్మ ధ్యాయన్ సన్తతమాత్మని ।
ప్రాతరారభ్య కర్మాణి కుర్వన్నిజ్యాదికం తథా ॥ 34

స్వాధ్యాయఞ్చ తథా యోగం తత్తత్కాలేన హాపయేత్ ।
నిత్యం నైమిత్తికం కర్మ యథాశక్తి వినిర్వహేత్ ॥ 35

బృన్దావనం వేఙ్కటాద్రౌ మాలాకరణమేవ చ ।
విమానలేపనఞ్చైవ యచ్చాన్యత్ ప్రీతికారకమ్ ॥ 36

ఉత్సవే సేవనఞ్చైవ యథాశక్తి నివేదనమ్ ।
తదీయారాధనఞ్చాపి కుర్వన్నద్వేషమాత్మసు ॥ 37

శ్రీమద్వేఙ్కటనాథస్య జలైస్తు వినివేదితైః ।
అన్నైర్వస్త్రైస్తథా మాల్యైః శరీరస్య చ పోషణమ్ ।
కుర్వన్నాచార్యమాహాత్మ్యాత్ పరాం గతిమవాఽఽప్నుయాత్ ॥ 38

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే చేతనస్య ఆచార్యాశ్రయణాత్
పురుషార్థప్రాప్తివర్ణనం నామ ఏకోన షష్టితమోఽధ్యాయః







కర్మవలననే పూర్వము కొందరు సంసిద్ధి నొందియున్నారు. భగవత్తత్త్వనిష్ఠునకు భగవదాజ్ఞనుల్లంఘించుట 30

గొప్పదోషము, వేదములు, స్మృతులు, ధర్మసంగ్రహములు భగవదాజ్ఞా రూపమైనవి, ముందుగా భగవదాజ్ఞనను వర్తించుట మనుష్యునికెల్లప్పుడును ముఖ్య కర్తవ్యము. 31

యోగము నెఱింగిన వారిలో నుత్తముడు ప్రథమముగా సర్వకర్మలను శ్రీమన్నారాయణుని యందే విడువవలెను. (శ్రీకృష్ణార్పణమని కర్మల నాచరించ వలెను.) మమకారమును వీడి నిత్యతృప్తుడై భగవద్ధ్యానమున నుండి 32

సుఖదుఃఖములను లాభాలాభములను జయాపజయములను మానావమానములను సమముగా నెంచుచు 33

సర్వవ్యాపియగు పరమాత్మను మనమున నెల్లపుడు ధ్యానిం చుచు నుదయముననుండి యజ్ఞాదిభగవదారాధనా నిత్యకర్మల నాచరించవలెను. 34

స్వాధ్యాయమును (వేదాధ్యయనమును) యోగము నాయాకాల ములయం దొనర్పవలెను. నిత్యనైమిత్తిక కర్మలను యథాశక్తిగా నాచరించవలెను. 35

వేంకటాచలమున తులసి వనమును నిర్మించుటగాని తోమాల లను కట్టి యిచ్చుటకాని విమానమును (కోవెలను) అలుకుట కాని ఇంకను భగవత్ప్రీతి కారకములగు 36

ఉత్సవమును సేవించుటకాని భగవత్ప్రీతికరములగునని యెవ్వియైనను శక్తికొలది నైవేద్యమునుకాని, తదీయారాధన మునుకాని యెవరియందునుద్వేషము లేక యొనరించవలెను. 37

శ్రీవేంకటాచలపతికి నివేదించిన జలము, అన్నము,వస్త్రములు, మాలికలచే శరీరమును పోషించుకొనుచు నాచార్యాను గ్రహమున తుదకు మోక్షసామ్రాజ్యము నలంకరించును. 38

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
చేతనున కాచార్యాశ్రయణమున పురుషార్థప్రాప్తిని నిరూపించు
యేబది తొమ్మిదవ అధ్యాయము.

# అథ షష్టితమోఽధ్యాయః

## అష్టాఙ్గయోగస్వరూపనిరూపణమ్

శ్రీ సూతః :-

ద్వే బ్రహ్మణీ వేదితవ్యే పరఞ్చాపరమేవ చ ।
అపరం బ్రహ్మ జీవస్తు క్షరాక్షరవిభేదవాన్ ॥ 1

క్షరస్తు సర్వభూతం స్యాత్ కూటస్థో హ్యక్షరః స్మృతః ।
పరం బ్రహ్మ తు సర్వాత్మా పరమాత్మా ప్రకీర్తితః ॥ 2

బిభర్తి సర్వలోకాంశ్చ ప్రవిశ్యాన్తర్నియచ్ఛతి ।
ఈశ్వరో యోఽవ్యయో నిత్యః స ఏవ పురుషోత్తమః ॥ 3

అతీతః క్షరమత్యర్థం అక్షరఞ్చ పరః పుమాన్ ।
యస్మాత్తస్మాత్తు విఖ్యాతో లోకేఽసౌ పురుషోత్తమః ॥ 4

ఇతి యో వేత్తి పురుషం అసమ్మూఢః పరార్థవిత్ ।
స సర్వవిద్భజేదేనం వేఙ్కటేశసమాధినా ॥ 5

యస్తు వేదవిదాం శ్రేష్ఠో యోగమారభ్య బుద్ధిమాన్ ।
యమఞ్చ నియమఞ్చైవ పీఠభేదాంస్తథైవ చ ॥ 6

ప్రాణాయామాంశ్చ వివిధాన్ ప్రత్యాహారఞ్చ సాధయేత్ ।
ధారణం ధ్యానభేదాంశ్చ స సమాధిం ప్రసాధయేత్ ॥ 7

యమాదిధ్యానపర్యన్తాః సమాధేః సిద్ధిహేతవః ।
సమాధిః స్వాఙ్గసహితస్త్వష్టాఙ్గో యోగ ఉచ్యతే ॥ 8







# అరువదియవ అధ్యాయము

## అష్టాంగయోగ స్వరూప నిరూపణము

శ్రీ సూతుడు-

పరబ్రహ్మయన నేమియో, నపరబ్రహ్మ యన నేమియో నిరువురను గూర్చియు నెఱుంగవలయును, క్షర, (బద్ధ) అక్షర (ముక్త) విభేదముకల జీవుడపరబ్రహ్మ యనబడును. 1

క్షరమనగా కర్మబద్ధులగు సర్వభూతములు, కంసాలిదిమ్మవలె స్థిరముగా (నిర్వికారుడై) యుండువాడు అక్షరుడు. పరబ్రహ్మయనగా సర్వాంతర్యామియగు పరమాత్మయని చెప్పబడుచున్నాడు. 2

సర్వలోకములను భరించువాడు సర్వప్రాణుల యందంతరాత్మ యైయుండి నియమించువాడు, సర్వనియంత, అవ్యయుడు, (నిర్వికారుడు) నిత్యమైనవాడే పురుషోత్తముడు. 3

ఆతడు క్షరాక్షరములనతిక్రమించియుండు పరమపురుషుడగు టంకేసి లోకమున పురుషోత్తముడని ప్రఖ్యాతినిగాంచి యున్నాడు. 4

అని యిట్లు పరమపురుషు నెఱుంగువాడే జ్ఞానియు, పరార్థము నెఱింగినవాడు నగుచున్నాడు. అట్టి సర్వజ్ఞుడీ వేంకటేశుని నిశ్చల సమాధిలో సేవింపగలడు. 5

వేదవిదులలో శ్రేష్ఠుడును బుద్ధిమంతుడునగువాడు యోగాభ్యాసము నారంభించి యమనియమములను ఆసనభేదములను 6

పూరక రేచక కుంభకములనెడు పలువిధముల ప్రాణాయామ ములను, ప్రత్యాహారములను, ధారణమును, ధ్యానభేదము లను సమాధిని సాధింపవలెను. 7

యమముమొదలు ధ్యానపర్యంతము ఏడుదశలును సమాధిని సిద్ధింపజేయు సాధనములు. సమాధి తన ఏడు అంగములతో గూడ నష్టాంగయోగమని చెప్పబడుచున్నది. 8

కుర్యాద్ధి ప్రత్యహం యోగం ఏతావదితి నిశ్చయః ।
నిషిద్ధాచారతః పుంసో నివృత్తిర్యమ ఉచ్యతే ॥ 9

స్వాధ్యాయో నియమః ప్రోక్తః స్వస్తికాద్యాసనం విదుః ।
రేచకః పూరకశ్చాపి కుమ్భకశ్చేతి విశ్రుతః ॥ 10

ప్రాణాయామస్త్రిధా ప్రోక్తః ప్రత్యాహారః స కథ్యతే ।
చిత్తోపసంహృతిర్యా తు విషయేభ్యశ్చ యోగినః ॥ 11

ఆత్మన్యేవాత్ర మనసః స్థాపనం ధారణం స్మృతమ్ ।
తైలధారావదచ్ఛిన్నజ్ఞానసన్తానలక్షణమ్ ॥ 12

ధ్యానం స్యాదాత్మవిజ్ఞానం జ్ఞాతృజ్ఞేయభిదాత్మకమ్ ।
జ్ఞాతుర్జ్ఞేయస్య బుద్ధేశ్చ భేదజ్ఞానం యదా న హి ॥ 13

పరమానన్దజననే పరానన్దే చిదాత్మని ।
మనో యదా మహాయోగం సమాధిర్గీయతే తదా ॥ 14

ఏవమభ్యస్య మేధావీ పఞ్చకాలపరాయణః ।
తత్తత్కాలవిధానోక్తం ఆచారఞ్చ సమాచరేత్ ॥ 15

సాయఙ్కాలే ప్రతిదినం యోగం కుర్యాద్విచక్షణః ।
వివిక్తదేశే కీటాదిసర్వబాధావివర్జితే ॥ 16

మృద్వాసనే సుఖాసీనః స్వస్తికాద్యాసనే తథా ।
ఋజుకాయశిరోగ్రీవో నాసాగ్రన్యస్తలోచనః ॥ 17

ఇడయా వాయుమాకృష్య కుమ్భయేచ్చ శనైః శనైః ।
ఉద్బోధ్య కుణ్డలీం సుప్తాం సుషుమ్నాయాం ప్రవేశయేత్ ॥ 18







ప్రతిదినమును యోగము నాచరింపవలయును. ఇదియే పరమ పురుషార్థసాధనమని నమ్మియుండవలెను. శాస్త్రనిషిద్ధములగు నాచారములనుండి మరలుటయే యమమని చెప్పబడు చున్నది. 9

స్వాధ్యాయమునకే నియమమనిపేరు. స్వస్తికాదు లాసనములు. 10

ప్రాణాయామము రేచక పూరక కుంభకములని మూడు విధములు. యోగియగువాడు విషయములనుండి మనస్సును నిగ్రహించుకొనుటయే ప్రత్యాహారము. 11

మనస్సు నాత్మయందేనిలుపుటధారణము. తైలధారవలె తెంపులేని స్మృతి సంతానమే. 12

ధ్యానము. తెలుసుకొనువాడు తెలియదగినదియను బుద్ధి భేద జ్ఞానము నశించినదే ఆత్మవిజ్ఞానమందురు. ఎప్పుడాజ్ఞాతృ జ్ఞేయ భేదబుద్ధి నశించియుండునో, 13

అప్పుడు పరమానందమునొసంగు పరమానందస్వరూపుడగు చిదాత్మయందు మనస్సులగ్నమైయుండుటయును మహా యోగముగలుగును. దానినే సమాధియందురు. 14

జ్ఞాని యిట్లన్నియు నెఱింగి యలవరుచుకొని పంచకాల పరాయణుడై యాయా కాలములయందు చెప్పినట్లుగా నాచారముల నాచరించవలెను. 15

ప్రతిదినము సాయంకాలమున జనసంచారములేనిప్రదేశము న పురుగులు చీమలు మొదలగు పురుగులవలన బాధకలుగని స్థలమున 16

మృదువగు నాసనమున స్వస్తికాద్యాసనముతో కూర్చుండి శరీరమును మెడనుసరియగు నిడివిలోనుంచి ముక్కుకొన ప్రదేశమున దృష్టినినిలిపి 17

ఇడానాడితో వాయువును పీల్చి కుంభకమున నుంచి మెల్లమెల్లగా నిద్రించుచున్న కుండలిని మేల్కొలిపి సుషుమ్నా నాడియందు ప్రవేశపెట్ట వలెను. 18

యదా తు యోగినో దేహే జిహాసా వర్తతే తదా ।
ఓమిత్యుచ్చారయేద్యోగీ వేఙ్కటేశమనుస్మరన్ ॥ 19

బ్రహ్మరన్ధ్రాద్వినిర్గచ్ఛన్ ప్రవిశేదర్చిరాకృతిమ్ ।
అర్చిరాదికమార్గేణ ప్రవిశ్య పరమం పదమ్ ॥ 20

సాయుజ్యం వేఙ్కటేశస్య లబ్ధ్వాఽనన్దీ భవేచ్చిరమ్ ।
యది స్యాత్ వేఙ్కటేశస్య కైఙ్కర్యే ధీర్బలీయసీ ॥ 21

తదా యోగం స్థిరః కుర్యాత్ ఉపదేశాద్గురోః స్వయమ్ ।
పూర్వోక్తేనైవ మార్గేణ యోగం కుర్యాద్విచక్షణః ॥ 22

**శ్రీభగవాన్ :-**

ఇడయా వాయుమాకృష్య సుషుమ్నాయాం ప్రవేశయేత్
అర్చిషా సహ కోష్ఠాగ్నేః ప్రవిశేద్ధృదయామ్బుజమ్ ॥ 23

తత్రస్థం కేశవం బుద్ధ్వా శఙ్ఖచక్రగదాధరమ్ ।
ఆజ్ఞాస్థానమతీత్యైవం భ్రూమధ్యం ప్రవిశేత్ సుధీః ॥ 24

నీవారశూకవత్సూక్ష్మం తత్ర పశ్యేచ్ఛ్రియఃపతిమ్ ।
సహస్రపత్రకమలమధ్యస్థం చన్ద్రమణ్డలమ్ ॥ 25

తత్ర పశ్యేద్రమాధీశం సురాధీశం సుధాత్మకమ్ ।
తత్సఙ్కల్పాచ్చన్ద్రబిమ్బాత్ స్రవత్పీయూషబిన్దునా ॥ 26

అన్తర్బహిస్తథా వ్యాప్తం స్వస్య దేహం విచిన్తయేత్ ।
సుషుమ్నాయాస్తథా మార్గాత్ అవరుహ్య శనైః శనైః ॥ 27

ప్రాణాదీన్ స్థాపయేద్వాయౌ తత్తత్స్థానేషు పూర్వవత్ ।
ఏవఞ్చ ప్రత్యహం కుర్వన్ సన్ధ్యామధ్యమరాత్రిషు ॥ 28







యోగికి దేహమును విడువ వలెనను కోరిక కలిగినపుడు శ్రీ వేంకటేశుని తలచుచు "ఓమ్" అని యుచ్చరించ వలెను. 19

అంత బ్రహ్మ రంధ్రమునుండి బయలు వెడలి యర్చిరాది మార్గమున ప్రవేశించి పరమపదమును 20

వేంకటేశుని సాయుజ్యమును పొంది చిరకాల మానందము ననుభవించును. శ్రీ వేంకటేశుని కైంకర్యమున బలీయమగు కోరిక యున్నచో 21

బుద్ధిమంతుడగువాడు గురూపదేశమును పొంది స్థిరబుద్ధికలిగి పూర్వోక్త మార్గముననే యోగము నాచరింప వలెను. 22

**శ్రీభగవానుడు :-**

ఇడానాడితో వాయువును పూరించి సుషుమ్నలో ప్రవేశపెట్ట వలెను. అప్పుడు జీవస్థానమగు హృదయద్వారమున వెలుంగు ప్రకాశముతో హృత్పద్మమును ప్రవేశించవలెను. 23

ఆ మనఃకమలమున శంఖచక్రగదా ధరుడైయున్న శ్రియఃపతిని తెలిసికొని యాజ్ఞాస్థానమునతిక్రమించి భ్రూమధ్యమున ప్రవేశించవలెను. 24

అచ్చట నీవారధాన్యముయొక్క కొనవలెనతిసూక్ష్మ స్వరూపు డగు శ్రియఃపతిని గాంచవలెను. సహస్ర దళములుగల కమల మధ్యమునందలి చంద్ర మండలమును 25

అచ్చట దేవతలకు స్వామియు అమృత స్వరూపుడగు శ్రియఃపతిని వీక్షింపవలెను. ఆతని సంకల్పమువలన చంద్రబింబము నుండి స్రవించు నమృతబిందువుచే 26

తన శరీరమునకు లోపల బయట వ్యాపించినట్లు చక్కగా భావించుకొని సుషుమ్నా మార్గమునుండి దిగి మెల్లమెల్లగా 27

యథాప్రకారముగా వాటివాటి స్థానముల యందు ప్రాణాదుల నుంచవలెను. సంధ్యాసమయములందు రాత్రి మధ్యభాగమున నిత్యము నిట్లొనర్చుచు. 28

వినా హస్తేన కుర్వీత వాయోర్ధారణమాత్మని ।
శారీరాదధికం వాయుం ద్వాదశాఙ్గులమానకమ్ ॥ 29

శరీరేణ సమం కుర్యాత్ న్యూనం వా వాయుమాత్మని ఇ
ఏవమభ్యాసయోగేన వజ్రకాయో భవేన్నరః
కాలమృత్యూ వినిర్జిత్య జీవేదాచన్ద్రతారకమ్ ॥ 30

## సనకసనన్దనతీర్థమాహాత్మ్యమ్

అస్య యోగస్య విఘ్నాశ్చేత్ భవన్తి బహవో భువి ।
అవిఘ్నయోగసిద్ధ్యర్థం వేఙ్కటాహ్వయభూధరే ॥ 31

అస్తి కిఞ్చిత్ సరః పుణ్యం నామ్నా సనకనన్దనమ్ ।
ఉత్తరే పాపనాశస్య క్రోశార్ధే సిద్ధసేవితే ॥ 32

అతిగోప్యం న తత్ కేఽపి జానన్తి మనుజా భువి ।
మార్గశీర్షే సితే పక్షే ద్వాదశ్యామరుణోదయే ॥ 33

స్వామిపుష్కరిణీతీర్థే స్నాత్వా నియతమానసః ।
త్రయోదశీం సమారభ్య స్నాయాత్ సనకనన్దనే ॥ 34

స్నాత్వా తు తత్ర విమలో వేఙ్కటాద్రిపతేః పునః ।
శ్రీమదష్టాక్షరం మన్త్రం జపేదయుతమన్వహమ్ ।
పశ్చాత్ సమభ్యసేద్యోగం తతః సిద్ధో భవిష్యతి ॥ 35

## కాయరసాయనతీర్థమాహాత్మ్యమ్

రహస్యం తత్సమీపేఽస్తి తీర్థం కాయరసాయనమ్
తస్య పానాత్తు దేహోఽపి శుద్ధో భవతి తత్క్షణాత్ ॥ 36







చేతిలో(ముక్కును) తాకకుండగనే వాయువును తనలో ధరించు కొనవలెను. శరీరముకంటె యెక్కువగా (పండ్రెండు అంగుళ ముల కొలత) నున్న గాలిని గాని అనగా శరీర మానము వంటి పన్నెండంగుళముల దూరమున నున్న గాలిని పీల్చికుంభించ వలెను.)

శరీరమును సరిగా ఉంచవలెను. వాయువును కొంచెము కొంచెముగా నిరోధించుచు అభ్యసించిన మనుష్యుడు వజ్రమువలె 29

బలిష్ఠమైన శరీరము కలవాడగును. ముసలితనమును మృత్యువును జయించి చిరకాలము జీవించును. 30

## సనకసనన్దన తీర్థమాహాత్మ్యమ్

ఈ యోగమాచరించుటకు భూలోకమున ననేక విఘ్నములు కలుగును. అట్టి విఘ్నములు కలుగకుండుటకు శ్రీవేంకటా చలమున 31

పాపనాశనికి క్రోశార్ధ (మూడుమైళ్ళ) దూరమున నుత్తరము వైపున సిద్ధులచే సేవింపబడుచున్న సనకసనన్దనమను పుణ్య సరస్సు గలదు. 32

మిక్కిలి రహస్యమగు ఈతీర్థమును భూలోకమునందలి మనుష్యులెవరును నెఱుంగరు, మార్గశీర్షమాసమున శుక్లపక్షమున ద్వాదశిరోజున నరుణోదయమున 32

మనోనిగ్రహముకలిగి స్వామిపుష్కరిణీతీర్థమున స్నానమాచ రించి త్రయోదశిని ప్రారంభించి సనకసనందనతీర్థమున స్నాన మాచరింపవలెను. 34

స్నానమాచరించిన పిదప శుచియై వేంకటాచలపతియొక్క యష్టాక్షరిని ప్రతిదినము పదివేలమారులు జపించవలెను. అనంతరము యోగము నభ్యసించిన సిద్ధుడగును. 35

## కాయరసాయన తీర్థమాహాత్మ్యమ్

సనకసనందన తీర్థసమీపముననే రహస్యముగా కాయరసాయన తీర్థము కలదు. ఆ నీటినిత్రాగుట వలన శరీరము కూడ వెంటనే పవిత్రమగును. 36

యత్కిఞ్చిత్ పాణ్డుపత్రన్తు పరీక్షార్థం వినిక్షిపేత్ ।
తస్మింస్తీర్థే క్షణాదేవ శ్యామం భవతి శోభనమ్ ॥ 37

శిలయా పిహితం తత్తు యోగిభిః సనకాదిభిః ।
మహాత్మనాం పుణ్యవతాం దర్శనం హి దదాతి తత్ ॥ 38

యేన కేన ప్రకారేణ కృత్వా దేహం దృఢం బుధః ।
కైఙ్కర్యమేవ కుర్వీత వేఙ్కటేశస్య సర్వదా ॥ 39

స్వరూపమాత్మనో యస్మాత్ కైఙ్కర్యం శేషిణో హరేః ।
కైఙ్కర్యహీనః పురుషః స్వామిద్రోహీ న సంశయః ॥ 40

తస్మాదేవ తు కుర్వీత నిత్యం నైమిత్తికం బుధః ।
అన్యచ్చ ప్రీతికర్మాఽపి యత్తు శాస్త్రైరనిన్దితమ్ ॥ 41

ఇత్యుక్తం ప్రాక్ వరాహేణ ధరణ్యై వేఙ్కటాచలే ।
శరీరధారణం భోగో జ్ఞానం సామర్థ్యమేవ చ ॥ 42

క్షేత్రం గృహం ధనం ధాన్యం యచ్చాన్యదుపకల్పితమ్ ।
సర్వం వేఙ్కటనాథస్య కుర్యాత్ స్వాధీనమఞ్జసా ॥ 43

వినశ్వరమిదం సర్వం జగత్ పశ్యేద్ధి బుద్ధిమాన్ ।
నిరయే పాపకారీ తు పతత్యేవ న సంశయః ॥ 44

పుణ్యకృత్ సుఖమాప్నోతి ధ్రువమిత్యేవ బుద్ధిమాన్
చిన్తయేత్సతతం యోగీ చిత్తే వేఙ్కటనాయకమ్ ॥ 45

ధర్మశాస్త్రం సదా పశ్యేత్ గురుశుశ్రూషణే రతః ।
గృహస్థః స్వేషు దారేషు రమేత్ యోగీ జితేన్ద్రియః ॥ 46







ఏదైనను పాలిపోయిన యాకును పరీక్షకై యాతీర్థమున నుంచిన తక్షణమేయది పచ్చనగును. 37

సనకాది యోగీంద్రులా రహస్య తీర్థమును రాతిలో కప్పివైచిరి. పుణ్యాత్ములగు మహానుభావులకే యానది దర్శనమిచ్చును. 38

ఏవిధముగానైనను సరియే మనుజుడు తన శరీరమును ధృఢముగా నుంచుకొని యెల్లప్పుడు వేంకటేశుని కైంకర్యమును చేయవలెను. 39

శేషియగు భగవంతునకు కైంకర్య మొనరించుటయే ఆత్మకు స్వరూపముగాన కైంకర్య మొనరింపని పురుషుడు నిక్కముగా స్వామిద్రోహియే యగును. 40

జ్ఞానియగువాడు నిత్యనైమిత్తికములను శాస్త్రనిషిద్ధముగాని ఇతర భగవత్ప్రీతికరకృత్యముల నాచరించు చుండవలెను. 41

ఇట్లు శ్రీవేంకటాచలమున వరాహరూపియగు శ్రీమన్నారాయ ణునిచే భూదేవికి చెప్పబడినది. శరీరధారణము, భోగము, జ్ఞానము, సామర్థ్యము 42

క్షేత్రము, గృహము, ధనము, ధాన్యము మొదలగు సర్వమును వెంటనే శ్రీనివాసునియధీనము చేయవలెను. 43

బుద్ధిమంతుడీ ప్రపంచమంతయు నశించునదని తెలిసికొనవలెను. పాపకర్మల నాచరించువాడు నరకమునపడి యాతనల ననుభవించుట తప్పదు. 44

పుణ్యకర్మల నాచరించువాడు తప్పక సుఖమును పొందునని యెఱింగి యోగియై తన మనస్సులో శ్రీనివాసు నెల్లపుడు ధ్యానించు చుండవలెను. 45

గురుశుశ్రూషయందాసక్తి కలిగి ధర్మశాస్త్రముల చదువుచుండ వలెను. యోగాభ్యాసపరుడగు గృహస్థు తనభార్యయందు జితేంద్రియుడై రమించవలెను. 46

సాధూనేవ సదా యోగీ పృచ్ఛేద్వై హితమాత్మనః ।
విచారయేచ్చ వేదార్థాన్ సదా వేదాన్తమభ్యసేత్ ॥ 47

బహునేహ కిముక్తేన విహితం నైవ సన్త్యజేత్ ।
నిషిద్ధం నానుతిష్ఠేద్ధి సారోఽయం ధర్మసంగ్రహః ॥ 48

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యేఽష్టాఙ్గ యోగ స్వరూపాదివర్ణనం నామ షష్టితమోఽధ్యాయః

# అథ ఏకషష్టితమోఽధ్యాయః

## శ్రీవేఙ్కటేశాష్టోత్తరశతనామావళిః

మునయః :-
'సూత సర్వార్థత త్త్వజ్ఞ సర్వవేదాన్తపారగ!
యేన చాఽఽరాధితః సద్యః శ్రీమద్వేఙ్కటనాయకః ॥ 1

భవత్యభీష్టసర్వార్థప్రదః తద్బ్రూహి నో మునే!'
ఇతి పృష్టస్తదా సూతో ధ్యాత్వా స్వాత్మని తత్క్షణాత్
ఉవాచ మునిశార్దూలాన్ శ్రూయతామితి వై మునిః ॥ 2

శ్రీసూతః :-
అస్తి కిఞ్చిన్మహద్గోప్యం భగవత్ప్రీతికారకమ్ ।
పురా శేషేణ కథితం కపిలాయ మహాత్మనే ॥ 3

నామ్నామష్టశతం పుణ్యం పవిత్రం పాపనాశనమ్ ।
ఆదాయ హేమపద్మాని స్వర్ణదీసమ్భవాని చ ॥ 4

బ్రహ్మా తు పూర్వమభ్యర్చ్య శ్రీమద్వేఙ్కటనాయకమ్ ।
అష్టోత్తరశతైర్దివ్యైః నామభిః మునిపూజితైః ॥ 5







సజ్జనులనే తన హితమునెల్లపుడు నడుగుచుండవలెను. వేదార్థ ములను విచారించుచునెల్లపుడు వేదాంతమునభ్యసించ వలెను. 47

పెక్కుమాటలేల ? తనకు విధింపబడిన ధర్మములను విడువ రాదు. నిషిద్ధ ధర్మముల నాచరింపరాదు. ఇదియే ధర్మసారము. 48

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున అష్టాంగయోగ స్వరూపాదివర్ణనమను అరువదియవ అధ్యాయము.

# అరువది యొకటవ అధ్యాయము

## శ్రీవేంకటేశ అష్టోత్తర శతనామావళి

మునులు:-
మునులు సూతునితో ''సర్వార్థతత్త్వజ్ఞా! సర్వ వేదాంతపారగా! శ్రీశ్రీనివాసుడేవిధముగా నారాధింపబడి వెంటనే 1

ఓ మునివర్యా! నీకు ఇష్టమైన అన్ని పురుషార్థములను ఇచ్చుదానినిగూర్చి వివరించుము అని అనగా, ఆసూతమహాముని మనసులో ధ్యానించి మునులను గూర్చి ఈవిధముగా చెప్పసాగెను.

పూర్వము శేషుడు మహాత్ముడగు కపిలమహర్షికి తెలిపిన భగవత్ప్రీతికరమగు మహా రహస్యము కలదు. 3

ఆ రహస్యమెద్దియనిన పుణ్యము, పవిత్రము, పాపనాశనకర మగు శ్రీశ్రీనివాసునియష్టోత్తర శతనామములతో స్వర్ణదీసంభవ ములగు బంగారు పద్మములనుగొని 4

పూర్వము బ్రహ్మ, శ్రీ వేంకటాచలపతిని మునులచే పూజింప బడు అష్టోత్తర శతదివ్యనామములతో నర్చించి 5

స్వాభీష్టం లబ్ధవాన్ బ్రహ్మా సర్వలోకపితామహః ।
భవద్భిరపి పద్మైశ్చ సమర్చ్యః తైశ్చ నామభిః ॥ 6

తేషాం శేషనగాధీశమానసోల్లాసకారిణామ్ ।
నామ్నామష్టశతం వక్ష్యే వేఙ్కటాద్రినివాసినః ॥ 7

ఆయురారోగ్యదం పుంసాం ధనధాన్యసుఖప్రదమ్ ।
జ్ఞానప్రదం విశేషేణ మహదైశ్వర్యకారకమ్ ॥ 8

అర్చయేత్ నామభిర్దివ్యైః వేఙ్కటేశపదాఙ్కితైః ।
నామ్నామష్టశతస్యాస్య ఋషిర్బ్రహ్మా ప్రకీర్తితః ॥ 9

ఛన్దోఽనుష్టుప్ తథా దేవో వేఙ్కటేశ ఉదాహృతః ।
నీలగోక్షీరసమ్భూతో బీజమిత్యుచ్యతే బుధైః ॥ 10

శ్రీనివాసస్తథా శక్తిః హృదయం వేఙ్కటాధిపః ।
వినియోగస్తదాఽభీష్టసిద్ధ్యర్థేచ నిగద్యతే ॥ 11

## నామావళిస్తోత్రమ్

ఓం నమో వేఙ్కటేశాయ శేషాద్రినిలయాయ చ
వృషదృగ్గోచరాయాథ విష్ణవే సతతం నమః ॥ 12

మేరుపుత్రగిరీశాయ సరస్స్వామితటీజూషే
కుమారాకల్పసేవ్యాయ వజ్రిదృగ్విషయాయ చ ॥ 13

సువర్చలాసుతన్యస్తసైనాపత్యభరాయ చ
రామాయ పద్మనాభాయ సదా వాయుస్తుతాయ చ ॥ 14

త్యక్తవైకుణ్ఠలోకాయ గిరికుఙ్జవిహారిణే
హరిచన్దనగోత్రేన్ద్రస్వామినే సతతం నమః ॥ 15







తనయభీష్టమును బడసెను. కావున మీరును ఆ పద్మములతో నా నామములతో శ్రీనివాసునర్చింపుడు. 6

శ్రీ శేషశైలవాసుడగు శ్రీనివాసుని మనస్సునలరింపజేయు అష్టోత్తర శతనామములను వక్కాణించెదను. 7

ఈ అష్టోత్తరశతనామావళి మనుజులకు ఆయురారోగ్యముల నిచ్చును ధనధాన్యసుఖములనిచ్చును. జ్ఞానమునిచ్చును. మహదైశ్వర్యముల నిచ్చును. 8

శ్రీ వేంకటేశుని పదచిహ్నితములగు దివ్యనామములతో శ్రీశ్రీనివాసునారాధించ వలెను. ఈ అష్టోత్తరశతనామమునకు బ్రహ్మా ఋషి 9

అనుష్టుప్ చందము, పరమాత్మ వేంకటేశుడు, నీలగోక్షీర సంభూతుడగు శ్రీనివాసుడు బీజము. 10

శ్రీనివాసుడేశక్తి, వేంకటాచలపతి హృదయము. అభీష్టములను పొందుటలో వినియోగము అని చెప్పబడుచున్నది. 11

## నామావళిస్తోత్రము

ఓం వేంకటేశాయ నమః, ఓం శేషాద్రినిలయాయ నమః, ఓం వృషదృగ్గోచరాయ నమః, ఓం విష్ణవే నమః 12

ఓం మేరుపుత్రానమః, ఓం సరఃస్వామితటీజుషే నమః, ఓం కుమారాకల్ప సేవ్యాయ నమః, ఓం వజ్రిదృగ్విషయాయ నమః, 13

ఓం సువర్చలా సుతన్యస్తసైనాపత్యభరాయ నమః, ఓం రామాయ నమః, ఓం పద్మనాభాయ నమః, ఓం సదావాయుస్తుతాయ నమః, 14

ఓం త్యక్తవైకుంఠలోకాయ నమః, ఓం గిరికుంజ విహారిణే నమః, ఓం హరిచందన గోత్రేంద్రస్వామినే నమః, 15

శఙ్ఖరాజన్యనేత్రాబ్జవిషయాయ నమో నమః ।
వసూపరిచరత్రాత్రే కృష్ణాయ సతతం నమః ॥ 16

అబ్ధికన్యాపరిష్వక్తవక్షసే వేఙ్కటాయ చ ।
సనకాది మహాయోగిపూజితాయ నమో నమః ॥ 17

దేవజిత్ప్రముఖానన్తదైత్యసఙ్ఘప్రణాశినే
శ్వేతద్వీపవసన్ముక్తపూజితాఙ్ఘ్రియుగాయ చ ॥ 18

శేషపర్వతరూపత్వప్రకాశనపరాయ చ
సానుస్థాపితతార్క్ష్యాయ తార్క్ష్యాచలనివాసినే ॥ 19

మాయాగూఢవిమానాయ గరుడస్కన్ధవాసినే ।
అనన్తశిరసే నిత్యం అనన్తాక్షాయ తే నమః ॥ 20

అనన్తచరణాయాథ శ్రీశైలనిలయాయ చ ।
దామోదరాయ తే నిత్యం నీలమేఘనిభాయ చ ॥ 21

బ్రహ్మాదిదేవదుర్దర్శవిశ్వరూపాయ తే నమః ।
వైకుణ్ఠాగతసద్ధేమవిమానాన్తర్గతాయ చ ॥ 22

అగస్త్యాభ్యర్థితాశేషజనదృగ్గోచరాయ చ ।
వాసుదేవాయ హరయే తీర్థపఞ్చకవాసినే ॥ 23

వామదేవప్రియాయాథ జనకేష్టప్రదాయ చ ।
మార్కణ్డేయమహాతీర్థజాతపుణ్యప్రదాయ చ ॥ 24

వాక్పతిబ్రహ్మదాత్రే చ చన్ద్రలావణ్యదాయినే
నారాయణనగేశాయ బ్రహ్మక్లప్తోత్సవాయ చ ॥ 25

శఙ్ఖచక్రవరానమ్రలసత్కరతలాయ చ
ద్రవన్మృగమదాసక్తవిగ్రహాయ నమో నమః ॥ 26







ఓం శంఖరాజన్యనేత్రాబ్జ విషయాయ నమః, ఓం వసూపరిచరత్రాత్రే నమః, ఓం కృష్ణాయ నమః, 16

ఓం అబ్ధికన్యాపరిష్వక్తవక్షసే నమః, ఓం వేంకటాయ నమః, ఓం సనకాది మహాయోగి పూజితాయ నమః, 17

ఓం దేవజిత్ప్రముఖానన్తదైత్యసంఘప్రణాశినే నమః, ఓం శ్వేతద్వీపవసన్ముక్త పూజితాంఘ్రియుగాయ నమః, 18

ఓం శేషపర్వతరూపత్వ ప్రకాశనపరాయ నమః, ఓం సానుస్థాపితతార్క్ష్యాయ నమః

ఓం తార్క్ష్యాచలనివాసినే నమః, 19

ఓం మాయాగూఢవిమానాయ నమః, ఓం గరుడస్కన్ధవాసినే నమః, ఓం అనంతశిరసే నమః, ఓం అనంతాక్షాయ నమః, 20

ఓం అనంతచరణాయ నమః, ఓం శ్రీశైలనిలయాయ నమః, ఓం దామోదరాయ నమః, ఓం నీలమేఘనిభాయ నమః, 21

ఓం బ్రహ్మాదిదేవదుర్దర్శ విశ్వరూపాయ నమః, ఓం వైకుంఠాగతసద్ధేమ విమానాంతర్గతాయ నమః, 22

ఓం అగస్త్యాభ్యర్థిత అశేషజనదృగ్గోచరాయ నమః, ఓం వాసుదేవాయ నమః, ఓం హరయే నమః, ఓం తీర్థపఞ్చకవాసినే నమః, 23

ఓం వాసుదేవ ప్రియాయ నమః, ఓం జనకేష్టప్రదాయ నమః, ఓం మార్కండేయ మహాతీర్థజాతపుణ్యప్రదాయ నమః, 24

ఓం వాక్పతిబ్రహ్మదాత్రే నమః, ఓం చంద్రలావణ్యదాయినే నమః, ఓం నారాయణనగేశాయ నమః, ఓం బ్రహ్మక్లప్తోత్సవాయ నమః, 25

ఓం శంఖచక్రవరానమ్రలసత్కరతలాయ నమః, ఓం ద్రవన్మృగమదాసక్తవిగ్రహాయ నమః, 26

కేశవాయ నమో నిత్యం నిత్యయౌవనమూర్తయే ।
అర్థితార్థప్రదాత్రే చ విశ్వతీర్థాఘహారిణే ॥ 27

తీర్థస్వామిసరస్స్నాతజనాభీష్టప్రదాయినే
కుమారధారికావాసస్కన్దాభీష్టప్రదాయ చ ॥ 28

జానుదఘ్నసముద్భూతపోత్రిణే కూర్మమూర్తయే
కిన్నరద్వన్ద్వశాపాన్తప్రదాత్రే విభవే నమః ॥ 29

వైఖానసమునిశ్రేష్ఠపూజితాయ నమో నమః
సింహాచలనివాసాయ శ్రీమన్నారాయణాయ చ ॥ 30

సద్భక్తనీలకణ్ఠార్చ్యనృసింహాయ నమో నమః
కుముదాక్షగణశ్రేష్ఠసైనాపత్యప్రదాయ చ ॥ 31

దుర్మేధఃప్రాణహర్త్రే చ శ్రీధరాయ నమో నమః
క్షత్రియాన్తకరామాయ మత్స్యరూపాయ తే నమః ॥ 32

పాణ్డవారిప్రహర్త్రే చ శ్రీకరాయ నమో నమః ।
ఉపత్యకాప్రదేశస్థ శఙ్కరధ్యాతమూర్తయే ॥ 33

రుక్మాబ్జసరసీకూలలక్ష్మీకృతతపస్వినే ।
లసల్లక్ష్మీకరామ్భోజదత్తకల్హారకస్రజే ॥ 34

సాలగ్రామనివాసాయ శుకదృగ్గోచరాయ చ ।
నారాయణార్థితాశేషజనదృగ్విషయాయ చ ॥ 35

మృగయారసికాయాథ వృషభాసురహారిణే ।
అఞ్జనాగోత్రపతయే వృషభాచలవాసినే ॥ 36

అఞ్జనాసుతదాత్రే చ మాధవీయాఘహారిణే ।
ప్రియఙ్గుప్రియభక్షాయ శ్వేతకోలవరాయ చ ॥ 37







ఓం కేశవాయ నమః, ఓం నిత్యాయ నమః, ఓం నిత్యయౌవనమూర్తయే నమః, ఓం అర్థితార్థ ప్రదాత్రే నమః, ఓం విశ్వతీర్థాఘహారిణే నమః, 27

ఓం తీర్థస్వామిసరస్స్నాతజనాభీష్ట ప్రదాయినే నమః, ఓం కుమారధారికావాస స్కంధాభీష్టప్రదాయకాయ నమః, 28

ఓం జానుదఘ్ననముద్భూతపోత్రిణే నమః, ఓం కూర్మమూర్తయే నమః, ఓం కిన్నరద్వంద్వశాపాన్త ప్రదాత్రే నమః, ఓం విభవే నమః, 29

ఓం వైఖానసమునిశ్రేష్ఠపూజితాయ నమః, ఓం సింహాచలనివాసాయ నమః, ఓం శ్రీమన్నారాయణాయ నమః, 30

ఓం సద్భక్తనీలకంఠార్చ్య నృసింహాయ నమః, ఓం కుముదాక్షగణశ్రేష్ఠసైనాపత్య ప్రదాయకాయ నమః, 31

ఓం దుర్మేధఃప్రాణహర్త్రే నమః, ఓం శ్రీధరాయ నమః, ఓం క్షత్రియాంతకాయ నమః, ఓం రామాయ నమః, ఓం మత్స్యరూపాయ నమః, 32

ఓం పాండవారిప్రహర్త్రే నమః, ఓం శ్రీకరాయనమః, ఓం ఉపత్యకాప్రదేశస్థశంకరధ్యాతమూర్తయే నమః, 33

ఓం రుక్మాబ్జసరసీకూల లక్ష్మీకృతతపస్వినే నమః, ఓం లసల్లక్ష్మీకరాంభోజదత్త కల్హారకస్రజే నమః, 34

ఓం సాలగ్రామనివాసాయ నమః, ఓం శుకదృగ్గోచరాయ నమః, ఓం నారాయణార్థితాశేషజనదృగ్విషయాయ నమః, 35

ఓం మృగయారసికాయ నమః, ఓం వృషభాసురహారిణే నమః, ఓం అఞ్జనాగోత్రపతయే నమః, ఓం వృషభాచలవాసినే నమః, 36

ఓం అంజనాసుతదాత్రే నమః, ఓం మాధవీయాఘహారిణే నమః, ఓం ప్రియంగు ప్రియభక్షాయ నమః, ఓం శ్వేతకోలవరాయ నమః, 37

నీలధేనుపయోధారాసేకదేహోద్భవాయ చ ।
శఙ్కరప్రియమిత్రాయ చోళపుత్రప్రియాయ చ ॥ 38

సుధర్మిణీసుచైతన్యప్రదాత్రే మధుఘాతినే ।
కృష్ణాఖ్యవిప్రవేదాన్తదేశికత్వప్రదాయ చ ॥ 39

వరాహాచలనాథాయ బలభద్రాయ తే నమః ।
త్రివిక్రమాయ మహతే హృషీకేశాయ తే నమః ॥ 40

అచ్యుతాయ నమో నిత్యం నీలాద్రినిలయాయ చ ।
నమః క్షీరాబ్ధినాథాయ వైకుణ్ఠాచలవాసినే ॥ 41

ముకున్దాయ నమో నిత్యం అనన్తాయ నమో నమః ।
విరిఞ్చాభ్యర్థితాఽనీతసౌమ్యరూపాయ తే నమః ॥ 42

సువర్ణముఖరీస్నాతమనుజాభీష్టదాయినే ।
హలాయుధజగత్తీర్థసమస్తఫలదాయినే ।
గోవిన్దాయ నమో నిత్యం శ్రీనివాసాయ తే నమః ॥ 43

అష్టోత్తరశతం నామ్నాం చతుర్థ్యా నమసాఽన్వితమ్
యః పఠేచ్ఛృణుయాన్నిత్యం శ్రద్ధాభక్తిసమన్వితః ॥ 44

తస్య శ్రీవేఙ్కటేశస్తు ప్రసన్నో భవతి ధ్రువమ్ ।
అర్చనాయాం విశేషేణ గ్రాహ్యమష్టోత్తరం శతమ్ ॥ 45

వేఙ్కటేశాభిధేయైర్యో వేఙ్కటాద్రినివాసినమ్ ।
అర్చయేన్నామభిస్తస్య ఫలం ముక్తిః న సంశయః ॥ 46

గోపనీయమిదం స్తోత్రం సర్వేషాం న ప్రకాశయేత్ ।
శ్రద్ధాభక్తియుజామేవ దాపయేత్ నామసఙ్గ్రహమ్ ॥ 47





ఓం నీలధేనుపయోధరాసేకదేహోద్భవాయ నమః, ఓం శంకరప్రియమిత్రాయ నమః, ఓం చోళపుత్రప్రియాయాయ నమః, 38

ఓం సుధర్మిణీసుచైతన్య ప్రదాత్రే నమః, ఓం మధుఘాతినే నమః, ఓం కృష్ణాఖ్యవిప్రవేదాన్తదేశికత్వప్రదాయ నమః, 39

ఓం వరాహాచలనాథాయ నమః, ఓం బలభద్రాయ నమః, ఓం త్రివిక్రమాయ నమః, ఓం మహతే నమః, ఓం హృషీకేశాయ నమః, 40

ఓం అచ్యుతాయ నమః, ఓం నీలాద్రినిలయాయ నమః, ఓం క్షీరాబ్ధినాథాయ నమః, 41

ఓం ముకుందాయ నమః, ఓం అనంతాయ నమః, ఓం విరించాభ్యర్థితానీత సౌమ్యరూపాయ నమః, 42

ఓం సువర్ణముఖరీస్నాతమనుజాభీష్టదాయినే నమః, ఓం హలాయుధ జగత్తీర్థసమస్తఫలదాయినే నమః, ఓం గోవిందాయ నమః, ఓం శ్రీనివాసాయ నమః, 43

నామమునకు చివర చతుర్థి విభక్తితోనునమః పదముతోను కూడిన ఈ అష్టోత్తరశత నామములను శ్రద్ధాభక్తులతో నిత్యము చదివినవారు వినిన వారలకు 44

శ్రీ శ్రీనివాసుడు తప్పక ప్రసన్నుడగును. అర్చనకష్టోత్తర శతనామావళి ప్రధానమైనది. 45

శ్రీ వేంకటేశాష్టోత్తర శతముతో శ్రీనివాసునర్చించు వారికి మోక్షము కలుగుననుటలో సందియములేదు. 46

ఈ స్తోత్రము మిక్కిలి రహస్యముగా నుంచ తగినది. అందరకు ప్రకాశింప జేయరానిది. శ్రద్ధాభక్తులు కలవారికే యుపదేశించ వలెను. 47

ఇతి శేషేణ కథితం కపిలాయ మహాత్మనే ।
కపిలాఖ్యమహాయోగిసకాశాత్తు మయా శ్రుతమ్ ।
తదుక్తం భవతామద్య సద్యః ప్రీతికరం హరేః ॥ 48

ఇతి శ్రీవారాహపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీవేఙ్కటేశాష్టోత్తరశతనామావళీకీర్తనం నామ ఏకషష్టితమోఽధ్యాయః

# అథ ద్విషష్టితమోఽధ్యాయః

## మహర్షీణాం శ్రీవేఙ్కటేశసేవార్థం శ్రీవేఙ్కటాచలాగమనమ్

శ్రీ సూతః :-
'బ్రూత యూయం పునః శ్రోతుం కిమిచ్ఛథ తపోధనాః ।
వక్ష్యామి తదశేషఞ్చ నాత్ర కార్యా విచారణా' ।
ఇత్యుక్తా మునయః సర్వే ప్రోచురేవమిదం వచః ॥ 1

మునయః :-
'భగవన్ భగవద్భక్తిక్షీరసాగరచన్ద్రమాః !
వేఙ్కటేశస్య మాహాత్మ్యం ఉక్తం సూత త్వయాఽనఘ ॥ 2

విచిత్రం తస్య చారిత్రం ఔదార్యం నిస్తులం తథా ।
రహస్యాని చ నామాని సమ్యగస్మాభిరేవ హి ॥ 3

శ్రోత్రాభ్యాం పీతమేతత్తు వేఙ్కటేశకథాఽమృతమ్ ।
తస్మాచ్చక్షుర్ద్వయస్యాపి పిపాసా తు గరీయసీ ॥ 4

అస్మాంస్త్వమనుజానీహి సేవార్థం వేఙ్కటేశితుః !
రహస్యాని చ నామాని శేషాద్రేశ్చ తదీశితుః ॥ 5







అని యిట్లు మహాత్ముడగు కపిలునకు శేషుడు చెప్పెను. కపిలమహాముని నుండి నేను వింటిని. ఇది భగవత్ప్రీతికర మని మీకు తెలిపితిని. 48

ఇదిశ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
శ్రీవేంకటేశ్వర అష్టోత్తరశతనామావళీకీర్తనమను
అరువది యొకటవ అధ్యాయము.

# అరువదిరెండవ అధ్యాయము

## మహర్షులు శ్రీ వేంకటేశుని సేవించుటకై శ్రీవేంకటాచలమునకు వచ్చుట

శ్రీ సూతుడు:-
సూతుడు శౌనకాది మునులతో – తపోధనులారా ! మీరింకను ఏమి వినదలచుచుంటిరో అంతయు చెప్పెదను. సందేహింప వలదని అడుగగా 1

మునులు:-

భగవద్భక్తియనెడు క్షీరసాగరమున నుద్భవించిన చంద్రుని వంటివాడా! పాపదూరా! సూతా! నీవు మాకు శ్రీవేంకటేశ్వర మాహాత్మ్యమును తెలిపితివి. 2

ఆతని చరిత్రము విచిత్రమైనది. ఉదారమైనది. సాటిలేనిది. రహస్యములగు అష్టోత్తర నామమును 3

శ్రీవేంకటేశ కథామృతమును వీనులారా మాచే వినబడినది. మాకిపుడు కండ్లకుకనులారగాంచవలెనను నాశమిక్కుటమగు చున్నది. 4

కావున నీవు మమ్ములను శ్రీనివాసుని సేవకేగుట కనుజ్ఞ నొసంగుము. రహస్యములగు అష్టోత్తరనామములను, శేషాద్రి యొక్కయు శేషాద్రి నివాసుని యొక్కయు. 5

స్వామిపుష్కరిణీతీర్థమాహాత్మ్యఞ్చ ప్రకాశితమ్
అత్యద్భుతం హరేర్దివ్యం కలౌ మాహాత్మ్యమేవ తు ॥ 6

శ్రుతఞ్చ మునిశార్దూల! సమ్యగస్మాభిరేవ హి ।
శ్రోత్రాభ్యాం సమ్యగాపీతం వేఙ్కటేశకథాఽమృతమ్ ॥ 7

ఇత్యుక్తస్తు తతః సూతః ప్రోవాచ మునిపుఙ్గవాన్ ।
'గచ్ఛధ్వం మునయో యూయం శనైః శ్రీవేఙ్కటాచలమ్ ॥ 8

తత్ర గత్వా గిరిం పుణ్యం కృత్వా చాపి ప్రదక్షిణమ్ ।
స్నాత్వా పర్యన్తతీర్థేషు నత్వా పర్యన్తగాన్ సురాన్ ॥ 9

ఆరుహ్య రత్నసానుం తం శుకకోకిలమఞ్జులమ్ ।
స్వామిపుష్కరిణీం పద్మవనవాతేన రఞ్జితామ్ ॥ 10

ప్రాప్య స్నాత్వా చ తత్తీర్థే ప్రదక్షిణవిధానతః ।
పరిసృత్య విమానఞ్చ దర్శనాత్ పాపనాశనమ్ ॥ 11

హృదయానన్దజననం పులకోద్గమకారకమ్
ప్రవిశ్య భూవరాహఞ్చ నత్వా శ్రీవేఙ్కటాధిపమ్ ॥ 12

శ్రీభూమిభ్యాం ముదా యుక్తం శఙ్ఖచక్రవరాయుధే ।
దధానం పుణ్డరీకాక్షం స్మయమానముఖామ్బుజమ్ ॥ 13

దయాఽమృతతరఙ్గాబ్ధిమన్దస్మితమనోహరమ్ ।
సమ్యగ్దృష్ట్వా చ నత్వా చ స్తుత్వా నామభిరేవ చ ॥ 14

అర్చయిత్వా చ కమలైః లబ్ధ్వాఽభీష్టఞ్చ దుర్లభమ్ ।
కృతకృత్యా వివర్తధ్వం ఇత్యుక్తా మునయస్తథా ॥ 15







స్వామిపుష్కరిణీ తీర్థము యొక్కయు, మాహాత్మ్యమును తెలుసుకొంటిమి. కలియుగమున స్వామిమాహాత్మ్యమత్య ద్భుతము. 6

మునిశ్రేష్ఠా! మీరు చెప్పినదంతా శ్రద్ధగా వింటిమి. శ్రీవేంకటేశుని కథామృతము కర్ణపేయముగా నున్నది. 7

అని నుడువగా సూతుడు "మునులారా! మీరు మెల్లగా శ్రీ వేంకటాచలమున కేగుడు. 8

అచ్చటకేగి చక్కగా గిరికి ప్రదక్షిణమాచరించి చుట్టు ప్రక్కల నున్న తీర్థములలో స్నానమాచరించి దగ్గరనున్న దేవతలకు నమస్కరించి 9

శుక కోకిలరవములచే రమ్యమగు నా పర్వతము నధిరోహించి, పద్మవనమునందలివాయువుచే హృద్యమగు స్వామిపుష్కరిణికి 10

వెళ్ళి స్నానమాచరించి దాని యొద్దుననున్నట్టియు, చూచినంతనే పాపములను బోగొట్టునట్టియు. 11

హృదయానంద కరమును, సర్వాంగములను పులకరింప జేయు, విమానమునకు ప్రదక్షణమాచరించి భూవరాహ మును నమస్కరించి 12

శ్రీభూదేవులతోనానందముగా నున్నట్టియు, శంఖచక్ర ధారియు, పుండరీక విశాలనేత్రుడును, మందస్మితవదనార విందశోభితుండును. 13

తరంగించుచున్న దయకు సముద్రుడును, చిరునగవుతో హృదయములనాకర్షించు శ్రీనివాసుని చక్కగా దర్శించి నమస్కరించి అష్టోత్తరశతనామములతో స్తుతించి 14

కమలములచేనర్చించి దుర్లభములగు కామితములను బడసి కృతకృత్యులై మరలిరండ"ని పలుక, మునులుగూడ 15

ఆమన్త్ర్య సూతం తే సర్వే ప్రహృష్టాశ్చ ప్రతస్థిరే ।
భరద్వాజః కౌశికశ్చ జాబాలిరథ కాశ్యపః ॥ 16

క్రతుర్దక్షః పులస్త్యశ్చ గౌతమః పులహస్తథా ।
ఆఙ్గీరసో దేవలశ్చ దేవదర్శనఏవ చ ॥ 17

కౌత్సః కణ్వో మృకణ్డుశ్చ శతానన్దో మహామునిః ।
మైత్రేయప్రముఖాస్తత్ర సఙ్గతా యే తపోధనాః ॥ 18

ఘుష్యన్తః సఙ్ఘశశ్చోచ్చైః గోవిన్దేతి పునః పునః ।
తీర్త్వా భాగీరథీం పశ్చాత్ గౌతమీం కృష్ణవేణికామ్ ॥ 19

తత్ర తత్ర మహానద్యాం స్నాత్వా స్నాత్వా తపోధనాః ।
వేఙ్కటాద్రిం సమాగత్య తప్తజామ్బూనదాత్మకమ్ ॥ 20

సర్వతీర్థమయం పుణ్యం సర్వసిద్ధనిషేవితమ్ ।
మదమఞ్జులమాయూరకేకాస్వనమనోహరమ్ ॥ 21

దివ్యనిర్ఝరసమ్పూర్ణం ఫలపుష్పద్రుమైర్యుతమ్ ।
అనతిక్రమ్య సూతోక్తసేవాక్రమమిమే బుధాః ॥ 22

చక్రుః శ్రీవేఙ్కటేశస్య సేవాం పరమపావనీమ్ ।
స్నానం మన్త్రైశ్చ కుర్వన్తో నిర్ఝరేషు సరస్సు చ ॥ 23

పశ్యన్తస్తాని రమ్యాణి సానూని మణిమన్తి చ ।
శృణ్వన్తః శ్రోత్రరమ్యాణి పక్షిణాం వచనాన్యపి ॥ 24

గాయన్తః సామగానాని పఠన్తః స్తుతిసఞ్చయమ్ ।
నృత్యన్తః సమ్భ్రమాత్ సర్వే క్ష్వేలన్తశ్చ తపోధనాః ॥ 25







సూతునియనుజ్ఞను బడసి సంతోషముతో బయలుదేరిరి, భరద్వాజుడు కౌశిక, జాబాలి, కాశ్యపుదు, 16

క్రతువు, దక్షుడు, పులసస్త్యుడు, గౌతముడు, పులహుడు, అంగీరసుడు, దేవలుడు, దేవదర్శనుడు. 17

కౌత్సుడు, కణ్వుడు, మృకందుడు మహామునియైన శతా నందుడు, మైత్రేయుడు మొదలగు వారునచ్చట చేరిన మునీంద్రులందరు 18

గుంపులు గుంపులుగా గోవిందా గోవిందా యని గట్టిగా కేకలువైచుచు గంగనుదాటి గోదావరి కృష్ణ నతిక్రమించి 19

ఆ తపోధనులు అచ్చటచ్చట మహానదులలో స్నానమాచ రించుచు మేలిమి బంగరు వర్ణము కలిగినట్టియు, 20

సర్వతీర్థమయమును, పుణ్యమును, సర్వసిద్ధ సేవితమును, మత్తుచే మనోహరముగ కూయుచున్న మయూరస్వనములచే మనోహరమును 21

దివ్యములగు సెలయేరులతో నిండియున్నట్టియు, పుష్పఫల భరితములగు వృక్షములచే నొప్పుచున్నట్టియు వేంకటాద్రిని సమీపించి సూతుడు తెలిపిన సేవాక్రమము నతిక్రమింపక 22

పరమ పావనమగు శ్రీ వేంకటేశుని దర్శనమును నేత్రపర్వముగా నొనర్చుకొని సెలయేరులలోను, సరస్సులలోను మంత్రములతో స్నానమాచరించిరి. 23

రమ్యములును మణిఖచితములగు పర్వత చరియలను గాంచుచు, శ్రవణానంద జనకములగు పక్షుల కలకూజితముల నాకర్ణించుచు 24

సామగానము నాచరించుచు స్తోత్రరత్నముల పఠించుచు సంభ్రమముతో నాడుచు, ఆనందపారవశ్యమున కేకలిడుచు 25

ఉత్పతన్తః పతన్తశ్చ హర్షావేశవశం గతాః ।
గిరిప్రదక్షిణం సమ్యక్ కుర్వన్తస్తే శనైః శనైః ॥ 26

స్నాత్వా కాపిలతీర్థే చ దృష్ట్వా నత్వా శివం గిరిమ్ ।
ఆరుహ్య మేరుశృఙ్గాభం సిద్ధగన్ధర్వసేవితమ్ ॥ 27

'అత్యద్భుతాత్ రత్నసానోః హేమాద్రేరద్భుతో గిరిః ।
అయం హ్యభూతపూర్వో హి శ్రీమద్వేఙ్కటభూధరః' ॥ 28

ఇతి బ్రువన్తస్తే సర్వే దదృశుర్దివ్యముత్తమమ్ ।
విమానం స్వామితీర్థే చ స్నాత్వా దేవం శ్రియఃపతిమ్ ॥ 29

కోటికన్దర్పలావణ్యం కిరీటమకుటోజ్జ్వలమ్ ।
ఉరస్స్థితశ్రియాఽఽక్రాన్తముక్తాదామోపశోభితమ్ ॥ 30

చతుర్భుజముదారాఙ్గం శఙ్ఖచక్రధరం పరమ్ ।
నీలమేఘనిభం శ్యామం పీతవాససమచ్యుతమ్ ॥ 31

శ్రీభూమిసహితం విష్ణుం పద్మార్చితపదామ్బుజమ్ ।
ప్రణేముః సహసా హృష్టాః హర్షోత్ఫుల్లవిలోచనాః ।
తుష్టువుర్వేదమన్త్రైశ్చ స్తోత్రైశ్చ శ్రుతిసమ్మతైః ॥ 32

## మహర్షికృతభగవత్స్తుతిః

మునయః :-
'యః పార్థివాని గణయేత్ రజాంసి సుబహూన్యపి ।
విష్ణోర్వీర్యాణి గణయేత్ నిశ్శేషం స పుమాన్ హరేః ॥ 33

త్రేధా చ నిదధే పాదాన్ భూమౌ విష్ణుస్త్రివిక్రమః ।
ధర్మాంశ్చ ధారయన్ యస్తు తస్మై తే విష్ణవే నమః ॥ 34







సంతోషాతి రేకమున పడుచు లేచుచు నొడలు తెలియ కుండిరి. వారు మెల్లమెల్లగా గిరిప్రదక్షిణము నాచరించిరి. 26

కపిల తీర్థమున స్నానమాచరించి శివునిదర్శించి నమస్కరించి మేరు పర్వతమును బోలినట్టియు, సిద్ధులచే గంధర్వులచే సేవితమైనట్టియు, 27

అత్యద్భుతమగు రత్న చరియలుగల మేరు పర్వతముకంటె నీ వేంకటాచలము పరమాశ్చర్యకరమైనది కదా! ఇట్టి దిదివరలో నెచ్చటను లేదని తిరుమలనుగూర్చి 28
పలుకుచు వారు దివ్యమును శ్రేష్ఠమునగు విమానమును తిలకించి స్వామి తీర్థమున స్నానమాచరించి 29

కోటి మన్మథుల సౌందర్యమును బోలినవాడును, కిరీటముచే ప్రకాశించువాడును, వక్షస్థలమునందలి లక్ష్మిచేనాక్రమింప బడిన ముత్యాలహారముచే ప్రకాశించువాడును, 30

చతుర్భుజములు కలవాడును, లావణ్యమయ ఉన్నత శరీరము కలవాడును, శంఖచక్రధరుడును, నీలమేఘమును బోలిన శ్యామవర్ణము గలవాడును, పీతాంబరమును ధరించిన వాడుచు, ఆశ్రితుల నెన్నడును విడువనివాడును. 31

అగు, శ్రీ భూసహితుడును, లక్ష్మిచే పూజింపబడిన పాదపద్మ ములు కలవాడునునగు శ్రియఃపతిని దర్శించి నమస్కరించి సంతసించి ఆనందముతో వికసించిన నేత్రములు కలవారై వేదమంత్రములతోను శాస్త్రోక్త స్తుతులతోను స్తుతించిరి. 32

పెక్కు భూరేణువులనైన లెక్కింప వచ్చును కాని శ్రీమన్నారాయణుని గుణములను మనుజుడు లెక్కింపజాలడు. 33

భూమిపై ధర్మస్థాపనకై త్రివిక్రమావతారమును ధరించి మూడు పాదములతో త్రిలోకములను ఆక్రమించిన శ్రీమహావిష్ణువైన నీకు నమస్కారము. 34

అత్యతిష్ఠద్విశ్వతో యో వ్యాప్య భూమిం దశాఙ్గులమ్ ।
భూతం భవ్యఞ్చ యద్వ్యాప్తం తస్మై తే విష్ణవే నమః ॥ 35

పాదో విశ్వం త్రిపాద్వ్యోమ యస్య తస్మై నమో నమః ।
ఋచః సామాని యస్మాత్తు జజ్ఞిరే తురగాస్తథా ॥ 36

విప్రో ముఖాత్ భుజాత్ రాజా వైశ్యశ్చోర్వోరనన్తరమ్
శూద్రః పద్భ్యాం ముఖాదగ్నిః ఇన్ద్రశ్చ మనసో విధుః ॥ 37

నేత్రాత్ సూర్యోఽథ సఞ్జజ్ఞే తస్మై తే బ్రహ్మణే నమః ।
ఇయత్తయా గుణానాం తే నివర్తన్తే న మానవాః ।
బుద్ధీనాం కిన్తు దౌర్బల్యాత్ వేదశ్చాపి తథైవ భోః ॥ 38

ఏవం తం బహుధా స్తుత్వా స్తోత్రైః ! శ్రావ్యైర్మనోహరైః ।
ఆదాయ పద్మపత్రాణి శ్రీపాదం వేఙ్కటేశితుః ॥ 39

అర్చయామాసురవ్యగ్రం నామభిః సూతభాషితైః ।
తతః ప్రీతో జగద్ధాతా బభాషే వేఙ్కటేశ్వరః ॥ 40

'తత్రైవం నైమిశారణ్యే ప్రీతోఽస్మి భవతామహమ్ ।
వేఙ్కటాచలమాహాత్మ్యశ్రవణాన్మునయో బుధాః ॥ 41

చిరకాలతపోలభ్యం అపి దత్తం ఫలం మయా ।
యద్యదిష్టం మునీనాన్తు భవతాం దత్తమేవ తత్ ॥ 42

## సూతం ప్రతి శౌనకాదిస్తుతిః

వేఙ్కటాద్రేస్తు మాహాత్మ్యం బహుదూరస్థితోఽపి యః ।
శృణోతి వా శ్రావయతి పఠేద్వా శ్రద్ధయాఽన్వితః ॥ 43







చరాచరములకంటె పది అంగుళముల పరిమాణము అధికుడై ఏ పరమపురుషుడు వ్యాపించియున్నాడో, భూత, భవిష్యత్కాల ములు ఎవనిచే వ్యాప్తమై ఉన్నవో అట్టి శ్రీమహా విష్ణువైన నీకు నమస్కారము. 35

ఈ విశ్వం ఒక పాదంగాను, ఆకాశం మూడు పాదాలుగాను ఎవరు వ్యాపించి ఉన్నారో, ఎవరి ముఖంనుండి ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము ఆవిర్భవించినవో ఆ పరబ్రహ్మకు నమస్కారము. 36

ముఖమునుండి బ్రాహ్మణుడు, భుజమునుండి రాజు, తొడల నుండి వైశ్యుడు పాదములనుండి శూద్రుడు ముఖమునుండి అగ్ని, ఇంద్రుడును, మనస్సునుండి చంద్రుడును, 37

నేత్రమునుండి సూర్యుడును, పుట్టిన పరాత్పరుడవగు నీకు నమస్కారము. నీ గుణము లిన్నియని స్తుతించి విరమించువారు లేరుకాని వారి బుద్ధిదౌర్బల్యము వలననే వెనుకకు మరలు దురు. వేదములు నంతియే. 38

అని యిట్లు అనేక శ్రావ్యములగు స్తోత్రములచే స్తుతించి పద్మ పుష్పములతో శ్రీనివాసుని పాదములను 39

సూతులుపదేశించిన అష్టోత్తర నామముల నుచ్చరించుచు నిర్మల మనస్సుతో నిదానముగా పూజించిరి. అంత సంతసించి శ్రీనివాసుడు వారితోనిట్లు భాషించెను. 40

నేను నైమిశారణ్యముననే మీయందనుగ్రహించితిని. వేంకటా చలమాహాత్మ్య శ్రవణమువలన 41

చిరకాల తపముచే పొందదగిన ఫలము నొసంగితిని. మీ యభీష్టములనన్నిటి నొసంగితిని. 42

## సూతం ప్రతి శౌనకాదిస్తుతి

వేంకటాచల మాహాత్మ్యమును బహుదూరమునుండి వినినను, ఒకరికి వినిపించినను శ్రద్ధతో చదివినను 43

కన్యామాసే విశేషేణ తస్యాహం సులభో హ్యహమ్ ।
ధనం ధాన్యం మహీమిష్టాం పుత్రాన్ పౌత్రాన్ దదామ్యహమ్॥ 44

దదామి సర్వాన్ కామాంశ్చ దేహాన్తే మత్పదం తథా' ।
ఇతి లబ్ధ్వా వరాంస్తే తు తత్ర వత్సరపఞ్చకమ్ ॥ 45

స్నాత్వా సర్వేషు తీర్థేషు వేఙ్కటాద్రౌ తపోధనాః ।
ఆశ్చర్యాణ్యపి దృష్ట్వా తే సమ్యగారాధ్య మాధవమ్
పునశ్చ నైమిశారణ్యం యయుః సర్వే తపోధనాః ॥ 46

గత్వా తు నైమిశారణ్యం మునిసఙ్ఘనిషేవితమ్ ।
ఉపసృత్య పునః సూతం ప్రోచురేవమిదం వచః ॥ 47

'అహో! తవ తు విజ్ఞానం అహో! సామర్థ్యమేవ తే ।
యథోక్తం భవతా విష్ణోః వేఙ్కటాద్రినివాసినః ॥ 48

రూపమౌదార్యరూపఞ్చ గిరిరూపం తథైవ చ ।
స్థితం తథైవ తత్సర్వం అహో ! వేఙ్కటభూధరః ॥ 49

త్వత్ప్రసాదాత్ వయం సర్వే కృతార్థాః స్మో మహామునే ।
సంస్థానం వేఙ్కటేశస్య గిరేస్తస్య చ సర్వతః ॥ 50

దృష్టమేతత్ త్వయా కిం వా శ్రుతం వా సూత తన్మునే' !
ఇతి స్తుతః తతః సూతః ప్రోవాచేదం వచస్తదా ॥ 51

వ్యాసస్యానుగ్రహాత్ సర్వం వేద్మి తత్త్వం తపోధనాః ।
వేఙ్కటాచలమాహాత్మ్యం కల్పకోటిశతైరపి ॥ 52

న శక్యం వర్షసాహస్రైః శేషాణాఞ్చ సహస్రకైః ।
వక్తుం తథాఽపి మాహాత్మ్యం కీర్తితం కిఞ్చిదేవ హి ॥ 53







అందును కన్యామాసమున నిట్లాచరించినవానికి నేను మిక్కిలి సులభుడనగుదును. ధన, ధాన్య భూ, పుత్ర, పౌత్ర సంపదల నొసంగుదును. 44

వారికి గల యితర కోరికలను తీర్తును. తుదకు దేహాంతమున నా పరమ పదము నొసంగుదున"ని వరముల నొసంగగా వారచ్చటైదు సంవత్సరములుండి 45

ఆ తపోధనులందఱును సకల తీర్థములయందు స్నానము నాచరించి వేంకటాద్రియందు ఆశ్చర్యములనన్నిటినిగాంచి శ్రియఃపతిని చక్కగా నారాధించి మరల నైమిశారణ్యమున కేగిరి. 46

మునిపుంగవులచే సేవింపబడు నైమిశారణ్యమున కేగి మరల సూతుని సమీపించి యిట్లు విన్నవించిరి. 47

ఆహా! సూతా! మహాత్మా! ఏమి నీ విజ్ఞానము! ఏమి నీ సామర్థ్యము! వేంకటాద్రిని నివసించు 48

శ్రియఃపతి రూపమును, ఔదార్యమును శ్రీ వేంకటాచల రూపమునెట్లు వర్ణించితివో అంతయునట్లేయున్నది కదా! ఆహా! ఏమి యా పర్వత వైభవము. 49

నీ దయవలన మేమందరము కృతార్థులమైతిమి. వేంకటేశుని సంస్థానమును ఆపర్వత ప్రదేశమునంతను 50

నీవు మున్ను సందర్శించితివా? లేక వినియుంటివా? యని వారిచే స్తుతింపబడిన సూతుడు వారితో 51

మనులారా! వ్యాసానుగ్రహమున నంతయు తెలిసికొంటిని. శ్రీ వేంకటాచలమాహాత్మ్యము కల్పకోటి శతములచేగాని 52

వేలకొలది సంవత్సరములచేకాని, వేయిమంది ఆదిశేషులచే గాని చెప్పతరముకానిది. నేను ఎంత చెప్పినను కొంచెమే చెప్పినట్లేయగును. 53

పుణ్యం పవిత్రమాయుష్యం మాహాత్మ్యమిదముత్తమమ్ ।
యః పఠేత్ప్రయతో భక్త్యా శృణుయాద్వా లిఖేదపి ।
సర్వాన్ కామాన్ అవాప్నోతి సమ్ప్రాప్నోతి చ మఙ్గళమ్ ॥ 54

ఇతి శ్రీవారాహపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే
మహర్షీణాం శ్రీ వేఙ్కటేశ్వరసేవార్థం
శ్రీ వేఙ్కటాచలాగమనాదివర్ణనం నామ ద్విషష్టితమోఽధ్యాయః

## శ్రీవారాహపురాణ ఉత్తరభాగాన్తర్గతమ్

శ్రియఃకాన్తాయ కల్యాణనిధయే నిధయేఽర్థినామ్ ।
శ్రీ వేఙ్కటనివాసాయ శ్రీనివాసాయ మఙ్గళమ్ ॥

శ్రీ వేఙ్కటాచలాధీశం శ్రియాఽధ్యాసితవక్షసమ్ ।
శ్రితచేతనమన్దారం శ్రీనివాసమహం భజే ॥

# ప్రథమోఽధ్యాయః

## నారదస్య సుమేరుశిఖరస్థయజ్ఞవరాహదర్శనమ్

ఋషయః :-
'రౌమహర్షణ! సర్వజ్ఞ! పురాణార్థవిశారద!
మాహాత్మ్యం శ్రోతుమిచ్ఛామో గిరీన్ద్రాణాం మహీతలే
బ్రూహి త్వం నో మహాభాగ! కే ప్రధానా మహీధరా?' ॥ 1

శ్రీ సూతః :-
ఏతమేవ పురా ప్రశ్నం అపృచ్ఛం జాహ్నవీతటే ।
వ్యాసం మునివరశ్రేష్ఠం సోఽబ్రవీన్మే గురూత్తమః ॥ 2







శ్రీ వేంకటాచల మాహాత్మ్యము పుణ్యము, పవిత్రము, ఆయు ష్యము, ఉత్తమము, భక్తితోనెవడు పఠించునో వినునో, వ్రాయునో ఆ మనుజులు సకలాభీష్టములను బడసి మంగళములను పొందుదురు. 54

ఇది శ్రీవరాహపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
మహర్షులును శ్రీవేంకటేశుని సందర్శనార్థము
శ్రీ వేంకటాచలమున కేగుటయనెడు అరువది రెండవ అధ్యాయము.

## శ్రీవరాహపురాణ ఉత్తరభాగమున

శ్రీ మహాలక్ష్మికి భర్తయును, సమస్త శుభములకు నిధి వంటి వాడును, పేదలపాలిటి పెన్నిధియై శ్రీవేంకటాచలమున నివసించు శ్రీనివాసునకు మంగళమగుగాక.

శ్రీ వేంకటాచలాధిపతియును, లక్ష్మీదేవిచే నధిష్ఠింపబడిన వక్షస్థలము కలవాడును, తన నాశ్రయించిన చేతనుల కోర్కె లను దీర్చుటలో కల్పవృక్షమును బోలినవాడునునగు శ్రీనివాసుని నేను సేవించుకొనుచున్నాను.

# మొదటి అధ్యాయము

## నారదుడు సుమేరు శిఖరమునందలి యజ్ఞవరాహమును సందర్శించుట

ఋషులు :-
రోమహర్షుని, సుపుత్రా! సర్వజ్ఞా! పురాణార్థములు చక్కగా నెఱింగిన సూతా! భూలోకమునందలి పర్వతముల మాహా త్మ్యము నెఱుంగగోరుచున్నాము. ఏ పర్వతములు ప్రధానమై నవో మా కెఱింగింపుమని శౌనకాదిమహామును లడుగగా సూతుడు చెప్పుటకారంభించెను. 1

శ్రీ సూతుడు :-
మునీంద్రులారా! ఈ ప్రశ్ననే పూర్వము నేను గంగ యొద్దున ముని శ్రేష్ఠుడగు వ్యాసుని ప్రశ్నింపగా నా గురుపుంగవుడు నాకు తెలిపెను. 2

వ్యాసః :-

'పురా దేవయుగే సూత! నారదో మునిసత్తమః ।
సుమేరుశిఖరం గత్వా నానారత్నసుశోభితమ్ ॥ 3

తన్మధ్యే విపులం దీప్తం బ్రహ్మణో దివ్యమాలయమ్ ।
దృష్ట్వా తస్యోత్తరే దేశే పిప్పలద్రుమముత్తమమ్ ॥ 4

సహస్రయోజనోచ్ఛ్రాయం విస్తీర్ణం ద్విగుణం తథా ।
తన్మూలే మణ్డపం దివ్యం నానారత్నసమన్వితమ్ ॥ 5

పద్మరాగమణిస్తమ్భైః సహస్రైః సమలఙ్కృతమ్ ।
వైధూర్యముక్తామణిభిః కృతస్వస్తికమాలికమ్ ॥ 6

నవరత్నసమాకీర్ణం దివ్యతోరణశోభితమ్ ।
మృగపక్షిభిరాకీర్ణం నవరత్నమయైః శుభైః ॥ 7

పుష్పరాగమహాద్వారం సప్తభూమికగోపురమ్ ।
సన్దీప్తవజ్రసుకృతకవాటద్వయశోభితమ్ ॥ 8

ప్రవిశ్యాஉదౌ దదర్శాన్తః దివ్యమౌక్తికమణ్డపమ్ ।
వైధూర్యవేదికం తుఙ్గం ఆరురోహ మహామునిః ॥ 9

తన్మధ్యే తుఙ్గమతులం వసుపాదవిరాజితమ్
దదర్శ ముక్తాసఙ్కీర్ణం సింహాసనమహార్ద్యుతి ॥ 10

తన్మధ్యే పుష్కరం దివ్యం సహస్రదళశోభితమ్ ।
శ్వేతం చన్ద్రసహస్రాభం కర్ణికాకేసరోజ్జ్వలమ్ ॥ 11

తస్య మధ్యే సమాసీనం పూర్ణచన్ద్రాయుతప్రభమ్ ।
కైలాసపర్వతాకారం సున్దరం పురుషాకృతిమ్ ॥ 12







వ్యాసుడు :-

సూతా! పూర్వము కృతయుగమున మునిశ్రేష్ఠుడగు నారదుడు నానారత్న రంజితమగు సుమేరు శిఖరమునకేగి 3

ఆ శిఖరమధ్య భాగమున విపులమై ప్రకాశించుచున్న బ్రహ్మ యొక్క దివ్యమైన ఆలయమునుగని దాని కుత్తరదేశమున గొప్ప రావిచెట్టునుగాంచి 4

వెయ్యి యోజనముల ఎత్తున దానికి రెండు రెట్లు వైశాల్యము గల నా వృక్షమూలమున నానారత్న సుశోభితమును. 5

పద్మరాగ మణిస్తంభము లనేకములచే నలంకరింపబడి నట్టియు, వైఢూర్యముక్తామణులచే స్వస్తికమాలలచే నలంకరింప బడినట్టియు. 6

నవరత్న జటితమును, దివ్యతోరణములతో నలంకృతమైన ట్టియు, శుభములగు నవరత్నమయములగు మృగపక్షి సంఘములతో గూడినదియును. 7

పుష్పరాగములతో చేయబడిన గొప్ప ద్వారములు గలిగినట్టి గోపురములు కలిగి ప్రకాశించుచున్న వజ్రములతో చక్కగా జేయబడిన రెండు తలపులుగల మహాద్వారమును 8

ముందుగా ప్రవేశించి అందు దివ్యములగు ముత్యములచే కూర్చిన మండపమునుగాంచి ఎత్తగు నా వైఢూర్యవేదికపై నెక్కెను. 9

దాని మధ్యలో నెత్తుగానుండి సాటిలేనిదై యెనిమిది కోళ్ళతో విరాజితమై ముత్యములతో గూడిన ఉత్తమ సింహాసనమును దర్శించెను. 10

దానిమధ్యభాగమున సహస్రదళశోభితమై తెల్లనిదై వేయిచంద్రుల వంటి కాంతికలిగి పుష్పమధ్యభాగము చేతను కేసరముల చేతను ప్రకాశించు దివ్యపద్మమును గాంచెను. 11

ఆ పద్మమునకు మధ్యలో కూర్చుని యున్నట్టియు, వేయి పూర్ణచంద్రుల కాంతిని బోలినట్టియు, కైలాస పర్వతమువంటి యాకారము కలిగినట్టియు, సుందరుడైన మహాపురుషు నొకని దర్శించెను. 12

చతుర్బాహుముదారాఙ్గం వరాహవదనం శుభమ్ ।
శఙ్ఖచక్రాభయవరాన్ బిభ్రాణం పురుషోత్తమమ్ ॥ 13

పీతామ్బరధరం దేవం పుణ్డరీకాయతేక్షణమ్ ।
పూర్ణేన్దుసౌమ్యవదనం వపాగన్ధిముఖామ్బుజమ్ ॥ 14

సామధ్వనిం యజ్ఞమూర్తిం స్రక్తుణ్డం స్రువనాసికమ్ ।
క్షీరసాగరసఙ్కాశం కిరీటోజ్జ్వలితాననమ్ ॥ 15

శ్రీవత్సవక్షసం శుభ్రం యజ్ఞసూత్రవిరాజితమ్ ।
కౌస్తుభశ్రీసముద్ద్యోతం సమున్నతమహోరసమ్ ॥ 16

జామ్బూనదమయైర్దివ్యైః సురత్నాభరణైర్యుతమ్ ।
విద్యున్మాలాపరిక్షిప్తశరన్మేఘమివోజ్జ్వలమ్ ॥ 17

వామపాదతలాక్రాన్తపాదపీఠవిరాజితమ్ ।
కటకాఙ్గదకేయూరకుణ్డలోజ్జ్వలితం సదా ॥ 18

చతుర్ముఖవసిష్ఠాత్రిమార్కణ్డేయైర్మునీశ్వరైః ।
భృగ్వాదిభిరనేకైశ్చ సేవ్యమానమహర్నిశమ్ ॥ 19

ఇన్ద్రాదిలోకపాలైశ్చ గన్ధర్వాప్సరసాం గణైః ।
సేవితం దేవదేవేశం ప్రణిపత్యాభిగమ్య చ ॥ 20

దివ్యైరుపనిషద్భాగైః అభిష్టూయ ధరాధరమ్ ।
నారదః పరమప్రీతః స్థితో దేవస్య సన్నిధౌ ॥ 21

## వరాహసన్నిధిం ప్రతి ధరణ్యాగమనమ్

ఏతస్మిన్నన్తరే చాభూత్ దివ్యదున్దుభినిస్స్వనః ।
తతః సమాగతా దేవీ ధరణీ సఖిసంయుతా ॥ 22







చతుర్భుజములుకలిగి ఉన్నతమైన శరీరమును కలిగి, వరాహముఖము కలిగి శంఖ చక్రాదులను అభయముద్రను ధరించినట్టి పురుషోత్తముడు, 13

పీతాంబరధారియై పుండరీక విశాలనేత్రుడై, పూర్ణచంద్ర నిభాననుడై, వసచే పరిమళించుముఖపద్మమును కలిగి యుండెను. 14

ఆయన సామధ్వని నొనర్చుచు, యజ్ఞమూర్తియు, స్రుక్‌ను ముఖముగా గలిగి, స్రువమును నాసికగా కలిగి, క్షీరసాగర మును బోలినట్టియు, కిరీటముచే ప్రకాశించు ముఖముకలిగి 15

శ్రీవత్సము వక్షమునందును యజ్ఞోపవీతము, కౌస్తుభమణి యును గలిగి ప్రకాశించు ఎత్తగు వక్షస్థలము కలిగినట్టియు. 16

బంగారు దివ్యాభరణములతో, మంచి రత్నాలతో అలంకరింప బడి, మెరుపుతీగెలతో చుట్టబడిన శరత్కాల మేఘము వలె ప్రకాశించు చున్నదియు, 17

ఎడమపాదముచే నాక్రమింపబడిన పాదపీఠముకలిగి నట్టియు, మురుగులు భుజకీర్తులు, కేయూర, కుండలముల చేతను ప్రకాశించుచు, 18

బ్రహ్మ, వసిష్ఠ, అత్రి, మార్కండేయ, భృగు మొదలగు అనేక మునీంద్రులచే దివారాత్రములు సంసేవితుడైనట్టియు, 19

ఇంద్రాది లోకపాలురచేతను, గంధర్వాప్సరో గణములచేతను సేవింపబడుచున్న దేవదేవుడగు వరాహస్వామిని సమీపించి నమస్కరించి 20

దివ్య ఉపనిషద్భాగములచే భూమినుద్ధరించిన వరాహ స్వామిని స్తుతించి నారదుడు దేవుని సన్నిధానమున నిలచెను. 21

## వరాహసన్నిధికి భూదేవి వచ్చుట

ఇంతలో దివ్యదుందుభి ధ్వానము చెలరేగెను. అంత సఖురాండ్రతో కూడి భూదేవి యచటికి విచ్చేసెను. 22

సరత్నసాగరాకారదివ్యామ్బరసముజ్జ్వలా ।
సుమేరుమన్దరాకారస్తనభారావనామితా ॥ 23

నవదూర్వాదలశ్యామా సర్వాభరణభూషితా ।
ఇడయా వై పిఙ్గళయా సఖీభ్యాఞ్చ సమన్వితా ॥ 24

తతస్తాభ్యాం సమానీతం పుష్పాణాం నిచయం మహీ ।
శ్రీమద్వరాహదేవస్య పాదమూలే వికీర్య చ ॥ 25

ప్రణమ్య దేవదేవేశం కృతాఞ్జలిపుటా స్థితా ।
తాం దేవీం శ్రీవరాహోఽపి హ్యాలిఙ్గ్యాఙ్కే నిధాయ చ ।
పప్రచ్ఛ కుశలం పృథ్వీం ప్రీతిప్రవణమానసః ॥ 26

## ధరణీవరాహసంవాదః

**శ్రీవరాహః :-**

'త్వా నివేశ్య మహీదేవి! శేషశీర్షే సుఖావహే ।
లోకం త్వయి నివేశ్యైవ త్వత్సహాయాన్ ధరాధరాన్ ।
ఇహాగతోఽస్మ్యహం దేవి కిమర్థం త్వమిహాఽగతా? ॥ 27

**పృథివీ :-**

'మాం సముద్ధృత్య పాతాలాత్ సహస్రఫణశోభితే ।
రత్నపీఠ ఇవోత్తుఙ్గే సరత్నే ఽనన్తమూర్ధని ॥ 28

కృత్వా మాం సుస్థిరాం దేవ! ధరాంశ్చాపి న్యవేశ్యయః ।
మద్ధారణక్షమాన్ పుణ్యాన్ త్వన్మయాన్ పురుషోత్తమ!
తేషు ముఖ్యాన్ మహాబాహో! మదాధారాన్ వదస్వ మే'॥ 29







ఆమె రత్నగర్భయగు సముద్రవర్ణమును బోలిన దివ్యవస్త్రా లంకృతయై, మేరు మందర పర్వతములవలె ఉన్నతమైన వక్షోజముల భారముచే వంగినదై 23

లేతనైన గరిక దళములవలె శ్యామల వర్ణము కలదై సర్వాభరణ భూషితయై, ఇడ, పింగళాయను సఖులచే కూడినదైన భూదేవి 24

ఆ సఖురాండ్రచే కొనిరాబడిన పుష్పసమూహములను శ్రీ వరాహదేవుని పాదములయందు జల్లి 25

దేవదేవునకు నమస్కరించి చేతులు జోడించి నిలచెను. వరాహదేవుడాదేవిని కౌగలించి తొడయందు కూర్చుండబెట్టు కొని సంతుష్టాంతరంగుడై కుశలమునడిగెను. 26

## భూదేవీ వరాహదేవుల సంవాదము

**శ్రీవరాహః :-**

భూదేవీ! సుఖవంతమగు, ఆదిశేషుని శిరమున నిన్నునిలిపి లోకమంతయు నీ యందునిలిపి పర్వతములనన్నిటిని నీకు సహాయముగా నిలిపి నేనిచ్చటకు వచ్చితిని, దేవీ! నీ వెందుల కిచ్చటికి వచ్చితివి? అని వరాహదేవుడడుగగా భూదేవి27

**పృథివీ :-**

స్వామీ! నన్ను పాతాళమునుండి లేవనెత్తి సహస్ర ఫణములతో విరాజిల్లునట్టియు, రత్నపీఠమువలె నెత్తగు రత్నములతో గూడిన శేషునితలపై 28

నన్ను సుస్థిరముగా నిలిపి నన్నుభరించు సామర్థ్యము కలవియు, పుణ్యములును, నీవంతర్యామిగాగల పర్వతము లనుకూడ ఉంచితివి. వాటిలో ముఖ్యమైనవి నాకాధారమై సహాయకము లెవ్వియో నాకు తెలుపుమని యడిగెను. 29

## శేషాచలస్య సర్వపర్వతాతిశాయిత్వవర్ణనమ్

**శ్రీవరాహః :-**

సుమేరుః హిమవాన్ విన్ధ్యో మన్దరో గన్ధమాదనః ।
సాలగ్రామః చిత్రకూటో మాల్యవాన్ పారియాత్రకః ॥ 30

మహేన్ద్రో మలయః సహ్యః సింహాద్రిరపి రైవతః ।
మేరుపుత్రోఽఞ్జనో నామ శైలః స్వర్ణమయో మహాన్ ॥ 31

ఏతే శైలవరాః సర్వే త్వదాధారా వసున్ధరే !
యే మయా దేవసఙ్ఘైశ్చ ఋషిసఙ్ఘైశ్చ సేవితాః ॥ 32

ఏతేషు ప్రవరాన్ వక్ష్యే తత్త్వతః శృణు మాధవి!
సాలగ్రామశ్చ సింహాద్రిః శైలేన్ద్రో గన్ధమాదనః ॥ 33

ఏతే శైలవరా దేవి ! దిశం హైమవతీం శ్రితాః
దక్షిణస్యాం ప్రతీతాంస్తు వక్ష్యే శైలాన్ వసున్ధరే! ॥ 34

అరుణాద్రిః హస్తిశైలో గృధ్రాద్రిః ఘటికాచలః ।
ఏతే శైలవరాః సర్వే క్షీరనద్యాః సమీపగాః ॥ 35

హస్తిశైలాదుత్తరతః పఞ్చయోజనమాత్రతః ।
సువర్ణముఖరీ నామ నదీనాం ప్రవరా నదీ ॥ 36

తస్యా ఏవోత్తరే తీరే కమలాఖ్యః సరోవరః ।
తత్తీరే భగవాన్ ఆస్తే శుకస్య వరదో హరిః ॥ 37

బలభద్రేణ సంయుక్తః కృష్ణో భక్తార్తినాశనః ।
వైఖానసైః మునిగణైః నిత్యమారాధితోఽమలైః ॥ 38







## శేషాచలస్య సర్వపర్వతాతిశాయిత్వవర్ణనము

**శ్రీవరాహః :-**

అంత నా భగవంతుడు భూదేవితో నిట్లుబలికెను. సుమేరు, హిమవంతము వింధ్యము, మంధర, గంధమాదన, సాల గ్రామ, చిత్రకూట, మాల్యవంతపారియాత్రిక పర్వతములునూ 30

మహేంద్ర, మలయ, సహ్య, సింహాద్రిరైవత, మేరుపుత్రుడగు స్వర్ణమయమగు అంజన పర్వతమును, 31

ఈ పర్వతేంద్రములన్నియు నీ కాధారమైనవి. ఇది నాచేతను దేవతల చేతను ఋషి సంఘములచేతను సేవింపబడునవి. (వసింపబడునవి) 32

భూదేవీ! వీటిలో ముఖ్యములగు పర్వత నామములను చెప్పెదను వినుము. సాలగ్రామము, సింహాద్రి పర్వతోత్తమ మగు గంధమాదనము 33

అను నీ పర్వతశ్రేష్ఠములుత్తరమునకలవు. దక్షిణ దిక్కు నందలి పశ్చిమదిక్కులయందలి పర్వతనామములను వినుము. 34

అరుణాద్రి, హస్తిశైలము (కరిగిరి) గృధ్రాద్రి (తార్క్ష్యాద్రి) ఘటికా చలము. ఇవి క్షీరనది సమీపమున నున్నవి. 35

హస్తిశైలమున కుత్తరమున నైదు యోజనముల దూరము నున్న సువర్ణముఖరీనది అన్ని నదులలోను శ్రేష్ఠమైనది. 36

దాని కుత్తరతీరమున కమలమను పేరుగల సరోవరము కలదు. ఆ తీరమున శుక మహర్షికి వరమొసంగిన భగవంతుడగు శ్రీమన్నారాయణుని అవతారమగు 37

బలభద్రునితో కలసియున్న కృష్ణరూపుడై భక్తుల యార్తిని పోగొట్టుచు వెలసియున్నాడు. నిర్మలులగు వైఖానసులచేతను, మునులచేతను, నిత్యమారాధించ బడుచున్నాడు. 38

కమలాఖ్యస్య సరస ఉత్తరే కాననోత్తమే
క్రోశద్వయార్ధమాత్రే తు హరిచన్దనశోభితే ॥ 39

శ్రీవేఙ్కటాచలో నామ వాసుదేవాలయో మహాన్ ।
సప్తయోజనవిస్తీర్ణః శైలేన్ద్రో యోజనోచ్ఛ్రితః ॥ 40

అస్తి స్వర్ణమయో దేవి ! రత్నసానుభృదాయతః ।
ఇన్ద్రాద్యా దైవతగణా వసిష్ఠాద్యా మునీశ్వరాః ॥ 41

సిద్ధాః సాధ్యాశ్చ మరుతో దానవా దైత్యరాక్షసాః ।
రమ్భాద్యా అప్సరస్సఙ్ఘా వసంతి నియతం ధరే ॥ 42

తపశ్చరన్తి నాగాశ్చ గరుడాః కిన్నరాస్తథా
ఏతైరధిష్ఠితాస్తత్ర సరితః పుణ్యదర్శనాః ॥ 43

సరాంసి వివిధాన్యత్ర సన్తి దివ్యాని మాధవి !
తీర్థానాఞ్చైవ సర్వేషాం శృణుష్వ ప్రవరాణి వై ॥ 44

## స్వామిపుష్కరిణ్యాః సర్వతీర్థాతిశాయిత్వవర్ణనమ్

చక్రతీర్థం దైవతీర్థం వియద్గఙ్గా తథైవ చ ।
కుమారధారికాతీర్థం పాపనాశనమేవ చ ॥ 45

పాణ్డవం నామ తీర్థఞ్చ స్వామిపుష్కరిణీ తథా ।
సప్తైతాని వరాణ్యాహుః నారాయణగిరౌ శుభే ॥ 46

ఏతేషు ప్రవరా దేవి! స్వామిపుష్కరిణీ శుభా ।
అస్యాస్తు పశ్చిమే తీరే నివసామి త్వయా సహ ॥ 47







ఆ సరస్సున కుత్తరతీరము నందలి గొప్పయడవిలో నైదుమైళ్ళ దూరమున పసువు పచ్చని చందన వృక్షములచే ప్రకాశించు 39

శ్రీ వేంకటాచలమను గొప్ప శ్రీనివాసునికి నివాసమైన పర్వతము కలదు. అది యేడుయోజనముల విస్తీర్ణము (వెడల్పు) కలిగి యొక యోజనము యెత్తుగానుండును. 40

అది స్వర్ణమయమై, రత్నజటిత సానువులు కలిగి దీర్ఘముగా నుండును. ఇంద్రాది దేవగణములును వసిష్ఠాదిమునీంద్రు లును. 41

సిద్ధులు, సాధ్యులు, మరుత్తులు, దానవులు, దైత్యులు, రాక్షసులు, రంభాద్యప్సరసలు శ్రీ వేంకటాచలమున నిత్య నివాసులై యుందురు. 42

ఈ పర్వతముపై నంతటను నాగులు, గరుడులు, కిన్నరులు తపమాచరించు చుందురు. దర్శనమాత్రముచే పుణ్యము నొసంగు వీరిచే నధిష్ఠింపబడి యా కొండ యుండును. 43

ఇచ్చట ననేక విధములగు దివ్యమైన సరస్సులు కలవు. ఆ తీర్థములలో ముఖ్యమైనవి తెలిపెదను. వినుము. 44

## స్వామిపుష్కరిణికి సర్వతీర్థములకంటె యతిశయమున్నదని తెలుపుట

చక్రతీర్థము, దైవతీర్థము, ఆకాశగంగా, కుమారధారాతీర్థము, పాపనాశని 45

పాండవతీర్థము, స్వామిపుష్కరిణి, యనునివి యేడును నారాయణ గిరియందలి శ్రేష్ఠమైనవని చెప్పబడుచున్నవి. 46

వీటిలో స్వామిపుష్కరిణి చాల శ్రేష్ఠమైనది. దీనికి పశ్చిమ తీరమున నీతో గూడ నేను వసించుచున్నాను. 47

ఆస్తేఽస్యా దక్షిణే తీరే శ్రీనివాసో జగత్పతిః ।
గఙ్గాద్యైః సకలైస్తీర్థైః సమా సా సాగరామ్బరే ॥ 48

త్రైలోక్యే యాని తీర్థాని సరాంసి సరితస్తథా ।
తేషాం స్వామిత్వమాపన్నం ధరే! స్వామిసరోవరమ్ ॥ 49

స్వామిపుష్కరిణీం పుణ్యాం సేవితుం దివ్యభూధరే ।
వసన్తి సర్వతీర్థాని తేషాం సఙ్ఖ్యాం వదామి తే ॥ 50

షట్షష్టికోటితీర్థాని పుణ్యేఽస్మిన్ భూధరోత్తమే ।
తేషు చాత్యన్తముఖ్యాని షట్ తీర్థాని వసున్ధరే! 51

పఞ్చానాం తీర్థరాజానాం తుమ్బో గర్భసమో మహాన్ ।
గర్భవాసభయధ్వంసీ స్నాతానాం భూధరోత్తమే ॥ 52

ధరణీ :-
షట్ తీర్థాని మహాబాహో! త్వయోక్తాని మహీధరే ।
మాహాత్మ్యం వద తేషాం మే యథాకాలం యథావిధి ।
ఫలాని తేషు స్నాతానాం నరాణాం వద భూధరే! ॥ 53

శ్రీవరాహః :-
'నారాయణాద్రిమాహాత్మ్యం వదామి శృణు మాధవి !
దేవాశ్చ ఋషయశ్చైవ యోగినః సనకాదయః ॥ 54

కృతేఽఞ్జనాద్రిం త్రేతాయాం నారాయణగిరిం తథా ।
ద్వాపరే సింహశైలఞ్చ కలౌ శ్రీవేఙ్కటాచలమ్ ॥ 55

ప్రవదన్తీహ విద్వాంసః పరమాత్మాఽఽలయం గిరిమ్।
యోజనానాం సహస్రాన్తే ద్వీపాన్తరగతోఽపి వా ॥ 56







దీనికి దక్షిణతీరమున జగత్పతియగు శ్రీనివాసుడు వేంచేసి యున్నాడు. సముద్రమునే వసనముగాగల భూదేవీ! ఆ స్వామి పుష్కరిణీనది గంగాది సకల తీర్థములతోను సమానమైనది. 48

ముల్లోకములయందు కల, పుణ్యతీర్థములు, సరస్సులు నదులకును స్వామి పుష్కరిణి స్వామిత్వమునందియున్నది. 49

దివ్యమగు నా పర్వతరాజమున పుణ్యమగు స్వామిపుష్కరిణిని సేవించుటకు సర్వతీర్థములు నివసించుచున్నవి. వాటి సంఖ్యను చెప్పెదను వినుము. 50

అరువదియారుకోట్ల తీర్థములీ పర్వతమున నున్నవి. వాటిలో ముఖ్యమైనవి యారు. 51

ఐదు తీర్థరాజములకు తుంబురు తీర్థము గర్భమువంటిది. ఆ పర్వతము నందుండి యా నదిలో స్నానము చేసినవారికి జన్మరాహిత్యము నొనగూరును. 52

ధరణి :-
అనగా ధరణీదేవి యిట్లనియెను. మహాబాహో! ఆ పర్వతము నందలియారుతీర్థములను చెప్పితివి. సకాలమున శాస్త్రోక్తము గా ఆ నదులలో స్నానమొనరించిన వారికి కలుగు ఫలము లను మాహాత్మ్యము నెఱింగింపుమని భూదేవి యడిగెను. 53

శ్రీవరాహ స్వామి :-
అంతట వరాహస్వామి "మాధవీ! నారాయణ పర్వత ప్రభావ మును చెప్పెద వినుము. దేవతలు, ఋషులు, సనకాది యోగులునూ, 54

కృతయుగమున అంజనాద్రిని, త్రేతాయుగమున నారాయణ గిరిని, ద్వాపరయుగమున సింహాచలమును, కలియుగమున శ్రీవేంకటాచలమును 55

పరమాత్మకు నివాసయోగ్యమగు పర్వతములనుగా వచింతురు. సహస్రయోజన దూరముననున్నను ద్వీపాంత రము నందున్నను. 56

యో నమేత్ భూధరేన్ద్రం తద్దిశముద్దిశ్య భక్తితః ।
సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకం స గచ్ఛతి ॥ 57

తస్మిన్ షట్తీర్థమాహాత్మ్యం యథాకాలం వదామి తే ।
శృణుష్వావహితా భద్రే! సర్వపాపప్రణాశనమ్ ॥ 58

## కుమారధారామాహాత్మ్యమ్

కుమ్భసంస్థే రవౌ మాఘే పౌర్ణమాస్యాం మహాతిథౌ ।
మఘానక్షత్రయుక్తాయాం భూధరేన్ద్రే వసున్ధరే ! ॥ 59

కుమారధారికా నామ సరసీ లోకపావనీ ।
యత్రాఽఽస్తే పార్వతీసూనుః కార్తికేయోఽగ్నిసమ్భవః ॥ 60

దేవసేనాసమాయుక్తః శ్రీనివాసార్చకోఽమలే ।
తస్యాం యః స్నాతి మధ్యాహ్నే తస్య పుణ్యఫలం శృణు ॥ 61

గఙ్గాదిసర్వతీర్థేషు యః స్నాతి నియమాత్ ధరే !
ద్వాదశాబ్దం జగద్ధాత్రి ! తత్ఫలం సమవాప్నుయాత్ ॥ 62

యోఽన్నం దదాతి తత్తీర్థే శక్త్యా దక్షిణయాఽన్వితమ్
స తావత్ ఫలమాప్నోతి స్నానే తూక్తం ఫలం యథా ॥ 63

## తుమ్బురతీర్థమాహాత్మ్యమ్

మీనసంస్థే సవితరి పౌర్ణమాసీతిథౌ ధరే !
ఉత్తరాఫాల్గునీయుక్తే చతుర్థే కాలసత్తమే ॥ 64

పఞ్చానామపి తీర్థానాం తుమ్బేఽథ గిరిగహ్వరే ।
యః స్నాతి మనుజో దేవి ! పునర్గర్భే న జాయతే ॥ 65







ఆ పర్వతమున్న దిక్కునకు భక్తితో నమస్కరించునో ఆతడు సర్వపాప విముక్తుడై విష్ణులోకమున కేగును. 57

ఆ భూధరమునందలి కాలానుసారముగా నారు తీర్థముల మాహాత్మ్యమును తెలిపెదను. సర్వ పాపములను నశింప జేయును. సావధానముగా వినుము. 58

## కుమారధార మాహాత్మ్యము

ఓ భూదేవి! మాఘమాసమున సూర్యుడు కుమ్భరాశి యందున్న ప్పుడు పౌర్ణమి తిథిలో మఘానక్షత్రముండగా వేంకటాచలము నందలి 59

కుమారధారయను లోకపావనమగు సరస్సులో మధ్యాహ్న సమయమున స్నానమాచరించిన కలుగుఫలమును తెలిపె దను వినుము. ఈ కుమారధారిక సరస్సులో పార్వతీపుత్రు డును, అగ్నిసంభవుడు నగు కుమారస్వామి దేవసేనతో కూడియుండి శ్రీనివాసు నర్చించుచుండును. 60, 61

పండ్రెండు సంవత్సరములు గంగాది సర్వతీర్థములలో స్నానమొనరించిన గలిగెడు ఫలమును దీనిచే పొందును. 62

ఆ తీర్థతీరముననే తన శక్త్యనుసారము విప్రోత్తమునకన్న దాన మొనరించి దక్షిణ నొసంగిన, స్నానమువలన కలిగిన ఫలితమునే పొందును. 63

## తుంబురతీర్థ మాహాత్మ్యము

సూర్యుడు మీనరాశియందుండగా పౌర్ణమీతిథిలో ఉత్తరా ఫాల్గుణీనక్షత్రమున నాల్గవదియగు బ్రహ్మ ముహూర్తమగు తెల్లవారు ఝామున 64

పంచతీర్థములకు గర్భస్థానమగు తుంబురనదిలో స్నానమా చరించిన మనుజునకు మరల గర్భవాసదుఃఖము కలుగ జాలదు. 65

## ఆకాశగఙ్గామాహాత్మ్యమ్

అగ్నివాహస్థితే  భానౌ చిత్రానక్షత్రసంయుతే ।
పూర్ణిమాఖ్యే తిథౌ పుణ్యే ప్రాతఃకాలే తథైవ చ ।
ఆకాశగఙ్గాసరితి స్నాతో మోక్షమవాప్నుయాత్ ॥ 66

## పాణ్డవతీర్థమాహాత్మ్యమ్

వృషభస్థే రవౌ రాధే ద్వాదశ్యాం రవివాసరే ।
శుక్లే వాఽపృథ వా కృష్ణే పక్షే భౌమసమన్వితే ॥ 67

తీర్థే పాణ్డవనామ్న్యత్ర సజ్జవే స్నాతి యో నరః ।
నేహ దుఃఖమవాప్నోతి పరత్ర సుఖమశ్నుతే ॥ 68

## పాపనాశనతీర్థమాహాత్మ్యమ్

శుక్లే పక్షేఽథ వా కృష్ణే యాఽర్కవారేణ సప్తమీ ।
యుక్తా పుణ్యర్క్షసంయుక్తా హస్తర్క్షేణ యుతాఽపి వా॥ 69

తస్యాం తిథౌ మహాభాగే పాపనాశనసంజ్ఞకే ।
తీర్థే యః స్నాతి నియమాత్ భూధరేన్ద్రస్య మస్తకే ॥ 70

కోటిజన్మార్జితైః పాపైః ముచ్యతే స నరోత్తమః ।
శృణు దేవి! పరం గుహ్యమనన్తాఖ్యే మహాగిరౌ ॥ 71

## దేవతీర్థమాహాత్మ్యమ్

మద్దివ్యాలయవాయవ్యే శిఖరే గిరిగహ్వరే ।
దేవతీర్థమితి ఖ్యాతం తటాకమతిశోభనమ్ ॥ 72

తస్మిన్ పుణ్యతమే దేవి స్నానకాలం వదామి తే ।
గురుపుష్యే వ్యతీపాతే సోమశ్రవణకే తథా ॥ 73







## ఆకాశగంగా మాహాత్మ్యము

సూర్యుడు మేషరాశిలో నుండగా చిత్రానక్షత్రముతో కూడిన పూర్ణిమ తిథియందు ప్రాతఃకాలమున ఆకాశగంగలో స్నానమాచరించిన మోక్షమును పొందును 66

## పాణ్డవతీర్థ మాహాత్మ్యమ్

సూర్యుడు వృషభరాశియందుండగా ద్వాదశియందు శుక్లపక్ష మున ఆదివారమునగాని, కృష్ణపక్షమున మంగళవారమున గాని, 67

పాండవతీర్థమున స్నానమొనరించిన భూలోకమున దుఃఖములను పొందక పరలోకమునను సుఖమును పొందును. 68

## పాపనాశనతీర్థ మాహాత్మ్యమ్

శుక్ల, కృష్ణపక్షములలోనే పక్షమునైనను నాదివారము సప్తమీ హస్తనక్షత్రసంయుత దినమున(లేక) యేదో యొక పుణ్య నక్షత్రమునందు 69

అట్టి తిథియందు పర్వతశిఖరమునుండి ప్రవహించు పాపనాశన తీర్థమున నియమముతో స్నానమాచరించిన 70

కోటి జన్మలలో నాచరించిన పాపమునుండిగూడ విడువ బడును. దేవీ! మిక్కిలి రహస్యమును వినుము. అనంత పర్వతమున(శేషాచలమున) 71

## దేవతీర్థ మాహాత్మ్యము

నా దివ్యమగు నాలయమునకు వాయవ్య దిశయందు శిఖరము నగల లోయలో దేవతీర్థమను రమ్యమగు తటాకము కలదు. 72

ఓ దేవీ! ఆ పుణ్యనదిలో స్నానముచేయవలసిన కాలమును నీకు చెపెదను. గురుపుష్యమునందును, వ్యతీపాతమందును, శ్రవణానక్షత్రయుక్త సోమవారమందును. 73

దినేష్వేతేషు యః స్నాతి తస్య పుణ్యఫలం శృణు ।
యాని కానీహ పాపాని జ్ఞానాజ్ఞానకృతాని చ ॥ 74

తాని సర్వాణి నశ్యన్తి దేవతీర్థేఽతిపావనే ।
పుణ్యాన్యపి చ వర్ధన్తే దేవతీర్థనిమజ్జనాత్ ॥ 75

దీర్ఘమాయురవాప్నోతి పుత్రపౌత్రసమన్వితః ।
అన్తే స్వర్గం సమాసాద్య చన్ద్రలోకే మహీయతే ॥ 76

తద్దినేష్వన్నదో దేవి! యావజ్జీవాన్నదో భవేత్ ।
అతిగుహ్యతమం దేవి! ప్రోక్తం తుభ్యం వసున్ధరే! ॥ 77

శ్రుత్వాఽథ పృథివీ దేవీ ప్రీతిప్రవణమానసా ।
ఇష్టాభిర్వాగ్భిరతులం తుష్టావ ధరణీధరమ్ ॥ 78

## ధరణీకృతవరాహస్తుతిః

**ధరణీ :-**

'నమస్తే దేవదేవేశ వరాహవదనాచ్యుత!
క్షీరసాగరసఙ్కాశ! వజ్రశృఙ్గ! మహాభుజ! ॥ 79

ఉద్ధృతాఽస్మి త్వయా దేవ ! కల్పాదౌ సాగరామ్భసః ।
సహస్రబాహునా విష్ణో ! ధారయామి జగన్త్యహమ్ ॥ 80

అనేక దివ్యాభరణ! యజ్ఞసూత్రవిరాజిత ।
అరుణారుణామ్బరధర ! దివ్యరత్నవిభూషిత! ॥ 81

ఉద్యద్భానుప్రతీకాశపాదపద్మ! నమో నమః
బాలచన్ద్రాభదంష్ట్రాగ్ర ! మహాబలపరాక్రమ! ॥ 82







ఈ దినములలో స్నానము నాచరించిన ఫలితమును వినుము. ఈ లోకమున తెలిసి తెలియక చేసిన పాపములును 74

అవి యన్నియును, మిక్కిలి పవిత్రమగు దేవతీర్థము స్నానమున నశించును. పుణ్యములు వృద్ధిపొందును. 75

పుత్రపౌత్రులతోగూడి దీర్ఘకాలము బ్రతుకును. తుదకు స్వర్గమును పొంది చంద్రలోకమున పూజింపబడును. 76

దేవీ! ఆ రోజులలో నన్నదానముచేసినవాడు యావజ్జీవమన్న దానమునొనరింప సమర్థుడగును. ఈ అతిరహస్యమును నీ కెఱింగించితిని. 77

ప్రీతి సంయుక్తమనస్సుతో పృథివీదేవియంతయును విని వరాహస్వామిని ప్రీతికరములగు వాక్కులతో నిట్లు స్తుతించెను. 78

## భూదేవి యొనర్చిన వరాహస్తుతి

**ధరణీ :-**

దేవాదిదేవా! వరాహవదనా! పాలసముద్రవర్ణా! వజ్రమువలె కఠినమైన కోర కలవాడా! మహాభుజా! నమస్కారము. 79

దేవా! కల్పాదియందు సాగరజలము నుండి సహస్ర బాహువులుగల నీచే నుద్ధరింపబడితిని. (అప్పటి నుండియు) ఈ జగత్తును వహించు చున్నాను. 80

స్వామీ! నీవు అనేక దివ్యములైన ఆభరణములను ధరించినవాడవు, యజ్ఞసూత్రముచే ప్రకాశించుచున్న వాడవు. ఎఱ్ఱని పట్టువస్త్రమును ధరించినవాడవు. దివ్యములైన రత్నములచే అలంకరింపబడినవాడవు. 81

ఉదయించు బాలభానునిబోలు పాదపద్మములుగలస్వామీ ! నమస్కారము. బాలచంద్రునివంటి దంష్ట్రాగ్రము కలవాడా! మహాబల పరాక్రమములు కలవాడా! 82

దివ్యచన్దనలిప్తాఙ్గ ! తప్తకాఞ్చనకుణ్డల! ।
ఇన్ద్రనీలమణిద్యోతిహేమాఙ్గదవిభూషిత ॥ 83

వజ్రదంష్ట్రాగ్రనిర్భిన్నహిరణ్యాక్ష ! మహాబల !
పుణ్డరీకాభితామ్రాక్ష ! సామస్వనమనోహర ! ॥ 84

శ్రుతిసీమన్తభూషాత్మన్! సర్వాత్మన్ ! చారువిక్రమ! ।
చతురాననశమ్భుభ్యాం వన్దితాఽయతలోచన! 85

సర్వవిద్యామయాఽకార! శబ్దాతీత! నమో నమః ।
ఆనన్దవిగ్రహానన్త! కాలకాల! నమో నమః ॥ 86

ఇతి స్తుత్వాఽచలా దేవీ వవన్దే పాదయోర్విభుమ్! 87

## వరాహస్య భగవతో ధరణ్యాసాకం శేషాచలాగమనమ్

వన్దమానాం సముద్వీక్ష్య ప్రీత్యుత్ఫుల్లవిలోచనః ।
ఉద్ధృత్య ధరణీం దేవీం ఆలిలిఙ్గఽథ బాహుభిః ॥ 88

ఆఘ్రాయ ధరణీవక్త్రం వామాఙ్కే సన్నివేశ్య చ ।
ఆరుహ్య గరుడేశానం జగామ వృషభాచలమ్ ॥ 89

మునీన్ద్రైః నారదాద్యైశ్చ స్తూయమానో మహీపతిః ।
స్వామిపుష్కరిణీతీరే పశ్చిమే లోకపూజితే ॥ 90

తదాద్యైః తైః శ్రీవరాహో మునీన్ద్రైః తత్ర పూజితః ।
వైఖానసైః మహాభాగైః బ్రహ్మతుల్యైః మహాత్మభిః ॥ 91







నీ దివ్యదేహము దివ్యమైన చందనము పూయబడి యున్నది. నీవు మేలిమి బంగారు కుండలములను ధరించియున్నావు. నీవు ఇంద్రనీలమణులతో ప్రకాశించే హేమాంగదములచే అలంకరింపబడియున్నావు. 83

వజ్రమువంటి కోరకొనచే హిరణ్యాక్షుని వధించిన స్వామీ! మహాబలా! పుండరీకారుణనేత్రా! సామస్వనముచే మనసును హరించువాడా! 84

వేద శిరస్సుకు నీవు అలంకారము. నీవు సర్వ వ్యాపకుడవు. గొప్ప పరాక్రమశాలివి. చతుర్ముఖుడైన బ్రహ్మచేతను, శివుని చేతను నమస్కరింపబడిన విశాలాక్షుడవు. 85

సర్వ విద్యాస్వరూపా! లౌకిక శబ్దములకందనివాడా! ఆనంద ప్రదశరీరధారా! అనంతుడా! కాలమునకు కాలమైన స్వామీ! నమస్కారము. 86

అని స్తుతించి తన భర్తయగు నారాయణుని పాదములకు నమస్కరించెను. 87

## వరాహస్వామి భూదేవితో శేషాచలమున కేతెంచుట

నమస్కరించుచున్న భూదేవినిగాంచి ప్రీతి వికసిత నేత్రములు కలవాడై వరాహస్వామి యామెను కౌగలించుకొనెను. 88

భూదేవి ముఖమును ప్రేమతోనాఘ్రాణించి యెడమ తొడ యందు కూర్చుండజేసికొని గరుత్మంతునధిష్ఠించి వృషభా చలమున కేగెను. 89

అందరి లోకస్థులచే పూజింపబడుచు నా స్వామి స్వామి పుష్కరిణీ తీరమునకు పశ్చిమమున 90

నాటినుండియు నారదాది మునీంద్రులచేతను, వైఖానస సోత్తముల చేతను, బ్రహ్మతో సమానులగు మహాత్ములచేతను వరాహస్వామి పూజింపబడుచుండెను. 91

## అధ్యాయఫలశ్రుతిః

వ్యాసః :-

'తద్దృష్ట్వా నారదః సూత! మునీనాముక్తవాన్ పురా ।
తదేతదహమశ్రౌషం తత్ర వై మునిసంసది ॥ 92

యత్పృష్టోఽహం త్వయా సూత మాహాత్మ్యం ధరణీభృతామ్।
మయా తూక్తం యథావద్ధి నారదాచ్చ పురా శ్రుతమ్ ॥ 93

య ఇదం ధర్మసంవాదం ఆవయోః సూత! పావనమ్ ।
పఠేద్వా దేవపురతో బ్రాహ్మణానాం పురస్తథా ॥ 94

సర్వేషామపి వర్ణానాం శృణ్వతాం భక్తిపూర్వకమ్ ।
స ప్రతిష్ఠామవాప్నోతి పుత్రపౌత్రసమన్వితః ।
శృణ్వతామపి సర్వేషాం యదిష్టం తద్భవిష్యతి' ॥ 95

శ్రీ సూతః :-

'ఇతి మే భగవాన్ వ్యాసః ప్రోవాచ మునిసేవితః ।
యథాశ్రుతం మయా పూర్వం కృష్ణద్వైపాయనాద్గురోః ॥ 96

తత్తథా సర్వమేవాత్ర మయాఽప్యుక్తం మునీశ్వరాః !
శ్రుత్వా సూతవచస్త్విత్థం తే ప్రీతమనసోఽభవన్ ॥ 97

ఋషయః-

సూత ! త్వయోక్తం భువి పర్వతేషు
పుణ్యేషు పుణ్యస్య మహీధరస్య!
మాహాత్మ్యమస్మాకమహీద్రనామ్నః
పా పపహం మోక్షఫలప్రదాయకమ్ ॥ 98







## అధ్యాయ ఫలశ్రుతి

**వ్యాసుడు :-**

వ్యాసుడు – సూతా! పూర్వము నారదుడద్దానినిగాంచి మును లకు చెప్పెను. ఆ మునిసభలో నేనును వింటిని. 92

సూతా! నీ వడిగిన పర్వతముల మాహాత్మ్యమును నారదుని వలన పూర్వము నేను విన్నది వినినట్లు చెప్పితిని. 93

మన యిరువురి యీ ధర్మసంవాదమును దేవుని యెదుట గాని, బ్రాహ్మణుల ఎదుటగాని చదివినవారు గాని 94

అన్ని వర్ణముల వారును వినుచుండగా భక్తితో చదివినవాడు పుత్రపౌత్ర సమన్వితుడై కీర్తిమంతుడగును. వినిన వారందర కభీష్టసిద్ధి కలుగును. 95

**శ్రీ సూతుడు :-**

అని పూజ్యుడగు వ్యాసుడు నాకు తెలిపెను. గురువగు కృష్ణద్వైపాయను నుండి మున్ను నేనువిన్నది వినినట్లు 96

మీకు నాసర్వమును తెలిపితిని, అని యిట్లు సూతుడు పలుకగా మునులు సంప్రహృష్ట మానసులైరి. 97

**ఋషులిట్లనిరి :-**

సూతా! నీ చే జెప్పబడిన భూలోకమునందలి పవిత్ర పర్వతములలో పవిత్రమైన శేషాచలమను పేరుగల శ్రీవేంకటాచలము యొక్క మాకు పాపహరమును మోక్షదాయకమునగు మాహాత్మ్యమును వింటిమి. 98

తతో వృషాద్రిం సమ్ప్రాప్య వరాహో ధరణీయుతః ।
కిముక్తవాన్ ధరణ్యై స తన్నో బ్రూహి మహామతే ! ॥ 99

*ఇతి శ్రీవారాహపురాణే భూగోళోపాఖ్యానే ధరణీవరాహసంవాదే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే ఉత్తరభాగే నారదస్య సుమేరుశిఖరస్థయజ్ఞవరాహదర్శనప్రాప్త్యాదివర్ణనం నామ ప్రథమోఽధ్యాయః*

# అథ ద్వితీయోఽధ్యాయః

## శ్రీవరాహమన్త్రారాధనవిధిః

**శ్రీసూతః :-**

శృణుధ్వం మునయః సర్వే కథాం పుణ్యాం పురాతనీమ్।
వైవస్వతేఽన్తరే పూర్వం కృతే పుణ్యతమే యుగే ॥ 1

నారాయణాద్రౌ దేవేశం నివసన్తం క్షమాపతిమ్ ।
వరాహరూపిణం దేవం ధరణీ సఖిభిర్వృతా ।
ప్రణమ్య పరిపప్రచ్ఛ రక్తపద్మాయతేక్షణమ్ ॥ 2

**ధరణీ :-**

'ఆరాధ్యః కేన మన్త్రేణ భవాన్ ప్రీతో భవిష్యతి ।
తం మే వద త్వం దేవేశ! యః ప్రియో భవతః సదా ॥ 3

జపతాం సర్వసంపత్తికారకం పుత్రపౌత్రదమ్
సార్వభౌమత్వదశ్చైవ కామినాం కామదం సదా ॥ 4

అన్తే యస్త్వత్పదప్రాప్తిం దదాతి నియతాఽత్మనామ్ ।
ఏవంభూతం వద ప్రీత్యా మయి వారాహ మానద! ॥ 5







బుద్ధిశాలీ! సూతా! భూదేవితో వరాహస్వామి శేషాచలమున కేగిన పిమ్మట భూదేవితో నేమనెనో మాకు తెలుపుమ"ని యడిగిరి. 99

*ఇది శ్రీ వరాహపురాణమున భూగోళోపాఖ్యానమున ధరణీ వరాహ సంవాదమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున ఉత్తరభాగమున నారదుడు సుమేరు శిఖరమునందలి యజ్ఞవరాహమును దర్శించుట యనెడు మొదటి అధ్యాయము*

# రెండవ అధ్యాయము

## శ్రీవరాహ మంత్రారాధన నియమము

**శ్రీసూతుడు :-**

మునులారా ! పూర్వము వైవస్వత మన్వంతరమున పుణ్యమగు కృతయుగమునందే జరిగిన పవిత్రమగు నీ కథను వినుడు. 1

నారాయణాద్రియందు నివసించుచున్న ఎఱ్ఱతామరవలె విశాలమైన నేత్రములుగల భూభర్తయగు వరాహస్వామిని భూదేవి సఖురాండ్రతో కూడినదై నమస్కరించి యిట్లడిగెను. 2

**భూదేవి:-**

స్వామీ! మీరేమంత్రముచే నారాధింపబడి ప్రీతినందుదురు? మీకు ఎల్లప్పుడును నెవరు ప్రీతిపాత్రులగుదురు? 3

ఏ మంత్రమును జపించువారికి సర్వసంపదలను పుత్రపౌత్రు లను, సార్వభౌమత్వమును, కోరినవారికి కోరిన కోరికలు సమ కూడును? 4

ఏ మంత్రము తుదకు నీ పరమపదము నొసంగగలుగును? అట్టి దానిని నాపై దయచే తెలియజేయుడి. 5

**శ్రీసూతః :-**

ఇతి పృష్టస్తయా భూమ్యా ప్రాహ ప్రీతిస్మితాననః ॥ 6

**శ్రీవరాహః :-**

'శృణు దేవి పరం గుహ్యం సద్యః సమ్పత్తికారకమ్ ।
భూమిదం పుత్రదం గోప్యం అప్రకాశ్యం కదాచన ॥ 7

కిఞ్చ శుశ్రూషవే వాచ్యం భక్తాయ నియతాత్మనే ।
"ఓం నమః శ్రీవరాహాయ ధరణ్యుద్ధరణాయ చ ॥ 8

వహ్నిజాయాసమాయుక్తః" సదా జప్యో ముముక్షుభిః ।
అయం మన్త్రో ధరాదేవి! సర్వసిద్ధిప్రదాయకః ॥ 9

ఋషిః సఙ్కర్షణః ప్రోక్తో దేవతా త్వహమేవ హి ।
ఛన్దః పఙ్క్తిః సమాఖ్యాతా శ్రీ బీజం సముదాహృతమ్ ॥ 10

చతుర్లక్షం జపేన్మన్త్రం సద్గురోర్లబ్ధతన్మనుః ।
జుహుయాత్పాయసాన్నం వై క్షౌద్రసర్పిఃసమన్వితమ్ ॥ 11

అథ ధ్యానం ప్రవక్ష్యామి మనఃశుద్ధిప్రదాయకమ్ ।
'శుద్ధస్ఫటికశైలాభం రక్తపద్మదళేక్షణమ్ ॥ 12

వరాహవదనం సౌమ్యం చతుర్బాహుం కిరీటినమ్ ।
శ్రీవత్సవక్షసం చక్రశఙ్ఖాభయకరామ్బుజమ్ ॥ 13

వామోరుస్థితయా యుక్తం త్వయా మాం సాగరామ్బరే ।
రక్తపీతామ్బరధరం రక్తాఽఽభరణభూషితమ్ ॥ 14







**శ్రీ సూతుడు :-**

ఇట్లు భూదేవి యడుగగా వరాహస్వామి మందస్మిత వదనార విందుడై ఇట్లు పలికెను. 6

**శ్రీ వరాహస్వామి :-**

దేవీ! మిక్కిలి రహస్యమును, వెంటనే సంపదల నొసంగున దియు, భూమిని, పుత్రుల నిచ్చునదియు, ఎన్నడును వెలిపుచ్చ రానిదియు నగు దానిని వినుము. 7

ఇది యింద్రియ నిగ్రహముగలిగి శుశ్రూష నొనరించు భక్తునకు మాత్రము జెప్పతగినది. "ఓమ్ నమః శ్రీవరాహాయ ధరణ్యుద్ధరణాయ" 8

"వహ్నిజాయా సమాయుక్తాయ నమః" అను మంత్రము మోక్షేచ్ఛ గల వారిచే నెల్లపుడును జపింప తగినది. ఈ మంత్రము సర్వసిద్ధుల నొసంగునది. 9

ఈ మంత్రమునకు ఋషి-సంకర్షణుడు. దేవత-నేనే. ఛందస్సు-పంక్తి. శ్రీ-బీజము అని చెప్పబడుచున్నది. 10

మంచియాచార్యుని వలన నా మంత్రము నుపదేశమును పొంది నాలుగు లక్షలపర్యాయ మామంత్రమును జపించవలెను. తేనె నేతితో గూడిన పాయసాన్నమును హోమము చేయవలెను. 11

అనంతరము మనోనైర్మల్యము ప్రసాదించు ధ్యానమును చెప్పుచున్నాను. "తెల్లని స్ఫటికశైలమువంటి కాంతికలిగిన ట్టియు ఎఱ్ఱతామర రేకులవంటి నేత్రములు కలిగినట్టియు 12

వరాహముఖము కలిగినట్టియు, సౌమ్యరూపుడును, చతుర్భుజుడును, కిరీటధారియు, శ్రీవత్సము వక్షమునందు గలిగి చక్రము శంఖము అభయముద్రలుగల బాహువులు గలిగినట్టిన్ని 13

ఓ భూదేవీ! నిన్నునా ఎడమ తొడపై నుంచుకొన్నట్టిన్నీ ఎఱ్ఱని పీతాంబరమును ధరించి ఎఱ్ఱనియాభరణములచే నలంక రింపబడినట్టిన్నీ 14

శ్రీకూర్మపృష్ఠమధ్యస్థశేషమూర్త్యబ్జసంస్థితమ్' ।
ఏవం ధ్యాత్వా జపేన్మన్త్రం సదా చాష్టోత్తరం శతమ్ ॥ 15

సర్వాన్ కామానవాప్నోతి మోక్షఞ్చాన్తే వ్రజేద్ధ్రువమ్
ప్రోక్తం మయా తే ధరణి! యత్పృష్టోఽహం త్వయాఽమలే!
అతః కిం తే వ్యవసితం బ్రూహి తత్ విమలాననే! ॥ 16

## శ్రీ వరాహమన్త్రేణ ధర్మాదీనాం స్వాభీష్టసిద్ధివర్ణనమ్

శ్రీసూతః :-
ఏతచ్ఛ్రుత్వా తతో భూమిః పప్రచ్ఛ పునరేవ తమ్ ।
'కేనైవానుష్ఠితం దేవ! పురా ప్రాప్తం ఫలఞ్చ కిమ్'! ॥ 17

ఇతి పృష్టః పునర్దేవః శ్రీవరాహోఽబ్రవీదిదమ్ ।
'పురా కృతయుగే దేవి ధర్మో నామ మనుః మహాన్ ॥ 18

బ్రహ్మణోఽముం మనుం లబ్ధ్వా జప్త్వాఽస్మిన్ ధరణీధరే!
మాం చ దృష్ట్వా వరం లబ్ధ్వా ప్రాప్తోఽభూత్ మామకం పదమ్॥ 19

ఇన్ద్రో దుర్వాససః శాపాత్ పురా భ్రష్టః త్రివిష్టపాత్ ।
అనేనేష్ట్వాఽత్ర మాం దేవి పునః ప్రాప్తః త్రివిష్టపమ్ ॥ 20

అన్యేఽపి మునయో భూమే ! జప్త్వా ప్రాప్తాః పరాం గతిమ్।
అనన్తః పన్నగాధీశో హ్యముం లబ్ధ్వాఽథ కశ్యపాత్ ॥ 21

శ్వేతద్వీపే జపిత్వైవ బభూవ ధరణీధరః ।
తస్మాజ్జప్యః సదా చేహ మనుష్యైశ్చ ధరార్థిభిః ॥ 22

శ్రీసూతః :-
ఏతచ్ఛ్రుత్వాఽథ సుప్రీతా పునః ప్రాహ ధరాధరమ్ ॥ 23







శ్రీ ఆదికూర్మముయొక్క వీపునకు మధ్యమునగల శేష రూపముననున్న తామరపువ్వున నుండునట్టినీ్న నా రూపమును ధ్యానించి, మంత్రమును నూటయెనిమిది పర్యాయములు జపించవలెను. 15

అట్లుచేసిన కోరికలన్నిటినిపొంది శరీరావసానమున తప్పక మోక్షమును బొందును. భూదేవీ నీ వడిగినదంతయు తెలిపితిని! ఇంకనీకేమి కోరికయున్నదో అడుగుము, అని పలికెను. 16

## శ్రీవరాహమంత్రముచే ధర్మాదులు తమయభీష్టమును పొందుట

శ్రీ సూతుడు :-
దీనిని విని భూదేవి మరల వరాహస్వామిని దేవా! పూర్వ మెవరీ మంత్రానుష్ఠానము గావించిరి. వారు పొందిన ఫలమేమి ? 17

అని యడుగగా మరల వరాహస్వామి యిట్లు బలికెను. దేవీ! పూర్వము కృతయుగమున ధర్ముడను మనువు 18

బ్రహ్మనుండి యీ మంత్రోపదేశమునుబొంది యీ పర్వతము ననే దానిని జపించి నా దర్శనమునుపొంది వరములను లభించి పరమపదముపొందెను. 19

ఇంద్రుడు దూర్వాసుని శాపమువలన స్వర్గమునుండి భ్రష్టుడై నన్నీమంత్రముచే పూజించి మరల స్వర్గమునందెను. 20

భూదేవీ! ఇతరులుగూడ చాలమంది మునులీ మంత్రమును జపించి పరమగతినందిరి. సర్పరాజగు అనంతుడీ మంత్రము ను కశ్యపునివలన నుపదేశమును పొంది 21

శ్వేతద్వీపమున జపించియే భూమిని ధరించువాడయ్యెను. భూమినర్థించు మనుజులును ఈ మంత్రము నెల్లపుడు తప్పక జపించవలెను. 22

శ్రీ సూతుడు :-
దీనిని విని భూదేవి మిక్కిలి సంతసించి మరల వరాహస్వామితో నిట్లు బలికెను. 23

ధరణీ :-

'వేఙ్కటాఖ్యే మహాశైలే శ్రీనివాసో జగత్పతిః ।
కదా హ్యాయాతి దేవేశః శ్రీభూమిసహితోఽమలః ॥ 24

కథం కల్పాన్తరస్థాయీ భవిష్యతి జనార్దనః ।
ఏతద్ బ్రూహి వరాహాత్మన్ ! మహత్ కౌతూహలం మమ'॥ 25

ఇతి శ్రీవారాహపురాణే భూగోళోపాఖ్యానే ధరణీవరాహసంవాదే
శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే ఉత్తరార్ధే శ్రీవరాహమన్త్రారాధన
విధ్యాదివర్ణనం నామ ద్వితీయోఽధ్యాయః

# అథ తృతీయోఽధ్యాయః

## అగస్త్యప్రార్థనయా భగవతః సర్వజనదృగ్గోచరత్వవర్ణనమ్

శ్రీవరాహః :-

'హన్త! తే కథయిష్యామి పురా వృత్తం వరాననే !
శృణు పుణ్యం మహాదేవి ! సభవిష్యం సహోత్తరమ్ ॥ 1

వైవస్వతేఽన్తరే దేవి ! పూర్వే కృతయుగాన్తరే ।
వాయోస్తపో మహద్దృష్ట్వా శ్రీభూమిసహితోఽనఘే ॥ 2

ఆగచ్ఛత్ శ్రీనివాసశ్చ స్వామిపుష్కరిణీతటే ।
దక్షిణేఽస్మిన్ పుణ్యతమే విమానే నన్దసంజ్ఞకే ॥ 3

వసిష్యతి చ శ్రీకాన్తో వాయోః ప్రియకరో హరిః ।
తదారభ్య హృషీకేశః సేనాన్యాఽఽరాధితోఽనిశమ్ ।
ఆకల్పాన్తమదృశ్యోఽస్మిన్ విమానేఽసౌ వసిష్యతి' ॥ 4







ధరణీదేవి :-

వేంకటాచలమునకు జగత్పతియగు శ్రీనివాసుడు శ్రీభూసహితుడై ఎపుడు విచ్చేయును? 24

ఎట్లు కల్పాంతమువరకు నివసించునో నా కెఱింగింపుము. నాకు దానిని వినవలెనని మిక్కిలి కుతూహలముగా నున్నద"ని యడిగెను. 25

ఇది శ్రీ వరాహపురాణమున భూగోళోపాఖ్యానమున
ధరణీ వరాహ సంవాదమున శ్రీ వేఙ్కటాచల మాహాత్మ్యమున ఉత్తరార్ధమున
శ్రీ వరాహమంత్రారాధనవిధిని వర్ణించుట యనెడు రెండవ అధ్యాయము

# మూడవ అధ్యాయము

## అగస్త్యప్రార్థనచే భగవంతుడందరికి ప్రత్యక్షముగా నుండునట్లు నిలచుట

శ్రీ వరాహస్వామి :-

సుందరీ! పూర్వము జరిగిన వృత్తాంతమును చెప్పెదను వినుము. మహాదేవీ! ఈ పుణ్యవృత్తాంతము జరుగబోవు దానితోను జరిగినదానితోను కలసియున్నది. 1

వైవస్వత మన్వంతరమున పూర్వమొక కృతయుగమునందు వాయువుచే నొనరింపబడు గొప్ప తపమునుగాంచి శ్రీభూమి సహితుడై 2

శ్రీనివాసుడు స్వామిపుష్కరిణీ తీరమునకు విచ్చేసెను. దక్షిణ దిక్కునందలి నందకమను పేరుగల పుణ్యవిమానమున 3

వాయువునకు ప్రియకరుడై నివసించును. అది మొదలు శ్రీనివాసుడు సేనానాయకుడగు విష్వక్సేనునిచే నారాధింప బడుచు కల్పాంతమువరకు కనులకు గోచరించని యీ విమానమున నుండును. 4

ధరణీ :-
'అదృశ్యో భగవాన్ మర్త్యైః కథం దృశ్యో భవిష్యతి? ।
శ్రీనివాసోఽపి దేవేశో భవద్దక్షిణపార్శ్వగః ।
ఏతద్వద సురాధీశ ! జనైరారాధ్యతే కథమ్?' ॥ 5

శ్రీవరాహః :-
'అగస్త్యేఽస్మిన్ సమాసాద్య పురా దేవం సనాతనమ్ ।
ఆరాధ్య ద్వాదశాబ్దం తం ప్రీణయిత్వా పునః పునః ॥ 6

యయాచే తత్ర సాన్నిధ్యం 'భవాన్ దృశ్యో భవ' త్వితి ।
ఏవముక్తో హృషీకేశః శ్రీభూమిసహితో ధరే! ॥ 7

'అహం దృశ్యో భవిష్యామి త్వత్కృతే సర్వదేహినామ్ ।
ఏతద్విమానం దేవర్షే ! న దృశ్యం స్యాత్ కదాచన ॥ 8

ఆకల్పాన్తం మునీన్ద్రాస్మిన్ దృశ్యోఽహం నాత్ర సంశయః ।
మునిస్తద్వచనం శ్రుత్వా ప్రీతః ప్రాయాత్ స్వమాశ్రమమ్॥ 9

తతశ్చతుర్భుజో దేవః స దృశ్యోఽభూన్నరాదిభిః ।
విమానే మునిచిన్త్యేఽస్మిన్ ఆసితా చ తథోత్తరమ్ ॥ 10

ఆరాధ్యమానః స్కన్దేన వాయునా సేవితః సదా ।
ఏవం గతే మహాకాలే చతుర్యుగసమన్వితే ॥ 11

### మిత్రవర్మణః ఆకాశరాజాఖ్యసుతోత్పత్తివర్ణనమ్

అష్టావింశే తు సఞ్జాతే ద్వాపరాన్తే వసున్ధరే !
యుద్ధే చ భారతేఽతీతే తిష్యే సతి యుగే తథా ॥ 12

విక్రమార్కాదయో భూపాః శకాః శూద్రాదయస్తథా ।
గమిష్యన్తి స్వర్గలోకం మామజ్ఞాత్వా వరాననే! ॥ 13







ధరణీదేవి :-
అదృశ్యముగానుండు భగవంతుడెట్లు మనుష్యులకు కనుపించును? దేవాధిదేవుడగు శ్రీనివాసుడును నీ దక్షిణపార్శ్వముననుండి జనులచేనెట్లు పూజింపబడునో తెలుపుమ"ని యడిగెను. 5

శ్రీ వరాహస్వామి :-
అగస్త్యుడీపర్వతముననుండి సనాతనుడగు శ్రీనివాసుని పండ్రెండు సంవత్సరములు పూజించి మిక్కిలి సంతసింపజేసి 6

"స్వామీ! మీరీ పర్వతమున సర్వజన సాక్షాత్కార మొసంగుచు యుండవలెన"ని ప్రార్థించెను. అట్లు ప్రార్థింపగా శ్రీభూమి సహితుడగు శ్రీనివాసుడు. 7

"అగస్త్యా! నీ ప్రార్థన ననుసరించి సర్వ ప్రాణులకు ప్రత్యక్ష భూతుడనై యుండగలను. దేవర్షీ! ఈ విమానముగూడ నెపుడును అదృశ్యము కాజాలదు. 8

కల్పాంతమువరకు నేనీ విమానమున ప్రత్యక్షముగనే యుందును. ఇందు సందేహములేదు. అని తెలుపగా ముని యా మాటలను విని సంతసించి తన యాశ్రమమున కేగెను. 9

అప్పటి నుండియు ఇకముందెల్లప్పుడును చతుర్భుజుడగు శ్రీమన్నారాయణు డందరకు మునులచే ధ్యానింపబడుచు నీ విమానమునందుండి దర్శన మిచ్చుచుండెను. 10

కుమారస్వామిచే నారాధింపబడుచు వాయువుచే సేవింప బడుచుండెను. ఇట్లు చతుర్యుగ సంయుతమగు మహాకాలము గడువగా 11

### మిత్రవర్మకు ఆకాశరాజను పుత్రుడు కలుగుట

ఇరువది యెనిమిదవ ద్వాపరయుగాంతమురాగా, భారత యుద్ధము జరిగి పోయిన పిమ్మట కలియుగమునందు 12

విక్రమార్కుడు మున్నగురాజులు శకాదిశూద్రులు నన్నెఱుంగక స్వర్గలోకమున కేగుదురు. 13

తతః సోమకులోద్భూతో మిత్రవర్మా మహారథః ।
తుణ్డీరమణ్డలే రాజా నారాయణపురే వసన్ ॥ 14

భవిష్యతి వరారోహే! మహాభాగ్యోదయో మహాన్ ।
తస్మిన్ శాసతి భూలోకం ధర్మేణ పృథివీపతౌ ॥ 15

అకృష్టపచ్యా పృథివీ సర్వసస్యవిభూషణా ।
నిరీతికోఽభవత్ సర్వో జనో ధర్మసమన్వితః ॥ 16

తస్య పత్నీ సమభవత్ పాణ్డ్యకన్యా మనోరమా ।
తస్య జజ్ఞే కులోత్తంసో వియన్నామా సుతోఽస్య వై ॥ 17

తస్య పత్నీ తు ధరణీ నామ్నాఽఽసీచ్ఛకవంశజా ।
తస్మిన్ రాజ్యం వినిక్షిప్య మిత్రవర్మా నృపోత్తమః ।
యయౌ తపోవనం పుణ్యం వేఙ్కటాద్రేః సమీపతః ॥ 18

## ధరణీతలాత్ పద్మావత్యుత్పత్తిక్రమః

ఆకాశనామా తు మహాన్ రాజాఽభూత్ సార్వభౌమకః ।
ఏకదారవ్రతో రాజా ధరణీసక్తచేతనః ॥ 19

యజ్ఞార్థం శోధయామాస భువమారణితీరతః ।
కాఞ్చనేన హలేనైవ కృష్యమాణే ధరాతలే ॥ 20

బీజముష్టిం వికిరతా దృష్టా కన్యా ధరోద్గతా ।
పద్మశయ్యాగతా రమ్యా సర్వలక్షణలక్షితా ॥ 21

తప్తజామ్బునదమయీ పుత్రికేవ విరాజతీ
తాం దృష్ట్వా స మహీపాలో విస్మయోత్ఫుల్లలోచనః ॥ 22







అనంతరము చంద్రవంశమున పుట్టిన మహారథుడగు మిత్ర వర్మయను, రాజు తుండీర మండలమునందలి నారాయణ పురమున నివసించును. 14

అప్పుడా మిత్రవర్మకు మహాభాగ్యోదయము గలిగి రాజై ధర్మముగా భూలోకమును శాసించుచుండును. 15

భూమి దున్నకుండగనే సర్వవిధ పంటలచే నలంకరింప బడినదై యుండును. జనులందరు ఈతిబాధలు లేక ధర్మయుతులై యుందురు. 16

అతనికి పాండ్యరాజు కుమార్తెయగు మనోరమయను భార్యయ య్యెను. ఆతనికి కులభూషణుడగు ఆకాశరాజను పుత్రుడు కలిగెను. 17

అతనికి ధరణియను శకవంశమున పుట్టినకన్య భార్య ఆయెను. ఆ కుమారునకు మిత్రవర్మ రాజ్యభారమును ఒప్పగించి వేంకటాద్రి సమీపమునందలి పుణ్య తపోవనమున కేగెను. 18

## భూమినుండి పద్మావతి జననక్రమము

ఆకాశరాజు గొప్పసార్వభౌముడై ఏకపత్నీవ్రతుడై భూపరిపాలనాసక్త చిత్తుడై 19

ఆరణి నదీతీరమున యజ్ఞమొనర్చుటకై భూమిని బంగారు నాగలితో దున్నుచు శోధించెను. 20

ఆ యజ్ఞభూమియందు ధాన్యపు విత్తనములను జల్లుచుండగా పద్మశయ్యపై పరుండి అందమై, సర్వలక్షితయైన నొక బాలిక భూమియందు గానుపించెను. 21

మేలిమిబంగరు బొమ్మవలె విరాజిల్లుచున్న నా బాలికను యా రాజు ఆశ్చర్య వికసితనేత్రుడై చూచెను. 22

ఆదాయ 'తనయా చేయం మమై' వేతి పునః పునః ।
జహర్ష మన్త్రిభిశ్చైనం ప్రాహ వాగశరీరిణీ ॥ 23

'సత్యం తవైవ తనయా వర్ధయస్వ సులోచనామ్' ।
తతః ప్రీతమనా రాజా స్వపురం ప్రవివేశ హ ॥ 24

ఆహూయ ధరణీం దేవీం ఇదమాహ మహీపతిః ।
'దేవదత్తామిమాం పశ్య భూతలాదుత్థితాం మమ॥ 25

ఆవాభ్యాం తదపుత్రాభ్యాం పుత్రీయం భవితా ధ్రువమ్'।
ఇత్యుక్త్వా ప్రదదౌ దేవ్యా హస్తే ప్రీత్యా వియన్నృపః ॥ 26

## ఆకాశరాజస్య ధరాణ్యాఖ్యపత్న్యాం వసుదానాఖ్యసుతోత్పత్తిః

తస్యాం గృహం ప్రవిష్టాయాం ధరణీ గర్భమాదధౌ ।
వియన్నృపశ్చ సుప్రీతో వీక్ష్య స్నిగ్ధవిలోచనామ్ ।
ఉవాచ 'ఫలితా సుభ్రు ! లతా సాన్తానికీ చ మే' ॥ 27

అథ సా ధరణీదేవీ అకాలే కమలలోచనా ।
సుప్రశస్తే ముహూర్తే చ స్వోచ్చసంస్థేషు పఞ్చషు ॥ 28

గ్రహేషు సుషువే పుత్రం మేషస్థే చ దివాకరే ।
దేవదున్దుభయో నేదుః పుష్పవృష్టిః గృహేఽపతత్॥ 29

వవౌ వాయుః సుఖస్పర్శః తజ్జన్మదివసే తదా ।
పుత్రసూతిప్రవక్తౄణాం సుప్రీతః పుత్రజన్మని ॥ 30

సర్వస్వదానమకరోత్ ఛత్రచామరవర్జితమ్ ।
కపిలాకోటిదానఞ్చ వృషభాణాం శతాధికమ్ ॥ 31







"ఈ బాలిక నాది" యని యామెను తీసుకొని మంత్రులతో కలసి సంతసించెను. అంతలోనశరీరిణియగు నొక వాక్యమిట్లు వినిపించెను. 23

నిజముగా నీమె నీ పుత్రికయే, సుందరనేత్రిని చక్కగా పెంచు మ"ని యశరీరవాణి వినుపించెను. అంతనారాజు మిక్కిలి సంతసించి యాబాలికతో తనపురమును బ్రవేశించెను. 24

తన రాణియగు ధరణీ దేవిని పిలచి "దేవునిచే నీయబడి నట్టియు, భూతలము నుండి పుట్టిన నీ బాలికను చూడుము. 25

పుత్రసంతాన హీనులమైన మనయిరువురికీ బాలికయే పుత్ర వతియైనది, అని పలికి ఆకాశరాజు భార్యచేతిలో సంతోషమున నా పుత్రికనుంచెను. 26

## ఆకాశరాజునకు ధరణీదేవికి వసుదానుడను పేరుగల పుత్రుడు కలుగుట

ఆ బాలిక యింటిలో ప్రవేశించిన శుభముహూర్తబలముచే ధరణీదేవి గర్భమును ధరించెను. ఆకాశరాజు మిక్కిలి సంతసించి స్నేహదృష్టిగల యామెనుజూచి సుందరీ! నా సంతానలతయు ఫలించెను కదాయని పలికెను. 27

అంత ధరణీదేవి సరియగు కాలమున సుప్రశస్త ముహూర్తమున గ్రహములైదును తమతమ యున్నత స్థానములనుండగా 28

సూర్యుడు మేషరాశిలోనుండగా పుత్రునిగాంచెను. అపుడు దేవదుందుభులు మ్రోగెను. పుష్పవృష్టి యా భవనముపై వర్షించెను. 29

ఆ సుపుత్రోదయ దివసమున సుఖముగా వాయువువీచెను. పుత్రోదయవార్త నెఱింగించినవారికి ఆకాశరాజు పరమప్రీతుడై 30

ఛత్రచామరములను తప్ప సర్వస్వమును దానమొనరించెను. కోటి కపిలగోవులను నూర్లకొలదివృషభములను దానమొన రించెను. 31

దివసే ద్వాదశే పుణ్యే జాతకర్మాదికాః క్రియాః ।
చకార నామధేయఞ్చ 'వసుదాన' ఇతి స్వయమ్ ॥ 32

ఆకాశతనయో దేవి! వసుదానో మనోరమః ।
వవృధే దివసైర్బాలః శుక్లపక్ష ఇవోడురాట్ ॥ 33

ఉపనీతో వినీతోఽసౌ గురుభిః బ్రహ్మపారగైః ।
పితురస్త్రాణి శస్త్రాణి మన్త్రవత్ సోఽప్యశిక్షత ॥ 34

చతుష్పాదం ధనుర్వేదం సాఙ్గోపాఙ్గమధీతవాన్ ।
పితా తేనాతిబలినా దురాధర్షః పరైరభూత్ ॥ 35

ఆకాశ ఇవ నిష్పఙ్కో గ్రీష్మే భానుమతా యుతః ।
వైశాఖ ఇవ మధ్యాహ్నే దుఃసహో దుర్నిరీక్షకః' ॥ 36

*ఇతి శ్రీవారాహపురాణే భూగోళోపాఖ్యానే ధరణీవరాహసంవాదే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే ఉత్తరార్ధే అగస్త్యప్రార్థనయా భగవతః సర్వజనదృగ్గోచరత్వాదివర్ణనం నామ తృతీయోఽధ్యాయః*

# అథ చతుర్థోఽధ్యాయః

## ఉద్యానవాసిన్యాః పద్మావత్యాః సమీపే నారదాగమనమ్

**ధరణీ :-**

ఉక్తం భగవతా తస్య వియత్పుత్రస్య నామ చ ।
అయోనిజాయాస్తత్పుత్ర్యాః కిం నామ చ తదాఽకరోత్'॥ 1







పంద్రెండవరోజున జాతకర్మాదులు గావింపబడెను. వసుదాను డను నామకరణమును గావించెను. 32

ఆకాశరాజ పుత్రుడగు వసుదానుడు మనోరంజకుడై శుక్లపక్ష చంద్రునివలె దినదినాభివృద్ధిని గాంచుచుండెను. 33

వేదవిదులగు గురువులచే ఉపనయనము గావింపబడి వినయము కలవాడై తండ్రిగారి యస్త్రశస్త్రములను మంత్రము లతో గూడ నేర్చుకొనెను. 34

ధనుర్వేదమును సాంగోపాంగముగా చతుష్పాదములతో నేర్చు కొనెను. అతి బలశాలియగు నా పుత్రుని సహాయముతో తండ్రి శత్రువులకు ఎదిరింపరానివాడై యుండెను. 35

ఆకాశమువలె మాలిన్యములేకను, గ్రీష్మమున వైశాఖమాస మధ్యాహ్నకాలమునందలి సూర్యునివలె నాకాశరాజు పరులకు సహింప శక్యముకానివాడై, చూచుటకైన నశక్తుడై వెలుగొందు చుండెను. 36

*ఇది శ్రీవరాహపురాణమున భూగోళోపాఖ్యానమున భూ, వరాహ సంవాదమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున ఉత్తరార్ధమున అగస్త్యప్రార్థనచే శ్రీనివాసుడు సర్వజన దర్శకుడై ఉండుట మొదలగునవి వర్ణించుటయనెడు మూడవ అధ్యాయము.*

# నాల్గవ అధ్యాయము

## ఉద్యానవనమున విహరించుచున్న పద్మావతియొద్దకు నారదుడు వచ్చుట

**ధరణి:-**

స్వామీ ! ఆకాశరాజు పుత్రుని పేరును చెప్పితిరి, అయోనిజ యగు పుత్రిక పేరేమిపెట్టిరో తెలుపుడని 1

శ్రీ సూతః :-

ఇతి పృష్టః పునః ప్రాహ శ్రీవరాహో జగత్పతిః ।

శ్రీవరాహః:-

'ఆకాశరాజో మతిమాంస్తాం దృష్ట్వా కమలేశయామ్॥ 2

పద్మినీ' తి చ నామ్నా చకార వసుధాసుతామ్ ।
తాం తు యౌవనసమ్పన్నాం సఖీభిః పరివారితామ్ ॥ 3

ఆరామే విహరన్తీఞ్చ శుకకోకిలనాదితే ।
యదృచ్ఛయాఽఽగతస్తత్ర నారదో మునిసత్తమః ।
వనలక్ష్మీమివాలోక్య విస్మయాదిదమబ్రవీత్ ॥ 4

నారదః -

కాఽసి కస్య సుతా భీరు । హస్తం దర్శయ మే తవ ।
ఇత్యుక్తా సా సుచార్వఙ్గీ స్వాత్మానం మునయేఽబ్రవీత్॥ 5

వియద్రాజసుతా బ్రహ్మన్ ! లక్షణాని వదస్వ మే ।
ఇత్యుక్తః స తదా ప్రాహ నారదో మునిసత్తమః ॥ 6

## నారదోదీరితపద్మావతీశరీరలక్షణాని

నారదః-

'శృణు త్వం చారువదనే లక్షణాని వదామి' తే ।
పాదౌ ప్రతిష్ఠితౌ సుభ్రు ! రక్తపద్మదలాన్వితౌ ॥ 7

పాదాఙ్గుల్యః సమా రక్తా రక్తతుఙ్గనఖాన్వితాః ।
గుల్ఫౌ గూఢౌ సమావేతౌ జఙ్ఘే చారోమశే శుభే ॥ 8

జానునీ సమసుస్నిగ్ధే సమావూరూ క్రమాదురూ ।
నితమ్బౌ పృథులౌ పీనౌ జఘనం చిన్త్యమేవ హి ॥ 9







శ్రీ సూతుడు :-

జగత్ప్రభువగు వరాహస్వామిని భూదేవియడుగగా నాస్వామి భూదేవితోనిట్లు చెప్పెను. బుద్ధిమంతుడగు ఆకాశరాజా పద్మశాయినియగు ఆ బాలికనుగాంచి 2

ఆ భూపుత్రికకు పద్మినియను నామకరణము గావించెను. ఆ బాలిక యౌవనవంతురాలై సఖీజనముతోకూడి 3

చిలుకలయొక్కయు, కోకిలలయొక్కయు కూజితములతో ప్రతిధ్వనించుచున్న ఉద్యానవనములో విహరించుచున్న వనలక్ష్మి వలెనున్న పద్మావతిని తలవని తలంపుగ నచటికేతెంచిన నారదమహామునిగాంచి యాశ్చర్యమును చెంది యిట్లుబలికెను. 4

నారదుడు-

బాలా! నీ వెవ్వరి బాలికవు? నీ చేతిని నాకు చూపుమని యడుగగా చక్కని అవయవసౌష్ఠవముగల ఆ బాలిక తననుగూర్చి యిట్లు బలికెను. 5

పూజ్యుడా! నేను ఆకాశరాజు కుమార్తెను. నా లక్షణములను వివరించుడని చెప్పగా నా నారదమునీంద్రుడు ఇట్లనియెను. 6

## నారదుడు చెప్పిన పద్మావతీశరీర లక్షణములు

నారదుడు-

సుందరముఖీ! నీ లక్షణములను చెప్పెదను వినుము. చక్కని కనుబొమ్మలు కలదానా! నీ పాదములు ఎఱ్ఱతామరరేకులచే చిహ్నితములై చక్కగా నున్నవి. 7

పాదములవ్రేళ్ళు సమముగాను, ఎఱ్ఱగానునుండి ఎఱ్ఱని యెత్తగు గోళ్ళను కలిగియున్నవి. మడమశీలలు, చీలమండలు గూఢముగా సమముగానున్నవి. పిక్కలు రోమములులేక సమముగా అందముగానున్నవి. 8

మోకాళ్లు సమముగానుండి నునుపుగానున్నవి. తొడలును క్రమముగా సమానమైన లావు కలిగియున్నవి. పిరుదులు విశాలమై బలసియున్నవి. నడుము ఊహించ తగినంత సన్నముగానున్నది. 9

నాభిర్మణ్డలవాన్ నిమ్నః పార్శ్వౌ తే మేచకావుభౌ ।
త్రివలీలలితం మధ్యం రోమరాజివిరాజితమ్ ॥ 10

స్తనౌ పీనౌ ఘనౌ స్నిగ్ధావున్నతౌ మగ్నచూచుకౌ ।
కరౌ తే రక్తపద్మాభౌ పద్మరేఖాసమన్వితౌ ॥ 11

సుసూక్ష్మౌ రక్తసత్పర్వనిరన్తరసమాఙ్గులీ ।
శుకతుణ్డసమాకారనఖపంక్తివిరాజితౌ ॥ 12

దీర్ఘౌ చ కోమలౌ భద్రే భుజౌ తే పుష్పదణ్డవత్ ।
పృష్ఠం తే వేదివద్భాతి విలగ్నమృజుమధ్యమమ్ ॥ 13

కణ్ఠస్తు రక్తో దీర్ఘశ్చ స్కన్ధౌ చావనతౌ శుభే ।
ముఖం ప్రసన్నం సతతమకలఙ్కశశిప్రభమ్ ॥ 14

కపోలౌ కనకాదర్శసదృశౌ కుణ్డలోజ్జ్వలౌ ।
తిలపుష్పసమాకారా నాసికా తే శుభాననే ॥ 15

అకలఙ్కాష్టమీచన్ద్రసదృశోఽతిమనోహరః ।
దృశ్యతేఽయం లలాటస్తే నీలాలకసుశోభితః ॥ 16

మూర్ధా తే సమవృత్తశ్చ స్నిగ్ధాఽఽయతకచాన్వితః ।
స్మితసంశోభిదశనం బిమ్బాధరసమన్వితమ్ ॥ 17

ముఖం తే విష్ణుయోగ్యం స్యాదితి మే నిశ్చితా మతిః।
నాభిస్తే దక్షిణావర్త ఆవర్త ఇవ గాఙ్గజః ।
త్వం హి క్షీరాబ్ధిసమ్భూతా లక్ష్మీరివ హి దృశ్యసే' ॥ 18







నాభి గుండ్రముగా లోతుగానున్నది. నీ ప్రక్కలు ప్రకాశించునవి. నడుము (మధ్యకాయము) మూడుముడుతలుకలదై రోమరాజితో ప్రకాశించుచున్నది. 10

స్తనములు బలసి దృఢముగానుండి నున్ననై వున్నతమైన చనుమొనలు మగ్నమైయున్నవి. నీ చేతులు రక్తపద్మముల వలెనుండి పద్మరేఖలతో గూడియున్నవి. 11

నీవ్రేళ్లు మిక్కిలి పలుచనై ఎఱ్ఱని గుణుపులు కలిగి ఎడములేక సమముగా నుండి చిలుకముక్కువంటి గోళ్ళతో ప్రకాశించుచున్నవి. 12

నీ భుజములు పూలమాలవలె దీర్ఘములై కోమలములునై యున్నవి. నీ పృష్ఠము తిన్నెవలె విశాలమైయున్నది. నడుము తిన్నమైన మధ్యభాగముకలిగియున్నది. 13

నీ కంఠము పొడవుగానుండి ఎఱ్ఱగానున్నది. భుజములు కొంచెము వంగి మంగళకరములైయున్నవి. ముఖమెల్లపుడును ప్రసన్నమై కళంకములేని చంద్రునివలె ప్రకాశించుచున్నది. 14

చెక్కిళ్ళు బంగరుఅద్దమువలెనుండి కుండలకాంతితో ప్రకాశించుచున్నవి. ముక్కు నువ్వుపువ్వువలెనున్నది. 15

నీ లలాటము నల్లని ముంగురులచే నొప్పుచు కళంక రహితమగు అష్టమి చంద్రునివలె అతిమనోహరమైయున్నది. 16

నీ శిరముసమానమగు, వెడల్పుగలిగి, నున్నని దీర్ఘములగు తలవెంట్రుకలచే శోభించుచున్నది. పలువరస మందస్మితముచే ప్రకాశించుచు దొండపండువంటి ఎర్రనిపెదిమలు కలిగి యున్నది. 17

నీ ముఖసౌందర్యము విష్ణునకు ప్రీతికలుగునని నా నమ్మకము. నీ నాభి గంగయందలి సుడివలె దక్షిణావర్తమైయున్నది. నీవు పాలకడలినుండి పుట్టిన లక్ష్మివలె కనుపట్టుచున్నావు. 18

శ్రీవరాహః-

ఇత్యుక్త్వా పూజితస్తాభిః నారదోఽ న్తర్దధే తదా ।
ఏతచ్ఛ్రుత్వాఽథ తత్సఖ్యః తామూచుః పద్మినీం సఖీమ్ ॥ 19

## పద్మావత్యాః స్వసఖీభిః పుష్పాటవీగమనమ్

'వనం గచ్ఛామ పుష్పార్థం వసన్తః సముపాగతః ।
కర్ణికారాశ్చ చూతాశ్చ చమ్పకాః పారిభద్రకాః ॥ 20

పాలాశాః పాటలాః కున్దా రక్తాశోకాశ్చ పుష్పితాః ।
పద్మిన్యః సిన్దువారాశ్చ మాలత్యో యూథికాలతాః ॥ 21

కల్హారకరవీరాశ్చ సజ్ఘర్షాదివ పుష్పితాః ।
పుష్పాపచయనం కుర్మో వనేస్మిన్ సుమనోహరే' ॥ 22

ఇత్యుక్త్వా తా వనం జగ్మురాకాశ" తనయాయుతాః ।
పుష్పాణ్యాహరమాణాస్తు విచరన్త్యస్తతస్తతః ॥ 23

కశ్చిద్గజేన్ద్రం దదృశుః శుభ్రదన్తద్వయోజ్జ్వలమ్ ।
గణ్డభిత్తితలోద్భూతమదధారాద్వయోజ్జ్వలమ్ ॥ 24

ఉన్నతం కరిణీయూథై : సముపేతం రజోజ్జ్వలమ్ ।
ఫూత్కారిపుష్కరప్రోద్యచ్ఛీకరాపూరితాననమ్ ।
దృష్ట్వా చోద్విగ్నహృదయా వనస్పతిముపాశ్రితాః ॥ 25

## మృగయార్థం పుష్పాటవీం ప్రతి శ్రీనివాసాగమనమ్

ఏతస్మిన్నన్తం చాశు దదృశుర్హయముత్తమమ్ ।
అకలఙ్కేన్దుధవళం జామ్బూనదపరిష్కృతమ్ ॥ 26







శ్రీవరాహస్వామి:-

అని యిట్లుపలికి నారదుడు సఖీజనయుతయగు నామెచే పూజింపబడి యంతర్ధానముజెందెను. అంతట పద్మావతీదేవి చెలికత్తెలది విని తమ సఖియగు పద్మినితో నిట్లుబలికిరి. 19

## పద్మావతీదేవి తన చెలికత్తెలతో పుష్పవనములకు వెళ్ళుట

సఖీ! వసంతకాలము వచ్చినది. కావున పూలకొఱకై ఉద్యానవనమునకు వెళ్ళుదాము. కొండగోగులలు, మామిడిచెట్లు, సంపెంగలు, దేవదారు వృక్షములు, 20

మోదుగచెట్లు, కలిగొట్టు చెట్లు, మొల్లలు, రక్తాశోకములు పుష్పించినవి. తామరతీగెలు, వావిలిచెట్లు, జాజిమొక్కలు, అడవిమొల్లలు, పెద్దగోరంటచెట్లు,21

కలువలు, సౌగంధికములు, గన్నేరులు పోటీపడుతున్నట్లు పూచినవి. ఓ మనోహరీ! ఈ తోటలో మనమందరము పూలు కోయుదుము. 22

అని పలికినంత వారాకాశరాజ పుత్రికతో గూడి వనమున కేగిరి. యచటపుష్పములను కోయుచు నిటునటు విహరించు చుండిరి. 23

ఇంతలో తెల్లని రెండుదంతములు గలిగి కపోలపార్శ్వముల యందు మదజలము స్రవించుచున్న యొక మదగజేంద్రమును దర్శించిరి. 24

మిక్కిలి ఎత్తుగా నున్నదై, ఆడఏనుగుల గుంపులతోగూడి యొడ లంతయు ధూళిచే నింపుకొని "పూ" అనుచు తొండము నుండి వెడలిన నీటితుంపరలు ముఖమునిండుగ గారుచున్న మద గజేంద్రమునుగాంచి భయపడినవారై యొక వృక్షరాజము నాశ్రయించిరి. 25

## వేటకై పుష్పవనమునకు శ్రీనివాసుడు వచ్చుట

ఇంతలో కళంకరహితమగు చంద్రబింబమువోలె మిక్కిలి తెల్లనైనట్టియు. బంగారుఆభరణములచే నలంకరింపబడిన హయరాజమునొండు దర్శించిరి. 26

స్ఫురద్విద్యుల్లతాయుక్తశరన్మేఘమివోన్నతమ్ ।
తస్మింస్తు పురుషం కృష్ణం మదనాకారవర్చసమ్ ॥ 27

పుణ్డరీకదళాకారకర్ణాన్తాయతలోచనమ్ ।
సుసూక్ష్మక్షౌమసంవీతనీలచూలికయోజ్జ్వలమ్ ॥ 28

పద్మరాగమణిద్యోతి స్ఫురత్కుణ్డలమణ్డితమ్ ।
సువర్ణరత్నఖచితశార్ఙ్గదివ్యధనుర్ధరమ్ ॥ 29

అపరేణ కరేణైవ వహన్తం కాఞ్చనం శరమ్ ।
పీతకక్ష్యాసుసంవీతకటిదేశం సుమధ్యమమ్ ॥ 30

రత్నకఙ్కణకేయూరకటిసూత్రవిరాజితమ్ ।
విశాలవక్షఃసంశోభిదక్షిణావర్తసంయుతమ్ ॥ 31

స్వర్ణయజ్ఞోపవీతేన స్ఫురత్స్కన్ధం మనోహరమ్ ।
ఈహామృగం సముద్దిశ్య మహావేగాదనుద్రుతమ్ ॥ 32

తం దృష్ట్వా విస్మితా నార్యః సస్మితాః తస్థు రత్ర వై ।
తం దృష్ట్వా హయమారూఢం గజేన్ద్రో నమ్రమస్తకః ॥ 33

తుణ్డముద్ధృత్య గర్జన్ వై వినివృత్య యయౌ వనమ్ ।
తస్మిన్ గతే గజే తత్ర హయాఽఽరూఢః సమాయయౌ।
ఈహామృగం విచిన్వానః పుష్పలావీసమీపతః ॥ 34

## భగవతః కన్యకానాం చాన్యోన్యసంవాదః

తాః సమేత్య స చోవాచ తురగోపరి సంస్థితః ।
'అత్రాఽఽగతో మృగః కశ్చిదీహామృగ ఇతీరితః ।
దృష్టో వా భవతీభిః స బ్రూత మే కన్యకా' ఇతి ॥ 35







ప్రకాశించు మెరుపు తీగతోకూడిన శరత్కాల మేఘమువలె మిక్కిలిఎత్తగు నా గుఱ్ఱముమీద మన్మథునిబోలు కాంతిగలిగిన కృష్ణవర్ణుడగు పురుషుడొక్కడు 27

తామరరేకులవంటి చెవులవరకు దీర్ఘమగు నేత్రములుకలిగి పలచని నారచే చుట్టబడిన నల్లని పిల్లవెంట్రుకలునూ, 28

పద్మరాగమణులకాంతిలో ప్రకాశించుచున్న కుండలములను, ఒక చేతితో సువర్ణరత్న ఖచితమగు శార్ఙ్గమను దివ్యమైన ధనస్సును. 29

మరియొక చేతితో బంగరుబాణమునుపూని, సన్నని నడుము నందు పచ్చని పీతాంబరమును, 30

రత్నఖచితమైన కంకణములు, భుజకీర్తులు, మొలత్రాడును ధరించి విశాలవక్షస్థలమున కుడి చుట్లతోనున్న శ్రీవత్సమును, 31

బంగారు యజ్ఞోపవీతముచే ప్రకాశించు భుజముకలిగి వేట జంతువు (తోడేలు)ను మహావేగముతో వెంబడించుచు వీరికి గనుపించెను. 32

ఆయననుగాంచి స్త్రీలు ఆశ్చర్యపడినవారై చిరునగవుతో నచ్చటనే నిలచిరి. గుఱ్ఱముపై నధిష్టించియున్న నాతనిని గాంచినంతనే గజరాజము తలను వంచి 33

(మర్యాద సూచకముగా) తొండమునెత్తి గర్జించుచు వనమునకు మరలిపోయెను. అంతట నా యేనుగుమరలిపోగనే వేట మృగమును వెదకికొనుచు నశ్వారోహకుడు పువ్వులను కోయు వారి వద్దకు వచ్చెను. 34

## శ్రీనివాసుడు కన్యకలు సంభాషించుకొనుట

అతడు గుఱ్ఱముపై నధిష్టించియుండి వారిని సమీపించి "ఇచ్చటకేదైన ఈహామృగమనబడు మృగమువచ్చెనా? మీరు చూచితిరో లేదో నాకు తెలుపుడని యడిగెను. 35

**శ్రీవరాహ ః-**

ప్రత్యూచుస్తాస్తు తం కన్యా 'దృష్టోఽస్మాభిః న కశ్చన ।
కిమర్థమాగతోఽస్మాకం వనం వరధనుర్ధరః ॥ **36**

అత్రావధ్యా మృగాః సర్వే వర్తమానా నిషాదప! ।
ఆశు గచ్ఛ వనాదస్మాత్ ఆకాశాత్మజపాలితాత్' ॥ **37**

ఇతి తాసాం వచః శ్రుత్వా హయాదవరురోహ సః ।
'కాస్తు యూయమియం చాపి కనకామ్బుజసన్నిభా ॥ **38**

సుభగా చారుసర్వాఙ్గీ పీనోన్నతపయోధరా ।
బ్రూత మేఽహం గమిష్యామి శ్రుత్వా స్వస్యాలయం గిరిమ్'॥ **39**

ఇతి తస్య వచః శ్రుత్వా ధరణ్యాత్మజయేరితా ।
సఖీ పద్మావతీ ప్రాహ నిషాదం పర్వతాలయమ్ ॥ **40**

'ఆకాశరాజతనయా వసుధాతలసమ్భవా ।
అస్మాకం నాయికా శూర ! పద్మినీ నామ నామతః ॥ **41**

బ్రూహి త్వం సుభగాకార! కిం నామా కస్య వా సుతః?।
జాతిః కా కుత్ర తే వాసః కిమర్థం త్వమిహాగతః? ॥ **42**

ఇతి పృష్టః స తాః ప్రాహ మన్దస్మితముఖామ్బుజః ।
'దివాకరకులం ప్రాహుః అస్మాకం తు పురావిదః ॥ **43**

యస్య నామాన్యనన్తాని పావనాని మనీషిణామ్ ।
వర్ణతో నామతశ్చాపి కృష్ణం ప్రాహుస్తపస్వినః ॥ **44**

బ్రహ్మద్విషాం సురారీణాం యస్య చక్రం భయావహమ్ ।
యస్య శఙ్ఖధ్వనిం శ్రుత్వా మోహమీయుర్హి వైరిణః ॥ **45**







**శ్రీవరాహుడు ః-**

ఆ కన్యలాతనితో–మేమేమృగమును చూడలేదు. నీవీ మా వనమునకు శ్రేష్ఠధనుర్ధారివై యేల వచ్చితివి? 36

వ్యాధరాజా! ఇచ్చటి మృగములేవియును, చంపదగినవిగావు. ఆకాశరాజుపుత్రి పాలించు నీ వనమునుండి శీఘ్రముగా పొమ్ము. 37

అని వారి పలుకగా నాకర్ణించి యాతడు గుర్రమునుండి దిగి మీరెవరు? బంగరు పద్మమువంటి యీమె 38

అందమైనదై, సుందర అవయవసౌష్ఠవముకలిగి, బలసిన ఎత్తగు పయోధరములుగల యీమె యెవరో నాకు దెలుపుడు. వినిన తరువాత నేను నా స్థానమగు పర్వతమున కేగుదును. 39

అతని మాటలను విని భూపుత్రిచే చెప్పబడినదై పద్మావతియను సఖి పర్వత నివాసియగు నిషాదునితో నిట్లనియెను. 40

ఈమె ఆకాశరాజ తనయ. భూమినుండి పుట్టినది. మాకు నాయిక. పేరు పద్మావతి, 41

సుందరుడా! నీ పేరేమి? ఎవరి పుత్రుడవు? నీ జాతియేమి? నీ నివాసయెచ్చట? ఎందులకు నీవిచ్చటికి వచ్చితివి? తెలుపుము. 42

అని యడుగ నాతడు ముఖముపై చిరునవ్వు ప్రకాశింప వారితో నిట్లు బలికెను. మాది సూర్యవంశమని మా పూర్వులు చెప్పుచుందురు. 43

ఎవని నామములనంతములో, స్మరించు మనుజులకు పాపహ రములో అట్టి నన్ను రంగువలనను పేరువలనను కృష్ణుండని పండితులందురు. 44

బ్రాహ్మణ ద్వేషము కలవారికి, దేవశత్రువులకు ఎవని చక్రము భయమును కలిగించుచు శబ్దధ్వనిచేతనే శత్రువులను మోహము పరుపఁజాలునో, 45

యస్య వై ధనుషస్తుల్యం  ధనుర్నైవామరేష్వపి ।
తం మాం వీరపతిం ప్రాహుః వేఙ్కటాద్రినివాసినమ్ ॥ 46

తస్మాదద్రితటాత్ సోऽహం నిషాదైరనుగైర్వృతః ।
మృగయార్థం హయారూఢో యుష్మాకం వనమాగతః ॥ 47

మయాऽప్యనుద్రుతః కశ్చిత్ మృగో వాయుగతిర్యయౌ ।
తమదృష్ట్వా వనం పశ్యన్ దృష్టవాన్ సుభగామిమామ్ ॥ 48

కామాదిహాऽऽగతోऽహం వా మయా కిం లభ్యతే త్వియమ్!।
ఇతి కృష్ణవచః శ్రుత్వా క్రుద్ధాస్తాః పునరబ్రువన్ ॥ 49

'ఆకాశరాజో దృష్ట్వా త్వాం కృత్వా నిగడబన్ధనమ్
యావన్నయతి తావ త్త్వం గచ్ఛ శీఘ్రం స్వమాలయమ్॥ 50

తర్జితస్తాభిరేవం స హయమారుహ్య శీఘ్రగమ్ ।
యుక్తః స్వానుచరైః సర్వైః యయౌ ద్రుతతరం గిరిమ్॥ 51

*ఇతి శ్రీవారాహపురాణే భూగోళోపాఖ్యానే ధరణీవరాహసంవాదే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే ఉత్తరార్ధే ఉద్యానవాసిన్యాః పద్మావత్యాః సమీపే నారదాగమన - శ్రీ శ్రీనివాస మృగయాదివర్ణనం నామ చతుర్థోऽధ్యాయః*

# అథ పఞ్చమోऽధ్యాయః

## పద్మావతీదర్శనేన శ్రీనివాసస్య మోహప్రాప్తిః

**శ్రీవరాహః :-**

సమ్ప్రాప్య చాऽऽలయం దివ్యమవతీర్య హయోత్తమాత్।
విసృజ్య సానుగాన్ సర్వాన్  దేవాన్ కైరాతరూపకాన్ ॥ 1







దేవతలలోనైనను నెవని ధనస్సునకు సాటియైన ధనువులేదో అట్టి నన్ను వీరపతిని, శ్రీవేంకటాచలనివాసినిగా నెరుంగుడు. 46

ఆ పర్వతచరియనుండి నేను కిరాతమిత్రులతోగూడి వేటకై తురగము నెక్కి మీ వనమునకు వచ్చితిని. 47

నేనును ఒక మృగమును వెంబడించితిని కాని యది వాయు వేగముతో పారిపోయెను. దానిని వెదకుచువచ్చి నేనీ సుందరిని గాంచితిని. 48

నేను కోరికతో నీమె కొఱకై వచ్చినచో నాకీమె లభ్యమగునా? యను కృష్ణుని మాటలను విని చెలికత్తెలు కోపించి యిట్లనిరి. 49

ఆకాశరాజు చూచిన నిన్ను సంకెలలువేసి తీసికొనిపోవును. నీ విపుడే యిందుండి నీ నివాసమునకు తొందరగ నేగుము. 50

ఇట్లు వారిచే భయపెట్టబడి శీఘ్రగామియగు తన గుఱ్ఱమునెక్కి స్నేహితులతో గూడ శీఘ్రముగా పర్వతమునకేగెను. 51

**ఇది శ్రీవరాహపురాణమున భూగోళోపాఖ్యానమున ధరణీవరాహ సంవాదమున శ్రీ వేంకటాచలమాహత్మ్యమున ఉత్తరార్థమున ఉద్యానముననున్న పద్మావతి వద్దకు నారదుడు వచ్చుట శ్రీశ్రీనివాసుని వేటను వర్ణించుటయనెడు నాలుగవ అధ్యాయము.**

# అయిదవ అధ్యాయము

## పద్మావతీదర్శనముచే శ్రీనివాసునకు మోహము కలుగుట

**శ్రీవరాహస్వామి -**

శ్రీనివాసుడు తన యింటికేగి గుఱ్ఱమునుండి దిగి కిరాత వేషముతో తన వెంబడి వచ్చిన దేవతలనందరను విడచి 1

'విశ్రమధ్వ' మితి ప్రోచ్య వివేశ మణిమణ్డపమ్।
ఆరుహ్య మణిసోపానం పఞ్చకక్ష్యా అతీత్య చ॥ 2

ముక్తాగృహం సమాసాద్య తస్మిన్ లోలాయితే శుభే ।
నవరత్నమయే మఞ్చే సంవివేశావశో హరిః ॥ 3

సంస్మరన్ పద్మగర్భాభాం తామేవాఽఽయతలోచనామ్ ।
తనుమధ్యాం పీనకుచాం మన్దస్మితముఖామ్బుజామ్॥ 4

క్షీరాబ్ధితనయామేవ మేనే పద్మోద్భవాం శుభామ్ ।
తస్యాం గతమనా దేవః శ్రీనివాసో ముమోహ చ ॥ 5

## ముహ్యమానం శ్రీనివాసం ప్రతి వకుళమాలికోక్తిః

తతో మధ్యాహ్నసమయే కృత్వాఽన్నం దివ్యముత్తమమ్
సూపదంశం సుగన్ధఞ్చ దేవార్హమతిశోభనమ్ ॥ 6

శుద్ధాన్నం పాయసాన్నఞ్చ గౌడం ముద్గాన్నమేవ చ ।
కృత్వా పఞ్చవిధాపూపా న్ పూరికావటకానపి ॥ 7

దేవం ద్రష్టుం యయౌ శీఘ్రం సఖీ వకుళమాలికా ।
పద్మావతీ పద్మపత్రా చిత్రరేఖాసమన్వితా ॥ 8

నివేశ్య ద్వారి దేవస్య తాః సర్వాః ప్రమదోత్తమాః ।
వివేశ తత్సమీపం సా స్వయం వకుళమాలికా ॥ 9

గత్వా సమీపం దేవస్య వవన్దే భక్తిభావతః ।
దృష్ట్వాఽథ దేవం వివశం పర్యఙ్కే రత్నభూషితే ॥ 10

పాదసంవాహనం కృత్వా నిమీలితవిలోచనమ్ ।
తం ధ్యాయన్తఞ్చ కిమపి వ్యాజహార శుచిస్మితా ॥ 11







"మీరిక విశ్రమించుడ"ని పలికి మణిమండపమున ప్రవేశించి మణిసోపానములనెక్కి యైదు ముంగిళ్ళనుదాటి 2

ముక్తాగృహమునకేగి యచ్చట నందమగు నవరత్నఖచితమగు తల్పమున స్వాధీనము తప్పి విశ్రమించెను. 3

మాటిమాటికి తామరపువ్వు మధ్యభాగ కాంతివంటి కాంతి కలిగినట్టియు, విశాలనేత్రియు, కృశించిననడుము కలదియు, బలసిన వక్షోజములు కలదియు, చిరునవ్వు చిందులాడు ముఖపద్మము కలదియునగు 4

పద్మము నుండి పుట్టిన నామెను పాలకడలి నుండి బుట్టిన లక్ష్మియనియే తలంచుచు ఆమెయందు సంలగ్న మానసుడై శ్రీనివాసుడు మోహమునందెను. 5

## మోహించిన శ్రీనివాసునితో వకుళమాలిక పలికిన పలుకులు

అనంతరము మధ్యాహ్న సమయమున మంచి వ్యంజనము లతో (నంజుకొను పదార్థములతో) పరిమళించుచున్న దేవయోగ్యమును, దివ్యమును 6

నగు శుద్ధాన్నమును క్షీరాన్నమును, బెల్లముతో కలిపి పెసరపప్పుతో వండిన అన్నమును, (చక్కెర పొంగలి) 7

పూరీలును, వడలును, గూర్చి యైదు విధములగు నప్పములను జేసి సఖియగు వకుళమాలిక పద్మావతి పద్మపత్ర చిత్రరేఖయను సఖురాండ్రతో కూడి శ్రీనివాసుని చూచుట కేతెంచెను. 8

ఆ సఖులను ద్వారమువద్దనే నిలిపి వకుళమాలిక మాత్రము స్వయముగా శ్రీనివాసుని సమీపించెను, 9

ఆమె దేవుని సమీపించి భక్తితో నమస్కరించెను. రత్నాలంకృత మంచమున మోహముచే పరవశుడైయున్న శ్రీనివాసునిగాంచి 10

పాదములనొత్తి నిమీలితనేత్రుండై దేనినిగూర్చియో యోచించు చున్న యాతనితో చిరునవ్వునవ్వుచు నిట్లని బలుకదొడఁగెను. 11

'ఉత్తిష్ఠ దేవదేవేశ! కిం శేషే పురుషోత్తమ! ।
పరమాన్నం కృతం దేవ భోక్తుమాగచ్ఛ మాధవ ॥ 12

కిం వా త్వమార్తవచ్ఛేషే సర్వలోకార్తినాశన! ।
మృగయామటతా దేవ! కిం దృష్టం భవతా వనే ॥ 13

అవస్థా తే విశాలాక్ష! కాముకస్యేవ దృశ్యతే ।
కా దృష్టా దేవకన్యా వా మానుషీ వాఽహికన్యకా? ।
బ్రూహి మే త్వమచిన్త్యాత్మన్! కన్యాం తాం చిత్తహారిణీమ్॥ 14

శ్రీవరహ ః-
తస్యాస్తద్వచనం శ్రుత్వా నిశ్వాసమకరోద్విభుః ।
నిశ్వసన్తం పునః ప్రాహ ప్రీతా వకుళమాలికా ॥ 15

'ఏవం మనోహరా కా సా తవాపి పురుషోత్తమ!?' ।
తామవోచద్ధృషీకేశో వక్ష్యామి శృణు తత్త్వతః ॥ 16

## శ్రీనివాసోక్త పద్మావతీపరిణయకారణాని

శ్రీభగవాన్ :-
'పురా త్రేతాయుగే పుణ్యే రావణం హతవానహమ్ ।
తదా వేదవతీ కన్యా సాహాయ్యమకరోచ్ఛ్రియః ॥ 17

సీతారూపాఽభవల్లక్ష్మీః జనకస్య మహీతలాత్ ।
గతే మయి తు మారీచం హన్తుం పఞ్చవటీవనే ॥ 18

మమానుజోఽపి మామేవ సీతయా చోదితోఽన్వయాత్ ।
తదన్తరే రాక్షసేన్ద్రో హర్తుం సీతాముపాయయౌ ॥ 19







దేవాధిదేవా! పురుషోత్తమా! లెమ్ము. ఏల పవ్వళించియున్నావు? మాధవా! పరమాన్నములు సంసిద్ధముగనుంచితిని భుజింతువు రమ్ము. 12

నీవు రోగివలె పవళించుట కేమిహేతువు? నీవు లోకములోని వారియార్తినంతయు నశింపచేయువాడవు గదా! దేవా! వేటకై తిరుగుచున్న నీకేమి యచట గానుపించెను? 13

విశాలాక్షా! నీయవస్థజూడ కాముకునివలెనున్నది. దేవకన్యకను గాంచితివా? మనుష్యకన్య గన్పట్టెనా? నాగకన్య గోచరించెనా? నీ మనోహారిణియైన నా కన్యకను నా కెఱింగింపుమ"ని యడిగెను. 14

**శ్రీ వరాహస్వామి :-**
ఆ మాటలనువిని శ్రీనివాసుడొకసారి నిట్టూర్చెను. వకుళ మాలిక నిట్టూర్పులు విడచుచున్న శ్రీనివాసుని గాంచి మరల నిట్లనియెను. 15

పురుషోత్తమా! నీకును మనోహారిణియగు నామె యెవరై యుండును? అని గ్రుచ్చిగ్రుచ్చి ప్రశ్నింపగా శ్రీనివాసుడు యదార్థముగా చెప్పదనువినుమని యిట్లు చెప్పనారంభించెను. 16

## శ్రీనివాసుడు తెలిపిన పద్మావతీపరిణయ కారణములు

**శ్రీ భగవానుడు :-**
పూర్వము పుణ్యమగు త్రేతాయుగమున నేను రావణుని సంహరించితిని. అపుడు వేదవతీయను కన్య లక్ష్మీదేవికి సాహాయ్యము నొనరించెను. 17

భూలోకమున లక్ష్మి జనకమహారాజు పుత్రిగా భూమినుండి యవతరించెను. పంచవటీవనమున నేను మారీచుని జంపుటకు వెళ్ళగా 18

నా సోదరుడగు లక్ష్మణుడుగూడ సీతాప్రేరితుడైనన్నను గమించెను. అంతలో రాక్షసేంద్రుడగు రావణుడు సీతను హరించుటకు సమీపించెను. 19

అగ్నిహోత్రగతో వహ్నిః తం జ్ఞాత్వా రావణోద్యమమ్ ।
ఆదాయ సీతాం పాతాలే స్వాహాయాం సన్నివేశ్య చ ॥ 20

తేనైవ రక్షసా స్పృష్టాం పురా వేదవతీం శుభామ్ ।
అగ్నౌ విసృష్టదేహాం తాం సంహర్తుం రావణం పునః ॥ 21

సీతాయా రూపసదృశీం కృత్వా చైవోత్ససర్జ హ ।
సా రావణహృతా భూత్వా లఙ్కాయాఞ్చ నివేశితా॥ 22

హతే తు రావణే పశ్చాత్ పునరగ్నిం వివేశ సా ।
అగ్నిస్తు రక్షితాం లక్ష్మీం స్వాహాయాం మమ జానకీమ్॥ 23

దత్త్వా హ స్తే చ మామాహ సీతయా సహితం శిఖీ ।
"ఇయం వేదవతీ దేవ! సీతాయాః ప్రియకారిణీ! ॥ 24

సీతార్థం రాక్షసపురే తేన బన్దీకృతా స్థితా ।
తస్మాదేనాం వరేణైవ ప్రీణయ త్వం శ్రియా సహ" ॥ 25

ఇతి వహ్నివచః శ్రుత్వా సీతా మామవదచ్ఛుభా ।
"మమ ప్రీతికరీ నిత్యమియం వేదవతీ విభో! ।
తస్మాత్పరం భాగవతీం దేవైనాం వరయ ప్రభో" ॥ 26

శ్రీభగవాన్ :-
"తథా దేవి కారిష్యామి హ్యష్టావింశే కలౌ యుగే ।
తావదేషా బ్రహ్మలోకే వసత్వమరపూజితా ॥ 27

పశ్చాత్తు భూమితనయా భవిష్యతి వియత్సుతా" ।
ఇతి దత్తవరా పూర్వం మయా లక్ష్మ్యా చ సున్దరీ ॥ 28







అగ్నిహోత్రవేదికలోనున్న అగ్ని రావణుని ప్రయత్నము నెఱింగి సీతను పాతాళములో స్వాహాయందు ప్రవేశపెట్టి 20

పూర్వమా రావణునిచే స్పృశింపఁబడి యగ్నియందు దేహ మును విడచిన యా వేదవతిని రావణుని సంహారార్థమై 21

సీతవలె తయారు గావించి (యాశ్రమమునందు) విడచెను. ఆమెయే రావణునిచే హరింపబడి లంకలో ప్రవేశ పెట్టబడెను. 22

రావణుడు చంపబడిన తరువాత నామె మరలనగ్నిలో ప్రవేశించెను. అగ్నిదేవుడునూ స్వాహాచేత రక్షింపబడిన లక్ష్మి యవతారమగు నా సీతను 23

నా హస్తమందు సమర్పించి సీతతోకూడిన నన్ను గాంచి "రామా! ఈమె వేదవతి. సీతకు శ్రేయోభిలాషిణి. 24

సీతకొరకై లంకలోరావణునిచే బంధింపబడియున్నది. కావున నీవేదైన వరమునొసంగి వేదవతిని సీతతోకూడ సంతోషపరుచు మ'ని పలికెను. 25

ఇట్లు హుతాశనుడు పలికినంతనే సీత నాతోనిట్లనియెను. స్వామీ! ఈ వేదవతి నాకెల్లపుడును హితకారిణియైయున్నది. ఈమె పరమ భాగవతోత్తమురాలు కావున మీరీమెను వరింపప్రార్థించుచున్నాన'ని కోరెను. 26

శ్రీనివాసుడు :-
ఆమాటలను విని నేను "దేవీ! 28వ కలియుగముననట్లే యాచరించెదను. అంతవరకీమె బ్రహ్మలోకమున సుర పూజితయై యుండుగాక! 27

అనంతరము భూదేవి పుత్రియై అకాశరాజు కుమార్తెయై విలసిల్లును. అని యిట్లు నాచేతనులక్ష్మిచేతను వేదవతికి వరమీయబడెను. 28

అద్య నారాయణపురే సమ్భూతా ధరణీతలాత్ ।
పద్మాసమా పద్మనేత్రీ పద్మా దత్తవరా సతీ॥ 29

సఖీభిరనురూపాభిః వనే పుష్పాణి చిన్వతీ ।
మృగయామటతా తత్ర మయా దృష్టా మనోరమా ॥ 30

తస్యా రూపం మయా వక్తుం న శక్యం శతహాయనైః ।
లక్ష్మ్యేవ చ తయా మేఽద్య సఙ్గమో భవితా యది ॥ 31

ప్రాణాః స్థిరా భవిష్యన్తి సత్యమిత్యవధారయ ।
త్వం తత్ర గత్వా తాం కన్యాం దృష్ట్వా వకుళమాలికే! ॥ 32

జానీహి రూపలావణ్యాదియం యోగ్యేతి చాస్య వై ।
అనవద్యా విశాలాక్షీ పద్మేన్దీవరలోచనా' ॥ 33

## వియద్రాజపురం ప్రతి వకుళమాలికాగమనమ్

ఇత్యుక్త్వా మోహమాపన్నం తం ప్రాహ వకుళా పునః ।
'ఇతో గచ్ఛామి దేవేశ! మనోజ్ఞా తవ యత్ర సా ॥ 34

మార్గం వద రమాధీశ! గమిష్యే యేన తాం ప్రతి' ।
ఏవముక్తో రమాధీశః! తాం ప్రాహ వకుళస్రజమ్ ॥ 35

'ఇతో గచ్ఛ మహాభాగే! శ్రీనృసింహగుహా యతః ।
తన్మార్గేణావతీర్యాఽస్మాత్ భూధరేన్ద్రాత్ మనోరమాత్॥ 36

అగస్త్యాశ్రమమాసాద్య దృష్ట్వా లిఙ్గం తదర్చితమ్ ।
'అగస్త్యేశ' ఇతిఖ్యాతం సువర్ణముఖరీతటే ॥ 37

తీరేణైవ తతో గచ్ఛ శుకబ్రహ్మఋషేర్వనమ్ ।
పశ్యన్తీ స్వర్ణముఖరీం తత్ర కల్లోలమాలినీమ్ ॥ 38







నేడామె నారాయణపురమున భూమినుండి పుట్టినది. పద్మము వంటి ముఖము కలదై పద్మనేత్రయై లక్ష్మిచే వరమీయబడినదై 29

తన కనుకూలురగు సఖురాండ్రతో వనమున పుష్పములను కోయుచు వేటకై తిరుగుచున్న నాకు ఆ మనోహారిణి గానుపించినది. 30

ఆమె సౌందర్యము నూరువత్సరములలోగూడ నేను వర్ణింప జాలను. లక్ష్మితోవలె నామెతో నేడు నాకుసంతోషముకలిగి ననే 31

నాప్రాణములు స్థిరముగా నిలుచును. ఇది నిజమని నమ్ముము. వకుళమాలికా! నీవు నేడచ్చటికేగి యాకన్యను చూచి 32

పద్మేందీవరములవంటి విశాలనయనములు గల యాపవిత్ర కన్య రూపలావణ్యాదులచే నాకు తగినదేమో గుర్తెఱుంగుము. 33

## ఆకాశరాజనగరికి వకుళమాలిక వచ్చుట

అని వర్ణించి మోహమును చెందిన శ్రీనివాసునితో వకుళమాలిక దేవాదిదేవా! మనోహారిణియగు నామె యెచ్చటనున్నదో యచ్చట కిపుడేయేగెదను. 34

ఆమె నివాసమునకేగు మార్గమునుతెలుపుమ"ని యడుగగా వకుళమాలికకాతడు ఇట్లని పలికెను. 35

పుజ్యూరాలా! నీ వీ పర్వతమునుండి నృసింహ గుహామార్గమున నీకొండ క్రిందకుదిగి 36

అగస్త్యాశ్రమమునకేగి యాతదర్చించు "అగస్త్యేశ"యని ప్రసిద్ధమైన లింగమునుజూచి సువర్ణముఖరీనది యొడ్డునేబట్టి పోవుచు 37

తరంగించుచున్న స్వర్ణముఖిని దర్శించుచు శుకమహాయోగి వనమున కేగుము. 38

తత్ర పద్మసరో నామ పావనం పద్మసంయుతమ్ ।
తత్ర స్నాత్వాఽథ తత్తీరే తపన్తం మునిసత్తమమ్ ॥ 39

ఛాయాశుకం నమస్కృత్య కృష్ణఞ్చ బలసంయుతమ్ ।
ఆరాధ్యమానం మునినా శుకేన సతతం శుభే! ॥ 40

ఇన్ద్రనీలమణిశ్యామం పీతనిర్మలవాససమ్ ।
తీర్థయాత్రాం గమిష్యన్తం బలభద్రం సితాఽకృతిమ్॥ 41

ఉపాసయన్తం మన్త్రాణి ముక్తాన్వితకరద్వయమ్ ।
ఉద్యన్తం పాదుకాయుక్తం బలభద్రం ప్రణమ్య చ ॥ 42

ఆదాయ స్వర్ణకమలం సరసోఽస్మాద్వరాననే ।
తీర్త్వా సువర్ణముఖరీం  వనాన్యుపవనాని చ ॥ 43

అరణీతీరమాసాద్య విశ్రమ్య చ వనాన్తరే ।
నారాయణపురీం దృష్ట్వా విస్మయఞ్చ గమిష్యసి ॥ 44

తస్యాశ్చోపవనే వృక్షాన్ పుష్పాఢ్యాన్ ఫలసంయుతాన్ ।
పనసామ్రశిరీషాంశ్చ కున్దతిన్దుకపాటలాన్ ॥ 45

పున్నాగనాగవరుణరసాలాఙ్కోలచమ్పకాన్।
వకుళామలకాన్ సాలాన్ తాళహిన్తాలపద్మకాన్ ॥ 46

జమ్బూనిమ్బకదమ్బైలాపిప్పలీమధుకార్జునాన్।
ప్రియఙ్గుహిఙ్గుఖర్జూరమాయూరాశోకలోధ్రకాన్॥ 47

అశ్వత్థోదుమ్బర ప్లక్షబదరీ భూర్జకీచకాన్ ।
చిఞ్చాకింశుకమన్దార శాల్మలీబీజపూరకాన్ ॥ 48







అచ్చట పవిత్రమును పద్మములతో గూడిన పద్మసరోవరమున స్నానము నాచరించి తపమాచరించుచున్న మునిశ్రేష్ఠుడగు 39

ఛాయాశుకునకు నమస్కరించి యాతనిచే నిరంతరమారా ధింపబడుచున్న బలరామ సహితుడును. 40

ఇంద్రనీలమణివలె నల్లనగు వాడును పచ్చని పీతాంబరమును ధరించి కృష్ణుని తీర్థయాత్రల కేగుచున్నట్టియు, తెల్లనిరంగు గలిగి నట్టియు, 41

రెండు చేతులకును ముక్తామాలలుధరించిన మంత్ర జపమొన ర్చుచూ ప్రయాణమునకు సంసిద్ధమగుచు పాదుకలు ధరించిన బలరామునకునూ నమస్కరించి, 42

ఈసరస్సునుండి స్వర్ణకమలమును తీసికొని సువర్ణముఖరిని దాటి వనములను, ఉపవనముల నతిక్రమించి 43

ఆరణీతీరమునుజేరి యచటి వనమధ్యమున విశ్రమించి నారా యణపురమును గాంతువేని నీవాశ్చర్యమును చెందుదువు. 44

ఆ నారాయణపురమును పరిసరములలోని ఉపవనములందు పూలతోను, పండ్లతోను కూడిన పనస, మామిడి, దిరిసెన, తిరుగుడు, తుమ్మికి, కలిగొట్టు వృక్షములను, 45

సురపొన్న, పొన్న, ఉలిమిరి, అందుగు, ఊడుగు, సంపెంగ చెట్లను, పొగడ, ఉసిరి, మద్ది, తాటి, గిఱకతాడి, పద్మకవృక్షము లను, 46

నేరేడు, వేప, కడప, పెద్దయేలకి, ఊషణ, ఇప్ప, ఏఱుమద్ది, ప్రేంకణ, ఇంగువ, ఖర్జూర, ఓమ(వాము), అశోక, లొద్దుగు(లోధ్ర) చెట్లను, 47

రావి, మేడి, జువ్వి, రేగు, బుజపత్తిరి, వెదురు, చింత, మోదుగు, మందార, బూరుగు, మాదీఫల వృక్షములను, 48

పూగనారఙ్గలికుచనారికేళవనాకులాన్।
మల్లికామాలతీకున్దయూథికాకేతకీయుతాన్॥ 49

కరవీరాబ్జసమ్పన్నాన్రాజరమ్భావిరాజితాన్ ।
మయూర కీరగరుడ శుకసారససఙ్కులాన్ ॥ 50

భృఙ్గఝఙ్కారనిబిడాన్ ఆరామాన్ సుమనోహరాన్ ।
పశ్యన్తీ పరమం హర్షమ వాప్య చ నదీతటే ॥ 51

గత్వా పుష్పోత్తరే మార్గే పురీమిన్ద్రపురీసమామ్ ।
గఙ్గయేవావృతాం నిత్యం సరితా 'అరణి' నామయా ।
ఆకాశరాజనగరీం గత్వా తత్రోచితం కురు ॥ 52

శ్రీవరాహః -
ఇత్యాదిశ్య సురాధీశః సఖీం తాం వకుళాభిధామ్ ।
విసృజ్య శయేన శుభ్రే స శశ్యే శ్రీసమన్వితః ॥ 53

ప్రణమ్య దేవదేశం సఖీ వకుళమాలికా ।
గుఞ్జామణిసమాకారం రక్తాశ్వమధిరుహ్య సా ॥ 54

యథోక్తమార్గేణ యయౌ పశ్యన్తీ వివిధాన్ మృగాన్
మత్తేభాన్ పర్వతాకారాన్ శ్వేతదన్తవిభూషితాన్ ॥ 55

కరిణీయూథసహితాన్ జలదాఽఽదానతత్పరాన్ ।
సింహాన్ శ్వేతఘనప్రఖ్యాన్ సింహీయూథైరనుద్రుతాన్॥ 56

శార్దూలర్క్షాంశ్చ ఖడ్గాంశ్చ శరభాన్ గవయాన్ మృగాన్ ।
కృష్ణసారాంశ్చ గోమాయూన్ శశాంశ్చ ప్రియకానపి ॥ 57







పోక, నారింజ, నిమ్మ, కొబ్బరితోటలతో నిండిన ప్రదేశము లను, మల్లె, జాజి, మొల్ల, అడవిమొల్ల, మొగిలిచెట్లతో కూడిన వాటిని, 49

గన్నేరుపూలతో నిండిన ప్రదేశములను, ఆరటిచెట్లతో విరాజిల్లువాటిని, నెమళ్ళు, చిలుకలు, గ్రద్దలు, బెగ్గురు పక్షులతో కూడిన ప్రదేశములను, 50

తుమ్మెదలు ఝంకారములతో మారుమ్రోగుతూ మనస్సును దోచే సుందరమైన ఉపవనములను చూస్తూ (సువర్ణముఖరీ) నదీతీరములో పరమానందమును పొందిరి.
51

పుష్పోత్తర మార్గమునజని, సదా గంగవంటి యారణినదితో చుట్టుకొనబడి ఇంద్రపురితో సాటియగు ఆకాశరాజ నగరమునకేగి యచట నీకుఉచితమగురీతినాచరింపు"ని తెలిపెను. 52

**శ్రీవరాహస్వామి :-**
అని యిట్లు శ్రీనివాసుడు వకుళమాలిక కాజ్ఞాపించి యామెను బంపివైచి శోభాయుక్తుడై తెల్లనిశయ్యపై పవళించెను. 53

వకుళమాలికయు శ్రీనివాసునకు నమస్కరించి గురువిందమణి వంటి యెఱ్ఱని గుఱ్ఱమునెక్కి 54

వివిధ మృగములను, పర్వతాకారములై తెల్లని దంతములుగల ఏనుగులను జూచుచూ, 55

అది యాడయేనుగు గుంపులచే వెంబడింపబడుచు నీళ్ళను త్రాగుటలో తత్పరములగుట వీక్షించుచూ, శ్వేతఘనమని పేరు గాంచి ఆడసింహములచే ననుగమింపబడుచున్న సింహములను, 56

శార్దూలములను, ఎలుగుబంటులను, ఖడ్గమృగములను, శరభములను, గవయ మృగము (చమరీ లేక గురుపోతు)లను, లేళ్ళను, నక్కలను కుందేళ్ళను. 57

సారసాంశ్చ మయూరాంశ్చ మార్జారాన్ వనగోచరాన్।
వృకాన్ శుకాన్ సూకరాంశ్చ సువాచః పక్షిణస్తథా॥ 58

పశ్యన్తీ వివిధాకారాన్ తుష్యన్తీ చ ముహూర్ముహుః ।
ఆససాదాఽరణీతీరం పశ్చిమం పాదపాకులమ్ ॥ 59

అవతీర్యాఽరుణాదశ్వాత్ అగస్త్యేశసమీపతః ।
దృష్ట్వాఽగస్త్యేశ్వరం లిఙ్గమగస్త్యేన సుపూజితమ్ ।
తత్ర స్నాత్వా చ పీత్వా చ విశశ్రామ నదీతటే ॥ 60

## దివ్యోద్యానస్థపద్మావతీసఖీః ప్రతి వకుళమాలికోక్తిః

తత్రాఽఽగతా రాజగృహాత్ యోషితో దేవసన్నిధౌ।
సఖీః పద్మాలయాయాస్తా దృష్ట్వా వకుళమాలికా ।
గత్వా సమీపే తాసాం సా కిం వదన్తీం స్మ పృచ్ఛతి ॥ 61

**వకుళమాలికా :-**

'కా యూయం యోషితో బ్రూత విచిత్రాఽఽభరణస్రజః।
కుతః సమాగతా హ్యత్ర కిం కార్యం వోఽమలాననాః?' ॥ 62

తాస్తు తస్యా వచః శ్రుత్వా స్మితపూర్వమథాఽబ్రువన్
'శృణుష్వావహితా దేవి! వయం వక్ష్యామహేఽధునా॥ 63

ఇతి శ్రీవారాహపురాణే భూగోళోపాఖ్యానే ధరణీవరాహసంవాదే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
ఉత్తరార్ధే పద్మావతీదర్శనేన శ్రీనివాసస్య మోహప్రాప్త్యాదివర్ణనం
నామ పఞ్చమోఽధ్యాయః







బెగ్గురు పక్షులను, నెమళ్ళను, అడవి పిల్లులను, తోడేళ్ళను, చిలుకలను, పందులను, మధురధ్వనిగల పక్షులను ఇంక ననేక విధములైన ప్రాణులను 58

గాంచుచు మాటిమాటికి సంతసించుచు వృక్షరాజ సంకీర్ణమగు ఆరణీనదీ పశ్చిమతీరమును జేరెను. 59

ఎఱ్ఱనిగుఱ్ఱమునుండి అగస్త్యేశ్వర సమీపమునదిగి అగస్త్య పూజితమగు అగస్త్యేశ్వరలింగమునుగాంచి యానదియందు స్నానపానములనొనరించి నదీతీరమున విశ్రమించెను. 60

## దివ్య ఉద్యానవనముననున్న పద్మావతీ సఖురాండ్రతో వకుళమాలిక భాషించుట

రాజగృహమునుండి దేవసన్నిధానమున కేతెంచిన పద్మావతీదేవి సఖురాండ్రను గాంచి వారివద్ద కేగి వకుళమాలిక వారి వృత్తాంతము నిట్లడిగెను. 61

**వకుళమాలిక :-**

స్త్రీరత్నములారా! విచిత్రాభరణ మాలికల ధరించిన మీరెవరు? ఇక్కడ కెందుండి విచ్చేసితిరి. శుభ్రముఖులారా! మీకేమి పని? యని యడిగెను. 62

వారామె మాటలను విని చిరునవ్వు నవ్వుచు "దేవీ! మే మెవరమో తెలిపెదము, సావధానముగా వినుమ"ని తమ చరిత్రమును చెప్పుటకు ప్రారంభించిరి. 63

ఇది శ్రీవరాహపురాణమున భూగోళోపాఖ్యానమున భూ, వరాహ సంవాదమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున ఉత్తరార్ధమున పద్మావతీ దర్శనమున శ్రీనివాసునకు మోహముకలుగుట యనెడు యైదవ యధ్యాయము

# అథ షష్ఠోఽధ్యాయః

## వకుళమాలికాం ప్రతి సఖీవినివేదిత పద్మావత్యుదన్తః

యోషితః :-

"వయమాకాశరాజస్య శుద్ధాన్తనిలయాః స్త్రియః ।
సఖ్యః పద్మాలయాయా వై దుహితుర్వసుధాపతేః ॥ 1

రాజపుత్రీం పురస్కృత్య గతాః పూర్వం వనాన్తరమ్ ।
కుర్వన్త్యః పుష్పాపచయం రాజపుత్ర్యర్థమాకులాః ॥ 2

వృక్షమూలే సమాసీనాః తత్ర పశ్యామ పూరుషమ్ ।
ఇన్ద్రనీలశిలాశ్యామం ఇన్దిరామన్దిరోరసమ్ ॥ 3

ఈషత్స్మితముఖం చారుపీనదీర్ఘభుజద్వయమ్ ।
మృష్టపీతామ్బరం హేమబాణబాణాఽసనోజ్జ్వలమ్ ॥ 4

సువర్ణమకుటం హారకేయూరాదివిభూషితమ్ ।
తం తు పద్మాలయా దృష్ట్వా సఖీ కమలలోచనమ్॥ 5

ధృతహేమనిభాకారా 'పశ్య పశ్యే'తి సాఽబ్రవీత్ ।
పశ్యన్తీనాం తదాఽస్మాకం గతోఽన్తర్ధాన'మాశు సః ।
సా సఖీ మూర్ఛితాఽస్మాభిః నీతా రాజగృహం తతః॥ 6

## పద్మావతీముద్దిశ్య దైవజ్ఞం ప్రతి వియద్రాజకృతప్రశ్నాదిః

దృష్ట్వాఽస్వస్థాం నృపః పుత్రీమపృచ్ఛద్దైవచిన్తకమ్ ।
"వద విప్రేన్ద్ర! పుత్ర్యా మే గ్రహచారఫలం మునే'॥ 7

బృహస్పతిసమో విప్రో విచార్యాఽఽత్మని ఖేచరాన్ ।
'అనుకూలా గ్రహాః సర్వే తవ పుత్ర్యా నృపోత్తమ! ॥ 8







# ఆరవ అధ్యాయము

## వకుళమాలికతో సఖురాండ్రు చెప్పిన పద్మావతీ వృత్తాంతము

స్త్రీలు :-

మే మాకాశరాజుయొక్క అంతఃపురమున నివసించువారము. ఆకాశరాజు కుమార్తెయగు పద్మావతికి సఖురాండ్రము. 1

మున్నొకనాడు రాజపుత్రి ముందేగదా మేమున్నూ వనాంతరమున కేగి పువ్వులను కోయుచున్న రాజపుత్రిని ఆతురులమైగాంచి యుండి 2

వృక్షరాజము మొదటకూర్చుని యుంటిమి. ఇంతలో నచట యింద్ర నీలమాణిక్యమువలె నల్లనై లక్ష్మీనివాసభూత వక్షస్థలుడైనపురుషు నొకనిగాంచితిమి. 3

అతడు మందస్మిత వదనారవిందుడై సుందరమై బలసిన దీర్ఘభుజద్వయము కలవాడై పట్టుపీతాంబరమును ధరించి. బంగరు ధనుర్బాణములను ధరించి ప్రకాశించుచు 4

బంగరుకిరీటహారభుజ కీర్త్యాదిభూషణవిభూషితుడై విరాజిల్లు చుండెను. పద్మపత్రవిశాలనేత్రుడగు ఆతనిని మాసఖి పద్మావతి గాంచి 5

మేలిమిబంగరు శరీరఛాయకల మా సఖియైన పద్మావతి మాతో 'చూడుచూడు'మని పలుకుచు మాకు చూపగా మేము చూచుచుండగనే యాతడంతర్ధానము నందెను. మా నెచ్చెలి యంత మూర్ఛనందినదై మాచే రాజగృహమునకు గొనిపోబడెను. 6

## పద్మావతినిగూర్చి దైవజ్ఞుని ఆకాశరాజు ప్రశ్నించుట

ఆకాశరాజు తన పుత్రిక యస్వస్థతగా నుండుటనుగాంచి యొక దైవజ్ఞుని రావించి "బ్రాహ్మణోత్తమా! నా పుత్రికగ్రహచార ఫలమును చెప్పు" మని యడిగెను. 7

బృహస్పతి సమానుడగు నా బ్రాహ్మణుడు తనమనమున నక్షత్రములను, గ్రహములను గుణించుకొని "రాజా! నీ పుత్రిక గ్రహములన్నియు చాలననుకూలముగానున్నవి. 8

కిన్తు నిత్యం గ్రహఫలం కిఞ్చిత్ భ్రాన్తికరం నృప!' ।
తమువాచ పునర్ధీమాన్ ప్రశ్నకాలం విచార్య చ ॥ 9

ఛాయాం గుణిత్వా లగ్నఞ్చ ఫలాని చ విచార్య చ ।
'లగ్నే లగ్నాధిపశ్చన్ద్రః కేన్ద్రే చైవ బృహస్పతిః ॥ 10

నిద్రాతి దినపక్షీ తు ప్రశ్నపక్షీ తు రాజ్యగః ।
శృణు రాజన్! ఫలం తస్య స్వాస్థ్యమేవ భవిష్యతి ॥ 11

ఉత్తమః పురుషః కశ్చిత్ ఆగతః కన్యకాం ప్రతి ।
తం దృష్ట్వా మూర్ఛితా పుత్రీ తేన యోగం సమేష్యతి ॥ 12

తేనైవ ప్రేషితా కాచిత్ ఆగమిష్యతి కన్యకా ।
సా తు వక్ష్యతి యద్వాక్యం తద్ధితం తే భవిష్యతి ॥ 13

తత్కురుష్వ మహారాజ! సత్యం సత్యం వదామ్యహమ్ ।
కిఞ్చ సర్వార్థదం యత్తు సర్వవ్యాధివినాశనమ్ ॥ 14

వక్ష్యామి తత్కురుష్వాద్య పుత్ర్యా స్తవ సుఖావహమ్ ।
కారయాఽగస్త్యలిఙ్గస్య బ్రాహ్మణైరభిషేచనమ్' ॥ 15

### దైవజ్ఞోక్త్యా అగస్త్యలిఙ్గార్చనాయ విప్రాదిప్రేషణమ్

ఇత్యుక్త్వాఽథ గృహం యాతో రాజానం దైవచిన్తకః ।
ఆకాశరాజోఽపి తదా విప్రానాహూయ వైదికాన్॥ 16

అభ్యర్చ్యాఽఽజ్ఞాపయామాస 'గత్వా దేవాలయం ద్విజాః!।
మహాభిషేకం శమ్భోశ్చ కురుధ్వం మన్త్రపూర్వకమ్' ॥ 17

ఇత్యనుజ్ఞాప్య తానస్మాన్ ఆహూయాభ్యవదచ్ఛుభే! ।
'మహాభిషేకసమ్భారాన్ సమ్పాదయత కన్యకాః' ॥ 18







కాని నిత్యమగు గ్రహఫలము కొంచెము భ్రాంతికరముగా నున్నద" ని తెలుపుచు ప్రశ్నకాలమును విచారించి మరియు నిట్లనియెను. 9

ఛాయను లగ్నమును దాని ఫలితములను విచారించి లగ్నమున లగ్నాధిపతియగు చంద్రుడును, కేంద్రమున బృహస్పతియు నుండిరి. 10

దినపక్షి నిద్రించుచున్నది. ప్రశ్నపక్షి రాజ్యమునందున్నది. రాజా! ఆపక్షి నిట్లుండుటకు ఫలము ఈమెకారోగ్యము కలుగుటయే. 11

ఒకానొక ఉత్తమపురుషుడు కన్యకవద్దకు వచ్చియున్నాడు. అతనిని జూచి పుత్రికమూర్ఛనందినది. అతనితోసమాగమము లభింపగలదు. 12

ఆ పురుషునిచే పంపబడిన ఒక కన్యక ఇచటకు రాగలదు. ఆమె చెప్పినదంతయు నీకు హితమునే కూర్చును. 13

కావున నీవామెచెప్పిన రీతిని నడుచుకొనుము. నేనుచెప్పినది నిజము! నిజము, మరియు సర్వసిద్ధులు నొనగూర్చునదియు, అన్ని రోగములను బాపునదియు, 14

నీ పుత్రికకు సుఖము నొనగూర్చునదియునగు నొక యుపాయ మును చెప్పెదను. అగస్త్యలింగమునకు బ్రాహ్మణులచే అభిషేకమును చేయించుము. 15

### దైవజ్ఞులమాట ప్రకారము రాజగస్త్య లింగార్చనకై బ్రాహ్మణులను పంపుట

అనిచెప్పియా దైవజ్ఞుడింటికేగగనే ఆకాశరాజు వేదవిదులగు బ్రాహ్మణులను రావించి 16

వారిని పూజించి "బ్రాహ్మణోత్తములారా! మీరు దేవాలయమున కేగి ఈశ్వరునకు మహాభిషేకమును మంత్రపూర్వకముగా చేయించుడ"ని యాజ్ఞాపించెను. 17

అట్లువారితో చెప్పిపంపి మమ్ములను పిలచి "కన్యలారా! మీరతి రయమున మహాభిషేకమునకు వలయు సామగ్రులను సమ కూర్చుడ"ని చెప్పెను. 18

ఇత్యాజ్ఞప్తా నృపేణైవ వయం దేవాలయం గతాః ।
బ్రూహి త్వం సుభగేఽస్మాకం త్వదాగమనమఞ్జసా ॥ 19

కుతోఽసి కస్య వాఽర్థేన క్వ వా జిగమిషా హి తే? ।
దివ్యాశ్వమధిరుహ్యేమం దేవలోకాదివాగతా' ॥ 20

**శ్రీవరహః-**

ఇతి తాభిస్తదా పృష్టా హృష్టా వకుళమాలికా ।
ప్రోవాచ వాచం మధురాం హర్షయన్తీవ బాలికాః ॥ 21

**వకుళమాలికా :-**

'శ్రీవేఙ్కటాద్రేః ప్రాప్తాఽహం నామ్నా వకుళమాలికా ।
ధరణీం ద్రష్టుకామాఽహం ఆరుహ్యేమం తురఙ్గమమ్॥ 22

ద్రష్టుం శక్యా భవేద్దేవి! కిము తత్ర నృపాలయే' ।
ఇతి తస్యా వచః శ్రుత్వా తాః ప్రోచుర్నృపకన్యకాః ॥ 23

'అస్మాభిః సహితా త్వం వై ద్రక్ష్యసే ధరణీం శుభే ।
ఇత్యుక్తా సా తతస్తాభిరాగతా నృపమన్దిరమ్ ॥ 24

ఆగచ్ఛన్తీషు తాస్వేవం ధరణీ తు పులిన్దినీమ్ ।
ఆయాన్తీం వీథికాయాం సా సగుఞ్జాశఙ్ఖభూషితామ్॥ 25

## ధరణీకృత ప్రశ్నస్య పులిన్దినీప్రతివచనమ్

శిశుం స్తనన్ధయం పృష్ఠే బద్ధ్వా వస్త్రాఞ్చలేన వై ।
'వదామి సత్యం శృణుత భూతం భవ్యం భవిష్యకమ్'॥ 26

వదన్తీం వీథివీథీషు, తామాహూయ శుచిస్మితా ।
స్వర్ణశూర్పం సమాదాయ తస్మిన్ ముక్తా నిధాయ చ॥ 27







అట్లాజ్ఞాపింపబడిన మేము దేవాలయమునకు వెలితిమి. సుందరీ నీవెవరు నీయాగమమున కారణమును వెంటనే మాకు తెలుపుము. 19

నీ వెచ్చటిదానవు? ఎవని ప్రయోజనమునకై యెచటికేగ వలయునని నీ యభిలాషయో యెఱుంగబరచుము. ఈ దివ్యాశ్వము నధిరోహించి దేవలోకము నుండి వచ్చినట్లున్నావు" 20

**శ్రీవరాహస్వామి :-**

అని కన్యకలడుగగా వకుళమాలిక సంతసించి బాలికలను సంతసింప జేయునట్లు మధురముగానిట్లు బలికెను. 21

**వకుళమాలిక :-**

బాలికలారా? నేను వేంకటాద్రినుండి యిచ్చటకు వచ్చితిని. నా పేరు వకుళమాలిక. ధరణీదేవిని చూడవలెనని యీ గుఱ్ఱమునెక్కి వచ్చితిని. 22

ఆరాజమందిరమున ధరణీ దేవిని దర్శింప వలనుపడునా? యని యడుగగా నా రాజకన్య లిట్లనిరి. 23

"మాతో వచ్చిన చూడవచ్చును" అంతనా వకుళమాలిక రాచకన్నియలతో గూడి రాజమందిరమునకేగెను. అచట ధరణీదేవి గురువిందగింజలతోను శంఖములతోను అలంకరించుకొనిన సోదిచెప్పు చెంచితనొకర్తును. 24,25

## ధరణీదేవి ప్రశ్నలకు సోదికత్తె జవాబులిచ్చుట

పాలుత్రాగు పసివానినొకని వస్త్రాంచలమున వీపునకట్టుకొని "భూతభవిష్యద్వర్తమానములను నిజముగా తెలిపెదను. వినుడ"ని 26

వీధి వీధియందును నరచుచు నా వీధికేతించినదానిని పిలచి బంగరు చేటలో ముత్యములను పోసి. 27

త్రిప్రస్థమాత్రాన్ త్రీన్ రాశీన్ కృత్వా తస్యై నిధాయ చ ।
'వద సత్యం పులిన్దే త్వం ఏష్యద్వా భూతమేవ వా' ॥ 28

ఇత్యేవం ధరణీ దేవీ పృచ్ఛన్తీ తాం స్థితాఽభవత్ ।
పృష్టా సాఽవదదస్యాస్తు మనసా యద్విచిన్తితమ్॥ 29

'మధ్యరాశౌ చిన్తితం తే వద కల్యాణి మే ఋజు' ।
'ఓ' మిత్యాహాథ ధరణీ పులిన్దాం రాజవల్లభా ॥ 30

ధరణీ :-
రాశిరుక్తః ఫలం బ్రూహి ధనరాశిం దదామి తే ।
పులిన్దా-
సత్యం వదామి తే సుభ్రు! శిరోరత్నం ప్రయచ్ఛ మే' ॥ 31

ఇత్యుక్తా సా తు ధరణీ స్వర్ణపాత్రేఽన్నమాదదే ।
దత్త్వా తస్యై పులిన్దిన్యై 'సత్యం బ్రూ' హీతి సాఽవదత్॥ 32

సక్షీరమన్నమాదాయ దత్త్వా పుత్రాయ భామినీ ।
సా సత్యమవదత్ 'సుభ్రూః! దుహితుర్దేహశోషణమ్ ॥ 33

పురుషాదాగతం భీరు తద్రూపాదర్శనాదియమ్ ।
అఙ్గతాపం సమాపన్నా హ్యనఙ్గశరపీడితా ॥ 34

స తు దేవాదిదేవో వై వైకుణ్ఠాదాగతః స్వయమ్ ।
శ్రీవేఙ్కటాద్రిశిఖరే స్వామిపుష్కరిణీతటే ॥ 35

మాయావీ పరమానన్దః శ్రియా సహ రమాపతిః ।
కామరూపీ విహరతే స్వభక్తాభీష్టదో హరిః॥ 36







మూడుతూముల ముత్యములను మూడురాసులుగాజేసి యామె కొసంగి "నీవు జరుగబోవుదానిని జరిగిన దానిని నిక్కముగా వచింపుము. 28

అని యడుగుచుండెను. ఇట్లడుగగనే సోదికత్తియ ధరణీదేవి మనసునదలచిన దానినిట్లు చెప్పెను. 29

కల్యాణీ! నీవు మధ్యరాశిలో నాలోచించుచుంటివి కదా! నాకు సరిగా తెలుపు'మని యడిగెను. ధరణీదేవియవునని యంగీకరించెను. 30

**ధరణీదేవి :-**
సరియే నేను తలచిన రాశిని తెలిపితివి, దాని ఫలితమును తెలిపిన నీకు ధనరాశి నొసంగుదుననెను. **సోదికత్తియ** "రాణీ! నీ శిరోరత్నము నొసంగి సత్యము పలుకుదు"ననెను. 31

అంత ధరణీదేవి స్వర్ణపాత్రమున అన్నమును తీసికొనివచ్చి యా సోదె కత్తియకొసంగి "నిజమును తెలుపుమ"ని కోరెను. 32

ఆ సోదికత్తియ పాలన్నమును పుత్రునకు భుజింపజేసి "అమ్మా! నీవు నీపుత్రిక దేహమునారోగ్యమును చెందుటను గూర్చి యడుగుచున్నావు. 33

ఒక పురుషుని మూలముగ నిది కలిగినది. అతడు కన్పించక పోవుటచే మదన పరితప్తయై శరీరతాపమును పొందుచున్నది. 34

ఆ పురుషుడు దేవాధిదేవుడు. వైకుంఠమునుండి స్వయముగ వచ్చినవాడు. శ్రీవేంకటాచలమున స్వామిపుష్కరిణీతీరమున నున్నాడు. 35

మాయాస్వరూపుడు. పరమానంద కారకుడునగు శ్రియఃపతి లక్ష్మీదేవితో స్వేచ్ఛారూపధారియై తన భక్తులకోర్కెలు దీర్చుచు విహరించుచున్నాడు. 36

స తురఙ్గం సమారుహ్య విహరన్ కాననాన్తరే ।
ఆగత్యోపవనం రాజ్ఞి! తవ కన్యాం స దృష్టవాన్॥ 37

రమాసమామిమాం దృష్ట్వా స్వయం కామవశం గతః ।
స్వసఖీం లలితాం దేవః ప్రేషయిష్యతి తేఽన్తికమ్ ॥ 38

రమేవ తం సమేత్యైషా రమిష్యతి సుఖం చిరమ్ ।
ఏతత్సత్యం మమ వచః తస్యాఽద్యైవ నృపాత్మజే ॥ 39

పుత్రస్యాన్నం ప్రయ చ్ఛేతి తూష్ణీమాస పులిన్దినీ ।
అన్నం దత్త్వా పునర్భూమిం తస్యై తాం విససర్జ హ ॥ 40

తస్యాం వినిర్గతాయాం తు పులిన్దిన్యామనిన్దితా ।
ఉత్థాయ చాఙ్గణాత్తస్మాత్ వివేశాన్తఃపురం శుభమ్ ॥ 41

యత్ర పద్మాలయా కన్యా సమాస్తే స్వసఖీవృతా ।
గత్వా పుత్రీసమీపస్థాః కన్యాః కామాతురాం సుతామ్ ॥ 42

'పుత్రి! కిం తే కరిష్యామి వస్తు కిం వా ప్రియం శుభే!' ।
ఇతి మాత్రాఽభిపృష్టా సా మన్దమాహ మనస్వినీ॥ 43

## పద్మావతీనివేదిత భగవద్భాగవతలక్షణాని

'నేత్రాభిరామం యల్లోకే సతామపి మనఃప్రియమ్ ।
యం ద్రష్టుకామా బ్రహ్మాద్యా యత్తు సర్వగతం మహత్॥ 44

తేజసామపి తేజస్వీ దేవానామపి దైవతమ్ ।
భక్తైస్సద్భిరిహ ప్రాప్యమభక్తైర్న కదాచన ॥ 45







అతడొకనాడు గుర్రముపై నెక్కి వనాంతరమున విహరించుచు రాజుగారి వనమున కేతెంచి నీ కన్యను గాంచెను. 37

అచ్చట శ్రీదేవినిబోలు సౌందర్యముగల యీమెనుగాంచి తానును మన్మథతాపమునుజెంది తనకు లలితయగు సఖిని నీ వద్దకు బంపగలడు. 38

శ్రీదేవివలె నీమెయు నాతనిని త్వరలోనేబొంది చిరకాలము సుఖించును, నామాట నిజము. 39

నా పుత్రున కన్నమును పెట్టుమ"ని పలికి సోదికత్తె మిన్నకుండెను. ధరణిదేవి బాలునకన్నమును పెట్టి సోదికత్తెను పంపివేసెను. 40

సోదికత్తె యేగినంతనే ధరణీదేవి లేచి యా వాకిలినుండి యంతఃపురమున కేగెను. 41

సఖురాంద్రతో కూడిన పద్మావతిని సమీపించి మదనజ్వర పీడితురాలగు నామెతో, 42

"అమ్మా!" నీకు నేను చేయునదేమి? నీకే వస్తువుపై ప్రీతికలదు? నా కెఱింగింపుమని యడుగగా బుద్ధిమంతురాలగు పద్మావతి నెమ్మదిగానిట్లు బలికెను. 43

## పద్మావతి భగవద్భాగవతలక్షణమును పేర్కొనుట

అమ్మా! లోకమున సకలజననయనాభిరాముడును, సత్పురుషుల మనోభీష్టమును, బ్రహ్మాదులచేతను, చూడగోరు బడు వాడును సర్వవ్యాపియు పూజనీయుడును. 44

తేజస్సులలో తేజస్వియు, దేవాదిదేవుడును, సత్పురుషులగు భక్తులచే లభింపబడువాడును, దుష్టులకు కానరానివాడు నగు 45

తస్మిన్నేవ మనో మేఽమ్బ! వస్తునీహ ప్రవర్తతే ।
తదేవాన్విష్యతాం మాతః భక్తానాం సర్వకామదమ్ ॥ 46

**శ్రీవరాహ :-**

ఏతచ్ఛ్రుత్వాఽథ ధరణీ తామపృచ్ఛత్ పునః సుతామ్ ।
'తద్భక్తలక్షణం బ్రూహి యై : ప్రాప్యం తత్ సులోచనే'॥ 47

**పద్మాలయా-**

భక్తానాం లక్షణం మాతః! శృణు గుహ్యం సమాహితా।
శఙ్ఖచక్రాఙ్కితే నిత్యం భుజయుగ్మే వసున్ధరే॥ 48

ఊర్ధ్వపుణ్డ్రం సాన్తరాలం తేషామేవ విశేషతః ।
పుణ్డ్రాణి ద్వాదశ పునః ధారయన్తి తథాఽపరే॥ 49

లలాటోదరహృత్కణ్ఠే జఠరే పార్శ్వయోరపి ।
భుజద్వన్ద్వే సయుగ్మే చ పృష్ఠే చ గలపృష్ఠకే ॥ 50

కేశవాదీని నామాని ద్వాదశాఙ్గేషు ద్వాదశ ।
'వాసుదే' వేతి తన్మూర్ధ్ని ధారయన్తి నమోఽస్త్వితి॥ 51

తేషాం తు నియమాన్ వక్ష్యే మాతః శృణు మనోరమాన్।
వేదపారాయణరతాః కర్మ కుర్వన్తి వైదికమ్॥ 52

సత్యం వదన్తి యే దేవి! నాసూయన్తి పరాన్ క్వచిత్ ।
పరనిన్దాం న కుర్వన్తి పరస్వం న హరన్తి యే ॥ 53

న స్మరన్తి న పశ్యన్తి న స్పృశన్తి కదాచన ।
పరదారాన్ సురూపాంశ్చ యే చ తాన్ విద్ధి వైష్ణవాన్॥ 54







వానియందే నా మనస్సు లగ్నమైయున్నది. భక్తాభీష్టప్రదుడగు నాతడే మనకు వెతుక తగినవాడు. 46

**శ్రీ వరాహస్వామి :-**

అని యిట్లు తెలుపగా ధరణీదేవి పద్మావతిని భగవంతుని లభింప జేయు భక్తుల లక్షణములను విశదీకరింపుమ"ని యడిగెను. 47

**పద్మావతీదేవి -**

అమ్మా! భక్తుల లక్షణములను తెలిపెదను వినుము. ఇది పరమరహస్యము. సావధాన చిత్తవై వినుము. భక్తుల రెండు భుజములయందును, శంఖ చక్రముల చిహ్నములుండును. 48

కలిసిపోకుండ యెడము కలిగిన ఊర్ధ్వ పుండ్రమును ధరింతురు. కొందరు ద్వాదశోర్ధ్వ పుండ్రములను ధరింతురు. 49

లలాటమున, ఉదరమున, హృదయమున, కంఠమున, కడుపు మధ్యయందును దానికి పార్శ్వలయందు రెండు భుజముల యందు వాటికిపైన రెండు ప్రక్కల, పృష్ఠమున, కంఠమునకు వెనుకభాగమున 50

కేశవాది నామములతో నీ పండ్రెండు స్థానములయందు పండ్రెండు నామములను ధరించి "వాసుదేవ" నామముతో శిరమున "నమోస్తు" అని ధరింతురు. 51

అట్టి విష్ణులాంఛన చిహ్నితుల నియమములను చెప్పెదను. తల్లీ వినుము. వారు వేదపారాయణాసక్తులైయుందురు. వైదికకర్మల నాచరింతురు. 52

వారు సత్యమునే పలుకుదురు. ఇతరులపైననసూయను చెందరు. పరనిందనాచరింపరు. పర ధనములనపహరింపరు. 53

విష్ణుభక్తులు సౌందర్యవంతులైనను, పర స్త్రీలను తలంచరు. క్రీగంటనైన గాంచరు. స్పృశించరు. అట్టి వారినే వైష్ణవులని గుర్తింపుము. 54

సర్వభూతదయావన్తః సర్వభూతహితే రతాః ।
సదా గాయన్తి దేవేశమేతాన్ భక్తానవేహి వై॥ 55

యేన కేన చ సన్తుష్టాః స్వదారనిరతాశ్చ యే ।
వీతరాగభయక్రోధాః తాన్ భక్తాన్ విద్ధి వైష్ణవాన్॥ 56

ఏవం విధైర్గుణైర్యుక్తాః పఞ్చాయుధధరా అపి ।
పిత్రా చాఽఽచార్యరూపేణ శిష్టేనాన్యేన వా పునః 57

స్వగృహ్యోక్తవిధానేన వహ్నిమాదాయ వై బుధః ।
చక్రాద్యాయుధమన్త్రేణ జుహుయాత్ షోడశాహుతీః ॥ 58

మూలమన్త్రేణ సూక్తేన పౌరుషేణ తతః పరమ్ ।
జాతవేదః సుమన్త్రేణ పశ్చాదష్టోత్తరం శతమ్ ॥ 59

హుత్వా మహావ్యాహృతిభిః చక్రాదీంస్తత్ర తాపయేత్ ।
సహ్యాన్ సుతప్తాన్ గురుణా మన్త్రవద్ధారయేద్ బుధః ॥ 60

భుజద్వయే శఙ్ఖచక్రే మూర్ధ్ని శార్ఙ్గశరౌ తథా ।
లలాటే తు గదా ధార్యా హృదయే సఙ్గమేవ చ ॥ 61

ఏవం ధార్యాణి పఞ్చైవ విష్ణుభక్తైర్ముముక్షుభిః ।
అథవా భుజయోశ్చక్రశఙ్ఖౌ చైవ సులక్షణౌ ॥ 62

ఏవం లాఞ్ఛనయుక్తా యే భక్తాస్తే వైష్ణవాః స్మృతాః ।
తైరేవ లభ్యం తద్బ్రహ్మ సదాచారసమన్వితైః ॥ 63

తస్మిన్నేవ మమ ప్రీతిః తత్ప్రాప్తిం కాఙ్క్షతే మనః ।
మాతర్విష్ణుం వినాఽన్యేషు వాఞ్ఛా కాచిన్న జాయతే ॥ 64







సర్వభూతములయందు దయ కలిగియుందురు. సర్వప్రాణు లకు హితము నాచరించుటయందే యాసక్తి కలిగియుందురు. అన్ని వేళలయందు భగవంతుని కీర్తించుచుందురు. వారు భక్తులు సుమా! 55

దొరికిన దానితో తృప్తి చెందుదురు. తమ భార్యయందాసక్తులై యుందురు. రాగము, భయము, క్రోధములను వీడి యుందురు. ఇట్టి భక్తులు వైష్ణవులు. 56

ఇట్టి గుణములు కల విష్ణుభక్తులు పంచాయుధ చిహ్నములను ధరించినవారై యుందురు. తండ్రిగాని మరియొక నిష్ఠాపరుని గాని, ఆచార్యునిగా వరించి 57

తన వంశాచారప్రకారము యగ్నిహోత్రమును జ్వలింపజేసి చక్రాద్యాయుధ మంత్రముచే పదునారుఆహుతులను హోమము చేయవలెను. 58

అనంతరము మూలమంత్రముచేతను పురుషసూక్తముచేతను పిమ్మట జాతవేద అను మంత్రముచేతను నూటయెనిమిది పర్యాయములు 59

మహావ్యాహృతులతోను హోమము నాచరించి శంఖచక్రముల నా యగ్నిహోత్రముతో తపింపచేయవలెను. ఆచార్యునిచేనట్లు సహించగలిగినంత మాత్రము తపింపచేయబడిన శిష్యుడు మంత్రములతో ధరించవలెను. 60

రెండు భుజములయందు శంఖచక్రములను, తలయందు శార్ఙ్గమును శరీరములను, లలాటమున గదను హృదయమున ఖడ్గమును ధరించవలెను. 61

ఈ విధముగా మోక్షేచ్ఛగల విష్ణుభక్తులు ధరించవలెను. లేనిచో రెండు భుజమూలములయందు మంచి లక్షణములుగల శంఖచక్రములను ధరించవచ్చును. 62

ఇట్టి చిహ్నములచే చిహ్నితులైన భక్తికలవారే విష్ణుభక్తులు, అట్టి సదాచారవంతులచేతనే యాపరమాత్మ పొందదగినవాడు. 63

అతనియందే నాకు ప్రీతికలదు. అతనినే నామనసు పొంద గోరుచున్నది. అమ్మా! ఆ విష్ణువునందు తక్క, నా కితరుల యందు కోరికలేదు. 64

స్మరామి శ్యామలం విష్ణుం వదామి హరిమచ్యుతమ్ ।
తేనైవ మాతర్జీవామి తద్యోగే చిన్త్యతాం విధిః' ॥ 65

శ్రీవరాహ ః-
ఇత్యుక్త్వా మాతరం దీనాం విరరామామ్బుజాననా ।
తచ్ఛృత్వా చిన్తయామాస విష్ణుః ప్రీతః కథం భవేత్? ॥ 66

## వకుళమాలికయా సార్ధం సఖీనాం ధరణీసమీపే ఆగమనమ్

ఏతస్మిన్నన్తరే కన్యా అగస్త్యేశం సమర్చ్య చ ।
ఆగతా ధరణీం ద్రష్టుం సహైవ వకుళస్రజా ॥ 67

ఆగతాన్ బ్రాహ్మణాంస్తత్ర పూజయిత్వా సుభోజనైః ।
దత్వాఽథ దక్షిణాః పూర్ణా వస్త్రాలఙ్కారసంయుతాః ॥ 68

ఆశిషో వాచయిత్వాఽథ వాఞ్ఛితార్థస్య సిద్ధయే ।
విసృజ్య బ్రాహ్మణాన్ సర్వానథాపృచ్ఛత్ స్వయోషితః ।
పూజయిత్వా హ్యగస్త్యేశమాగతాస్తా మనస్వినీః ॥ 69

*ఇతి శ్రీవారాహపురాణే భూగోళోపాఖ్యానే ధరణీవరాహసంవాదే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే ఉత్తరార్ధే వకుళమాలికాం ప్రతి సఖీవినివేదితపద్మావత్యుదన్త విష్ణుభక్తలక్షణాది వర్ణనం నామ షష్ఠోఽధ్యాయః*







నీలమేఘశ్యాముడగు శ్రియఃపతినే ధ్యానింతును. తన భక్తుల నెన్నడును విడువని అతని తిరునామమునే ఉచ్చరింతును. దానిచేతనే జీవింతును. అతని నెట్లు పొందవలెనో యోచింపుము. 65

**శ్రీవరాహస్వామి-**
అనితల్లితోబలికి మిన్నకుండెను. ధరణీదేవి యా మాటలను విని విష్ణు వెట్లు ప్రసన్నుడగునా యని యాలోచించుచుండెను. 66

## వకుళమాలికతో సఖురాండ్రు ధరణీదేవి వద్దకు వచ్చుట

ఇంతలో రాచకన్నియ లగస్త్యేశునారాధన ముగించిన బ్రాహ్మణులను వెంటగొని వకుళమాలికతో ధరణీదేవిని చూచుట కేతెంచిరి. 67

ధరణీదేవి అగస్త్యలింగార్చన నాచరించి వచ్చిన బ్రాహ్మణులను మృష్టాన్నములచే తృప్తిపరచి వస్త్రాలంకారములతో కూడిన పూర్ణదక్షిణలనొసంగి పూజించెను. 68

అభీష్టసిద్ధికై ఆశీర్వాదములను చెప్పించి వారిని పంపివైచి అగస్త్యేశు నారాధించి యేతెంచిన తనకన్నియల నిట్లని యడిగెను. 69

*ఇది శ్రీవరాహపురాణమున భూగోళోపాఖ్యానమున ధరణీ వరాహ సంవాదమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున ఉత్తరార్ధమున వకుళమాలికనుగూర్చి సఖులు తెలిపిన పద్మావతీ వృత్తాంతము విష్ణుభక్తిలక్షణాదుల వర్ణించుటయనెడు ఆరవ అధ్యాయము.*

# అథ సప్తమోఽధ్యాయః

## ధరణీదేవ్యై వకుళమాలికానివేదితశ్రీనివాసోదన్తః

ధరణీ-

'కైషా బ్రూత వరా కన్యా యుష్మాభిః సఙ్గతా కుతః ।
కిమర్థమాగతా చేహ పూజ్యైషా ప్రతిభాతి మే?॥ 1

కన్యకాః-

'ఏషా దివ్యాఙ్గనా దేవీ త్వయి కార్యార్థమాగతా ।
దేవాలయే సఙ్గతేయ మస్మాభిః శివసన్నిధౌ॥ 2

పృష్టాఽవదచ్చ 'భవతీం ద్రష్టుమేవాఽఽగతేతి వై ।
శక్యా ద్రష్టుం రాజగృహే మయా రాజ్ఞో ముఖేన వః ॥ 3

ఏవం పృష్టాస్తతో బ్రూమః 'సహాస్మాభిశ్చ గమ్యతామ్ ।
వయన్తు ధరణీదాస్యో గమిష్యామో నృపాలయమ్'॥ 4

ఇత్యుక్తాఽస్మాభిరాయాతా త్వత్సమీపం వసున్ధరే! ।
భవత్యా పృచ్ఛ్యతామేషా 'కిమిత్యాగమనం తవ' ॥ 5

శ్రీవరాహః-

ఇతి తాసాం వచః శృత్వా తామపృచ్ఛత్ వసున్ధరా ।
ధరణీ 'కుత స్త్వమాగతా దేవి! కిం వా కార్యం మయా తవ।
బ్రూహి సత్యం కరిష్యామి త్వదాగమనకారణమ్'॥ 6

వకుళమాలికా-

'వేఙ్కటాద్రేః సమాయాతా నామ్నా వకుళమాలికా ।
స్వామీ నారాయణోఽస్మాకమాస్తే శ్రీవేఙ్కటాచలే ॥ 7







# ఏడవ అధ్యాయము

## ధరణీదేవితో వకుళమాలిక శ్రీనివాసుని వృత్తాంతమును తెలుపుట

**ధరణీదేవి :-**

కన్నియలారా! ఈ స్త్రీరత్నమెవరు? మీ కెచ్చట గానుపించినది? ఇచ్చటకెందులకు వచ్చినది? ఈమె పూజ్యురాలివలె కనబడు చున్నది. 1

**కన్యకలు :-**

అని ధరణీదేవియడుగగా దేవీ! ఈ దివ్యాంగన నీవద్దకు పనియుండి వచ్చినది. దేవాలయమున శివసాన్నిధ్యమున నీమె మాకు గలసినది. 2

మేమడుగగా నిన్నుచూచుటకే వచ్చితిననియు, మీ రాజుగారి మూలమున మీరాజగృహమును దర్శింపవచ్చునా ? 3

అని యడిగినది. మేము "మాతో రమ్ము. మేము ధరణిదేవి దాసీలము. రాజగృహమునకేగుదుమ"ని చెప్పితిమి. 4

అంతట ఈమె మాతో నీ వద్దకు చనుదెంచినది. "నీ రాకకు కారణంబేమియ"ని దేవియే యడుగతగునని పలికిరి. 5

**శ్రీవరాహస్వామి :-**

ఇట్లు వారి మాటలనువిని ధరణీదేవి వకుళమాలికను "దేవీ! నీ వెచటనుండి వచ్చితివి? నాతో నీ కేమిపని? నీయాగమన కారణ మేమి? నిజముగ జెప్పుము. తప్పక నెరవేర్చెదను. తెలుపు"మని కోరెను. 6

**వకుళమాలిక :-**

అంత వకుళమాలిక యామెతో – నేను వేంకటాద్రినుండి వచ్చితిని. నాపేరు వకుళమాలిక, మా స్వామియగు శ్రీమన్నారాయణుడు వేంకటాచలమున వేంచేసియున్నాడు. 7

కదాచిత్ హయమారుహ్య హంసశుక్లం మనోజవమ్ ।
మృగయార్థం గతో రాజ్ఞో వేఙ్కటాద్రేః సమీపతః ॥ 8

వనాని విచరన్ కాలే శోభనే కుసుమాకరే ।
పశ్యన్ మృగాన్ గజాన్ సింహాన్ గవయాన్ శరభాన్రురూన్॥ 9

శుకాన్ పారావతాన్ హంసాన్ పత్రిణోఽన్యాన్ వనాన్తరే ।
గజరాజం తత్ర కఞ్చిత్ యూథపం మదవర్షిణమ్।
కరేణుసహితం తుఙ్గమన్వగచ్ఛత్ సురోత్తమః ॥ 10

## శ్రీనివాసోక్త్యా శంఖనృపస్య స్వామితీర్థే తపఃకరణమ్

వనాద్వనాన్తరం గత్వానృపం శఙ్ఖముపాగమత్ ।
తపస్యన్తం బృహచ్ఛైలే ప్రతిష్ఠాప్య జనార్దనమ్ ॥ 11

శ్రీభూమిసహితం నిత్యమర్చయన్తశ్చ భక్తితః ।
శఙ్ఖనాగబిలం నామ సరః పావనముత్తమమ్ ॥ 12

తత్సరస్తీరమాసాద్య తురఙ్గాదవరుహ్య చ ।
రాజవేషం సమాసాద్య తమపృచ్ఛన్నరోత్తమమ్ ।
'క్రియతే కిం నృపశ్రేష్ఠ ! పాదేఽస్మిఞ్ఛేషభూభృతః॥' 13

శఙ్ఖణనృపః-
'అహం హైహయదేశీయః పుత్రః శ్వేతస్య భూభృతః ।
మహావిష్ణోః ప్రీతయేఽత్ర కృతవానఖిలాన్ క్రతూన్ ॥ 14

అదర్శనాన్మహావిష్ణోః నిర్విణ్ణోఽహం నృపాత్మజ! ।
తదానీమవదద్దివ్యా వాణీ సర్వార్తినాశినీ ॥ 15







ఒకానొక వసంతకాలమున నా రాజు హంసవలె తెల్లనై మనోవేగము కలిగిన గుర్రమునెక్కి వేంకటాచలసమీపము నందు మృగయార్థ మరిగెను. 8

అచట యడవిలో వేటకై తిరుగుచు లేళ్ళను ఏనుగులను సింహములను గోజాతికిచెందిన గవయములను శరభ మృగములను జింకలను చూచుచు, 9

చిలుకలను, పావురములను, హంసలను, నితరపక్షి సంఘము లను గాంచుచు వనాంతరమున మదమును స్రవించు చున్నట్టియు, ఆడయేనుగులంగూడియున్న యెత్తగు గజరాజును వెంటాడెను. 10

## శ్రీనివాసుని యాజ్ఞచే శంఖనృపుడు స్వామితీర్థమున తపమునొనరించుట

వనమునుండి మరియొక వనమున కేగుచు పెద్ద పర్వతముపై జనార్దనుని శ్రీభూదేవులతో ప్రతిష్ఠించి 11

నిత్యము భక్తితో నారాధించుచు తపమాచరించుచున్న శంఖనృపతిని వీక్షించి శంఖనాగబిలమను పావనసరోవర మును జేరి 12

దాని తీరమున గుర్రమునుండి దిగి రాజవేషముతో శంఖణ నృపతిని సమీపించి "రాజేంద్రా! ఈ వేంకటాచలమున నెందు లకు తపమాచరించుచున్నావు?" అని యడిగెను. 13

**శంఖణనృపుడు :-**
అంత శంఖణనృపుడు "నేను హైహయ దేశీయుడును. శ్వేతమహారాజు పుత్రుడును. మహావిష్ణుప్రీతికై యిచ్చట ననేక క్రతువుల నాచరించితిని. 14

రాజకుమారా! మహావిష్ణుని దర్శనము లభింపనందున నిరాశను చెంది దుః ఖించుచుండగా సకలవిధబాధాపహారి యగు నశరీరవాణి యొందు నిట్లనియెను. 15

'రాజన్ ! నాత్ర భవిష్యామి ప్రత్యక్షం తే వచః శృణు ।
గచ్ఛ నారాయణాద్రిం త్వం తపః కు' ర్వితి మాం స్ఫుటమ్॥ 16

తతో దేశమహం త్యక్త్వా తపసాఽఽరాధయామ్యహమ్ ।
అత్ర దేవం నృపాచిన్త్యం ప్రతిష్ఠాప్య శ్రియఃపతిమ్ ॥ 17

అగస్త్యానుగ్రహాన్నిత్యమర్చయామి విధానతః' ।
ఇతి తస్య వచః శ్రుత్వా సోత్ప్రాసం ప్రాహ తం విభుః ॥ 18

'గచ్ఛ నారాయణాద్రిం త్వం అస్య పాదే కిమాస్యతే? ।
ఆరుహ్యానేన మార్గేణ పశ్చిమే శిఖరే స్థితమ్ ॥ 19

ప్రణమ్య విష్వక్సేనం త్వం బాలం న్యగ్రోధమూలతః ।
స్వామిపుష్కరిణీం గత్వా స్నాత్వా తీరేఽథ పశ్చిమే॥ 20

అశ్వత్థం తత్ర వల్మీకం ద్రక్ష్యసే నృపనన్దన! ।
తయోర్మధ్యం సమాసాద్య తపః కు'ర్విత్యచోదయత్ ॥ 21

కశ్చిచ్ఛ్వేతో వరాహోఽస్మిన్ వల్మీకే చరతి ధ్రువమ్ ।
స తు పుణ్యవతామేవ సేవాం యచ్ఛతి భూపతే! ॥ 22

శ్రీవరాహః :-
ఇత్యాదిశ్య హయారూఢో జగామ మృగయాం విభుః ।
చరన్ వనాద్వనం సుభ్రూః! సమాసాద్యాఽరణీం నదీమ్॥ 23

అవరుహ్య హయాత్తత్ర విచచార తటే శుభే ।
వనాన్తాదాగతో వాయుః పద్మకల్హారశీతలః ।
శ్రమాపనయనో మన్దం సిషేవే పురుషోత్తమమ్ ॥ 24







రాజా! నీకు నేనిచ్చట ప్రత్యక్షము కాజాలను. నామాట వినుము. నారాయణాద్రికేగి యచట తపమొనరింపుమని స్ఫుటముగా వినుపించెను. 16

ఓ రాజా! నేనంతట నాప్రదేశమునువీడి యిచ్చటకేతెంచి, మనసు కగోచరుడగు శ్రియఃపతినిచట ప్రతిష్ఠించి తపముచే నారాధించుచున్నాను. 17

అగస్త్యానుగ్రహమున నిత్యమా శ్రియఃపతిని శాస్త్రోక్తరీతిగా నారాధించుచున్నాను" అని తెలుపగా శ్రీనివాసుడు పెద్దగా నవ్వుచు నాతని కిట్లనియెను. 18

"నీవు నారాయణాద్రికే యేగుము. ఈ వేంకటాచలమున నెందులకుండెదవు? ఈ మార్గముగానెక్కి పశ్చిమశిఖరమున 19

మఱ్ఱిచెట్టు మూలముననున్న బాలుడగు విష్వక్సేనునకు నమస్కరించి స్వామిపుష్కరిణికేగి స్నానమాచరించి దానికి పశ్చిమమునకేగగా 20

రావి వృక్షమును ఒక పుట్టనుగాంచెదవు. వాటిమధ్యకేగి యచట తపము నాచరింపుమని ప్రేరేపించెను. 21

ఒకానొక శ్వేతవరాహ మా పుట్టయొద్ద సంచరించును. నిశ్చయము. అది పుణ్యవంతులకే దర్శనమొసంగును" 22

**శ్రీవరాహస్వామి :-**
అని యాజ్ఞాపించి గుఱ్ఱమునెక్కి శ్రీనివాసుడు వేటకై వెడలి పోయెను. అతడొక వనమునుండి మరియొక వనమునకేగుచు నారణి నదిని సమీపించి. 23

అచట గుఱ్ఱమునుండి దిగి దాని తీరమున విహరించుచుండగా తామర కొద్ది ఎఱుపుగల కలువ పుష్పములచేత చల్లనగు వాయువు వనాంతరమునుండ శ్రమను పోగొట్టుచు మెల్లగా శ్రీనివాసుని సేవించెను. 24

తరవః పుష్పవర్షాణి వికిరన్తః సిషేవిరే ।
ఏవం స విచరన్ దేవః పుష్పభారనతాంస్తరూన్ ॥ 25

విచిన్వన్ గజరాజం తం పుష్పలావీర్దదర్శ హ ।
కన్యాః సువేషా రుచిరా మేఘేష్వివ శతహ్రదాః ॥ 26

తాసాం మధ్యగతాం తన్వీం దదర్శాతిమనోహరమ్ ।
లక్ష్మీసమాం హేమవర్ణాం తస్యాం సక్తమనా అభూత్ ॥ 27

తాం గృధ్నురాహ తాః కన్యాః 'కేయ' మిత్యేవ పూరుషః ।
ఉక్తస్తాభి 'రియం కన్యా వియద్రాజ్ఞో మహాబల!' ॥ 28

ఇదం శ్రుత్వా వచస్తాసాం హయమారుహ్య వేగవాన్ ।
ఆజగామాశు భగవాన్ స్వాలయం రుచిరం గిరిమ్ ॥ 29

తత్ర స్వాలయమాసాద్య స్వామిపుష్కరిణీతటే ।
మామాహూయావదద్దేవో 'హలా వకుళమాలికే! ॥ 30

వియద్రాజపురం గత్వా ప్రవిశ్యాన్తపురం సఖి! ।
తత్పత్నీం ధరణీం ప్రాప్య పృష్ట్వా కుశలమేవ చ ॥ 31

యాచస్వ తనయాం తస్యా రుచిరాం కమలాలయామ్ ।
రాజ్ఞోఽభిమతమాజ్ఞాయ శీఘ్రమాగచ్ఛ భామిని! '॥ 32

ఇత్థం దేవేన చాజ్ఞప్తా దేవి! త్వద్గృహమాగతా ।
యథోచితం కురుష్వేహ రాజ్ఞా మన్త్రియుతేన చ ॥ 33

కన్యయా చ విచార్యైవ ప్రోచ్యతాముత్తరం వచః' ॥ 34







వృక్షములు శ్రీనివాసునిపై పుష్పవర్షములను కురిపించుచు సేవించినవి. ఇట్లు శ్రీనివాసుడు పుష్పభారముచే వంగిన వృక్షముల దరి విహరించుచు 25

గజరాజును వెదకుచు, చక్కని రూపముకలిగి సుందరీమణులై మేఘములలోని విద్యుల్లతల వలె నుండి పుష్పములను గోయుచున్న బాలికలను గాంచెను. 26

ఆ కన్నియలమధ్య సుమనోహరియై లక్ష్మీసమాన రూపలావణ్య ములు గలదై బంగరువర్ణముకల కన్యనుగాంచి యామె యందాసక్తి గలవాడాయెను. 27

ఆమెను బొందగోరి ఈ బాలికయెవరు? అని శ్రీనివాసుడా కన్యకలను ప్రశ్నించెను. ఈమె యాకాశరాజపుత్రియని యా కన్నియలు తెలిపిరి. 28

వారిమాటను విని(ఆ బాలిక సంగతి నెరింగి) వేగముగా తురగము నెక్కి తన నివాసమగు గిరికి వచ్చివేసెను. 29

తన నివాసమున కేతెంచి స్వామిపుష్కరిణి తీరమున నన్ను పిలచి "వకుళమాలికా! 30

సఖీ! ఆకాశరాజు పురమునకేగి యంతఃపురమున ప్రవేశించి రాజపత్నియగు ధరణీదేవిని కుశలమడిగి 31

యామె యొక్క సౌందర్యవతియగు పద్మావతిని నా కొఱకై యడుగుము. రాజుయొక్క యభిప్రాయము నెఱింగి శీఘ్రముగా మరలిరమ్ము. 32

ఇట్లు శ్రీనివాసునిచే నాజ్ఞాపింపబడి నీ గృహమునకు జనుదెంచితిని. మంత్రితోకూడిన రాజుతో నాలోచించి యుచితరీతి నొనర్పుము. 33

మీ కన్నియతోగూడ నాలోచించియే నాకుత్తర మొసంగుడ"ని వకుళమాలిక తెలిపెను. 34

## వకుళమాలికోక్త్యా ధరణ్యాదికృతవివాహనిశ్చయః

**శ్రీవరాహః-**
అథ తస్యా వచః శృత్వా ప్రీతా రాజ్ఞీ బభూవ హ ।
ఆహూయఽఽకాశరాజం తముపేత్య కమలాలయామ్॥ **35**

మన్త్రిమధ్యేఽవదద్దేవీ వచనం వకుళస్రజః ।
శ్రుత్వా ప్రీతోఽవదద్రాజా మన్త్రిణః సపురోహితాన్ ॥ **36**

**ఆకాశరాజః :-**
'కన్యా త్వయోనిజా దివ్యా సుభగా కమలాలయా ।
అర్థితా దేవదేవేన వేఙ్కటాద్రినివాసినా ॥ **37**

పూర్ణో మనోరథో మేఽద్య బ్రూత కిం సంమతం తు వః ।
శ్రుత్వా మన్త్రిగణాః సర్వే రాజ్ఞో వచనముత్తమమ్ ॥ **38**

ప్రోచుః సుప్రీతమనసో వియద్రాజం మహీపతిమ్ ।
వయం కృతార్థా రాజేన్ద్ర! కులం సర్వోన్నతం భవేత్ ॥ **39**

భవత్కన్యేయమతులా శ్రియా సహ రమిష్యతి ।
దీయతాం దేవదేవాయ శార్ఙ్గిణే పరమాత్మనే ॥ **40**

అయం వసన్తః శ్రీమాంశ్చ శుభం శీఘ్రం విధీయతామ్ ।
ఆహూయ ధిషణం లగ్నం వివాహార్థం విధీయతామ్ ॥ **41**

## బృహస్పత్యుక్త్యా వివాహలగ్నస్థిరీకరణమ్

తథాస్త్విత్యాహ్వయామాస సురలోకాత్ బృహస్పతిమ్ ।
పప్రచ్ఛ కన్యావరయోర్వివాహార్థం నరేశ్వరః ॥ **42**







## వకుళమాలిక చెప్పినట్లుగా ధరణీదేవి మొదలగువారు వివాహమును నిశ్చయించుట

**శ్రీవరాహః-**
ఆమె మాటలనువిని రాణియు మిపుల సంతసించి ఆకాశ రాజును పిలిచి పద్మావతి చెంతకేగి 35

మంత్రులందరు వినుచుండగా వకుళమాలిక మాటలను తెలిపెను. అంత ఆకాశరాజు సంతసించి పురోహితునితోను మంత్రులతోను నిట్లనియెను. 36

**ఆకాశరాజు :-**
మన కన్నియ యయోనిజ, దివ్యమైనది. అందమైనది. ఆమె శ్రీ వేంకటాద్రి నివాసియగు శ్రీనివాసునిచే కోరబడినది. 37

నా కోరిక నేటికీడేరినది. మీకిది సమ్మతమేకాదా! అని యడుగగా మంత్రులందరు రాజుగారి శ్రేష్ఠమైన మాటనువిని 38

సంతసించుచు నాకాశరాజుతో "రాజేన్ద్రా! మన మందరము కృతార్థుల మైతిమి. కులము సర్వోత్కృష్టము కాగలదు. 39

మీ కన్యసాటిలేనిదై లక్ష్మీదేవితోగూడ సుఖించగలదు. పరమాత్మ యగు శ్రీనివాసుల కొసంగబడుగాక! 40

ఇది వసంతరుతువు. శోభాయుక్తమైనది. శుభము శీఘ్రముగా జరుపబడుగాక! బృహస్పతిని రావించి వివాహమునకై లగ్నము విధింపబడుగాక!యని పలికిరి 41

## బృహస్పతి మాటననుసరించి వివాహలగ్నమును స్థిరపరచుట

రాజట్లేయని దేవలోకమునుండి బృహస్పతిని పిలిపించి వధూవరుల వివాహమును గూర్చి లగ్నమునకై ప్రశ్నించెను. 42

రాజోవాచ :-

కన్యాయా జన్మనక్షత్రం మృగశీర్షమితి స్మృతమ్ ।
దేవస్య శ్రవణర్క్షన్తు తయోర్యోగో విచార్యతామ్ ॥ 43

శ్రుత్వాஉబ్రవీత్స ధిషణ'స్తయోరుత్తరఫల్గునీ ।
సమ్మతాత్సుఖవృద్ధ్యర్థం ప్రోచ్యతే దైవచిన్తకైః ॥ 44

తయోరుత్తరఫల్గున్యాం వివాహః క్రియతామితి ।
వైశాఖమాసే విధివత్ క్రియతా'మితి సోஉబ్రవీత్ ॥ 45

శ్రీవరాహః :-

రాజా తు ధిషణం తత్ర సంపూజ్యాஉథ విసృజ్య చ ।
దేవస్య దూతికామాహ గచ్ఛ దేవాలయం శుభే ॥ 46

వైశాఖే దేవదేవాయ కల్యాణం వద సువ్రతే ।
వైవాహికవిధానం తు కృత్వా చాగమ్యతామితి ॥ 47

తతో దేవ్యాః ప్రియకరం శుకం దూతం తయా సహ ।
విసృజ్య వాయుం స్వసుతమిన్ద్రాద్యానయనేஉసృజత్॥ 48

## విశ్వకర్మాదికృతపురాలంకారాదిక్రమః

ఆహూయ విశ్వకర్మాణం పురాలఙ్కారకర్మణి ।
నియోజయామాస సోஉపి నిర్మమే నిమిషాన్తరాత్ ॥ 49

ఇన్ద్రోஉసృజత్పుష్పవృష్టిం ననృతుశ్చాప్సరోగణాః ।
ధనదో ధనధాన్యాద్యైః పూరయామాస వేశ్మ తత్ ॥ 50

యమస్తు రోగరహితాంశ్చకార మనుజాన్ భువి ।
వరుణో రత్నజాలాని మౌక్తికాదీన్యపూరయత్ ।
ఏవం సంపాద్య సర్వాణి యయుర్దేవా వృషాచలమ్ ॥ 51







రాజుపలికెను :-

కన్యకయొక్క జన్మనక్షత్రము మృగశీర్షము. దేవాధిదేవుని జన్మ నక్షత్రము శ్రవణము. వీరిరువురి వివాహయోగమునకు తగిన ముహూర్తమును విచారింపుడు. 43

బృహస్పతి యీ వాక్యములను విని "రాజా ! ఇట్టి జాతకుల కిరువురకునుత్తరఫల్గునీ నక్షత్రము సుఖాభివృద్ధి కనుకూలమని దైవజ్ఞులు వచింతురు. 44

కావున వైశాఖమాసమున నుత్తరఫల్గునీనక్షత్రమున యథోక్తరీతిని వివాహమాచరింపుడ"ని ముహూర్తమును నిశ్చయించెను. 45

శ్రీవరాహస్వామి :-

రాజంతట బృహస్పతిని పూజించి పంపివైచి వకుళమాలికతో" "సుందరీ! నీవు నీ ప్రభునియొద్దకేగుము. 46

వైశాఖమాసమున శ్రీనివాసునకు కల్యాణమనియు వివాహ సన్నాహముతో తరలి రమ్మనియు వచింపుమని పలికెను. 47

ఇట్లు జెప్పుచు పద్మావతికి నతిప్రియమగు చిలుకను దూతగా వకుళమాలికతో సాగనంపెను. అంత రాజు తన కుమారుడగు వాయువునుజూచి ఇంద్రాదులనుగూడ తోడ్తెమ్మని పంపించెను. 48

## విశ్వకర్మాదులొనరించిన నగరాలంకారము

ఆకాశరాజు విశ్వకర్మను రావించి పట్టణాలంకారమున ప్రేరేపింపగా నాతడు నిముషములో నలంకరించెను. 49

ఇంద్రుడు పుష్పవర్షమును గురిపించెను. అప్సరోగణము లాడిరి. కుబేరుడు ధనధాన్యములతో నా గృహమును నింపివైచెను. 50

యమధర్మరాజు భూలోకనివాసులను రోగరహితులనుగా నొనర్చెను. వరుణుడు రత్నములతోను, ముత్యములతోను, గృహమును నింపెను. ఇట్లన్నియును చక్కగా సమకూర్చి దేవతలందరును శ్రీ వేంకటాచలమున కేతెంచిరి. 51

## పద్మావతీ శుకేన సహ వకులాయాః శ్రీనివాససమీపే గమనమ్

**శ్రీవరాహః :-**

తతః సా హయమారుహ్య శుకేన సహితా యయౌ ।
శ్రీవేఙ్కటాద్రిమాసాద్య దేవాలయసమీపతః ॥ 52

అవరుహ్య తురఙ్గాత్సా సశుకాఽభ్యన్తరం యయౌ ।
దృష్ట్వా దేవం రత్నపీఠే శ్రియా సహ సులోచనమ్॥ 53

ప్రణమ్య హ్యావదత్ప్రీతా కృత్యం తత్ర కృతం విభో! ।
మాఙ్గల్యవార్తాం వక్తుం వై శుక ఏష సమాగతః ॥ 54

### శ్రీనివాసాయ శుకావేదితపద్మావతీపరిణయవృత్తాన్తః

'వదే' తి దేవేనాజ్ఞప్తః శుకో నత్వా తమబ్రవీత్ ।
త్వాం ప్రత్యాహ సుతా భూమేః 'మామఙ్గీకురు మాధవ॥ 55

వదామి తవ నామాని స్మరామి త్వద్వపుస్సదా ।
ధ్రియన్తే తవ చిహ్నాని భుజాద్యఙ్గె రమాపతే ॥ 56

త్వద్భక్తానర్చయామీహ పఞ్చసంస్కారసంయుతాన్ ।
త్వత్ప్రీతయే హి కర్మాణి కరోమి మధుసూదన! ॥ 57

ఏవం సదైవాచరన్త్యాః పిత్రోరనుమతే మమ ।
కురు ప్రసాదం దేవేశ మామఙ్గీకురు మాధవ! ॥ 58

**శ్రీశుకః-**

ఇతి విజ్ఞాపయామాస కమలస్థా ధరాసుతా ।
శ్రుకస్య వచనం శ్రుత్వా సుప్రియం త్వాత్మనో హరిః ॥ 59







## పద్మావతి పెంపుడుచిలుకతో వకుళమాలిక శ్రీనివాసుని వద్దకు వచ్చుట

**శ్రీవరాహస్వామి :-**

అంతనచట వకుళమాలిక చిలుకతోగూడ గుర్రమునెక్కి శ్రీవేంకటా చలమును సమీపించి దేవాలయమువద్ద 52

గుర్రమునుండి దిగి చిలుకతోగూడ లోనికేగెను. శ్రీదేవితో రత్నపీఠముననున్న సుందరాక్షుడైన శ్రీనివాసుని దర్శించి, 53

నమస్కరించి "ప్రభూ! చేయవలసిన పని నిర్వహించబడినది. మీకా వివాహశుభవార్త నెఱింగించుటకీచిలుక వచ్చినదని" సంతోషముతో పలికెను. 54

### శ్రీనివాసునకు చిలుక తెలిపిన పద్మావతీపరిణయవృత్తాంతము

అచటి సంగతులు జెప్పవలసినదని శ్రీనివాసునిచే నాజ్ఞాపింప బడిన చిలుక నమస్కరించి భూపుత్రియైన పద్మావతి నీతో "మాధవా! నన్నంగీకరింపుమని" యర్థించుచున్నది. 55

మరియు నామె నీ నామములనే యుచ్చరించుచున్నాను. నీ రూపమునే స్మరించుచున్నాను. భుజాది అంగములయందు నీ చిహ్నములను ధరించుచున్నాను. 56

పంచసంస్కారపరులగు నీ భక్తులను సేవించుచున్నాను. నేను చేయు పనులన్నియు నీ ప్రీతికొఱకే యొనర్చుచున్నాను. 57

ఈవిధముగా నెల్లపుడాచరించుచున్న నన్ను నాతల్లిదండ్రుల యనుమతిననుసరించి యనుగ్రహించి స్వీకరింపుమ"ని మరియు తెలపమన్నది. 58

**శ్రీశుకుడు :- చిలుక :-**

అని యిట్లు చిలుక తన కతి ప్రీతికరమగు శుభవార్తలను దెలుపగా 59

## పద్మావత్యా శుకదత్త శ్రీనివాసమాలాధారణమ్

శ్రీభగవాన్:-

'కర్తుం కల్యాణముద్వాహమాగమిష్యామి చామరైః' ।
శుక గచ్ఛ వదైవం తా 'మిత్థం దేవోఽబ్రవీ' దితి ॥ 60

శుకః శ్రుత్వా దేవవాక్యమాదాయ వనమాలికామ్ ।
దేవదత్తాం యయౌ శీఘ్రం వియద్రాజసుతాం ప్రతి ॥ 61

తులసీమాలికాం దత్వా మృగనాభిసుగన్ధినీమ్ ।
ప్రణమ్య దేవీమవదత్ శుకో దేవవచః శుభమ్ ॥ 62

శ్రుత్వా తన్మాలికాం గృహ్య భూమిజా శిరసా దధౌ ।
చక్రేఽలఙ్కారముచితం దేవాగమనకాఙ్క్షిణీ॥ 63

వియద్రాజోఽపి సానన్దం ఇన్దుమాహూయ సాదరమ్ ।
అన్నం విధీయతాం రాజన్! వివిధం రససంయుతమ్ ॥ 64

విష్ణోర్నైవేద్యయోగ్యం యత్ పరమాన్నం విధీయతామ్ ।
దేవానాఞ్చ ఋషీణాఞ్చ నరాణామపి సమ్మతమ్ ॥ 65

చతుర్విధం సుగన్ధాఢ్యం అమృతాంశైః సుధాకర! ।
ఏవం కృత్వా సంవిధానం ప్రతీక్ష్యాఽఽగమనం విభోః ॥ 66

సభాయాం మన్త్రిసహితః సమస్త ప్రీతమానసః ।
పుత్రీమలఙ్కృతాం కృత్వా ధరణీసహితో నృపః ॥ 67

*ఇతి శ్రీవారాహపురాణే భూగోళోపాఖ్యానే ధరణీవరాహసంవాదే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే ఉత్తరార్ధే ధరణీదేవ్యై వకుళమాలికా నివేదిత శ్రీనివాసోదన్తకమలాలయాకల్యాణవిధ్యాదివృత్తాన్తవర్ణనం నామ సప్తమోఽధ్యాయః*







## పద్మావతి చిలుక యొసంగిన శ్రీనివాసుని మాలను ధరించుట

ఆ శ్రీనివాసుడు "ఓ శుకరాజమా! నేను పద్మావతిని పరిణయ మాడుటకు దేవాది గణములగూడి రాగలనని పద్మావతితో తెలుపుమని నుడివెను. 60

ఆ చిలుకయు శ్రీనివాసుని పలుకులాలకించి శ్రీనివాసునిచే నీయ బడిన వనమాలికను స్వీకరించి పద్మావతియొద్దకు వెడలిపోయెను. 61

శుకము పద్మావతీ కన్యవద్దకేగి, కస్తూరీ పరిమళ భరితమగు తులసి మాలికనామె కొసంగి నమస్కరించి శ్రీనివాసుని శుభవచనములను సువ్యక్తమొనరించెను. 62

ఆ పద్మావతి యా మాలికనుగొని శిరస్సున ధరించెను. మరియు శ్రీనివాసాగమనమును నిరీక్షించుచు తగినట్లుగా నలంకరించు కొనెను. 63

ఆకాశరాజానందముతో చంద్రుని సాదరముగా నాహ్వానించి "రాజా! వివిధ రసోపేతమగు పరమాన్నములసిద్ధమొనర్చుమని కోరెను. 64

ఆ పరమాన్నములు శ్రీమన్నారాయణునకు నివేదింప తగినదియు. దేవతలకు, ఋషులకు, నరులకు సమ్మతమైన దియు గావలయును. 65

పరిమళయుక్తమై భక్ష్య భోజ్య లేహ్య పేయ రూప చతుర్విధ రూపమగు నన్నమును నీ యమృతకిరణములతో నొనగూర్చుము. అని యిట్లన్నియు సమకూర్చుకొని 66

సచివోత్తములతో ప్రీతిసంతుష్ట మానసుడై పద్మావతి నలంకరింపజేసి భార్యయగు ధరణీదేవితోగూడి శ్రీనివాసుని శుభాగమనమును నిరీక్షించుచుండెను. 67

**ఇది శ్రీవరాహపురాణమున భూగోళోపాఖ్యానమున ధరణీ వరాహ సంవాదమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున ఉత్తరార్ధమున ధరణీదేవికి వకుళమాలిక తెలిపిన శ్రీనివాస చరితము పద్మావతీ పరిణయ విధులు మొదలగు వృత్తాంతమును తెలుపు యేడవ అధ్యాయము**

# అథ అష్టమోऽధ్యాయః

## శ్రీనివాసస్య లక్ష్మ్యాదికృతపరిణయాలఙ్కారః

**శ్రీవరాహః-**

తతో దేవాధిదేవోऽపి లక్ష్మీమాహూయ భామినీమ్ ।
'కిం కార్యం వద కల్యాణి వివాహార్థం సులోచనే! ॥ 1

ఆజ్ఞాపయస్వ స్వసఖీ రమే! కార్యం కురు ప్రియమ్' ।
శ్రీస్తు కృష్ణవచః శ్రుత్వా సఖీనామభ్యచోదయత్ ॥ 2

శ్రియాऽజ్ఞప్తా తతః ప్రీతిః సుగన్ధం తైలమాదదౌ ।
శ్రుతిః క్షౌమం సమాదాయ తస్థౌ దేవస్య సన్నిధౌ ॥ 3

భూషణాని సమాదాయ స్మృతిరప్యాయయౌ ముదా ।
ధృతిరాదర్శమాదత్త కాన్తిర్మృగమదం దదౌ ॥ 4

యక్షకర్దమమాదాయ హ్రీః స్థితా పురతో హరేః ।
కీర్తిః కనకపట్టఞ్చ సరత్నం మకుటం దదౌ॥ 5

ఛత్రం దదౌ తదేన్ద్రాణీ చామరన్తు సరస్వతీ ।
ద్వితీయం చామరం గౌరీ వ్యజనే విజయాజయే ॥ 6

ఆగతాస్తాః సమాలోక్య శ్రీరుత్థాయాऽథ సత్వరా ।
సుగన్ధం తైలమాదాయ దేవమభ్యజ్య శీర్షతః ॥ 7

ఉద్వర్తితం గన్ధచూర్ణైః దేవాఙ్గం పరిమృజ్య చ ।
ఆనీతాన్ కరిభిస్తోయకలశాన్ కాఞ్చనాన్ శతమ్॥ 8

వియద్గఙ్గాదితీర్థేభ్యః కర్పూరాదిసువాసితాన్ ।
ఏవమేకం సమాదాయ త్వభ్యషిఞ్చద్రమా హరిమ్॥ 9







# ఎనిమిదవ అధ్యాయము

## శ్రీనివాసునకు లక్ష్మి మున్నగు వారొనరించిన వివాహాలంకారము

**వరాహస్వామి: -**

అంత శ్రీనివాసుడు ప్రియభామినియగు లక్ష్మిని బిలచి "కల్యాణీ! వివాహము కొఱకై యేమి చేయవలెనో తెలుపుము. 1

నీ చెలిమికత్తియల నాజ్ఞాపించి అర్హమగు కృత్యము నొనరింపుము"ని కోరినంతనే శ్రీదేవి చెలిమికత్తియల ప్రేరేపించెను. 2

లక్ష్మీదేవిచే నాజ్ఞాపింపబడి ప్రీతియను నెచ్చెలి సుగంధ తైలమును తెచ్చియిచ్చెను. శ్రుతియను మరియెక నెచ్చెలి పట్టు వస్త్రమును గొనితెచ్చి శ్రీనివాసుని సన్నిధానమున నిలచెను. 3

స్మృతియను సఖి ఆనందముతో మణిభూషణములను గొని తెచ్చియిచ్చెను. ధృతియనుప్రియసఖి యద్దమును, కాంతియను మత్స్యకంటి యోర్తుకస్తూరిని గొనితెచ్చెను. 4

హ్రీయను స్నేహితురాలు పునుగును, కీర్తియను యోషామణి బంగారుపట్టను, రత్నకిరీటమును సమర్పించెను. 5

ఇంద్రాణి (శచీదేవి) ఛత్రమును, సరస్వతియొుక చామరమును, పార్వతి మరియొుక చామరమును విజయా, జయా, అను లలనామణులు విసనిక్రలను గొనితెచ్చిరి. 6

వచ్చిన వారందరిని గాంచి శ్రీదేవి త్వరితముగా లేచి సుగంధ తైలముతో శ్రీనివాసునికి తలయందలమెను. 7

పరిమళ చూర్ణములతో నలుగుపిండి యలది స్వామిశరీరముపై నలుగు పెట్టెను. పిదప యేనుగులచే తేబడిన నూరు బంగారు కలశములయందున్నట్టి 8

ఆకాశగంగాది తీర్థములనుండి కొనిరాబడిన కర్పూరాది పరిమళ! ద్రవ్యములచే పరిమళించుచున్న జలమును ఒక్కొక్క కలశముగా స్వీకరించి లక్ష్మీదేవి శ్రీనివాసుని యభ్యంగన మాచరింపజేసెను. 9

సంధూప్య కేశాన్  ధూపేన తానాశ్యామాన్ బబన్ధ చ ।
సుగన్ధేనానులిప్యాఙ్గం స్వర్ణవర్ణేన తద్విభోః ॥ 10

పీతకౌశేయకం బద్ధ్వా కట్యాం కాఞ్చీసమన్వితమ్ ।
ముకుటాదివిభూషాభిః భూషయామాస చేన్దిరా ॥ 11

అఙ్గుళీయకరత్నాని సర్వాస్వేవాఙ్గుళీషు చ ।
ఆదర్శం దర్శయామాస ధృతిర్దేవస్య సన్నిధౌ ॥ 12

దృష్ట్వాఽఽదర్శం దేవదేవో హ్యూర్ధ్వపుణ్డ్రం స్వయం దధౌ।
ఆరుహ్య గరుడం పశ్చాత్ స్వయం లక్ష్మీసమన్వితః ॥ 13

## బ్రహ్మాదిభిస్సాకం శ్రీనివాసస్య వియద్రాజపురాగమనమ్

బ్రహ్మేశవజ్రివరుణయమయక్షేశసేవితః ।
వసిష్ఠాద్యైర్మునీన్ద్రైశ్చ సనకాద్యైశ్చ యోగిభిః ॥ 14

భక్తైర్భాగవతైర్యుక్తో నారాయణపురీం యయౌ ।
జగుర్గన్ధర్వపతయో ననృతుశ్చాప్సరోగణాః ॥ 15

దేవదున్దుభయో నేదుః తదా దేవస్య సన్నిధౌ ।
జపన్తః స్వస్తిసూక్తాని మునయస్తం సమన్వయుః ॥ 16

దేవో దేవగణైర్యుక్తో విష్వక్సేనాదిపార్షదైః ।
సఖీభిస్స్యన్దనస్థాభిః వకుళాద్యాభిరన్వితః ।
ఆకాశరాజస్య పురమాససాద స్వలఙ్కృతమ్॥ 17

## పద్మావతీపరిణయఘట్టః

దేవమాగతమాలోక్య కన్యామైరావతస్థితామ్ ।
పురీం ప్రదక్షిణీకృత్య గోపురద్వారమాగతామ్ ॥ 18







నల్లనికురులను సాంబ్రాణి మొదలగు సుగంధద్రవ్యములచే నారబెట్టి ముడివైచి ఆయన శరీరమును బంగరువర్ణముగల సుగంధముచే పరిమళింపజేసెను. 10

పచ్చని పట్టువస్త్రమును మొలనూలతో గూడ మొలకుకట్టి, కిరీటాది భూషణములచే లక్ష్మియలంకరింపజేసెను. 11

ప్రశస్తమైన ఉంగరముల నన్నివేళ్ళయందు నలంకరించి, ధృతి శ్రీనివాసున కద్దమును చూపి నిలచెను. 12

అద్దమును చూచుకొనుచు శ్రీనివాసుదూర్ధ్వపుండ్రమును ధరించెను. అనంతరము లక్ష్మీ సమేతుడై గరుడవాహనమునెక్కి 13

## బ్రహ్మాదులతో శ్రీనివాసుదాకాశరాజపురమునకు వచ్చుట

బ్రహ్మ,రుద్ర, ఇంద్ర వరుణ, యమ, కుబేరులచేతను, వసిష్ఠాది మునీంద్రులచేతను సనకాది యోగులచేతను, 14

భక్తులతోను, భాగవతోత్తములతోను సేవింపబడుచు నారాయణపురికి విచ్చేసెను, గంధర్వరాజులు పాడిరి, అప్సరోగణములాడిరి. 15

అప్పుడు స్వామిసమీపమున దేవదుందుభులు మ్రోగెను. స్వస్తివచనముల జపించుచు మునులు వెంబడించిరి. 16

శ్రీనివాసుడిట్లు దేవగణములతోను విష్వక్సేనాది సేనాసమూ హముతోను. రథమునందాసీనులైయున్న వకుళమాలికాది సఖీజనముతోను చక్కగా నలంకరింపబడియున్న యాకాశ రాజ నగరమునప్రవేశించెను. 17

## పద్మావతీ పరిణయఘట్టము

శ్రీనివాసుడు విచ్చేయుచుండుట వీక్షించి యాకాశరాజు పద్మావతిని నైరావతముపై నధిష్ఠింపజేసి పురప్రదక్షిణముగా గోపుర ద్వారమునకు గొనివచ్చెను. 18

ఆలోక్యాఽఽకాశరాజోఽపి సమానీయ వధూవరౌ ।
బన్ధుభిః సహితస్తస్థౌ దేవమాలోక్య కేశవమ్ ॥ 19

విష్ణుర్మాలాం స్వకణ్ఠస్థాం హస్తేనాఽఽదాయ సస్మితః ।
కమలాయాః స్కన్ధదేశే ముమోచ సుమనశ్చితామ్ ॥ 20

ఆదాయ మల్లికామాలాం సాఽస్య కణ్ఠే సమర్పయత్ ।
ఏవం త్రివారం తౌ కృత్వా వాహనాదవరుహ్య చ ॥ 21

స్థిత్వా పీఠే క్షణం పశ్చాత్ గృహం వివిశతుః శుభమ్ ।
బ్రహ్మాదిదేవయూథైశ్చ సహితౌ భూమిజాహరీ ॥ 22

మాఙ్గల్యసూత్రబన్ధాది సాఙ్కురార్పణమబ్జజః ।
వైవాహికం కారయిత్వా లాజహోమాన్తమేవ చ ॥ 23

వ్రతాదేశం సమాజ్ఞాయ శాయితౌ కమలాహరీ ।
చతుర్థే దివసే సర్వం సమాపయ్య చతుర్ముఖః ॥ 24

అనుజ్ఞాప్య వియద్రాజమారోప్య గరుడే హరిమ్ ।
దేవీభ్యాం సహితం దేవం దేవైర్గన్తుం ప్రచక్రమే ॥ 25

దివ్యదున్దుభినిర్ఘోషైః సంప్రాప్య వృషభాచలమ్ ।
తుష్టువుర్దేవదేవేశం బ్రహ్మాఽఽద్యా దేవతాగణాః ॥ 26

శుకాదయో మునిగణాః తుష్టువుః పురుషోత్తమమ్ ।
స్తూయమానోఽథ దేవోఽపి వివేశ మణిమణ్డపమ్।
రమాధరణిజాభ్యాఞ్చ తత్ర సింహాసనం యయౌ ॥ 27

## వధూవరయోర్వియద్రాజీవితీర్ణప్రాభృతాదికమ్

ఆకాశరాజోపిఽపి తదా మహేన్ద్రాదిసురైః సహ ।
పుత్రీవిష్ణ్వోః ప్రియార్థన్తు ప్రాభృతం కర్తుముద్యతః ॥ 28







అంతట నాకాశరాజు వధూవరులను తోడ్తెచ్చి బన్ధువులతో శ్రీనివాసుని సేవించి నిలచెను. 19

శ్రీనివాసుడు చక్కని పూలచే కూర్పబడి తనకంఠమునందున్న మాలికను మందస్మితవదనారవిందుడై చేతితోతీసి పద్మావతి భుజప్రదేశమున నుంచెను. 20

పద్మావతియు మల్లెపూల మాలను శ్రీనివాసుని కంఠము నలంకరింపజేసెను. ఈ విధముగా వారు ముమ్మారాచరించి వాహనమునుండి యవతరించిరి. 21

ఒక క్షణము పీఠమునుండి వారిరువురును గృహమున ప్రవేశించిరి. బ్రహ్మాది దేవతలును వారితో గృహమున ప్రవేశించిరి. 22

చతుర్ముఖుడగు బ్రహ్మ అంకురార్పణమాదిగా మాంగల్య సూత్రమును కట్టుట మొదలుకొని లాజహోమము వరకు వివాహకృత్యములను చేయించి 23

వైవాహిక కర్మ పరిపూర్తిగావించి శ్రీనివాస పద్మావతులను పరుండ జేసెను. నాలుగవదినమున బ్రహ్మ అంతయును పూర్తిగావించి 24

ఆకాశరాజు ననుమతినిపొంది గరుడుని పై శ్రీదేవి పద్మావతులతో గూడిన శ్రీహరిని యధిష్ఠింపజేసి దేవతలతో నుత్సవమునకు సంసిద్ధుడై 25

దివ్యదుందుభి నాదములతో వృషభాచలమున కేగెను. దేవాధిదేవుని బ్రహ్మాది దేవతలును స్తుతించిరి. 26

శుకాది యోగిపుంగవులును స్తుతించిరి. ఇట్లు స్తుతింప బడుచు రమా పద్మావతులతో మణిమండపమున ప్రవేశించి సింహాసనమున నలంకరించెను. 27

## వధూవరుల కాకాశరాజు యిచ్చిన కానుకలు

వధూవరులగు శ్రీనివాస పద్మావతుల ప్రయాణ సమయమున నాకాశరాజు వధూవరుల ప్రీతికై కానుకలు సమర్పించెను. 28

సౌవర్ణేషు కటాహేషు తణ్డులాన్ శాలిసమ్భవాన్ ।
ముద్గపాత్రాణ్యనేకాని ఘృతకుమ్భశతాని చ ॥ 29

పయోఘటసహస్రాణి దధిభాణ్డాన్యనేకశః ।
దివ్యాని చూతకదలీనారికేళఫలాని చ॥ 30

ధాత్రీఫలాని కూష్మాణ్డరాజరమ్భా ఫలాని చ ।
పనసాన్ మాతులుఙ్గాంశ్చ శర్కరాపూరితాన్ ఘటాన్ ॥ 31

సువర్ణమణిముక్తాశ్చ క్షౌమకోట్యమ్బరాణి చ ।
దాసీదాససహస్రాణి కోటిశో గాస్తథైవ చ॥ 32

హంసేన్దుశుక్లవర్ణానాం హయానామయుతం దదౌ ।
తుఙ్గానాం నిత్యమత్తానాం గజానామధికం శతాత్ ॥ 33

అన్తఃపురచరా నారీః నృత్తగీతవిశారదాః ।
దదౌ చతుఃసహస్రాణి శ్రీనివాసాయ విష్ణవే ॥ 34

దత్త్వా చైతాని సర్వాణి తస్థౌ దేవపురో విభుః ।
దృష్ట్వా దేవోఽపి తత్సర్వం దేవీభ్యాం సహితో హరిః ॥ 35

### శ్రీనివాసకృపయా వియద్రాజస్య భక్తిప్రాప్తిరూపవరప్రాప్తిః

సుప్రీతః ప్రాహ రాజానం శ్వశురం వేఙ్కటేశ్వరః ।
'వరం వృణీష్వ హే రాజన్! గురో మత్తో యదిచ్ఛసి ॥ 36

ఇతి శ్రీశవచః శ్రుత్వా వియద్రాజోఽవదద్విభుమ్ ।
'త్వత్సేవైవేహ దేవైవం భూయాదవ్యభిచారిణీ ।
మనస్త్వత్పాదకమలే త్వయి భక్తిర్మమాస్తు వై'॥ 37







బంగారు గంగాళములలో శాలిబియ్యమును పెసరపప్పుతో ననేక పాత్రలను నేతితో నూరు బంగరుగంగాళములను 29

పాలతో వేయి, పెరుగుతో వేయి బంగరు గంగాళములను మామిడి అరటి కొబ్బరీ మొదలగు ఫలములను 30

ఉసిరిపండ్లను గుమ్మడి చక్కరకేళీ అరటిపండ్లను పనస పంచదారతో నిండిన గంగాళములను 31

బంగారు మణులు ముత్యములు పట్టువస్త్రములు కోట్లకొలది వస్త్రములను వేలకొలది దాసదాసీ జనమును కోట్లకొలది గోవులను 32

హంస, చంద్రులవలె తెల్లనగు గుఱ్ఱములను లక్షలకొలదియు యెత్తుగానుండి మదించియుండిన గజములను నూరులను మించినవి నిచ్చెను. 33

నాట్యములోను, గానములోను మిక్కిలి నేర్పుగల నంతఃపుర పరిచారికలను నాలుగువేలును కానుకగా శ్రీనివాసున కొసంగె. 34

ఈ కానుకలనన్నిటిని సమర్పించి యాకాశరాజు శ్రీనివాసుని యెదుటనిలువబడెను. ఇరువురు దేవులతోగూడిన శ్రీనివాసుడును దానినవంతను జూచి లక్ష్మీ పద్మావతులతో గూడి 35

### శ్రీనివాసుని దయచే నాకాశరాజునకు భక్తిలభించుట యనెడు వరము లభించుట

మిక్కిలి సంతసించి మామగారితో నిట్లనియెను. "రాజా! నావలన నీకేమి వరము కావలయునో కోరుకొనుము 36

శ్రీనివాసుని మాటలను విని యాకాశరాజు "స్వామీ! సుదృఢమైన నీసేవ నాకు లభించుగాక! నామనమెల్లపుడు నీపాద పంకజములయందు నిశ్చలమై నిలచి యుండుగాక! నీయందు స్థిరమగు భక్తినాకు కలుగునట్లనుగ్రహింపుము"37

శ్రీభగవాన్ :-
'త్వయా యదుక్తం రాజేన్ద్ర! సర్వమేతద్భవిష్యతి' ।
ఇతి దత్త్వా వరం తస్మై సమ్మాన్యైవ యథోచితమ్॥ 38

## వివాహార్థమాగతానాం బ్రహ్మాదీనాం స్వాఽఽవాసగమనమ్

బ్రహ్మేశాదిసురాన్ సర్వాన్ సమభ్యర్చ్య యథోచితమ్ ।
స్వర్లోకగమనాయైవమనుమేనే ముదా హరిః ।
గతేషు తేషు సర్వేషు శ్రియా భూమిజయా యుతః ॥ 39

విహరన్ స యథాపూర్వం స్వామిపుష్కరిణీతటే ।
ఆస్తే దివ్యాలయే దేవోఽఽపూర్చ్యమానో గుహేన వై!! ॥ 40

*ఇతి శ్రీవారాహపురాణే భూగోళోపాఖ్యానే ధరణీవరాహసంవాదే*
*శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే ఉత్తరార్ధే బ్రహ్మాదిభిః సాకం శ్రీనివాసస్య*
*వియద్రాజపురగ మనకమలాలయాపరిణయాది వర్ణనం నామ*
*అష్టమోఽఽధ్యాయః*

# అథ నవమోఽఽధ్యాయః

## వసునామకనిషాదవృత్తాన్తః

ధరణీ :-
'కలౌ యుగే భూమిధర! కేన త్వం ద్రక్ష్యసే ప్రియ! ।
విమానం కేన తే దేవ కార్యతేఽస్మిన్ మహీధరే ॥ 1

శ్రీనివాసోఽపి కేనైవ ద్రక్ష్యతే సుభగాకృతిః ।
ఏతద్ బ్రూహి మమ ప్రీత్యా శ్రోతుం కౌతూహలం విభో'॥ 2







శ్రీభగవాన్ :-
అని కోరినంత శ్రీనివాసు"డట్లేయగు గాక!" యని వరము నొసంగి యుచితరీతిని గౌరవించెను. 38

## వివాహము కొఱకై వచ్చిన బ్రహ్మాదులు తమ తమ నిలయముల కేగుట

బ్రహ్మాది దేవతలను యథోచితముగ సత్కరించి స్వర్లోకమున కేగుట కనుమతించి, వారందరు వెడలినంతనే లక్ష్మీపద్మావతీ దేవేరులంగూడి 39

స్వామిపుష్కరిణీ తటమున విహరించుచు కుమారస్వామిచే పూజింపబడుచు, దివ్యాలయమున నుండెను. 40

*ఇది శ్రీవరాహపురాణమున భూగోళోపాఖ్యానమున*
*ధరణీ వరాహసంవాదమున శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యమున ఉత్తరార్థమున బ్రహ్మాదులతో*
*శ్రీనివాసుడు ఆకాశరాజు నగరమునకు వెళ్లుట పద్మావతిని*
*పరిణయ మాడుట మున్నగు వర్ణనలతో గూడిన యెనిమిదవ అధ్యాయము.*

# తొమ్మిదవ అధ్యాయము

## వసువను నిషాదుని వృత్తాంతము

ధరణీదేవి :-
భూదేవి మరల వరాహస్వామితో నిట్లుబలికెను, ప్రియా! కలి యుగమున నీసాక్షాత్కారముసిద్ధించుటెట్లు? ఈ పర్వతమున నీ విమానము నెవరు నిర్మింతురు? 1

సుందరాకారుడగు శ్రీనివాసుడెట్లు ప్రత్యక్షమగును? స్వామీ! నాకు వినవలెననియున్నది. దీనినంతను నాకు ప్రేమతో విశదీకరింపుమ" నియడిగెను. 2

**శ్రీవరాహః :-**

వక్ష్యామి శృణు హే దేవి! భవిష్యద్యద్వదామి తే ।
అస్మిన్ మహీధరే పుణ్యే నిషాదో వసునామకః ॥ 3

శ్యామాకవనపాలోఽభూత్ భక్తిమాన్ పురుషోత్తమే ।
శ్యామాకతణ్డులాన్ పక్త్వా మధునా పరిషిచ్య చ ॥ 4

నివేద్య దేవదేవాయ శ్రీభూమిసహితాయ చ ।
ఏవం భక్తిమతస్తస్య భార్యా చిత్రవతీ శుభా ॥ 5

అసూత తనయం బాలా వీరనామానముత్తమమ్ ।
వసుః పుత్రేణ సహితో భార్యయా పతిభక్తయా ॥ 6

కస్మింశ్చిద్దివసే పుత్రం శ్యామాకం పాలయేతి చ ।
విసృజ్య పత్న్యా సహితో మధ్వన్వేషణతత్పరః ॥ 7

గతో వనాన్తరం శీఘ్రం మధుచ్ఛత్రదిదృక్షయా ।
బాలః శ్యామాకపక్వాని గృహీత్వాఽగ్నౌ నిధాయ చ॥ 8

పిష్ట్వా నివేదయామాస వృక్షమూలే శ్రియఃపతేః ।
నైవేద్యం భక్షయిత్వైవ వీరస్త్వాస సుఖేన వై ॥ 9

తదన్తరే వసుశ్చాపి మధ్వాదాయ సమాగతః ।
శ్యామాకాన్ భక్షితాన్ దృష్ట్వా సన్తర్జ్య సుతమాత్మనః ।
ఖడ్గమాదాయ తం హన్తుం త్వరయా హస్తముద్దధౌ॥ 10

## సుతహననోద్యుక్తం వసుం ప్రతి భగవదుక్తిః

తద్వృక్షస్థస్తదా విష్ణుః ఖడ్గం జగ్రాహ పాణినా ।
ఖడ్గం గృహీతం కేనేతి పశ్యన్ వృక్షం దదర్శ సః ॥ 11







**శ్రీ వరాహస్వామి -**

దేవీ! భవిష్యత్తును దెలిపెద నాకర్ణింపుము. ఈ పుణ్యమగు గిరివరము వసువను నిషాదుడు. 3

శ్యామాక వనమును రక్షించుచు శ్రీనివాసునియందు భక్తికలిగి యుండెను. శ్యామాక బియ్యమునువండి తేనెతో కలిపి. 4

శ్రీభూసహితుడగు శ్రీమన్నారాయణునకు నైవేద్యమొనరించి జీవితమును గడుపుచుండెను. అతనికి భార్య చిత్రవతియను శుభాంగి. 5

వీరుడను పుత్రుని కనెను. వసువు పుత్రునితోను పతిభక్తి గల భార్యతోను గూడి నివసించుచుండెను. 6

ఒక దినమున భార్యతో పుత్రుని శ్యామాక వనమును కాపాడు చుండుమని చెప్పి తేనెను వెదకుటకై 7

మరియొక వనమునకు తేనెపట్టులను చూచుటకై వెడలెను. బాలుడగు వీరుడు శ్యామాక బియ్యమును నిప్పునందుంచి వండి 8

ముద్దగానూరి వృక్షమూలమున నున్న స్వామికి నైవేద్యము నొనరించెను. తానును ఆ ప్రసాదమును తిని సుఖముగా నుండెను. 9

అంతలో వసువు మధువునుతెచ్చి శ్యామాకములను వీరుడు దినివేయుటను గాంచి తన పుత్రునిపై గోపించి ఖడ్గమును తీసికొని యాతనిని జంపుటకు చేతినెత్తెను. 10

## సుతుని చంపుటకు సంసిద్ధుడగు వసువుతో భగవంతుడు చెప్పుట

ఇంతలో నా వృక్షమునందున్న విష్ణువు చేతితో నా ఖడ్గమును పట్టుకొనెను. వసువిదియేమి? ఎవరు ఖడ్గమును పట్టుకొని రని వృక్షమువంకజూడగా. 11

శఙ్ఖచక్రగదాపాణిం వృక్షగూఢార్ధవిగ్రహమ్ ।
ముక్త్వా వసుశ్చ తం ఖడ్గం ప్రణమ్యోవాచ కేశవమ్ ॥
"కిమిదం దేవదేవేశ! చేష్టితం క్రియతే త్వయా?" ॥ 12

శ్రీభగవాన్ -

"వసో ! శృణు వచో మే త్వం పుత్రస్తే భక్తిమాన్ మయి ।
త్వత్తోఽపి మే ప్రియతమః తస్మాత్ ప్రత్యక్షమాగతః ॥ 13

తస్య సర్వత్ర తిష్ఠామి తవ స్వామిసరస్తటే" ।
ఇతి దేవవచః శ్రుత్వా ప్రీతిమానభవద్వసుః ॥ 14

ఏతస్మిన్నేవ కాలే తు పాణ్డ్యదేశాత్ సమాగతః ।
బాల్యాత్ప్రభృతి శూద్రోఽపి విష్ణుభక్తిసమన్వితః ॥ 15

## రంగదాసస్య శ్రీనివాససేవార్థం శ్రీశేషాచలాగమనమ్

నారాయణపురీం ప్రాప్య శ్రీవరాహం ప్రణమ్య చ ।
తత్ర శ్రుత్వా శ్రీనివాసం వేఙ్కటాద్రినివాసినమ్ ॥ 16

స్వయమ్భూదేవదేవేశసేవితం ప్రయయౌ తతః ।
సువర్ణముఖరీం ప్రాప్య స్నాత్వా చోత్తీర్య తత్తటే ॥ 17

కమలాఖ్యే సరసి చ స్నాత్వా పుణ్యప్రదాయిని ।
తత్తీరవాసినం దేవం కృష్ణం రామేణ సంయుతమ్ ॥ 18

నమస్కృత్య తతః ప్రాయాత్ వనం గజఘటాయుతమ్ ।
శనైః సమ్ప్రాప్య శేషాద్రిం నిర్ఝరం సన్దదర్శ హ ॥ 19

తత్సమీపం సమాసాద్య కపిలాపూజితం శివమ్ ।
తత్పురశ్చక్రతీర్థం తత్ అగాధం పాపనాశనమ్॥ 20







శంఖ చక్రగదాపాణియగు భగవంతుడు వృక్షములో సగము శరీరమును మరుగుపరచి ప్రత్యక్షముకాగా వసువుఖడ్గమును వీడి శ్రీమన్నారాయణునకు నమస్కరించి "దేవాదిదేవా! ఇట్లొనర్చితి వేమి" యని యడిగెను. 12

శ్రీ భగవానుడు :-

వసూ! నామాటను వినుము. నీపుత్రుడు నాయందు భక్తికలవాడు. నీ కంటెను నాకు మిక్కిలి ప్రియమైనవాడు. కావున ప్రత్యక్షమైతిని. 13

నీ పుత్రునకన్ని స్థలములయందు నుందును. నీకు స్వామిపుష్కరిణీ తీరము నందు మాత్రమే యుందునని తెలుపగా వసువు మిక్కిలి సంతసించెను. 14

ఈ సమయముననే శూద్రుడైనను బాల్యమునుండి విష్ణుభక్తి కలిగిన నొక బాలుడు పాండ్యదేశమునుండి బైలుదేరెను. 15

## రంగదాసు శ్రీనివాస సేవకై శేషాచలమునకు వచ్చుట

అతడు నారాయణపురికేగి శ్రీ వరాహస్వామిని దర్శించి, నమస్కరించి యచ్చట వేంకటాచలమున నివసించు 16

బ్రహ్మాది దేవాధిదేవ సేవితుడగు శ్రీనివాసుని గురించి యాకర్ణించి యచటి నుండి బైలుదేరెను. సువర్ణముఖరీ నదినిజేరియందు స్నానమాచరించిఒడ్డెక్కి తత్తీరముననున్న. 17

పుణ్యప్రదాయినియగు కమలా సరోవరమున స్నానమాచరించి యాతీరమునందలి బలరామసహితుడగు శ్రీకృష్ణునకు నమస్కరించి, యటనుండి ప్రయాణించెను. 18

యేనుగుగుంపులతో గూడిన వనమునుజూచి యనంతర మటునుండి సాగి మెల్లగా శేషాద్రికేగి యచటి కపిలతీర్థమును గాంచెను. 19

దానిని సమీపించి కపిలా పూజితమగు శివుని దర్శించి దాని కెదురుగానున్న అగాధమై పాపనాశన కరమగు చక్రతీర్థమున 20

తత్ర స్నాత్వా తతోఽగచ్ఛత్ వేఙ్కటాద్రిం శనైః శనైః ।
ఆరాద్ధుం గచ్ఛతా మార్గే యుక్తో వైఖానసేన చ ॥ 21

రఙ్గదాసస్త్వారురోహ బాలో ద్వాదశవార్షికః ।
స్వామిపుష్కరిణీం ప్రాప్య స్నాత్వా భక్తిసమన్వితః ॥ 22

వైఖానసేన మునినా గోపీనాథేన పూజితమ్ ।
వనమధ్యే తరోర్మూలే స్వామిపుష్కరిణీతటే॥ 23

తిష్ఠన్తం పుణ్డరీకాక్షం శ్రీభూమిసహితం హరిమ్ ।
ఆకాశస్థం సన్దదర్శ పీతనీలాకృతిం శుభమ్ ॥ 24

పార్శ్వస్థశఙ్ఖచక్రాభ్యాం గదాఽసిభ్యాం నిషేవితమ్।
పక్షౌ విస్తార్య చాకాశే దేవమూర్ధ్ని వితానవత్ ।
స్థితఞ్చ గరుడేశానం పశ్చాచ్ఛార్ఙ్గం శరం తథా ॥ 25

## శ్రీనివాసార్థం రంగదాసకృతదివ్యోద్యానమణ్డపనిర్మాణాని

ఏవం దృష్ట్వా శ్రీనివాసం విస్మితో రఙ్గదాసకః ।
అస్య దేవస్య చారామం కరిష్యామీత్యచిన్తయత్ ॥ 26

నిశ్చిత్య మనసా సర్వం తరుమూలేఽవసత్ సుధీః ।
కృత్వా వైఖానసాద్విష్ణోః నైవేద్యఞ్చ దినే దినే ॥ 27

శనైశ్ఛిత్త్వా వనం ఘోరం వృక్షాంశ్చిచ్ఛేద పార్శ్వగాన్ ।
ఆస్థానచిఞ్చాం దేవస్య రమాయాశ్చమ్పకం తరుమ్ ॥ 28

దేవాజ్ఞప్తో వర్జయిత్వా తావుభౌ దేవసేవితౌ ।
దేవస్య పరితో భూమౌ శిలాకుడ్యం తదాఽకరోత్ ॥ 29







స్నానమాచరించి మెల్లమెల్లగా వేంకటాద్రి నారాధించుటకు వెళ్లుచుండెను. మార్గమధ్యమున వైఖానసమునితో గలసెను. 21

పండ్రెండు సంవత్సరముల బాలుడగు రంగదాసు పర్వతము నధిరోహించి స్వామిపుష్కరిణిలో భక్తితో స్నానము నాచరించెను. 22

వైఖానసమునియగు గోపీనాథుని స్వామిపుష్కరిణీ తటమున నున్న వనమధ్య వృక్షపుమొదటిలోనుండి పూజింపబడు చున్నట్టియు. 23

శ్రీభూసహితుడును, పద్మపత్రవిశాలనేత్రుడును. పచ్చని. నీలవర్ణము కలిగిన వానిదర్శించెను. 24

ప్రక్కన నిలిచిన శంఖచక్రాదులచేతను గదా ఖడ్గములచేతను సేవింపబడుచున్నట్టియు ఆకాశమందుండి, రెక్కలను విప్పు కొని శ్రీనివాసుని తలపై చాందినీవలెనున్న గరుత్మంతుని వెనుక నున్న శార్ఙ్గధనువును బాణమును వైఖానసమునితో గూడి సేవించెను. 25

## శ్రీనివాసునికై రంగదాసుదివ్యోద్యానమండపముల నిర్మించుట

ఇట్టి శ్రీనివాసుని దర్శించి రఙ్గదాసాశ్చర్యమునుజెంది యీ దేవునకును ఒక పుష్పవాటికను నిర్మింపవలయునని సంకల్పించెను. 26

ఆ బాలుడు మనస్సులోనిట్లు నిశ్చయించుకొని యా వృక్ష మూలముననే వసించెను. ప్రతిదినము వైఖానసునివలన శ్రీమన్నారాయణునకు సమర్పింపబడు నైవేద్యమును స్వీకరించుచు, అచటి 27

ఘోరవనమును మెల్లగా ఛేదించి ప్రక్కలనున్న వృక్షమును పెల్లగించి వైచి శ్రీనివాసున కాస్థానముగానున్న చింతచెట్టును లక్ష్మికి సంబంధించిన సంపంగి వృక్షమును. 28

ఆ భగవదాజ్ఞచే నారెంటిని ఛేదింపక విడిచి, స్వామియొక్క పార్శ్వభూమియందు ఒక రాతిగోడను నిర్మించెను. 29

తత్కుడ్యస్యైవ పరితః పుష్పారామాంశ్చకార హ ।
మల్లికాకరవీరాబ్జకున్దమన్దారమాలతీః ॥ 30

తులసీచమ్పకానాఞ్చ వనాన్యేవ చకార హ ।
ఖనిత్వా తత్ర కూపం తు వర్ధయంస్తజ్జలైర్వనమ్ ॥ 31

ఆరామపుష్పాణ్యాదాయ స్వయం దామాన్యథాఽకరోత్ ।
విచిత్రాణి తదా బద్ధ్వా పూజకస్య కరే దదౌ ॥ 32

ఆదాయ పూజకస్తాని స్కన్ధే మూర్ధ్ని బబన్ధ చ ।
శ్రీనివాసస్య దేవస్య శ్రీభూమిసహితస్య చ ॥ 33

ఏవం దేవస్య కైఙ్కర్యం కుర్వంస్తస్థావుదారధీః ।
తస్యైవ వర్తమానస్య సమాస్సాసప్తతేర్గతాః ।
కుర్వాణే పుష్పాపచయం రఙ్గదాసే మహాత్మని॥ 34

## రంగదాసస్య గన్ధర్వక్రీడాదర్శనేన భగవత్కైంకర్యవిస్మృతిః

ఆరామే సరసి స్నాతుం గన్ధర్వః కశ్చిదాయయౌ ।
గన్ధర్వరాజః కన్యాభిః తరుణీభిః సమన్వితః ॥ 35

జలక్రీడాం కరోతి స్మ దివి స్థాప్య విమానకమ్ ।
సురూపాభిశ్చ సహితం క్రీడన్తం కమలాకరే ॥ 36

పశ్యన్ శ్రీరఙ్గదాసోఽయం వ్యస్మరన్మాల్యసఞ్చయమ్ ।
జితేన్ద్రియోఽపి తత్క్రీడాం పశ్యన్ రేతః ససర్జ హ ॥ 37

పశ్యతస్తస్య సరసః సముత్తీర్య మనోహరః ।
దివ్యవస్త్రాణి చాచ్ఛాద్య కాన్తాభిః సహ సస్మితమ్ ॥ 38







ఆగోడచుట్టును మల్లిక, ఎర్రగన్నేరు, తామర, మల్లె, మందార, మాలతీ మొదలగు వృక్షములను నాటించెను. 30

తులసి, సంపెంగల వనములనేర్పరిచెను. అచటనే ఒక బావి త్రవ్వి ఆ బావినీటితో మొక్కలనన్నిటిని పెంచెను. 31

అచట పూసిన పూలతో తానే మాలలను పలువిధములుగా తయారుచేసి స్వామికి పూజలు చేయువానికి ఇచ్చెను. 32

అతడా మాలలను తీసుకొని శ్రీదేవి భూదేవులతో కలసి ఉన్న శ్రీనివాసుని తలపై భుజములపై అలంకరించెను. 33

విశుద్ధమతి కలిగిన రంగదాసు ఈ విధముగా స్వామికి కైంకర్యము చేయుచుండగా ఏడు సంవత్సరములు గడచిపోయెను. 34

## రంగదాసు గంధర్వుల క్రీడలను చూచి స్వామి కైంకర్యమును మరచుట

ఆరామమునందున్న సరస్సులో స్నానము చేయుటకు ఒక గంధర్వుడు గంధర్వరాజు కన్యలతో కలసి అచటకు వచ్చెను. 35

అతడు తన విమానమును భూమిపై దింపి తనతో వచ్చిన వారితో కలిసి ఆ సరస్సులో స్నానము చేయుట ఆరంభించెను. 36

రంగదాసాక్రీడలను చూచి మాలకట్టుట మరచిపోయెను. ఇంద్రియనిగ్రహము కలిగిన వాడైనప్పటికి వారి క్రీడలను చూచి రేతఃస్ఖలనమును పొందెను. 37

అతడా విధముగా చూచుచుండగనే ఆ గంధర్వుడు సుందరమైన ఆ సరస్సునుండి బయటకు వచ్చి దివ్యవస్త్రములను ధరించి తనతో వచ్చిన స్త్రీలతో నవ్వుతూ 38

అధిరుహ్య విమానం తు యయౌ స ధనదాలయమ్ ।
గతే గన్ధర్వరాజే తు రఙ్గదాసో విమోహితః ॥ 39

త్యక్త్వా చ తాని మాల్యాని స్నాత్వా సరసి లజ్జితః ।
పునరాహృత్య పుష్పాణి శనైర్దేవాలయం యయౌ ॥ 40

వైఖానసస్తు తం దృష్ట్వా పూజాకాలమతీత్య చ ।
ఆగతం కిమితి ప్రాహ సఖేఽతిక్రమ్య చాగతః ॥
న బద్ధా మాలికాశ్చాపి త్వయాఽఽరామే చకిం కృతమ్?॥ 41

**శ్రీవరాహః -**

ఇత్థం పృష్టో రఙ్గదాసో నావదల్లజ్జయా తతః ।
లజ్జితం రఙ్గదాసం తం ప్రోవాచ మధుసూదనః ॥ 42

## స్వరూపానుసన్ధానేన లజ్జితం రఙ్గదాసం ప్రతి శ్రీనివాసవచనమ్

**శ్రీభగవాన్ -**

లజ్జయా కిం రఙ్గదాస మయా త్వం మోహితో హ్యసి ।
న తావజ్జితకామస్త్వం ధీరో భవ మహామతే ॥ 43

గన్ధర్వరాజవద్రాజా భవితాఽసి మహీతలే ।
తత్ర భుక్త్వా మహాభోగాన్ భక్తిమాన్ మయి సర్వదా ॥ 44

ప్రాకారఞ్చ విమానఞ్చ కారయిష్యసి మే తదా ।
తత్ర ముక్తిం ప్రదాస్యామి ప్రీత్యా పరమయా యుతః ॥ 45

అత్రైవ కురు సేవాం త్వం ఆశరీరవిమోక్షణాత్ ।
మద్భక్తానాం సకామానాం ఏవం ముక్తిర్భవిష్యతి ॥ 46







దివ్య విమానమునెక్కి అలకాపురికై పయనమయ్యెను. ఆ గంధర్వుడు వెళ్ళిపోగా రంగదాసు తిరిగి స్పృహలోకి వచ్చెను. 39

తన స్థితికి తానే సిగ్గుపడి కట్టిన మాలలను విడిచిపెట్టి సరస్సులో స్నానము చేసి తిరిగి పూవులను కోసి మెల్లగా దేవాలయమునకు వెళ్ళెను. 40

ఇట్లాలసించిన రంగదాసును గాంచి వైఖానసముని “నాయనా! నీవు పూజాకాలము నతిక్రమించి యింతయాలస్యముగా వచ్చుట కేమిహేతువు? పూలమాలికలనైనను నిర్మింపవైతివి. నీవాతోటలోనేమిచేయుచుంటివ”ని యడిగెను. 41

**శ్రీవరాహస్వామి :-**

రంగదాసు సిగ్గుతోనేమియు మారాడక నిలచియుండగా శ్రీనివాసుడిట్లు పలికెను. 42

## తన నడవడికను తలంచుకొని సిగ్గుపడుచున్న రంగదాసునితో శ్రీనివాసుడు పలుకుట

**శ్రీభగవానుడు -**

శ్రీనివాసుడు–“రంగదాసా! నీ వెందుకు సిగ్గుపడుచున్నావు? నామాయచేతనే నీవు మోహింపచేయబడితివి. నీవు కామమును జయించలేదు. బుద్ధిమంతుడా! ధైర్యము నవలంబించి యుండుము. 43

నీవు భూలోకమున గంధర్వరాజుగా నుండగలవు. ఆ జన్మమున నన్ని భోగములననుభవించి నాయందెల్లప్పుడును భక్తికలిగియుండి. 44

నా ఆలయమునకు ప్రాకారమును నేను వేంచేసియుండు విమానమును చేయించగలవు. అపుడు నేను మిక్కిలి సంతసించి నీకు మోక్షము నొసంగెదను. కావున 45

నీవు నీ శరీరావసానము వరకిచటనేయుండి నాకు సేవల నొనర్చుము. (అపుడు నీవు జితేంద్రియుడవగుదువు.) అభీష్టములను బడయగోరు నా భక్తులిట్లే మోక్షమును పొందుదురు. 46

ఇత్యుక్త్వా భగవాన్ విష్ణుః పునర్నోవాచ కిఞ్చన ।
శ్రుత్వా తద్రఙ్గదాసోఽపి చకారాఽఽరామముత్తమమ్ ॥ 47

## తౌణ్డమాన్నామకనృపవృత్తాన్తః

సాగ్రం శతాబ్దం సేవిత్వా గతః స్వర్గమమన్దధీః ।
జాత స్సోమకులే తుఙ్గే 'తౌణ్డమాని' తి విశ్రుతః ॥ 48

సువీరతనయో వీరో నన్దినీగర్భసమ్భవః ।
స పఞ్చవర్షాదుద్భూతవిష్ణుభక్తిః స్వయం సుధీః ।
సౌశీల్యశౌర్యవీర్యాదిగుణానామాకరో మహాన్ ॥ 49

పాణ్డ్యస్య తనయాం పద్మాం ఉపయేమే మనోహరామ్ ।
తతో రాజా శతం కన్యా నానాదేశ్యా స్స్వయంవరాః ॥ 50

రేమే దేవేన్ద్రవద్భూమౌ నారాయణపురే వసన్ ।
అనుజ్ఞాం ప్రాప్య పితృతః పుత్రః పఞ్చాస్యవిక్రమః ॥
ఉద్దిశ్య మృగయాం వీరో వేఙ్కటాద్రేః సమీపతః ॥ 51

## తౌణ్డమాన్నృపస్య మృగయార్థం శ్రీశేషాచలగమనమ్

పాదచారేణ విచరన్ పరివారై స్సమన్వితః ।
మదధారాం విముఞ్చన్తం దదర్శ గజయూథపమ్ ॥ 52

తం దృష్ట్వా విస్మితో భూత్వా గృహీతుం తమనుద్రుతః ।
సువర్ణముఖరీం తీర్త్వా బ్రహ్మర్షిం శుకముత్తమమ్ ॥ 53

నమస్కృత్యాభ్యనుజ్ఞాతః తతోఽ గచ్ఛద్వనాద్వనమ్ ।
దదర్శ రేణుకాం దేవీం వల్మీకాఽకారసంస్థితామ్ ॥ 54





అని పలికి మరల నేమియు పలుకకుండెను. రంగదాసామాట లను విని చక్కని పుష్పోద్యానవనమును నిర్మించి. 47

## తొండమానుడను రాజు వృత్తాంతము

పూర్తిగా నూరు సంవత్సరములు శ్రీనివాసుని సేవించి జ్ఞానవంతుడై స్వర్గమును పొంది మరల నుత్కృష్ట చంద్రవంశమున 48

సువీర, నందినీయను దంపతులకు "తొండమాను" డను పుత్రుడై జన్మించెను. ఆతడయిదవ సంవత్సరము నుండియు విష్ణుభక్తికలిగి పండితుడై సౌశీల్యము, దిట్టతనము. పరాక్రమము కలిగి సద్గుణవంతుడై యొప్పారెను. 49

సుందరియగు పాండ్యదేశ రాజపుత్రియగు పద్మావతిని పరిణయమాడుటే గాక తమంతతాముగా వలచివచ్చిన పలుదేశములకన్నియలను నూర్గురు సుందరాంగులతో. 50

దేవేంద్రవైభవముతో నారాయణపురమున క్రీడించెను. అంత కొంత కాలమైన పిమ్మట సింహసదృశపరాక్రమవంతుడగు తొండమానుడు తండ్రియనుమతినిబడసి వేటకై వేంకటా చలము వద్ద 51

## తొండమానుడు వేటకై శ్రీవేంకటాద్రికేగుట

తనసైన్యముతో కాలినడకతో నేగుచు మదజలమును విపరీతముగా విడుచుచున్న మదగజమును గాంచి 52

ఆశ్చర్యమునుచెంది దానిని పట్టుకొనవలెనని దానిని వెంబడించి సువర్ణముఖరీనదిని దాటి గొప్ప బ్రహ్మర్షియగు శుకమహర్షిని గాంచి, 53

ప్రణమిల్లి యాతనివద్ద సెలవుతీసికొని యొక యడవినుండి మరియొక యడవికేగుచు పైన పుట్టపోసియున్నట్టియు. 54

ఇష్టదామిష్టభక్తానాం దివ్యారామనివాసినీమ్ ।
పరివారై స్సదోపేతాం పూజితాం త్రిదశైరపి ।
తొణ్డమానపి తాం నత్వా తతః పశ్చాన్ముఖో యయౌ ॥ 55

## శ్రీనివాససమీపస్థపఞ్చవర్ణశుకవృత్తాన్తః

పఞ్చవర్ణం శుకం దృష్ట్వా తం జిఘృక్షురనుద్రుతః ।
స వదన్ “ శ్రీనివాసే” తి గిరిం శీఘ్రతరం యయౌ ॥ 56

అనుద్రవన్ స రాజాపి గిరిరాజం సమారుహత్ ।
దదర్శ వివిధాః పశ్యన్ శిఖరాణి సమన్తతః ॥ 57

శుకమన్వేషమాణోఽసౌ శ్యామాకవనమేయివాన్ ।
తమదృష్ట్వా శుకవరం వనపాలం దదర్శ హ ॥ 58

తం తు రాజానమాయాన్తం ప్రత్యుద్గచ్ఛన్ స సత్వరః ।
ప్రణమ్య వినయోపేతః కృతాఞ్జలిపుటః స్థితః ॥ 59

తొణ్డమానపి సమ్పూజ్య తం పప్రచ్ఛ వనేచరమ్ ।
పఞ్చవర్ణః శుకః కశ్చిత్ దృష్టశ్చాత్రాఽ గతస్త్వయా ॥
‘శ్రీనివాసే’ తి చ వదన్ క్వ గతోఽ సౌ వనేచరః! ॥ 60

వనచరః :-
స పఞ్చవర్ణో రాజేన్ద్ర! శ్రీనివాసప్రియః సదా ।
పార్శ్వవర్తీ సదా తస్య శ్రీభూమిభ్యాం వివర్ధితః ॥ 61

స్వామిపుష్కరిణీతీరే సదాఽఽస్తే దేవసన్నిధౌ ।
గృహీతుం స శుకః శ్రీమాన్ న తు కేనాపి శక్యతే ॥ 62







తన భక్తుల కభీష్టముల కొసంగునదియు, దివ్యోద్యానమున నివసించినదియు, పరిజన పరిస్కృతయు, దేవతాసంసేవితయు నగు రేణుకాదేవినిగాంచి నమస్కరించి పడమటి దిశకు జనెను. 55

## శ్రీనివాసుని సమీపముననున్న అయిదు రంగుల చిలుక వృత్తాంతము

అచ్చట నైదురంగులు గల చిలుకను జూచి దానిని పట్టుకొన వలెనని వెంబడించెను. అది “శ్రీనివాసా! శ్రీనివాసా” యని యరచుచు వేంకటాద్రి కతిరయమున నెగిరిపోయెను. 56

తొండమానుడును దానిని వెంబడించుచు పర్వతరాజము నెక్కెను. అతడాకొండపై గుహలను శిఖరములయందంతటను చిలుకను. 57

వెదకుచు శ్యామాకవనమును సమీపించెను. అచ్చట చిలుక కానరాలేదు కాని తోటమాలి కనుపించెను. 58

ఆతడు రాజురాకను గమనించి త్వరపడుచు నెదురేగి వినయముతో నమస్కరించి చేతులు జోడించి నిలచెను. 59

తొండమాను డాతనిని గౌరవించి “వనపాలా! అయిదురంగుల చిలుకొకటి యిచ్చటకు వచ్చినదా! నీవు చూచితివా? ‘శ్రీనివాసా’ అని యరచుచు నది యెచ్చటికెగిరిపోయెనోకదా! అని యడిగెను. 60

అంత తోటమాలి – రాజా! ఆ అయిదురంగుల చిలుక శ్రీనివాసుని కతి ప్రియమైనది ఎల్లపుడు నాతనివద్దనే యుండును. శ్రీభూదేవులచే పోషింపబడినది. 61

అహర్నిశము స్వామిపుష్కరిణీతీరమున దేవుని సన్నిధానముననే యుండును. ఆ చిలుకనెవరును పట్టుకొనజాలరు. 62

విహృత్య స్వేచ్ఛయా నిత్యం అస్మిన్ గిరివరే శుభే ।
దినాన్తే దేవమాసాద్య తత్సమీపే వసత్యయమ్ ॥ 63

తం దేవమారాధయితుం గమిష్యామి నృపాత్మజ! ।
విశ్రమ్యతాం వృక్షమూలే యావదాగమనం మమ ।
పుత్రేణానేన సహితో విహర త్వం యథాసుఖమ్ ॥ 64

**రాజా -**
త్వయా సహాఽఽగమిష్యామి ద్రష్టుం దేవం జనార్దనమ్ ।
త్వం మే దర్శయ దేవేశం వేఙ్కటాద్రినివాసినమ్ ॥ 65

తస్య రాజ్ఞో వచః శ్రుత్వా శ్యామాకం మధుమిశ్రితమ్ ।
చూతపత్రపుటే క్షిప్త్వా రాజ్ఞా సహ యయౌ హరిమ్ ॥ 66

## తొణ్డమాన్నృపస్య నిషాదేన సహ శ్రీనివాస సేవాగమనమ్

గత్వా సుదూరమధ్వానం పశ్యన్తౌ తౌ శిలాతలమ్ ।
ముహూర్తాదేవ సమ్ప్రాప్తౌ స్వామిపుష్కరిణీం శుభామ్॥ 67

స్నాత్వా తత్ర విధానేన రాజ్ఞాసహ నిషాదపః ।
దర్శయామాస దేవేశం రాజ్ఞస్తస్య మహాత్మనః ॥ 68

స్వామిపుష్కరిణీతీరే స్థితం శ్రీవృక్షమూలకే ।
అతసీపుష్పసఙ్కాశం అమ్బుజాయతలోచనమ్॥ 69

చతుర్భుజముదారాఙ్గం ఈషత్స్మితముఖామ్బుజమ్ ।
దివ్యపీతామ్బరధరం కిరీట కటకోజ్జ్వలమ్ ॥ 70

పార్శ్వస్థాభ్యాం సురూపాభ్యాం శ్రీభూమిభ్యాం సమన్వితమ్।
పరితః శఙ్ఖచక్రాసిగదాశార్ఙ్గఇషుసేవితమ్ ॥ 71







అట ప్రతిదిన మీ పర్వతరాజమున తన యిష్టానుసారము విహరించి సాయంసమయమున నాతనివద్దకు వచ్చివేయును. 63

నేనా శ్రీనివాసుని పూజించుటకు పోయెదను. నేను వచ్చు వరకు నీవీ చెట్టునీడను విశ్రమింపుము. ఈనా పుత్రునితో కలసి సుఖముగా విహరింపుమ" ని పలికెను. 64

**రాజు :-**
తొండమానుడామాటలను విని 'వనపాలా' ! నీతో నేనును శ్రీనివాస సందర్శనార్థమై వచ్చెదను. శ్రీ వేంకటాచలపతిని నాకు చూపించుమని 65

యదుగగా యట్లేయని శాలిబియ్యమును తేనెతోకలిపి మామిడాకుతోకుట్టిన దొన్నెలో భద్రపరచి రాజును తోడ్కొని చనెను. 66

## తొండమానుడు బోయవానితో శ్రీనివాసుని సేవించుటకేగుట

చాలదూరమరిగి పర్వతమును గాంచుచు స్వామిపుష్కరిణిని తృటికాలములో సమీపించి 67

రాజుతో నా కిరాతుడా పుష్కరిణియందు యథాశాస్త్రముగా స్నానమాచరించి మహానుభావుడగునా రాజునకు 68

స్వామిపుష్కరిణీ తీరమునందలి వృక్షచ్ఛాయలో నున్నట్టియు. దిరిశెన పుష్పమువలెనతి సుకుమారుడును పద్మపత్ర విశాలనేత్రుడును. 69

నాలుగు భుజములుకలవాడును, సుందరాంగుడును, మందస్మిత వదనారవిందుడును, పీతాంబరమును ధరించిన వాడును, కిరీటము భుజకీర్తులచే విరాజిల్లువాడును, 70

శ్రీభూ దేవులనిరుప్రక్కలయందుంచుకొనినవాడును, శంఖము, చక్రము, ఖడ్గము, గద, శార్ఙ్గము, బాణములచే చుట్టుముట్టి సేవింపబడువాడును, 71

అన్యై ర్దివ్యాయుధై శ్చాపి దివ్యమాల్యైర్నిషేవితమ్ ।
స్కన్దేనాఽఽరాధ్యమానం తం త్రిసన్ధ్యం పురుషోత్తమమ్॥ 72

వల్మీకగూఢపాదాబ్జం ఆజానుపురుషోత్తమమ్ ।
తతో దృష్ట్వా ముదా దేవం ప్రణేమతురుభౌ తదా ॥ 73

రాజా తు ప్రాఞ్జలిర్భూత్వా విస్మయోత్ఫుల్లలోచనః ।
ఆనన్దలహరీం ప్రాప్య న ప్రాజ్ఞాయత కిఞ్చన ॥ 74

నిషాదోఽపి నివేద్యైవ శ్యామాకం మధుమిశ్రితమ్ ।
రాజ్ఞేతదర్ధం దత్త్వైవ శిష్టార్ధం భుక్తవాన్ స్వయమ్ ॥ 75

పీత్వా పుష్కరిణీతోయం తేన రాజ్ఞా సమన్వితః ।
స పునః శ్యామాకవనే పుణ్యాం పర్ణకుటీం యయౌ ॥ 76

ఉషిత్వా చైకరాత్రన్తు ప్రాతరుత్థాయ భూమిపః ।
స్వసైన్యేన సమాయుక్తో నివృత్తః స్వపురం యయౌ ॥ 77

### తొణ్డమాన్ నృపం ప్రతి రేణుకోక్తిః

పునర్దేవీవనం గత్వా హయాదవతతార హ ।
చైత్రశుద్ధనవమ్యాం తు పూజయామాస రేణుకామ్ ॥ 78

హవిష్యం పరమాన్నఞ్చ సోపస్కరమనేకశః ।
పశూపహారసహితం ధూపదీపసమన్వితమ్ ॥ 79

సురాఘటీశతం దత్త్వా జాతీకేసరవాసితమ్ ।
ఏవం సంపూజితా దేవీ ప్రీతా రాజ్ఞే వరం దదౌ ॥ 80

ఆవిష్టః పురుషః కశ్చిత్ । అవదన్నృపసత్తమమ్ ।
శృణు రాజన్ భవిష్యం తే । రాజ్యం నిహతకణ్టకమ్ ॥ 81







దివ్యాయుధములచేతను, దివ్యమాలికలచేత నలంకరింపబడిన వాడును, కుమారస్వామిచే మూడు వేళలయందు నారాధింప బడువాడును, పురుషోత్తముడును, 72

పుట్టలో మరుగుపడియున్న పాదపద్మములవాడును, మోకాలి నంటుచున్న బాహువులు కలవాడునునగు శ్రీనివాసుని చూపించెను. వారిరువురు నతిసంతసమున శ్రీనివాసునకు నమస్కరించిరి. 73

రాజు చేతులు జోడించి యాశ్చర్యవికసిత నేత్రుడై ఆనందాబ్ధి నోలలాడుచు బాహ్యప్రపంచమును మరచియుండెను. 74

బోయవాడును తేనెతో కలిపిన శాలిబియ్యమును శ్రీనివాసునకు నివేదనచేసి రాజునకందు సగభాగమునిచ్చి మిగిలినదానిని తాను భుజించి. 75

స్వామిపుష్కరిణిలో నీరుత్రాగి రాజుతో మరల తన శాలివనము నందలి పవిత్ర కుటీరమునకు వెడలిపోయెను. 76

రాజారాత్రి యచటనే నిద్రించి తెల్లవారిన పిమ్మట లేచి తన సైన్యముతో తన పట్టణమునకు మరలిపోయెను. 77

### తొండమానునితో రేణుక భాషించుట

దారిలో మరల దేవీవనమున కేగి గుఱ్ఱమునుండి దిగి చైత్రశుద్ధ నవమి రోజున 78

నేతిని పరమాన్నమును, సంభారములను, రత్నములు మొదలగు కానుకలను, ధూపదీపములను. 79

జాజిపుష్పముల పుప్పొడులతో పరిమళించుచున్న నూరు కల్లు కుండలను దేవికి సమర్పించి పూజింపగా దేవి 80

ఒక పురుషునకావహించి యాతనిచే రాజునకు–రాజా! నీభవిష్యత్తును తెలిపెదను. వినుము. నీరాజ్యములో నీకు శత్రువులుండజాలరు. 81

రాజంస్తవైవ నామ్నాఽత్ర రాజధానీ భవిష్యతి ।
మత్సమీపే మహారాజ! చిరం రాజ్యం కరిష్యసి ॥ 82

దేవదేవప్రసాదశ్చ భవిష్యతి తవానఘ! ।
ఇతి దత్త్వా వరం తస్మై ఆవిష్టః ప్రకృతిం యయౌ ॥
తతో లబ్ధవరో రాజా యయౌ శుకమునిం పునః ॥ 83

## శుకవర్ణిత పద్మసరోవరమాహాత్మ్యమ్

అభివాద్య మునిం తేన పూజితో ముదితోఽభవత్ ।
మాహాత్మ్యం సరసో బ్రూహి కమలాఖ్యస్య మే మునే॥ 84

శ్రీ శుకః :-
పురా దుర్వాససః శాపాత్ అవతీర్ణా సురాలయాత్ ।
పద్మా పద్మాక్షదయితా విష్ణునా సహితా నృప ॥ 85

సరః కాఞ్చనపద్మాఢ్యం ఇదం ప్రాప్య మహేశ్వరీ ।
తపశ్చకార వర్షాణాం దివ్యానామయుతం రమా॥ 86

తతో దేవా విచిన్వన్తః శ్రియం విష్ణుసమన్వితామ్ ।
పురన్దరేణ సంయుక్తా రాజన్ అస్మిన్ సరోవరే ॥ 87

స్థితాం సువర్ణకమలే పుణ్డరీకాక్షసంయుతామ్ ।
దృష్ట్వా ప్రీతిసమాయుక్తాః ప్రణమ్యామ్బుజధారిణీమ్ ।
కృతాఞ్జలిపుటాః సేన్ద్రాః తుష్టువుర్లోకమాతరమ్ ॥ 88

## దేవాదికృత శ్రీలక్ష్మీస్తుతిః

దేవాః :-
నమః శ్రియై లోకధాత్ర్యై బ్రహ్మమాత్రే నమో నమః ।
నమస్తే పద్మనేత్రాయై పద్మముఖ్యై నమో నమః ॥ 89







నీ పేరుతోనే యిచట నా సమీపముననే రాజధాని వెలయును. నీవు చాలకాలము
నా దగ్గరగనే రాజ్యమును పాలింతువు. 82

నీయందు భగవంతుడనుగ్రహించును అని వరము నొసంగెను. దేవిచే
నావహింపబడిన పురుషుడు స్వస్థతగాంచెను. రాజట్లు దేవివరమునుపొంది
శుకమహర్షిని సమీపించి 83

## శుకమహర్షి పద్మసరోవరమాహాత్మ్యమును వర్ణించుట

నమస్కరించి యా మునిచే గౌరవింపబడి సంతసించి 'శుక మహర్షీ! నాకు
పద్మసరోవరమాహాత్మ్యము నెఱింగింపుమ'ని ప్రార్థించెను. 84

శుకమహర్షి యిట్లుచెప్పుట కారంభించెను. రాజా! మున్నొ కప్పుడు
శ్రీమన్నారాయణుని ప్రియురాలగు శ్రీదేవి దుర్వాసుని శాపముచే స్వర్లోకమునుండి
భూలోకమునకు శ్రీమన్నారాయణునితో 85

గూడ నరుదెంచి బంగారుపద్మములచే విరాజిల్లు నీ పద్మసరో వరమునకు వచ్చి
పదివేలసంవత్సరములు తపము నాచరించెను. 86

అంత దేవతలింద్రునితో గూడి లక్ష్మీనారాయణులను వెదకుచు నీ సరోవరము
చెంతకువచ్చి 87

ఈ సరోవరమున బంగారు పద్మమున శ్రీమన్నారాయణునితో కూడియున్న
శ్రీదేవినిగాంచి సంతసించి నమస్కరించి చేతులు జోడించి లోకమాతయు
పద్మహస్తయునగు శ్రీదేవి నిట్లు స్తుతించిరి. 88

## దేవతలు శ్రీలక్ష్మీదేవిని స్తుతించుట

లోకములకు తల్లియు, బ్రహ్మస్వరూపిణియు, కమల నయనయు, పద్మములయందు
ప్రీతికలదియు. 89

ప్రసన్నముఖపద్మాయై పద్మకాన్త్యై నమో నమః।
నమో బిల్వవనస్థాయై విష్ణుపత్న్యై నమో నమః ॥ 90

విచిత్రక్షౌమధారిణ్యై పృథుశ్రోణ్యై నమో నమః ।
పక్వబిల్వఫలాపీన తుఙ్గస్తన్యై నమో నమః ॥ 91

సురక్తపద్మపత్రాభ కరపాదతలే శుభే ।
సురత్నాఙ్గదకేయూరకాఞ్చీనూపురశోభితే!
యక్షకర్దమసంలిప్త సర్వాఙ్గే కటకోజ్జ్వలే ॥ 92

మాఙ్గల్యాభరణైశ్చిత్రైః ముక్తాహారైర్విభూషితే ।
తాటఙ్కైరవతం శ్చ శోభమానముఖామ్బుజే ॥ 93

పద్మహస్తే నమస్తుభ్యం ప్రసీద హరివల్లభే! ।
ఋగ్యజుఃసామరూపాయై విద్యాయై తే నమో నమః ॥ 94

ప్రసీదాస్మాన్ కృపాదృష్టి పాతైరాలోకయాబ్ధిజే! ।
యే దృష్టాస్తేత్వయా బ్రహ్మరుద్రేన్ద్రత్వం సమాప్నుయుః ॥ 95

## ఇన్ద్రాదీన్ ప్రతి స్తుతిప్రసన్నలక్ష్మీవచనమ్

శ్రీ శుకః :-

ఇతి స్తుతా తదా దేవైః విష్ణువక్షఃస్థలాలయా ।
విష్ణునా సహ సన్తుష్టా రమా ప్రీతాஉవదత్సురాన్ ॥ 96

శ్రీః :-

సురారీన్ సహసా హత్వా స్వపదాని గమిష్యథ ।
యే స్థానహీనాః స్వస్థానాత్ భ్రంశితా యే నరా భువి ॥ 97

తే మామనేన స్తోత్రేణ స్తుత్వా స్థానమవాప్నుయుః ।
అఖణ్డైః బిల్వపత్రైర్మామర్చయన్తి నరా భువి ॥ 98







చిరునవ్వు లొలుకుచు శాంతమైయుండు ముఖము కలదియు, పద్మములవంటి కాంతికలదియు, మారేడువనమున నివసించు నదియు, శ్రీమన్నారాయణుని ప్రియురాలును. 90

విచిత్రమగు పట్టుచీరను ధరించినదియు, యెత్తగు నితంబ ములు కలదియు, పండిన మారేడుపండ్లవలె బలసిన యెత్తగు స్తనములు కలదియు 91

మిక్కిలి యెఱ్ఱనగు మంగళప్రదమైన పద్మపత్రములవంటి కాలు చేతులుకలదియు, మంచిరత్నములచేకూర్పబడిన భుజకీర్తులు, మొలనూళ్లు, నూపురములచే ప్రకాశించునదియు, పరిమళ ద్రవ్యములుచేర్చిన చందనము నొడలంతయు పూసికొనిన దియు ప్రకాశించు కంకణములతో రాజిల్లునదియు. 92

చిత్రములును మంగళకరములునునగు ఆభరణములచేతను, ముత్యాలహారములచేత నలంకరింపబడినదియు, చెవికమ్మల తోను, కర్ణాభరణములతోను ప్రకాశించు ముఖకమలము కలదియు. 93

పద్మమును చేతియందు ధరించినదియు, విష్ణుప్రియయునగు నీకు నమస్కారము. ఋగ్వేద యజుర్వేద సామరూప ధారిణియు విద్యాస్వరూపిణియునగు నీకు నమస్కారము. 94

సముద్రరాజపుత్రీ! మమ్ములను నీ దయామృత క్రీగంటి ప్రసారములతో ననుగ్రహింపుము. నీ కటాక్షవీక్షణములెవరిపై ప్రసరించిన వారు బ్రహ్మరుద్ర ఇంద్రరూపులై సుఖింతురు. 95

## స్తోత్రముచేననుగ్రహించిన లక్ష్మి ఇంద్రాదులను గూర్చి పలుకుట

ఇట్లు శ్రీమహావిష్ణు వక్షస్థలనివాసియగు శ్రీదేవి శ్రీమహా విష్ణునితో వారికి ప్రత్యక్షమై సంతసమున వారితో – 96

దేవతలారా! మీరు రాక్షసులను వెంటనే సంహరించి మీమీస్థలముల కేగుదురు. భూలోకమున తమ పదవినుండి తొలగిన మనుజులు మీరొనర్చిన యీ97

స్తోత్రముతో నన్ను స్తుతించి అనేకములగు మారేడు దళములతో నన్ను పూజించినచో తమ పూర్వస్థానములను తిరిగి బడయ గలుగుదురు. 98

స్తోత్రేణానేన యే దేవా నరా యుష్మత్కృతేన వై ।
ధర్మార్థకామమోక్షాణాం ఆకరాస్తే భవన్తి వై ॥ 99

ఇదం పద్మసరో దేవా యే కేచన నరా భువి ।
ప్రాప్య స్నానం కరిష్యన్తి మాం స్తుత్వా విష్ణువల్లభామ్ ॥ 100

తేఽపి శ్రియం దీర్ఘమాయుః విద్యాం పుత్రాన్ సువర్చసః ।
లబ్ధ్వా భోగాంశ్చ భుక్త్వాన్తే నరా మోక్షమవాప్నుయుః ॥ 101

ఇతి దత్త్వా వరం దేవీ దేవేన సహ విష్ణునా ।
ఆరుహ్య గరుడేశానం వైకుణ్ఠస్థానమాయయౌ ॥ 102

*ఇతి శ్రీవారాహపురాణే భాగోలోపాఖ్యానే ధరణీవరాహసంవాదే*
*శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే ఉత్తరార్ధే వసునామకనిషాదవృత్తాన్త*
*పద్మసరోమాహాత్మ్యాది వర్ణనం నామ నవమోఽధ్యాయః*

# అథ దశమోఽధ్యాయః

## తొణ్డమాన్నృప స్వపితుఃసకాశాత్ రాజ్యప్రాప్తిః

**శ్రీశుకః :-**

ఇదం పద్మసరో నామ సర్వపాపప్రణాశనమ్ ।
కీర్తనాత్ స్మరణాత్ స్నానాత్ నృణాం లక్ష్మీప్రదం భువి॥ 1

కృత్వా స్నానం త్వమప్యస్మిన్ వ్రజ స్వపితురన్తికమ్।
**శ్రీవరాహః:-**
ఏతచ్ఛుకవచః శ్రుత్వా స్నాత్వా పద్మసరోవరే ॥ 2

తం నత్వా హయమారుహ్య తొణ్డమాన్ స్వపురం యయౌ
తం పితా యువరాజానం కృత్వా త్రీన్ వత్సరానథ ॥ 3







ఓ దేవతలారా! మీరొనరించిన యీ స్తోత్రముచే నన్ను స్తుతించు మానవులు ధర్మార్థకామమోక్షములనెడు చతుర్విధపురుషార్థము లను బడయుదురు. 99

భూలోకమున నీ పద్మసరోవరమున కేతెంచి యిందు స్నానమొనరించి విష్ణు ప్రియనగు నన్ను స్తుతించిన 100

మనుజులైశ్వర్యమును, దీర్ఘమగు నాయువును, విద్యను, తేజోవంతులగు పుత్రులనుపొంది. యిహలోకభోగములనన్నిటి ననుభవించి చివరకు మోక్షమును బడయుదురు. 101

అని యిట్లు శ్రీదేవి వరము నొసంగి శ్రీమహావిష్ణునితో గరుత్మంతునిపై నధిరోహించి వైకుంఠము నలంకరించెను. 102

*ఇది శ్రీవరాహపురాణమున భూగోళోపాఖ్యానమున భూదేవి వరాహస్వామి సంవాదమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున ఉత్తరార్ధమున వసువను బోయవాని వృత్తాంతము, పద్మసరోవరమాహాత్మ్యము మున్నగువాటిని వర్ణించుటయనెడు తొమ్మిదవ అధ్యాయము*

# పదియవ అధ్యాయము

## తొండమానునకు తన తండ్రినుండి రాజ్యము లభించుట

**శ్రీశుకుడు:-**

రాజా! ఈ పద్మసరోవరము తనను స్తుతించుటవలన, తలచుట వలన, తన యందు స్నానమాచరించుటవలన భూలోక నివాసులకు పాపములను పరిహరించి సంపదల నొసంగును. 1

కావున నీవును పద్మసరోవరమున స్నానమాచరించి నీ తండ్రివద్ద కేగుమని శ్రీశుకమహర్షి తెలుపగా తొండమాను చక్రవర్తి పద్మసరోవరమున స్నానమాచరించి 2

శ్రీ వరాహస్వామికి నమస్కరించి గుఱ్ఱముపైనధిరోహించి తన పట్టణమునకు వెడలిపోయెను. తొండమానుని తండ్రియగు సువీర చక్రవర్తి తనకుమారుని యువరాజును చేసి మూడు సంవత్సరములు గడచిన పిమ్మట. 3

రఞ్జకత్వం చ సామర్థ్యం శౌర్యం వీర్యం సుశీలతామ్।
భక్తిం విప్రేషు పుత్రస్య వీక్ష్య రాజా స్వమన్త్రిభిః ॥ 4

స్వపదే స్థాపయామాస! స్వభిషిచ్య విధానతః ।
అనుగీయ సుతం పత్న్యా సార్ధం రాజావనం యయౌ ॥ 5

## వసోర్వల్మీకే శ్రీవరాహసన్దర్శనమ్

తొణ్డమానపి సామ్రాజ్యం లబ్ధ్వా రాజ్యం చకార హ।
నిషాదస్య వనే దేవో వారాహం రూపమాస్థితః ॥ 6

శ్యామాకపక్వం భక్షిత్వా రాత్రౌ రాత్రౌ చచార హ।
పదాని స వరాహస్య చాన్వియేష దివా దివా ॥ 7

అదృష్ట్వా తం వరాహం స రాత్రౌ జాగ్రద్ధనుర్ధరః ।
స్థితోఽపశ్యత్ చరన్తం తం చన్ద్రకోటిసమప్రభమ్ ॥ 8

వరాహం సుభగాకారం శ్యామాకవనమధ్యతః ।
తం దృష్ట్వా ధనురాదాయ సింహనాదం చకార హ ॥ 9

వరాహః తద్ధ్వనిం శ్రుత్వా వనాన్నిష్క్రమ్య సత్వరమ్।
యయౌ తం చాప్యనుయయౌ వరాహం స నిషాదపః ॥ 10

రాత్రిశేషమనుద్రుత్య వనే చన్ద్రసమప్రభమ్ ।
వల్మీకం ప్రవిశన్తఞ్చ దదర్శ స నిషాదపః ॥ 11

గచ్ఛన్తం పూర్ణిమాచన్ద్రం అస్తం గిరివరం యథా ।
విస్మితోఽఖానయత్ కోపాత్ వల్మీకం స నిషాదపః ॥ 12

ధరావరాహో దదృశే మూర్ఛితోఽయం పపాత హ ।
పితరం మూర్ఛితం దృష్ట్వా తత్పుత్రో భక్తిమాంస్తదా ॥ 13







ప్రజలను సంతసింపజేయుచుండెడి నేర్పును, సాహసకృత్య ముల నొనరించుటయందలి చాతుర్యమును బలపరాక్రమము లను, మంచినడవడిని బ్రాహ్మణులయందలి భక్తినిగాంచి తన మంత్రులతోగూడ 4

యథాశాస్త్రముగా తన స్థానమున తనయుని నభిషేకించి యాతని నూరడించి తన భార్యతోనడవుల కేగెను. 5

## వసువునకు పుట్టలో శ్రీవరాహస్వామి కనుపించుట

తొండమానుడును సామ్రాజ్యపట్టాభిషిక్తుడై రాజ్యపాలన మొనరించెను. బోయవానివనమున శ్రియపతి వరాహరూపమును ధరించి 6

చక్కగా పండిన శాలిధాన్యమును రాత్రులయందు భక్షించుచు సంచరించుచుండెను. బోయవాడా వరాహము యొక్క యడుగులను ప్రతిదినమునను పగటి వేళల వెదకుచుండెను. 7

ఎంత వెదకినను వరాహము కానరానందున నొక రాత్రి యందు మేల్కొని యుండి ధనువును ధరించియున్న సమయమునకోటి చంద్రులవలె తెల్లనై 8

సుందరమైన రూపము కలిగిన వరాహమును శాలిధాన్యవన మధ్యలో చూచి ధనువు నెక్కిడి సింహనాదము నొనరించెను. 9

వరాహ మా ధ్వనిని విని శీఘ్రముగా యడవినుండి బయలు దేరగా బోయవాడును దానిని వెంబడించి 10

ఆ వనమున చంద్రునివలె వెలుంగుచున్న ఆ వరాహమును రాత్రి యంతయు ననుసరించియుండి ఆ కిరాతుడు దానిని పుట్టలో ప్రవేశించుచుండగా గాంచెను. 11

పున్నమిచందమామ పశ్చిమాద్రి కేగునటుల పుట్టలో ప్రవేశించు చున్న వరాహమునుగాంచి ఆశ్చర్యపడి కోపముతో పుట్టను త్రవ్వించెను. 12

అందు భూవరాహము కనుపించినంతనే బోయవాడు మూర్ఛ చెంది పడిపోయెను. తండ్రి నా స్థితిలో గాంచి పుత్రుడు భక్తితో 13

వరాహదేవం తుష్టావ యేన ప్రీతో భవేద్ధరిః ।
ఆవిశ్యపితరం తస్య ప్రోవాచ మధుసూదనః ॥ 14

శ్రీభగవాన్ :-
అహం వరాహదేవేశో నిత్యమస్మిన్ వసామ్యహమ్ ।
రాజ్ఞేత్వముక్త్వా మామత్ర ప్రతిష్ఠాప్యైవ పూజయ ॥ 15

వల్మీకం కృష్ణగోక్షీరైః క్షాలయిత్వా తదుద్ధితే ।
శిలాతలే చ వారాహ ముద్ధృత్య ధరణీస్థితమ్ ॥ 16

కారయిత్వా ప్రతిష్ఠాప్య విప్రై ర్వైఖానసైశ్చ మామ్ ।
పూజయే ద్వివిధై ర్భోగై తొణ్డమాన్ రాజసత్తమః ॥ 17

ఇత్యుక్త్వా తం జహౌ దేవఃస చ స్వస్థో బభూవహ ।
సుఖాసీనస్తు పితరం నమస్కృత్య నిషాదజః ॥ 18

న్యవేదయద్దేవ వచః పిత్రే సర్వం యథాతథమ్ ।
స శ్రుత్వా విస్మితో భూత్వా కృత్స్నం పుత్రవచః శుభమ్॥ 19

## తొణ్డమాన్నృపాయ వసునివేదిత వరాహోదన్తః

రాజ్ఞే వక్తుం యయౌ శీఘ్రం నిషాదః స్వానుగై స్సహ।
వసుర్నిషాదాధిపతిః రాజద్వారముపాగమత్ ॥ 20

నిషాదాధిపమాజ్ఞాయ ద్వారపాలైః నృపోత్తమః ।
ఆహూయ తం నిషాదేశ సభాయాం మన్త్రిభిస్సహ ॥ 21

సత్కృత్య తం వసుం రాజా సపుత్రం సపరిచ్ఛదమ్ ।
పప్రచ్ఛ ప్రీతిమాన్ రాజా వసుం తం వనగోచరమ్ ॥ 22







వరాహస్వామి సంతసించునటుల స్తోత్రమొనరింపగా వరాహస్వామి తండ్రినావహించి 14

నేను వరాహదేవుడను. అనుదిన మిచ్చటనే నివసించు చున్నాను. నీవు రాజునకెఱింగించి నన్నిచట ప్రతిష్ఠించి పూజింపుము. 15

పుట్టను కపిలావు పాలతో కడగి ఆపుట్టయందలి రాతిపైనున్న వరాహస్వామిని బయటకుతీసిభూమిపై 16

బ్రాహ్మణులచేతను వైఖానసులచేతను ప్రతిష్ఠింపజేసి పలు రకముల భోగములతో తొండమానుడు నన్ను పూజింపవలెను. 17

అని పలికి దేవుడా బోయవానిని విడచెను. ఆతడు స్వస్థత నందెను. అంత పుత్రుడు సుఖముగా కూర్చునియున్న తండ్రికి నమస్కరించి 18

దేవుడు చెప్పిన దానినంతను తెలిపెను. బోయవాడు తన పుత్రుడు చెప్పిన దానినంతను విని ఆశ్చర్యము చెంది 19

## వసువు తొండమానునితో వరాహ వృత్తాంతమును తెలుపుట

రాజునకా వృత్తాంతము నెఱింగించుటకా కిరాతరాజగు వసువు తన యనుచరులతో రాజద్వారమున కేగెను. 20

రాజు ద్వారపాలకులు తెలుపగా బోయవాడు తన వద్దకు వచ్చుట నెఱింగి అతనిని రావించి సభలో మంత్రులతో గూడ 21

పుత్రపరిజన పరివృతుడగు నాతనిని గౌరవించి యాతనితో 22

వసుః :-

కిమాగమనకృత్యం తే వద త్వం వనగోచర! ।
రాజన్ మమ వనే దృష్టం ఆశ్చర్యం శ్రుణు భూపతే! ॥ 23

కశ్చిత్ శ్వేతవరాహస్తు శ్యామాకమచరన్ నిశి ।
తం వరాహం ధనుష్పాణిః అన్వధావమహం నృప! ॥ 24

అనుద్రుతో వాయువేగో గత్వా వల్మీకమావిశత్ ।
స్వామిపుష్కరిణీతీరే పశ్యతో మమ భూపతే ! ॥ 25

వల్మీకమఖనం క్రోధాత్ మూర్ఛితో న్యపతం భువి ।
మత్పుత్రోఽయం సమాగత్య మాం దృష్ట్వా మూర్ఛితం భువి॥ 26

శుచిర్భూత్వా దేవదేవం తుష్టావ మధుసూదనమ్ ।
తతో మయి సమావిశ్య వరాహోప్యవదత్సుతమ్ ॥ 27

రాజ్ఞే నివేదయ క్షిప్రం మచ్చరిత్రం నిషాదప ! ।
కృష్ణగోక్షీరసేకేన వల్మీకం క్షాలయేన్నృపః ॥ 28

దృశ్యతే చ శిలా కాచిత్ వల్మీకస్థా సుశోభనా ।
వామాఙ్కస్థభువం మాం చ వరాహవదనం స్థితమ్ ॥ 29

కారయిత్వా శిల్పినాఽథ ప్రతిష్ఠాప్య మునీశ్వరైః ।
వైఖానసైర్మునివరైః అర్చయేత్ తొణ్డమానపి ॥ 30

అథ గత్వా శ్రీనివాసం వల్మీకావృతపద్ద్వయమ్ ।
కపిలాకృష్ణగోక్షీరసేచనైః క్షాలయేచ్ఛనైః ॥ 31

ఆపాదపీఠపర్యన్తం క్షాలయిత్వా దినే దినే ।
కుర్యాత్ ప్రాకారముభయోః ఉత్తరే దక్షిణే తథా ॥ 32







వసువు :-

వనాధిపా! నీ రాకకుగల కారణమేమి? తెలుపుము”ని యడిగెను, బోయవాడు రాజుతో–‘రాజా! నే నడవిలోగాంచిన ఆశ్చర్యమును తెలిపెదను. వినుము. 23

నాకొక రాత్రి సమయమున శాలిధాన్యవనమును మేసివేసిన తెల్లని వరాహమును గాంచి దానిని ధనుర్ధారినై వెంబడించితిని. 24

అది వాయువేగముతో పరుగులిడి స్వామిపుష్కరిణీ తీరము నందలి పుట్టలో నేను చూచుచుండగా ప్రవేశించెను. 25

నేను కోపముతో పుట్టను త్రవ్వగా మూర్ఛాక్రాంతుడనై భూమిపై పడితిని. నా తనయుడు వచ్చి మూర్ఛనొంది భూమిపై పడియున్న నన్నుగాంచి. 26

పవిత్రుడై శ్రియఃపతిని స్తుతించెను. ఆతడు నన్నావహించి 27

కిరాతా! నా వృత్తాంతమును వెంటనే రాజున కెఱింగింపుము. రాజు కపిలగోవు పాలతో నా పుట్టను కడుగవలెను. 28

ఆ పుట్టలోనొక యందమగు శిల కానవచ్చును. దానిని వక్షస్థలమున నెడమ ప్రక్క భూదేవిని ధరించి వరాహముఖము నున్నటుల నన్ను 29

శిల్పిచే చేయించి మునీశ్వరులచేతను వైఖానసులచేతను నన్ను ప్రతిష్ఠచేయించి రాజనుదినము నన్ను పూజింపవలెను. 30

పుట్టలో కప్పుబడిన పాదములు గల శ్రీనివాసుని కపిల గోక్షీరము లతో మెల్లగా నభిషేకించి 31

ప్రతిదినము నట్లే పాదపీఠము వరకు కడిగి యిద్దరికిని ఉత్తరము నను దక్షిణముననను రెండు ప్రాకారములను కట్టించవలెను. 32

ఇత్యుక్త్వా చైవమాముఞ్చ ద్దేవః స్వస్థోఽభవం నృప!
ఇదం తే వక్తుమాయాతో దేవదేవచికీర్షితమ్ ॥ 33

## నృపస్య నిషాదవాక్యస్వప్నాభ్యాం బిలమార్గేణ శేషాచలగమనమ్

**శ్రీవరాహః :-**

తొణ్డమానపి తచ్ఛ్రుత్వా సుప్రీతో విస్మితోఽభవత్ ।
తతః కార్యం వినిశ్చిత్య మన్త్రిభిః పుష్కరాదిభిః ॥ 34

వేఙ్కటాద్రిం జిగమిషుః గోపానాహూయ సర్వశః ।
కృష్ణాశ్చ కపిలా గావో యాః కాశ్చిత్సన్తి మామికాః ॥ 35

తాః సవత్సాః ఆనయధ్వం వేఙ్కటాద్రిసమీపతః ।
ఇత్యాజ్ఞప్య నృపో గోపాన్ 'శ్వో యాత్రే' తి చ మన్త్రిణః ॥ 36

విసృజ్య ప్రకృతీః సర్వాః వివేశాన్తఃపురం వశీ।
ఉక్త్వా కథాం తాం పత్నీభ్యః సుష్వాప నిశి పార్థివః ॥ 37

తం స్వప్నే శ్రీనివాసోఽపి బిలమార్గం హ్యదర్శయత్ ।
స్వపురాదాబిలం మార్గే పల్లవానసృజద్ధరిః ॥ 38

ఏవం స్వప్నం నృపో దృష్ట్వా ప్రాతరుత్థాయ సత్వరః ।
ఆహూయ మన్త్రిణ స్సర్వాన్ ప్రకృతీః బ్రాహ్మణానపి ॥ 39

స్వప్నం తథావిధం చోక్త్వాఽఽపశ్యత్ద్వారేఽథ పల్లవమ్।
యు క్తే ముహూర్తే ప్రయయౌ హయమారుహ్య తొణ్డమాన్॥ 40

పశ్యంశ్చ పల్లవాన్ గాశ్చ శనైః ప్రీతో యయౌ బిలమ్।
దృష్ట్వా విస్మయమాపన్నో నిర్మమే తత్ర పత్తనమ్ ॥ 41







అని తెలిపి దేవుడు నన్ను వదలివేయగా నేను స్వస్థతచెందితిని. ఈ క్రియః పతిచేయించగోరిన కృత్యమును నీకు తెలుపుటకై వచ్చితినని విన్నవించెను. 33

## రాజు బోయవాని మాటలవలన తనకు వచ్చిన కలవలన సొరంగమార్గముగా శేషాద్రికేగుట

**శ్రీవరాహుడు :-**

తొండమానుడు వాని మాటలను విని మిక్కిలి సంతసించి యాశ్చర్యమును చెంది పుష్కరుడుమున్నగు మంత్రులతో గూడ తా నొనర్పవలసిన విధానమును నిశ్చయించి. 34

వేంకటాచలమునకు వెళ్ళగోరి గోపకులనందర నాహ్వానించి ''నా కపిలగోవులనన్నిటిని 35

దూడలతోగూడ వేంకటాచలము వద్దకుగొనిరం''డని యాజ్ఞాపించి ''రేపే ప్రయాణమ''ని మంత్రులకు తెలిపి 36

వారి నందరను విడచి తన యంతఃపురమునకేగి యా వృత్తాంతమునంతయు తన పత్నుల కెఱింగించి నిద్రించెను. 37

ఆతని స్వప్నమున శ్రీనివాసుడు కనుపించి సొరంగ మార్గమును చూపి రాచనగరమునుండి సొరంగమువరకు చిగిరించిన కొమ్మలను సృజించెను. 38

రాజీకలను గాంచి తెల్లవారిన తరువాత శీఘ్రముగా మంత్రులను ప్రజలను బ్రాహ్మణులను పిలచి 39

తన కలనెఱింగించి తన ద్వారమున చిగురించిన కొమ్మను గాంచి శుభముహూర్తమున గుఱ్ఱమునెక్కి బయలుదేరి 40

మార్గమున చిగురించిన కొమ్మలను గోవులను చూచుచు సంతసమున మెల్లగా సొరంగమార్గమును సమీపించి ఆశ్చర్యమును చెంది యచ్చట పట్టణమును నిర్మించెను. 41

## భగవదుక్త్యా తొణ్డమాన్నృపకృతక్షీరాభిషేకవప్రనిర్మాణాదికమ్

బిలమన్తఃపురే కృత్వా ప్రాకారం చాప్యకారయత్ ।
వసంస్తత్ర నృపేన్ద్రోఽసౌ నిర్జిత్య పృథివీమిమామ్ ॥ 42

యథోక్తం దేవదేవేన క్షీరప్రక్షాలనాదికమ్ ।
కృత్వా ప్రాకారనిర్మాణం కర్తుముద్యోగమాయయౌ ॥ 43

తదానీం దేవదేవేన స్వయమాజ్ఞాపితో నృపః ।
తిన్త్రిణీం చమ్పకం చోభౌ పాలయైతౌ నగోత్తమౌ ॥ 44

మమ చాఽస్థానకీ చిఞ్చా లక్ష్మ్యాః స్థానఞ్చ చమ్పకః ।
నమస్కార్యౌ నృపైస్తౌ హి ఋషిదేవనరైః సదా ॥ 45

సంస్థాప్యైతౌ నృపశ్రేష్ఠ! ఛేదయాన్యాన్ నగోత్తమాన్ ।
ప్రాకారమాత్రం కురు మే ద్వారగోపురసంయుతమ్ ॥ 46

విమానం తు భవద్వంశ్యో నామ్నా నారాయణో నృపః
కారయిష్యతి మద్భక్తః స్వర్ణేనాలఙ్కరిష్యతి ॥
ఏవముక్త్వా తొణ్డమానం విరరామ శ్రియఃపతిః ॥ 47

**శ్రీవరాహః :-**

ఏవం దేవవచః శ్రుత్వా కృత్వా ప్రాకారమేవ చ ।
పూజయామాస మునిభిః వైఖానసకులోద్భవైః ॥ 48

నిత్యం బిలేన చాగత్య దేవం నత్వా నృపోత్తమః।
రాజ్యం చకార ధర్మేణ భుఞ్జానో భోగముత్తమమ్ ॥
ఏతస్మిన్నేవ కాలే తు దాక్షిణాత్యో ద్విజోత్తమః ॥ 49







## తొండమానుడు భగవద్ఆజ్ఞచే పాలాభిషేకము ప్రాకారనిర్మాణము మున్నగు కృత్యముల నెరవేర్చుట

బిలమార్గమును తన యంతఃపురములోనికి చేయించి ప్రాకారమును నిర్మించెను. రాజచట నివసించుచు నీ భూమి నంతను జయించి. 42

భగవదాజ్ఞ ప్రకారము పాలతో నభిషేకము మున్నగువాటిని నిర్వర్తించి ప్రాకారనిర్మాణ ప్రయత్నమున నుండెను. 43

అంత నాస్వామి రాజునకిట్లాజ్ఞాపించెను–రాజా! చింత చెట్టు నాకు రాజసభకనువగు స్థానము. సంపంగి వృక్షము లక్ష్మికి నివాసస్థానము. ఆ రెండు వృక్షములకును ఋషులు దేవతలు నరులు సర్వదా నమస్కరింపవలెను. కావు, నీవు చింత చెట్టును సంపంగి వృక్షమును జాగరూకతతో సంరక్షింపుము. 44,45

వీనిని మాత్రముంచి తక్కిన వృక్షములను ఛేదింపుము. నాకు ద్వారములతోను గోపురములతోను ప్రాకారమును కట్టింపుము. 46

నా విమానమును మాత్రము నీవంశమున పుట్టిన నా భక్తుడగు నారాయణుడను రాజు కట్టించి బంగారముతో నలంకరించునని శ్రీమన్నారాయణుడాజ్ఞాపించి మౌనము వహింపగా 47

**శ్రీవరాహుడు :-**

రాజు ప్రాకారమును మాత్రము గట్టించి వైఖానసకులమున పుట్టిన మునులచే పూజచేయించెను. 48

రాజనుదినమును సొరంగమార్గమున వచ్చి శ్రీనివాసునకు నమస్కరించి భోగములన్నిటి ననుభవించుచు ధర్మముతో రాజ్యపాలన మొనరించెను. ఈ సమయమున దక్షిణదేశము నందలి బ్రాహ్మణుడు 49

## గంగాస్నానాగతవీరశర్మాఖ్యవిప్రచరితమ్

గఙ్గాస్నానాయ గచ్ఛన్ వై సదారః ప్రయయౌ పురాత్ ।
మార్గేఽథ గర్భిణీ జాతా బ్రాహ్మణీ బ్రాహ్మణః స చ ॥ 50

తాం తు గర్భవతీం దృష్ట్వా స్నాత్మానుగమనేఽక్షమామ్।
రాజానం ద్రష్టుకామోఽసౌ రాజద్వారముపాగమత్ ॥ 51

ద్వాఃస్థేన జ్ఞాపితో రాజా తమాహూయ ద్విజోత్తమమ్।
పూజయిత్వా తు విధివత్ పప్రచ్ఛ కుశలం ద్విజమ్ ॥ 52

**రాజా : -**

కిమాగమనకృత్యం తే కిం కరిష్యామ్యహం ద్విజ! ॥ 53

**ద్విజ :-**

వాసిష్ఠో వీరశర్మాఽహం సామవేదీ నృపోత్తమ! ।
సదారో నిర్గతో రాజన్ గఙ్గాస్నానాయ సాదరః ।
మార్గే చ గర్భిణీ చేయం కౌశికీ పుణ్యశాలినీ ॥ 54

నామ్నా లక్ష్మీరితి ఖ్యాతా సుశీలా చ పతివ్రతా ।
స్థాప్య చైనాం తవ గృహే వ్రతం నిర్వర్తయామ్యహమ్॥ 55

తస్మాద్రాజన్ ప్రయచ్ఛాస్యై యథేష్టం భక్తవేతనే ।
తావచ్చ రక్ష్యతాం లక్ష్మీః యావదాగమనం మమ ॥ 56

**శ్రీ వరాహః : -**

రాజా తస్య వచః శ్రుత్వా తణ్డులాని ధనాన్యపి।
దత్త్వా షణ్మాసపర్యన్తం గృహమన్తఃపురే దదౌ ॥ 57

తాం న్యస్య బ్రాహ్మణః ప్రీతో గఙ్గాస్నానాయ నిర్యయౌ।
గత్వా భాగీరథీం గఙ్గాం ప్రయాగే క్షేత్ర ఉత్తమే ॥ 58







## గంగాస్నానమునకై వచ్చిన వీరశర్మ అను బ్రాహ్మణుని చరిత్రము

తన భార్యతో గూడ గంగాస్నానమునకు వెళ్లుచుండగా భార్య దారిలో గర్భముతో నుండుటచే నా బ్రాహ్మణుడు 50

స్నానమునకు తన ననుసరించి రాలేదని తలంచి రాజదర్శనము చేసికొనగోరి రాజద్వారమున కేగగా 51

ద్వారపాలకులు రాజున కెఱింగించిరి. రాజాతని నాహ్వానించి యథావిధిగా పూజించి కుశలము నడిగి 52

**రాజు : -**

బ్రాహణుడా మాటలను విని రాజుతో "రాజా! మాది వాసిష్ఠగోత్రము. నా పేరు వీరశర్మ మాది సామవేదము. నేను నా భార్యాబిడ్డలతో గంగా స్నానమునకు బయలు దేరి తిని. మార్గములో యాపార్వతిని బోలినపవిత్ర వంతురాలును,53,54

లక్ష్మియను పేరుగలదియు, మంచినడవడికలదియు పతి వ్రతయునగు నా భార్య గర్భవతియైనది. నీ గృహమున నుంచి నేను నా వ్రతమును పూర్తిచేసికొని రాగలను. 55

నేను వచ్చువరకీమెను సంరక్షింపు"మని విన్నవింపగా 56

**శ్రీ వరాహస్వామిః : -**

రాజందులకుకంగీకరించి యామె కంతఃపురమున నొక గృహమును ప్రత్యేకముగా నేర్పరచి యారు మాసములవరకు బియ్యమును. ధాన్యము నొసంగి యాదరించెను. 57

బ్రాహ్మణు డామె నచ్చటనుంచి సంతసమున గంగాస్నానము నకై బయలుదేరి ప్రయాగక్షేత్రరాజమునను 58

స్నాత్వా కాశీం తతో గత్వా తత్రోషిత్వా దినత్రయమ్ ।
గయాం ప్రాప్య పితృశ్రాద్ధం అకరోత్ బ్రాహ్మణోత్తమః॥ 59

గత్వాఽయోధ్యామపి పురీం ప్రయయౌ బదరీవనమ్।
సాలగ్రామం తతో గత్వా స్వదేశం ప్రతి నిర్యయౌ॥ 60

సంవత్సరద్వయేఽతీతే చైత్రే మాసి శుభే దినే ।
నివృత్తోఽసౌ ద్విజశ్రేష్ఠః శనైరాగత్య మాధవే ॥ 61

ఏకాదశ్యాం శుక్లపక్షే పునా రాజానమాయయౌ।
రాజా తు విస్మృత్య తదా బ్రాహ్మణీం నాస్మరన్నృపః ॥ 62

బ్రాహ్మణీ మానినీ గేహే మృతా శుష్కా బభూవ హ।
వీరశర్మా తతో విప్రో గఙ్గాతోయకరణ్డకే ॥ 63

విముచ్య బన్ధనం త్వేకం గాఙ్గం తు కరకం శుభమ్ ।
ప్రదాయ రాజ్ఞే పప్రచ్ఛ "పత్నీ కుశలినీ" తిమే ॥ 64

స్మృత్వాథ రాజా విప్రం తం స్థీయతామితి చాబ్రవీత్ ।
అన్తఃపురం తతో గత్వా తామపశ్యన్మృతాం గృహే ॥ 65

అనుక్త్వా బ్రహ్మణే తస్మై ప్రవిశ్య చ బిలోత్తమమ్ ।
శ్రీనృసింహం నమస్కృత్య పునః ప్రాప్య బిలోత్తమమ్ ॥ 66

శ్రీనివాసం యయౌ ద్రష్టుం శ్రీభూమిసహితం పరమ్।
తం దృష్ట్వా సహసాఽఽయాన్తం జుగూహాతే ధరారయే॥ 67

ప్రణమన్తమవోచత్తం 'కిమకాలే నృప! ఆగతః'
నృపోఽవదత్ ప్రణమ్యేశం భీతోఽథ బ్రాహ్మణీం మృతామ్॥ 68







వారణాశిలోను గంగాస్నానము నొనర్చి మూడుదినములలో కాశిలో నివసించి గయలో పితృశ్రాద్ధము నొనరించి 59

అటనుండి అయోధ్య బదరి, సాలగ్రామము (ముక్తి నారాయణము) లకేగివానిని సందర్శించి 60

రెండు సంవత్సరములు గడువగనే చైత్రమాసమున 61

ఏకాదశియందు శుక్లపక్షమి రోజున తిరిగి రాజునొద్దకు వచ్చెను. ఆ బ్రాహ్మణుడు వచ్చు వరకు రాజాతనిభార్య విషయమునే మరచియుండుటచే 62

బ్రాహ్మణుని భార్య యామెకై నిర్మించిన గృహములో చనిపోయి యెముకలు మాత్రమే మిగిలియుండెను. వీరశర్మ గంగోదకము నుంచిన వెదురుపెట్టె 63

మూతను తెరచి యొక గంగాజల కమండలము నాతనికిచ్చి "నా భార్య కుశలమేకదా!" యని యడిగెను. 64

రాజపుడు బ్రాహ్మణుని సంగతి జ్ఞాపకమురాగా 'నుండుమ'ని పలికి యంతః పురమునకేగి బ్రాహ్మణుని భార్య చనిపోయి యుండుటను గాంచెను. 65

అంత రాజు బ్రాహ్మణున కావృత్తాంతము నెఱింగింపక తాను సొరంగమున ప్రవేశించి శ్రీ నృసింహస్వామికి నమస్కరించి మరల 66

శ్రీ భూదేవులతో గూడిన శ్రీనివాసుని దర్శించెను. అతి రయమున వచ్చిన వానిని శ్రీ భూదేవులు వెనుకకు పిలచిరి. 67

శ్రీనివాసుడట్లు నమస్కరించుచున్న రాజును గాంచి ' వేళకాని వేళ నేల యేతెంచితివ'ని యడిగెను. రాజు భయపడుచు చనిపోయిన బ్రాహ్మణీ వృత్తాంతము నెఱింగించెను. 68

## అస్థిసరోవరమాహాత్మ్యమ్

తచ్ఛ్రుత్వా దేవదేవోఽపి 'మా భీ రాజన్ ద్విజోత్తమాత్।
ఆన్దోళికాం తామారోప్య స్త్రీభిః స్వాభిః సమన్వితామ్ ॥ 69

మదాలయాత్ పూర్వభాగే! ద్వాదశ్యాం స్నాపయ ప్రభో।
అస్థినామ్ని సరస్యస్మిన్ అపమృత్యునివారణే ॥ 70

ప్రాప్తజీవా సమం స్త్రీభిః బ్రాహ్మణేన చ యోక్ష్యతే ।
శీఘ్రం యాహి నృపశ్రేష్ఠ యథోక్తం వచనం కురు ॥ 71

ఇతి దేవవచః శ్రుత్వా ప్రయయౌ స్వపురం నృపః ।
ఆన్దోళికాసు రమ్యాసు స్త్రియ ఆరోప్య తామపి ॥ 72

బ్రాహ్మణశ్చ పురస్కృత్య ద్రష్టుం దేవం యయౌ నృపః ।
అస్థికూటసరః ప్రాప్య స్నాపయామాస తాః స్త్రియః ॥ 73

త్వగస్థిరూపా సా చాపి తాభిః క్షిప్తా సరోవరే ।
ప్రాప్తజీవా యథాపూర్వం సువ్యఞ్జితశరీరజా ॥ 74

ఉత్థితా సరసః స్నాత్వా రాజ్ఞీభిః సహ మఙ్గళా ।
ప్రాప్తా చ బ్రాహ్మణం ప్రీతా భర్తారం పునరాగతమ్ ॥ 75

రాజా హరిం పూజయిత్వా బ్రాహ్మణాయ ధనం దదౌ।
సహస్రనిష్కపర్యన్తం వస్త్రాణి వివిధాని చ॥ 76

స్వదేశగమనాయైవ సాదరం విససర్జ హ ।
విప్రః శ్రుత్వా స్త్రియో వృత్తం ప్రభావం వేఙ్కటేశితుః॥ 77

ఆశీః ప్రయుజ్య రాజ్ఞేఽథ స్వదేశం ప్రయయౌ ద్విజః।
విప్రే గతే శ్రీనివాసో రాజానం పునరబ్రవీత్ ॥ 78







## అస్థిసరోవర మాహాత్మ్యము

శ్రీనివాసుడంతయువిని 'రాజా! నీవు భయపడవలదు. నీవు నీ భార్యలతో నా బ్రాహ్మణిని పల్లకిలో నెక్కించి 69

నా యాలయమునకు తూర్పుదిశలోనున్నట్టియు దుర్మరణము లను పోగొట్టు 'అస్థిసరోవరము' న ద్వాదశిరోజున స్నానము చేయింపుము. 70

ఆమె బ్రతికి నీ భార్యలతో గూడ కలసివచ్చి తన భర్తయగు బ్రాహ్మణుని పొందును. నీవు ద్రుతగతి నేగి నా యాజ్ఞను పాలింపుమని చెప్పెను. 71

రాజట్లేయని తన నగరమునకేగిసుందరమగు పల్లకిలలో తన భార్యలను బ్రాహ్మణిని యెక్కించి 72

బ్రాహ్మణుని తోడ్కొని శ్రీనివాసుని సేవింపగోరుచు నస్థికూట సరోవరమును జేరి యందు వారినందరను స్నానము చేయించెను. 73

శరీరము యెముకలు మాత్రమే మిగిలియున్న బ్రాహ్మణి యును వారిచే నా యస్థిసరోవరమున పడి వేయబడినంతనే ప్రాణములు వచ్చి మునుపటి రూపముకలదై 74

రాణులతో గూడ నా సరస్సునుండి లేచి తిరిగివచ్చిన భర్తను సంతసమున సమీపించెను. 75

రాజు శ్రీనివాసుని పూజించి బ్రాహ్మణునకు వేయిమాడల ధనమును పలురకముల వస్త్రముల నొసంగి. 76

యాతని దేశము వెడలిపోవుట కనుమతించెను. బ్రాహ్మణుడు తన భార్య తెలుపగా నామె చరిత్రను శ్రీనివాసుని మాహాత్మ్యమును విని 77

రాజు నాశీర్వదించి తన దేశమునకు వెడలిపోయెను. బ్రాహ్మణుడు వెడలినంతనే శ్రీనివాసుడు రాజుతో 78

దినే దినే చ మధ్యాహ్నే నైవేద్యానన్తరం నృప !
ఆగత్య మామర్చయిత్వా యథేష్టం స్వర్ణపఙ్కజైః ॥ 79

గత్వా పురీం స్వధర్మేణ రాజ్యం కురు నరాధిప ! ।
యద్యదిష్టం తవ నృప భవిష్యతి న సంశయః ॥ 80

నాగన్తవ్యమకాలే తు త్వయా నృప కదాచన ।
ఏవం కాలార్చనం కృత్వా గత్వా త్వం స్వపురే వస ॥ 81

**రాజా -**

'తథా కరిష్యే దేవేశ! మధ్యాహ్నే చార్చయామ్యహమ్'।
ఇతి దేవాజ్ఞయా నిత్యం అర్చయన్ స్వర్ణపఙ్కజైః ।
తదూర్ధ్వం తులసీపుష్పం జాత్వపశ్యత్ స మృణ్మయమ్॥ 82

## కుర్వ్రగ్రామస్థ కులాలవంశజ భీమాఖ్య భక్తోదన్తః

విస్మితో దేవదేవేశం అపృచ్ఛత్ నృపసత్తమః ॥ 83

**రాజా -**

కేనార్చ్యసే మృణ్మయైశ్చ కోమలైః తులసీసుమైః ।
రాజ్ఞా పృష్టో దేవదేవః స్మృత్వా రాజానమబ్రవీత్ ॥
'కశ్చిత్కులాలో మద్భక్తః కుర్వ్రగ్రామే వసత్యసౌ ॥ 84

స్వగృహేఽర్చయతే రాజన్! తదఙ్గీక్రియతే మయా ।
ఇతి దేవవచః శ్రుత్వా తం ద్రష్టుం ప్రయయౌ నృపః ॥ 85

గత్వా కుర్వపురం తస్య కులాలస్య గృహం యయౌ ।
రాజానమాగతం దృష్ట్వా ప్రణమ్యైవాగ్రతః స్థితః ॥ 86

స్థితం తం భీమనామానం పప్రచ్ఛ నృపసత్తమః ।
**తొణ్డమాన్ -**
భీమ! పూజయసే దేవం కథం వద కులోత్తమ ॥ 87







రాజా! నీవు ప్రతిదినము మధ్యాహ్నసమయ నైవేద్యమయిన పిమ్మట నా వద్దకు వచ్చి నీ యిష్టమువచ్చినట్లు బంగారు పద్మములతో నన్ను పూజించి 79

నీ నగరమునకేగి నీధర్మానుసారము రాజ్యమును పాలింపుము. నీ యభీష్టములన్నియు సిద్ధించును. 80

నీ వెన్నడును వేళకాని వేళయందు మాత్రము రావలదు. ఇట్లు నీవు కాలానుసారము నన్నర్చించుచు నీ నగరమున నుండుము. 81

రాజు శ్రీనివాసు నాజ్ఞానుసారము ప్రతిదినము బంగారు పద్మములతో పూజించుచుండగానొక దినమున తానర్చించిన బంగారుపద్మములపైనొక మట్టితో చేసిన తులసీ దళముండు టను గాంచి. 82

## కుర్వ్రగ్రామమునందలి కుమ్మరి వంశమునబుట్టిన భీముడను భక్తుని వృత్తాంతము

ఆశ్చర్యమును చెంది శ్రీనివాసునితో 83

'దేవా! మట్టితో చేసినట్టియు. సుకుమారమగునట్టియు తులసీ పుష్పములతోనెవడు నిన్ను పూజించుచున్నాడు'? అని యడుగగా శ్రీనివాసుడొకింతసేపు జ్ఞాపకము చేసుకొని "రాజా! నాభక్తుడగు నొక కుమ్మరివాడు కుర్వ్రగ్రామమున నివసించుచున్నాడు. 84

ఆతడు తన గృహమున నన్నర్చించుచున్నాడు. దానిని నేను స్వీకరించుచున్నా"నని తెలుపగా రాజాతనిని జూడవలెనని బయలుదేరి 85

కుర్వపురమునందలి కుమ్మరివాని యింటికేగెను. కుమ్మరివాడు తనవద్దకు వచ్చిన రాజునుజూచి నమస్కరించి యెదుట నిలువగా 86

**రాజా భీమునితో :-**

భీమా! నీవు శ్రీనివాసుని పూజించుచున్న విధానమును తెలుపుమని యడిగెను. 87

పృష్టః ప్రాహ కులాలోఽపి జాతు జానే న చార్చనమ్।
కేనోక్తం నృపతిశ్రేష్ఠ ! కులాలోఽర్చయతీతి హి ॥ 88

తొణ్డమాన్ -
దేవేన శ్రీనివాసేన! మమోక్తం హి త్వదర్చనమ్ ।
స తు శ్రుత్వా నృపవచః స్మృత్వా దేవవరం పురా ॥ 89

భీమః :-
యదా ప్రకాశితా పూజా యదా రాజా సమాగతః ।
తొణ్డమాంస్తేన సంవాద స్తదా మోక్షం గమిష్యసి ॥ 90
ఇతి పూర్వం వరం దేవో దత్తవాన్ వేఙ్కటేశ్వరః ॥

## కుర్వగ్రామస్థభీమాఖ్యభక్తస్య పత్న్యాసహ వైకుంఠప్రాప్తిః

ఇత్యుక్త్వాఽథకులాలోఽపి పత్న్యా సార్ధం తదైవ చ ।
విమానమాగతం దృష్ట్వా దేవం దృష్ట్వా జనార్దనమ్ ॥ 91

ప్రణమన్ ప్రజహౌ ప్రాణాన్ సదారో భక్తసత్తమః ।
పశ్యతో రాజరాజస్య విమానమధిరుహ్యా చ ॥ 92

దివ్యరూపధరో దేవ్యా సార్ధం విష్ణుపదం యయౌ ।
దృష్ట్వా రాజాఽద్భుతం తత్ర స్వపురం ప్రాప్య హర్షితః ॥ 93

స్వపుత్రం శ్రీనివాసాఖ్యం అభిషిచ్య విధానతః ।
"పరిపాలయ ధర్మేణ మానవాంశ్చ వసున్ధరామ్" ॥ 94

ఇత్యాజ్ఞాప్య సుతం ధీమాన్ తతాప పరమం తపః ।
తప్యతస్తస్య దేవోఽపి ప్రత్యక్షమభవద్ధరిః ॥ 95

## శ్రీనివాసకృపయా తొణ్డమాన్ నృపస్య సారూప్యప్రాప్తిః

ఆరుహ్య గరుడం దేవో రమాభూమిసమన్వితః ॥ 96





ఆ మాటల కాకుమ్మరి రాజా! నాకెన్నడును పూజావిధానము తెలియదు. నేను పూజచేయు చుంటినని యెవరు తెలిపిరని సవినయముగానడుగగా రాజు 88

భీమా! భగవంతుడగు శ్రీనివాసుడే నీ పూజావృత్తాంతమును తెలిపెననగా నారాజుమాటను విని. 89

భీముడు "పూర్వము తనతో శ్రీనివాసుడు" కులాలా! నీ పూజవెల్లడియగునపుడు నీవద్దకు తొండమానను రాజువచ్చిన పుడాతనితో సంభాషించుట జరుగునపుడు నీకు మోక్షము లభించున"ని వరమునిచ్చిన వార్తను తలంచుకొని. 90

## కుర్వగ్రామమునందలి భీముడను భక్తునకు తన భార్యతో మోక్షము లభించుట

అపుడే విమానము వచ్చియుండుటను జూచి తన భార్యతో కూడి శ్రీనివాసునిసేవించి. 91

నమస్కరించుచు నా భక్తాగ్రేసరుడు ప్రాణములను విడచి తన భార్యతో రాజు చూచుచుండగనే విమానమునెక్కి 92

ఇద్దరును దివ్యరూపములను ధరించి మోక్షమునకేగిరి. రాజా యద్భుతమును గాంచి సంతసమున తన నగరమునకు జని 93

తన పుత్రుడగు శ్రీనివాసునకు యథాశాస్త్రముగా రాజ్యాభిషేకమునొనరించి "మనుజులను భూమిని ధర్మముతో పరిపాలించుమ" ని యాజ్ఞాపించి 94

తాను గొప్పతపము నాచరించెను. కొంతకాలమునకు భగవంతుడాతనికి. 95

## శ్రీనివాసుని దయచే తొండమానునకు సారూప్యము లభించుట

శ్రీ భూదేవులతో గరుత్మంతునిపై వేంచేసి ప్రత్యక్షమై. 96

శ్రీభగవాన్ -

కిం కరోమి నృపశ్రేష్ఠ! తపసా తోషితస్తవ ।
ఇత్యుక్తో దేవదేవేన తొణ్డమానపి రాజరాట్ ॥ 97

ప్రీతిమాన్ ప్రాఞ్జలిర్భూత్వా సగద్గదమువాచ హ ।
త్వల్లోకే వస్తుమిచ్ఛామి జరామరణవర్జితే ॥
ఇదమేవ వరం దేహి మాధవైతన్మమేప్సితమ్ ॥ 98

శ్రీ వరాహ : -

ఇత్యుక్త్వా నిపపాతోర్వ్యాం సాష్టాఙ్గం దేవసన్నిధౌ ।
తదా కలేవరం ముక్త్వా విమానం త్వారురోహ చ ॥ 99

గన్ధర్వైః స్తూయమానోఽసౌ సారూప్యం ప్రాప్యశార్ఙ్గిణః।
యచ్ఛోకమోహరహితం జరామరణవర్జితం ॥
పునరావృత్తిరహితం తద్విష్ణోః పదమాయయౌ ॥ 100

### ఏతన్మాహాత్మ్యశ్రవణపఠన ఫలశ్రుతిః

ఏతద్భవిష్యం దేవేశి! మయోక్తం వరవర్ణిని! ।
యః శ్రావయేద్యః శృణుయాత్ । విష్ణులోకం స గచ్ఛతి ॥ 101

శ్రీ సూతః-

ఇత్యుక్తాం దేవదేవేన । సభవిష్యాం సహోత్తరామ్ ।
శృణుయాద్యః పఠేద్భక్త్యా । కథాం పుణ్యాం పురాతనీమ్।
స తు భుక్త్వాఽఖిలాన్ కామాన్ । అన్తే విష్ణుపదం వ్రజేత్॥ 102

ఇతి శ్రీవారాహపురాణే ఉత్తరార్ధే భూగోళోపాఖ్యానే ధరణీవరాహసంవాదే
వేఙ్కటాచలమాహాత్మ్యే భవిష్యద్వర్ణనే తొణ్డమాన్చక్రవర్తిచరితవర్ణనం నామ దశమో ధ్యాయః
ఇతి శ్రీవారాహ పురాణాన్తర్గత వేఙ్కటాచల మాహాత్మ్యం
పూర్వ భాగోత్తరార్ధాత్మికం సంపూర్ణమ్







"రాజా! నీ తపమునకు మెచ్చితిని! నీకేమి వరము కావలయునని" యుడిగెను. తొండమానుడు. 97

సంతసించి చేతులుజోడించి గద్గదముగా–శ్రీనివాసా! ముసలి తనము చావులేని నీ లోకమున నన్ను నివసింపనిమ్ము. దేవా! ఇదియే నేను కోరువరము. దీనిని నాకనుగ్రహింపుమ"ని ప్రార్థించెను. 98

శ్రీనివాసపాదారవిందములపై సాష్టాంగముగా పడి శరీరమును విడచి విమానము నధిరోహించెను. 99

తొండమానుడట్లు విమానముపై నేగుచు గంధర్వులచే స్తుతింపబడుచు. భగవంతుని సారూప్యమును పొంది దుఃఖము మోహములేనట్టియు. ముసలితనము మృత్యువులంట నట్టియు. మరలజన్మము లేని పరమపదము నలంకరించెను. 100

### దీని మాహాత్మ్యమును వినుట చదువుట వలన కలుగు ఫలితమును తెలుపుట

భూదేవీ! ఇట్లు జరుగబోవు వృత్తాంతమును నీకు తెలిపితిని. దీనిని విను వారును విష్ణులోకమునందగలరు. 101

మునీంద్రులారా! ఇట్లు భూదేవికి వరాహస్వామి తెలిపిన జరుగబోవు జరిగిన చరిత్రమును భక్తితో వినువారును చదువువారును భూలోక భోగములనన్నిటి ననుభవించి చివరకు మోక్షసామ్రాజ్యము నలంకరింతురు. 102

ఇతి శ్రీ వారాహపురాణమున ఉత్తరార్ధమున భూగోళోపాఖ్యానమున భూదేవి
వరాహస్వామిసంవాదమున భవిష్యచ్చరిత్రవర్ణనమున తొండమాన్ చక్రవర్తి చరిత్రను
వర్ణించు యనెడి పదియవ అధ్యాయము
ఇది శ్రీ వరాహపురాణమునందలి వేంకటాచల మాహాత్మ్యమున
పూర్వభాగ ఉత్తరభాగ రూపమైన పురాణము సంపూర్ణమైనది.